RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 342 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, మార్చి, 19, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించిన పిటిషనర్..

**తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు!**
**పిటిషనర్‌కు ఏకంగా రూ. 1కోటి జరిమానా విధించిన హైకోర్టు..**




హైదరాబాద్, మార్చి ,18, తెలంగాణ పత్రిక:
ఓ పిటిషనర్ విషయంలో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఉన్నత న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు ఏకంగా రూ. 1కోటి జరిమానా విధించింది. ఈ మేరకు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక తీర్పును వెలువరించారు. హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న విషయాన్ని దాచిపెట్టి వేరే బెంచ్ వద్ద పిటిషన్లు దాఖలు చేయడంపట్ల న్యాయమూర్తి సీరియస్ అయ్యారు. ఉన్నత న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించేలా రిట్ పిటిషన్లు వేయటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ

- మెట్రో నగరాలతో పోలిస్తే ఢిల్లీలో ఎక్కువ కాలుష్యం
- జాబితాలో దక్షిణాది నగరాలు
- రెండో అత్యంత కాలుష్య నగరంగా కోల్‌కతా



*న్యూఢిల్లీ, మార్చి,18:*
*దేశ రాజధాని న్యూఢిల్లీ మరోసారి అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. అధిక కాలుష్య నగరాల్లో దక్షిణాది నగరాలైన బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ కూడా ఉన్నాయి. 2024-25 శీతాకాలంలో ఢిల్లీలో సగటు పీఎం 2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 715 మైక్రోగ్రాములుగా రికార్డయింది. ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. అయితే, ఢిల్లీలో గాలి నాణ్యత గత ఏడాదితో పోలిస్తే మాత్రం మెరుగ్గా ఉంది. గత ఏడాది ఇదే శీతకాలం సమయంలో పీఎం 2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 189 మైక్రోగ్రాములుగా రికార్డయింది. ఢిల్లీ తర్వాత పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా దేశంలో రెండో అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. 2024-25 శీతాకాలంలో పీఎం 2.5 సగటు స్థాయి క్యూబిక్ మీటర్‌కు 65 మైక్రోగ్రాములుగా నమోదైంది. ముంబై, బెంగళూరు, కోల్‌కతాలో కాలుష్యం గత సంవత్సరంతో పోలిస్తే తగ్గిందని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదికలో వెల్లడయ్యాయి. చెన్నై, హైదరాబాద్‌లో అలాగే ఉన్నట్లు వెల్లడైంది. హైదరాబాద్‌లో పీఎం 2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 52 మైక్రోగ్రాములు, ముంబైలో 50, బెంగళూరులో 37, చెన్నైలో 36 మైక్రోగ్రాములు ఉన్నట్లుగా నివేదిక తెలిపింది.*

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీ.. ఆమోదముద్ర



- రాజకీయాలు పక్కన పెట్టి అందరూ సంపూర్ణ మద్దతు పలికారు..
- దళితులకు మొదటి నుంచి అండగా నిలిచింది కాంగ్రెస్ పార్టీనే: సీఎం
- ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం.. సీఎం రేవంత్ రియాక్షన్!



హైదరాబాద్, మార్చి ,18, తెలంగాణ పత్రిక :
**ఎస్సీ వర్గీకరణ బిల్లు కు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ బిల్లును శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. రాజకీ యాలకు అతీతంగా ఈ బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ప్రకటించాయి. ఇక 59 ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరిస్తూ బిల్లును ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. గ్రూప్-1లోని అత్యంత వెనుకబడిన 15 కులాలకు ఒక శాతం రిజర్వే షన్, మాదిగలున్న గ్రూప్-2లోని కులాలకు 9 శాతం రిజర్వేషన్లు, మాలలు ఉన్న గ్రూప్-3లోని కులా లకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిం చారు. ముందుగా ఈ బిల్లును శాసనసభలో మంత్రి దామోదర రాజన రసింహ ప్రవేశపెట్టారు.. దీనిపై అసె ంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా అసెంబ్లీలో అన్ని పార్టీలు ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం సంపూర్ణ మద్దతు పలికాయి. బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన తెలంగాణ అసెంబ్లీ.. రాజకీయాలకు అతీతంగా బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయి. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..ఈ బిల్లుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని,వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.**
మాదిగల రిజర్వేషన్ కోసం గత ముప్పై ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. ఈపోరాటంలో చాలా మంది అమరులు అయ్యారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో చనిపోయిన వారి కుటుంబాలను, మాదిగ ఉపకులాల వర్గీకరణ పోరాటంలో అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ప్రభుత్వంఅమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అమరులైన వారి కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అంతేగాక త్వరలో అమలు చేయబోయే రాజీవ్ యువ వికాసం పథకంలో కూడా అమరులైన వారి కుటుంబంలో చదువుకున్న వారు ఉంటే వారికి ప్రాధాన్యత ఇచ్చి,ఈపథకం కింద నాలుగు లక్షల రూపాయలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అసెంబ్లీ వేదికగా సీఎం భరోసా ఇచ్చారు. సుప్రీం కోర్టు ఆదేశాలమేరకు మనం ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అన్ని రాష్ట్రాల సీఎంలకు అప్పట్లో సుప్రీం నోటీసులు ఇచ్చింది.. దాంతో మనం సీనియర్ అడ్వకేట్ నీ పెట్టాం. వర్గీకరణకు మాప్రభుత్వం కట్టుబడి ఉందిఅని చెప్పాం..న్యాయస్థానం తీర్పు ఇచ్చిన వెంటనేమేము స్పందించాం.. ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘం వేసి ప్రక్రియ మొదలు పెట్టాం.. సబ్ కమిటీ సూచన మేరకు ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేశామన్నారు.
పారదర్శకంగా ఎవరికి అన్యాయం జరగకూడదు.. అనుమానం ఉండొద్దని కమిషన్ సూచన చేసిందని రేవంత్ పేర్కొన్నారు. ఆకులాలను మూడు గ్రూపులు గావిభజించామని సీఎం తెలిపారు. మొదటి గ్రూప్‌లో 15 ఉప కులా లున్నాయి..వారికి ఒక శాతం రిజర్వేషన్ ఇచ్చాం.. రెండో గ్రూప్ లో 18 ఉపకులాలు ఉంటే వారికి 9 శాతం రిజర్వేషన్ ఇచ్చాం.. మూడో గ్రూప్‌లో 26ఉపకులాలు ఉంటే..వారికి ఐదుశాతం రిజర్వేషన్ ఇస్తున్నా మని ఆయన ప్రకటించారు. అలాగే, వివేక్ వెంకటస్వామి సూచన మేరకు జనాభా ప్రకారం రిజర్వేషన్ పెంచుతాం.. 2026 జనాభా లెక్కలు వచ్చిన వెంటనే దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతాం.. గ్రూపుల వారీగా పంచుతామని వెల్లడించారు.

### విద్యార్థినులకు స్కూటీలు ఎప్పుడిస్తారంటూ..

## ఎమ్మెల్సీ కవిత నిరసన..

హైదరాబాద్,మార్చి,18,తెలంగాణ పత్రిక:
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా స్కూలు విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామంటూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక ఆ ఊసే మరిచిపోయిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. దీనిపై మంగళవారం శాసనమండలి ఆవరణలో కవిత వినూత్నంగా నిరసన తెలిపారు. పార్టీ ఎమ్మెల్సీలతో కలిసి స్కూటీ కటౌట్లను ప్రదర్శిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. 'ప్రియాంకా జీ..స్కూటీ కహాహై (ప్రియాంక గారూ.. స్కూటీలు ఎక్కడ?)'అంటూ నినాదా లు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో విద్యార్థినులకు ఉచితంగా స్కూటీలు ఇస్తామంటూ కాంగ్రెస్ పార్టీ, ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా స్కూటీల పంపిణీకి ఎలాంటి చర్యలు చేపట్టలేదని మండిపడ్డారు.



### ట్రంప్ సొంత సోషల్ మీడియా వేదిక

## 'ట్రూత్ సోషల్' ప్రధాని మోదీ ఖాతా

- మోదీ ప్రసంగ వీడియోను ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేసిన డొనాల్డ్ ట్రంప్
- ట్రంప్‌కు ధన్యవాదాలు తెలిపిన మోదీ
- ట్రూత్ సోషల్‌లో చేరడంపై సంతోషాన్ని వ్యక్తం చేసిన మోదీ



న్యూఢిల్లీ,మార్చి,18: భారత ప్రధాని నరేంద్ర మోదీ మరో సోషల్ మీడియా ఖాతా తెరి చారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రం ప్‌సొంత సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో ఆయన ఖా తా తెరిచారు. ఈ విషయాన్ని మోదీ స్వయంగా వెల్లడిస్తూ.. 'హౌడీ మోదీ' సందర్భంగా ట్రంప్‌తో దిగినఒక ఫోటోను పోస్టు చేశారు. ట్రూత్ సోషల్‌లో చేరడం సంతో షంగా ఉందని మోదీ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో అనేక మంది ఔత్సాహికులతో ఈవేదిక ద్వారాసంభాషించేందుకు వేచి చూస్తున్నాన నిరాసు కొచ్చారు. కాగా,' మోదీ ట్రూత్ సోషల్'లో ఖాతా ప్రారంభించ డానికి ముందు మోదీకి సంబంధించిన ఓ వీడియోను ట్రంప్ తన సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్టుచేశారు. కృత్రిమ మేధ పరిశోధ కుడు లెక్స్‌ఫ్రిడ్‌మాన్ పాడ్‌కాస్ట్‌లో ప్రధాని మోదీ మాట్లాడిన వీడియోను ట్రంప్‌పోస్టు చేయడం పట్ల ఆయనకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. అంతర్జాతీయ వ్యవహారాలు మొదలుకొని భారత సాంస్కృతిక విశేషాలు ఈ పాడ్ కాస్ట్ లో పంచుకున్నట్లు మోదీ చెప్పారు..

### వైసీపీ నాయకురాలు శ్యామల సహా

## 11 మంది యూట్యూబర్లపై.. క్రిమినల్ కేసులు

- పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పంజాగుట్ట పోలీసులు
- నిందితుల్లో పలువురు సెలబ్రిటీలు, టీవీ నటులు..?

**త్వరలోనే నోటీసులు.. ఆపై అరెస్టులు..!?**




హైదరాబాద్, మార్చి ,18, తెలంగాణ పత్రిక : వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల సహా 11 మంది యూట్యూబర్లపై పంజాగుట్ట పోలీసులు కేసులు నమోదు చేశారు. కలర్ ప్రిడక్షన్, నంబర్ ప్రిడక్షన్, క్రికెట్.. ఇలా చైనా కేంద్రంగా పనిచేస్తున్న పలు బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నం దుకు గాను వీరిపై కేసులు నమోదయ్యాయి. నిందితుల్లో హర్షసాయి, విష్ణుప్రియ, ఇమ్రాన్‌ఖా న్, రీతూ చౌదరి, బండారు శేషయాని సుప్రీత, కిరణ్‌గౌడ్, అజయ్, సన్నీయాదవ్, సుధీర్ సహా పలువురు సెలబ్రిటీలు, టీవీ నటులు ఉన్నారు. పోలీసుల కథనం ప్రకారం.. మియాపూర్‌కు చెందిన వి. వినయ్ అమీర్‌పేటలోని ఓ సంస్థలో శిక్షణ తరగతులకు హాజర వుతున్నాడు. తనతోపాటు శిక్షణ పొందుతున్న పలువురు విద్యా ర్థులు బెట్టింగ్ యాప్‌లకు బానిసలై బోల్డంత డబ్బు నష్టపోయినట్టు గుర్తించాడు.

### గాజాపై ఇజ్రాయెల్ దాడి ..

## 130 మందికిపైగా మృతి


- గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు
- ఇటీవలే ముగిసిన కాల్పుల విరమణ తొలి ఒప్పందం
- కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగించేందుకు అంగీకరించని హమాస్



న్యూఢిల్లీ, మార్చి ,18: ఇజ్రాయెల్ హమాస్‌ల మధ్య మరోసారి ఉద్రిక్త తలు చోటుచేసుకున్నాయి. గాజాపై టెల్‌అవీవ్ వైమానిక దాడు లతో విరుచుకుపడింది. ఇందులో 130 మందికి పైగా మృతి చెం దినట్లు సమాచారం. కాల్పుల విరమణ చర్చలు నిలిచిపోయిన నేప థ్యంలో గాజాలోని హమాస్ లక్ష్యంగా ఐడీఎఫ్, ఐఎస్‌ఏ దాడులు చేస్తో ందని ఇజ్రాయెల్ తెలిపింది. కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగి ంచుటకు హమాస్ అంగీకరించని కారణంగా ఈ దాడు లకు ఆదేశించినట్లు ఎక్స్ వేదికగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పేర్కొన్నారు. ఇజ్రాయెల్ హమాస్ మధ్య ఇటీవల తొలిదశ కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తమ చెరలో ఉన్న 30 మందికిపైగా బందీలను మిలిటెంట్ సంస్థ విడుదల చేయగా, ప్రతిగా 2వేల మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేసింది.

## ఆత్మరక్షణ కోసం పులిని హతమార్చిన అటవీ అధికారులు

- కేరళలోని ఇడుక్కి జిల్లా వండిపెరియార్ గ్రామంలో ఘటన
- జనావాసాల్లోకి వచ్చిన పులిని పట్టుకునేందుకు ప్రయత్నించిన అటవీ సిబ్బంది
- వారిపై దాడిచేసేందుకు యత్నించడంతో కాల్పులు



ఇడుక్కి: తమపై దాడిచేసేందుకు ప్రయ త్నించిన పులి నుంచి తమను తాము రక్షిం చు కునేందుకు అటవీ అధికారులు దానిని కాల్చి చంపారు. కేరళలోని ఇడుక్కి జిల్లా వండిపెరియార్ గ్రామంలో జరిగిందీ ఘటన. అటవీ ప్రాంతం నుంచి సమీపంలోని జనా వాసాల్లోకి వచ్చిన పులి కొన్ని పశువులను చంపి తినేసింది. గ్రామస్థుల నుంచి సమాచారం అందుకున్న అటవీ అధికారులు దానిని పట్టుకునేందుకు రంగంలోకి దిగారు. ఈ క్రమంలో నిన్న ఉదయం అది ఓ తేయాకు తోటలో ఉన్నట్టు వారు గుర్తించారు. దానికి మత్తుమందు ఇచ్చేందుకు 15 మీటర్ల దూరం నుంచి తొలుత కాల్పులు జరిపారు. దీంతో అది ఒక్కసా రిగా వారిపైకి లంఘించి దాడిచేసేందుకు యత్నించింది. దీంతో ఆత్మరక్షణ కోసం వారు మళ్లీ కాల్పులు జరపడంతో అది మృతి చెందినట్టు అధికారులు తెలిపారు. ఆ పులి వయసు పదేళ్లు ఉంటుందని పేర్కొన్నారు.

## విజయ్ ను టార్గెట్ చేసిన అన్నామలై..

- టీవీకే పార్టీ అధ్యక్షుడు, హీరో విజయ్‌పై తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై తీవ్ర స్థాయిలో విమర్శలు..
- డీఎంకే మళ్లీ అధికారంలోకి రావాలన్న రహస్య అజెండాతో విజయ్ టీవీకే పార్టీ పని చేస్తోందని ఆరోపణ..
- ప్రజల్లోకి వచ్చి పోరాటం చేయడం అంటే షూటింగ్ చేస్తూ ఓ లెటర్ రాసి పంపడం కాదని వ్యాఖ్య..



చెన్నై,మార్చి,18: టీవీకే పార్టీ అధ్యక్షుడు, హీరో విజయ్‌పై బీజేపీ చీఫ్ అన్నామలై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. విజయ్ వర్క్‌ఫ్రమ్‌హోం పాలిటిక్స్ చేస్తున్నారని ఆయన విమర్శించారు. విజయ్‌కి 50 ఏళ్లు వచ్చిన తర్వాత రాజకీయాల్లోకి రావాలని అనిపించిందాఅని ప్రశ్నించారు. 30 ఏళ్ల వయసులో విజయ్ ఎక్కడ ఉన్నాడు? ఏమి చేశాడని నిలదీశారు. డ్రామాలు ఆడుతున్నది విజయ్..బీజేపీ కాదని అన్నామలై అన్నారు.
డీఎంకేపార్టీకి విజయ పార్టీ బీటీమ్ అని విమర్శించారు. డీఎంకే మళ్లీ అధికారంలోకి రావాలన్న రహస్య అజెండాలో భాగంగావిజ య్‌టీవికే పార్టీ పని చేస్తోందని అన్నారు. విజయ్ పరిధిదాటి మాట్లాడే ముందుఆలోచిం చాలన్నారు.విజయ్‌కి చేతనైతే ప్రజల్లోకివచ్చి పోరాటంచేయాలని,షూటింగ్ చేస్తూ ఓ లెటర్ రాసి పం పడం కాదని ఎద్దేవా చేశారు.

## నూతన కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి బైరు.హరినాథ్ బాబు



ఖమ్మం రూరల్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ఎదులాపురం మున్సిపాలిటీ,పెద్దతండ నందు నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆళ్ళ. శ్రీనివాస రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ బైరు.హరినాథ్ బాబు.వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్,కందుకూరు.వెంకట నారాయణ, గోనె. భుజంగ రెడ్డి,నాగర్జునపు.ప్రద్యుమ్న చారి ,తోట.చిన్న వెంకట రెడ్డి,కిషోర్, హరి,యాకోబు,నగేష్,మల్లయ్య, సంగయ్య, వెంకటేష్,శ్రీను,వెంకట రాములు, శేష్ రెడ్డి,గౌస్,సాయి మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ ఉత్తమ విద్యార్థుల లక్షణం: ప్రధానోపాధ్యాయులు ప్రియదర్శిని

జహీరాబాద్ తెలంగాణ పత్రిక మార్చ్ 18 జహీరాబాద్ మండల పరిధిలో నీ కొత్తూరు (బి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, జామెట్రీ బాక్స్, పరీక్ష సామాగ్రి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు ప్రియదర్శిని గారు మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ ఉత్తమ ఆభరణం అని తెలిపారు. భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదిగి దేశ నిర్మాణంలో ముఖ్య భూమిక పోషించాలని కోరారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు నగేష్, సిద్దన్న,బాబు,భాస్కర్,ప్రసాద్ బాబు, తారా బాయి,మరియు సునీత పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లును రద్దు చేయాలని కోరుతూ ఖమ్మంలో నిరసన కార్యక్రమముతో పాటు బందు చేపట్టటం జరిగింది



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 18): ఖమ్మం నగరంలో నేడు విజయవంతంగా జరిగిన నిరసన కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం రాష్ట్ర కో చైర్మన్ మరియు ప్రముఖ అడ్వకేట్ పల్లా రాజశేఖర్ రాష్ట్ర అధికార ప్రతినిధి మూడుసు జాకుబ్ ప్రతాప్ మాల మహానాడు గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ రాష్ట్ర నాయకులు దామల సత్యనారాయణ స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో భాగంగా.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఏకాగ్రీవంగా ఆమోదించినందుకుగాను ఖమ్మం జిల్లా మాలమహానాడు (ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో) ఈరోజు ఖమ్మం నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్లో (విగ్రహం దగ్గర) జెడ్పి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందిని అన్నారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో - చైర్మన్ మరియు ప్రముఖ అడ్వకేట్ పల్లా రాజశేఖర్ రాష్ట్ర అధికార ప్రతినిధి మూడుసు జాకుబ్ ప్రతాప్ మాల మహానాడు గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ మరో రాష్ట్ర నాయకులు దామల్ల సత్యనారాయణ నిరసన కార్యక్రమముతో పాటు రాస్తారో క్ (ఒక 30 నిమిషాల పాటు వాహనాలను నిలిపి) బందు చేయటం జరిగింది .ఈ బందులో జిల్లా నాయకులు పెద్దలు కార్యకర్తలు ముఖ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయడం జరిగింది. అనంతరం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ ఐక్యంగా ఉండబడిన ఎస్సీకులాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు సాకుతో విడదీయాలని కుట్ర కుతంత్రాలతో ప్రయత్నం చేస్తా ఉంది అని అన్నారు 341 ఆర్టికల్ ప్రకారం ఎస్సీ కులాలను విభజించే అధికారం ఏ రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని అది కేవలం పార్లమెంట్లో మాత్రమే బిల్లు పెట్టి ఆమోదించే అధికారం ఉన్నదని ఈ సందర్భంగా అన్నారు అలాగే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో- చైర్మన్ పల్లా రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రావడానికి మాలలే కారణమని తెలియజేస్తూ మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికలలో భాజాప్తిగా బిజెపికి సపోర్ట్ చేస్తూ కాంగ్రెస్ పార్టీని ఓడించాలని ప్రయత్నించిన మాదిగ సామాజిక వర్గానికి సపోర్ట్ చేయటం నియంత విధానం అన్నారు ఈ విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తూన్న ఈ ప్రభుత్వం ద్వారా మాలలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని హెచ్చరించారు ఎ మాలలైతే గద్దె ను ఎక్కించారు

ఆ మాలలే రేపు రాబోయే సంస్థగత ఎన్నికలలో మాలల సత్తా చూపిస్తూ మన్నారు రాష్ట్ర అధికార ప్రతినిధి మూడుసు జాకోబ్ ప్రతాప్ మాట్లాడుతూ దమ్ముంటే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రభుత్వాన్ని రద్దు చేసీ బై ఎలక్షన్ పెట్టి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని సవాల్ చేశారు మాల మహానాడు గౌరవ సలహాదారులైన లింగాల రవికుమార్ మాట్లాడుతూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ చేసి ఈ రాష్ట్రంలో మాలలకు అన్యాయం చేస్తే ప్రతి సావాలు చేస్తూ సుప్రీంకోర్టుకి ఎస్సీ వర్గీకరణ చేయటం అన్యాయంమని మాలమహానాడు రాష్ట్ర నాయకులు అనేకమంది రద్దు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్ వేయడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు న్యాయ న్యాయాలు పరిశీలించిన సుప్రీంకోర్టు ధర్మాసనం 341 ఆర్టికల్ ప్రకారంగా విభజించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని ఆనాడు అములులో ఉన్న ఏ బి సి డి ల వర్గీకరణను రద్దు చేస్తూ తీర్పు ఇవ్వటం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు దామలసత్యనారాయణ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వానికి మాలలందరూ ఐక్యంగా ఉండి తగిన బుద్ధి చెప్పాలని అప్పుడే మాలల యొక్క సత్తా ప్రభుత్వానికి అర్థం అవుతుందని ఈ సందర్భంగా ఈ ప్రభుత్వానికి సవాల్ విసిరారుఈ నిరసన కార్యక్రమంలో ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రెంటాల ఆనంద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి ప్రకాష్ మాల మహానాడు స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్ జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు మరో జిల్లా అధ్యక్షుడు కోరిట్ల చిరంజీవి ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య మరో కొప్పుల రామారావు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్ పాలపాటి నిన్ను కామా ప్రభాకర్ ఉపాధ్యక్షులు కొరివి భాస్కర్ నగర అధ్యక్షుడు తలారి రాధాకృష్ణ కరాటే వేణు మీడియా ఇన్చార్జి పాగియోనా రిటైర్ ఎంప్లాయ్ వుల్లోజు జగన్మోహన్రావు దారా సంజీవరావు నల్లపు రమేష్ నవీన్ కొట్టే రమేష్ చింతల రవి ఆమడాల ఉపేందర్ తోకల ప్రవీణ్ రాచమల్ల ప్రశాంత్ కాలంగి మిట్టు నవీన్ మొండ్రో రాజేష్ మరియు అనేక మంది జిల్లా నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అన్నదానం మహా దానం

**- పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి - 200వారాలకు చేరుకున్న పులిహోర పంపిణి**



గజ్వేల్ టౌన్, మార్చి 18,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో గల అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ భక్త బృందం వారి ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న పులిహోర పంపిణీ 200 వారాలకు చేరుకుంది. మంగళవారం ఆర్యవైశ్య యువ నాయకుడు కైలాస ప్రశాంత్ కుటుంబ సభ్యుల సౌజన్యంతో పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని,ప్రతి వారం క్రమం తప్పకుండా పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తూ 200 వారాలకు చేరుకోవడం అభినందనీయమన్నారు.

ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు భద్రయ్య, నోముల మహేందర్,కైలాస ప్రశాంత్, సిద్ది రాములు,గంగిషెట్టి వెంకటేష్, లయన్ సంతోష్, ఉప్పల చంద్ర శేఖర్, సిరిపురం సత్యనారాయణ,రాములు, శ్రీనివాస్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల అభివృద్ధిపై వివక్షత అణిచివేత ప్రభుత్వం ఎత్తివేయాలి

**- ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల స్థానిక జెడ్పిటిసి,ఎంపీటీసీ రిజర్వేషన్ అమలు చేయాలి- ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ రైతుల సాగు భూములకు,పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి- రైతు భరోసా రైతు రుణం రైతు బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు- షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపన అధ్యక్షులు. బొమ్మరి శ్రీనివాస్ మాదిగ**





కొత్తగూడెం ఆర్ సి మార్చి 18 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం:- ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల అభివృద్ధిపై ప్రజాపాలన ప్రభుత్వం దృష్టి పెట్టి ఆదుకోవాలని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ధర్నా చౌక్ వద్ద మంగళవారం పెద్ద ఎత్తున రిలే నిరాహార దీక్ష చేపట్టారు.దగాపడ్డ దళితుల నిరసన దీక్షను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వరరావు పాల్గొని మద్దతు తెలిపారు. షెడ్యూల్ కులాల హక్కుల పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని సంఘీభావ వ్యక్తం చేశారు, అదేవిధంగా జాతీయ బీసీ సంఘం జిల్లా నాయకులు భూపతి శ్రీనివాసరావు, మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు మోదుగ జోగారావు దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ మాట్లాడారు.ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాల అభివృద్ధికి దూరం చేస్తున్నారని అభివృద్ధిలో దగాపడ్డ దళితులను గత ప్రభుత్వం విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.తరతరాలుగా ఏజెన్సీ ప్రాంతాన్ని నమ్ముకొని జీవిస్తున్న ఎస్సీ కులాల అభివృద్ధి పై వివక్షత అణిచివేత ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధిలో వెనుకబడ్డ దళితులను గిరిజనులతో సమానంగా అభివృద్ధి చేయాలని కోరారు.తరతరాల ఎస్సీ రైతుల సాగు భూములకు పోడు భూములకు ఆంక్షలు ఎత్తివేసి హక్కు పత్రాలు ఇచ్చి రైతు భరోసా, రైతు రుణం,రైతు బీమా కల్పించాలని కోరారు.ఎస్సీ పోడు రైతుల పై ఫారెస్ట్ అధికారుల నిర్బంధాన్ని ఎత్తివేయాలని ప్రభుత్వానికి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రజిని అంబేడ్కర్, రాష్ట్ర కోఆర్డినేటర్ ఎనగంటి కృపాకర్,బోడ ముత్తయ్య, వల్లపాక నాగేశ్వరరావు,రాసమల్ల నరసయ్య,చాపల మడుగు రామరాజు,ఉ ఒడేటి దేవరాజు, ఎనగంటి శ్రీను,జాడి రాంబాబు, గోమాస్ గోవర్ధన్,జాడి కిరణ్, బొమ్మెర రాములు,మిరియాల ఈశ్వరమ్మ, బొమ్మెర నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



– గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి:ధర్మసాగర్ మార్చి 18 (తెలంగాణ పత్రిక) : ధర్మసాగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో మెయిన్ రోడ్డు వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు 10వ రోజుకు చేరుకున్నాయి.ఈ దీక్షలో ముఖ్యఅతిథిగా ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ మంగళవారం జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో ప్రవేశపెట్టబోయే ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించుటలో జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తున్నామని అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు ఫలితాలను కూడా ప్రభుత్వం నిలిపివేయాలని ఎస్సి వర్గీకరణ ద్వారా మాత్రమే చేపట్టాలని త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు కేటాయించాలని ఈసందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని లేనియెడల మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉద్యమాన్ని ఉధృతం చేసి మాదిగల హక్కులను సాధించుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు ఎండి శంషుద్దీన్విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ మండల నాయకులు బరిగెల ప్రదీప్ మాదిగ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గాజుల సదానందం కొలిపాక కొమురయ్య టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఇంద కృష్ణ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గంగారపు ప్రదీప్ మాదిగ సోంపెల్లి సూరిబాబు గంగారపు చిన్ని సింగరపు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ప్రస్తావన హర్షనీయం సీనియర్ కాంగ్రెస్ నేత తిరుపతాచారి

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 18: మండలంలోని రాజుల కొత్తపల్లి, రావిరాల చెరువు కట్టల మరమ్మత్తు ప్రస్తావన ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ అసెంబ్లీ దృష్టికి తేవడం పట్ల సీనియర్ కాంగ్రెస్ నేత విశ్రాంత కండక్టర్ వత్తిపాక తిరుపతా చారి హర్షం ప్రకటించారు.మంగళవారం ఇక్కడ ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమస్యల పరిష్కారం పట్ల ఎమ్మెల్యే పట్టుదల నిబద్ధత అమోఘమైన వన్నారు.వర్షాకాలంలో తెగిపోయిన రాజుల కొత్తపల్లి,రావిరాల చెరువు కట్టల మరమ్మతు ను జూన్ లోగా పూర్తి చేయాలని సభను కోరడం ఆయన ముందు చూపుకు నిదర్శనం అన్నారు. చెరువుల తెగిపోయి సాగు నీరు లేక ఇబ్బందులు పడుతున్న రైతులతోపాటు వివిధ వర్గాల ప్రజల పట్ల ఎమ్మెల్యే చిత్తశుద్ధి అనన్యమైనదని తనతో పాటు రాజుల కొత్తపల్లి గ్రామ ప్రజల తరఫున మురళి నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రగ్స్ లేని సమాజాన్ని సృష్టిద్దాం-యువత భవిష్యత్తును నిర్మిద్దాం:జనని స్వచ్ఛంద సేవా సంస్థ

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 18:ఆలోచనను ఆచరణలో పెట్టాలనే ఉద్దేశంలో భాగంగా ముందడుగు వేస్తున్న సంస్థ జనని స్వచ్ఛంద సేవా సంస్థ అని తెలంగాణ రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఆలేరు ఎస్ టి ఓ కట్ట శ్రీనివాస్ కొనియాడారని సంస్థ సభ్యులు తెలియచేసారు.ఆలేరు ఎస్ టి ఓ కట్ట శ్రీనివాస్ మాట్లాడుతు డ్రగ్స్ మరియు అనేకరకాలైన మాదకద్రవ్యలవలన పెడదారి పడుతున్న యువతను సన్మార్గంలో నడుచుకు నేలా అవగాహన కల్పిస్తున్న జనని స్వచ్ఛంద సేవా సంస్థ అందరికి ఆదర్శంగా నిలవాలని కొనియాడారు.పాల్గొన్న వి ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ నాలాం అయ్యప్ప పాల్గొని యువత పట్ల మరియు విద్యార్థుల పట్ల ఈ సంస్థ తీసుకుంటున్న చర్యులు మరియు అవగాహన కార్యక్రమలు ఇలానే కొనసాగించాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మైదాం భాస్కర్-సంస్థ అధ్యక్షులు కుంతావత్ కమలాకర్-కన్వీనర్ సంస్థ సభజూకంటి సైదులు, ఆలేటి శ్రీకాంత్లి మరియు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వం ప్రస్తుతం ఉద్యోగ నియమకాలలో ఎస్సీ వర్గీకరణ వర్తింపజేయాలి

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బస్టాండ్ సెంటర్లో 8వ రోజు చేరిన నిరాహార దీక్ష .**

**- ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ మాదిగ**

కొత్తగూడెం ఆర్ సి మార్చి 18 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. మున్సిపాలిటీ పరిధిలోని. బస్టాండ్ సెంటర్ నందు. ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు. ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ.కాంగ్రెస్ పాలన ప్రజా పాలనకాదని అది మాదిగలకి వ్యతిరేకం గా పాలనని కాంగ్రెస్ పట్ల ఆది నుంచి కాంగ్రెస్ వ్యతిరేక ధోరణి నీ ప్రయత్నిస్తుందని, ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని ప్రస్తుతం నియమకాలు వర్తింప చేయకుండా, మాదిగ విద్యార్థి నిరుద్యోగులను మోసం చేస్తుందని, ఉద్యోగ నియమకాలు ప్రక్రియలో ఎస్సీ వర్గీకరణ చేయాలని, మరియు ప్రస్తుత తెలంగాణలో మంత్రివర్గ విస్తీర్ణలో మాదిగల కి ఇద్దరికీ అవకాశం కల్పించాలని, నిండు సభలో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని,కచ్చితం గా కాంగ్రెస్ పార్టీకి మాదిగల బుద్ధి చెప్తారని, తక్షణమే ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధం కల్పించి ఉద్యోగ నియమకాలు వర్తింప చేసే విధంగా కాంగ్రెస్ నిర్ణయం తీసుకోవాలని, డిమాండ్ చేయటం, జరిగింది ఈ కార్యక్రమంలో ఆరోగ్య కిరణ్ కుమార్, అందాల బాలకృష్ణ, జక్కుల రాజేశ్వరరావు, దాసరి సారథి మాదిగ, ఎమ్మెస్ ఎఫ్.విద్యార్థి జిల్లా ఇన్చార్జి,, తెన్నేటి పవన్ అక్రమ్, ఇనపనూరు బాబు, దాసరి సాంబయ్య, శ్రీనివాస్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ద్రవ్యోల్బణం, బలహీన రూపాయే అంశాలు..

కరోనా తర్వాత ప్రపంచమంతా ఎదుర్కుంటున్న అత్యంత ప్రధాన సమస్య ద్రవ్యోల్బణం. భారతదేశం ఆర్థికంగా ముందడుగు వేస్తుందని చెబుతున్నప్పటికీ.. దేశంలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సి అవసరం చాలా ఉంది. ఎందుకంటో, 2024 అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 14-నెలల గరిష్ఠ స్థాయి 6.21%కి చేరుకుంది. ఆహార ద్రవ్యోల్బణం 15-నెలల గరిష్ఠ స్థాయి 10.87%కి చేరుకుంది. 2023లో, గృహస్తుల ద్వారా వచ్చే పొదుపులు 50 ఏళ్ల కనిష్టానికి పడిపోయాయి. నగరాల్లో నివశిస్తున్న సగానికి పైగా జనం అప్పులతోనే జీవితాన్ని గడుపుతున్నారుపేదరికం తగ్గిందని చెబుతున్నప్పటికీ.. అప్పుల భారం సామాన్యుణ్ని ఊపిరి తీసుకోనివ్వడం లేదు. ఇలాంటి నేపథ్యంలో.. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సి ఉంది. అది ఎంత త్వరగా జరిగితే.. దేశంతో పాటు రాష్ట్రాలు కూడా బాగుపడే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే.. ఉఆఖ వృద్ధి చెందేలా చేయాలి. 2024 డిసెంబర్‌లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉఆఖ వృద్ధి అంచనాలను 7.2% నుండి 6.6%కి తగ్గించింది. రెపో రేటును వరుసగా పదకొండు పర్యాయాలు తగ్గించలేదు. ప్రపంచంలోనే మూడో అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే ఈ టార్గెట్ సరిపోదన్నది ప్రధానికి తెలియని విషయం కాదు.దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపడటానికి విదేశీ పెట్టుబడులను ఆకర్షించండం ప్రధాన సవాలుగా ఉంది. అయితే 2022-23, 2023-24 మధ్య 13 వేల కోట్ల రూపాయల విలువైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తగ్గాయని లెక్కలు చెబుతున్నాయి. మరోవైపు, ఎలన్ మస్క్ లాంటి కుబేరుడు భారత్‌లో పెట్టుబడి పెడతామని చెప్పి, తర్వాత తత్సారం చేయడం ప్రారంభించారు. భారత్ పర్యటనను రద్దు చేసుకోని, చైనా వైపు చూపు తిప్పారు. ఇంకోవైపు, అదానీ, అంబానీల ఆస్తి గ్రాఫ్ కూడా ఇటీవల తగ్గు మొహం పట్టింది.భారత ప్రధాని మోదీ తీరిక లేకుండా విదేశీ పర్యటనలు చేస్తున్నప్పటికీ.. అనుకున్నంతగా విదేశీ పెట్టుబడులను భారత్ ఆకర్షించలేకపోతోంది. అమెరికాలో అధికార పీఠం ఎక్కబోతున్న డొనాల్డ్ ట్రంప్ చూస్తే.. టారిఫ్‌లతో అటాక్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మోడీ బాధ్యత మరింత పెరిగింది. అంతర్జాతీయంగా భారత ఆర్థిక వ్యవస్థకు మేలు జరగాలంటే.. రూపాయిని కూడా బలోపేతం చేయాల్సి ఉంది. 2024 డిసెంబర్‌లో.. రూపాయి మూడవ వరుస సెషన్‌లో బలహీనంగా మారింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తే 85.27 వద్ద ఆల్ టైమ్ కనిష్ట స్థాయి వద్ద స్థిరపడింది. ఈ నేపథ్యంలో.. మోదీ ముందున్న పెద్ద సవాలు రూపాయిని బలోపేతం చేయడమే!ఇక, దేశంలో పేదరికం తగ్గుతుందని నివేదికలు వస్తున్నప్పటికీ.. నిరుద్యోగం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. అందుకే, మోదీ ప్రభుత్వం అర్జెంట్‌గా ఉపాధి కల్పనపై దృష్టి పెట్టాల్సి ఉంది. గత రెండేళ్లుగా 10% వద్దే చతికిలపడిన యువత నిరుద్యోగం రేటును ఈ ఏడాది అయినా మెరుగుపర్చాల్సి ఉంది. ఎకనామిక్ సర్వే ప్రకారం, దేశంలోని మొత్తం యువతలో సగం మంది కళాశాల నుండి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత కూడా ఉద్యోగాలు దొరక్క ఇబ్బంది పడుతున్నారు. పోస్ట్‌మ్యాన్ ఉద్యోగాలకు కూడా పోస్ట్ గ్రాడ్యుయేట్, పీహెచ్‌డీ హోల్డర్లు దరకాస్తు చేసుకుంటున్న పరిస్థితి ఉంది. ఒక విధంగా, దేశంలో చాలా మంది చదువుకు సంబంధించిన ఉద్యోగాలు చేయలేకపోతున్నారు. స్వయం ఉపాధిని ఆశ్రయిద్దామనుకున్నా.. కార్పొరేట్ సంస్థలు వచ్చి చిన్నపాటి వ్యాపారాలను కూడా నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి ఉంది. ఈ సమస్యను అధిగమించాలంటే.. ప్రభుత్వం సామాన్యులకు మేలు చేసే విధంగా విధివిధానాలను రూపొందించాల్సి ఉంది. గత నాలుగేళ్లలో పారిశ్రామిక రంగానికి రూ.5.65 లక్షల కోట్లు రుణమాఫీ చేశారు. దేశంలోని అతిపెద్ద ఉపాధి సంస్థ వ్యవసాయం, షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్‌ల నుండి అన్ని రంగాల్లో రుణాల రద్దు విషయంలో అతి తక్కువ శ్రద్ధ కనబరుస్తున్నారు. కాబట్టి, ఈ సంవత్సరమైనా కేంద్రం ఉద్యోగ కల్పన నుండి స్వయం ఉపాధిలో సామాన్యుడికి సహకరించాల్సి ఉంది.ఈ ఏడాది, ఏటా 17 లక్షల మంది భారతీయులకు ఆహార కొరత మోదీ ప్రభుత్వం ముందున్న అత్యంత ముఖ్యమైన సవాలు అందరికీ ఆహారాన్ని అందించండం. ఏటా 17 లక్షల మంది భారతీయులు తగినంత ఆహారం తీసుకోకపోవడం వల్ల వచ్చే వ్యాధులతో మరణిస్తున్నట్లు నివేదికలు ఉన్నాయి. 2013 నుండి భారతదేశం ఉఆఖలో 50% పెరిగినప్పటికీ.. ప్రపంచంలోని పోషకాహార లోపం ఉన్న పిల్లలలో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది భారతదేశంలో నివసిస్తున్నారు. వీరిలో మూడేళ్లలోపు పిల్లల్లో సగం మంది తక్కువ బరువుతో ఉన్నారు.భారతదేశంలో పోషకాహార లోపానికి ప్రధాన కారణాలలో ఆర్థిక అసమానత ఒకటి. జనాభాలోని కొన్ని ప్రాంతాల్లో తక్కువ ఆర్థిక స్థితి కారణంగా, వారి ఆహారంలో తరచుగా నాణ్యత లోపం, పరిమాణంలోనూ తక్కువ ఉంటోంది. ఇలా పోషకాహార లోపం ఉన్న స్త్రీలకు ఆరోగ్యవంతమైన పిల్లలు పుట్టే అవకాశం తక్కువ. అధిక పోషకాహారం తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. భారతదేశంలో జాతీయ స్థూలకాయం రేట్లు 2010లో స్త్రీలకు 14%, పురుషులకు 18%గా ఉంది. కొన్ని పట్టణ ప్రాంతాలలో 40% కంటే ఎక్కువగా ఉంది. ఊబకాయం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం, క్యాన్సర్లు, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు వంటి అనేక నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులకు కారణమవుతుంది.మరోవైపు, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులతో.. సమాజానికి దీర్ఘకాలిక నష్టం ఉంది. మంచి ఆహారం తీసుకునే వారితో పోలిస్తే, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు న్యుమోనియా, క్షయ వంటి అంటు వ్యాధులకు లోనవుతారు. ఇది అధిక మరణాల రేటుకు దారితీస్తుంది. అంతేకాకుండా, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు పనిలో తక్కువ ఉత్పాదకతను కలిగి ఉంటారు. తక్కువ ఉత్పాదకత వారికి తక్కువ వేతనాన్ని అందించడమే కాకుండా వారిని పోషకాహార లోపం అనే విష వలయంలోకి నెడుతుంది.అందరికీ సమాన వేతనాలు ఉండేలా చూసుకోవడం వల్ల అందరూ మంచి ఆహారాన్ని పొందడానికి అవకాశం ఉంటుంది. గత దశాబ్దంలో వాస్తవ వేతనాల వార్షిక వృద్ధి రేటు అఖిల భారత స్థాయిలో సున్నాకి దగ్గరగా ఉంది. గత ఐదు సంవత్సరాలుగా గ్రామీణ వాస్తవ వేతనాలు 0.4% తగ్గాయి. అలాగే, వ్యవసాయ వేతనాలు 0.2% వద్ద నిలిచిపోయాయి. ఐదుగురిలో నలుగురు వ్యక్తులు 2021 నాటికి రూ.515 కంటే తక్కువ సంపాదిస్తున్నారు. అయితే, సామాజిక-ఆర్థిక సంక్షేమంలో మెరుగుదల ఉంటే.. పిల్లల పోషకాహారం కూడా మెరుగుపడుతుందని ఆరోగ్య నిపుణులు కూడా భావిస్తున్నారు. కాబట్టి, దేశంలో ప్రజల ఆరోగ్యంతో పాటు దేశ ఆర్థిక స్థితి మెరుగుపడాలన్నా మోడీ ప్రభుత్వం ఈ సవాళ్లను పరిష్కారించే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.ఇక, దేశంలో అట్టడుగున ఉన్నవారికి గౌరవం కల్పించాలనే డిమాండ్ కూడా ఉంది. ఇందులో భాగంగా.. ముఖ్యంగా, మాన్యువల్ స్కావెంజింగ్ నిషేధాన్ని సరిగ్గా అమలు చేయాల్సి ఉంది. మాన్యువల్ స్కావెంజింగ్ 2013లో నిషేధించబడినప్పటికీ.. 2018-2020 మధ్య, మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంక్‌లను శుభ్రం చేయడం వల్ల 443 మంది మరణించారు. ఇక, మోడీ పాలనలో నిజానిజాలను బయటకు తీసుకొచ్చే జర్నలిస్టుల మీద దాడులు మరింత పెరిగాయన్నది స్పష్టంగా లెక్కలు చెబుతున్న వాస్తవాలు.2019 నుండి.. 100 బిల్లులు, రెండు గంటలలోపే ఆమోదించబడ్డాయి.

# తెలంగాణ సాయుధ పోరాటంలో శివంగి - మల్లు స్వరాజ్యం





వ్యాసకర్త:
పోతుగంటి సంపత్ కుమార్
జర్నలిస్ట్,
యాదాద్రి భువనగిరి జిల్లా.

మల్లు స్వరాజ్యం... ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పరిచయం అక్కరలేని యోధురాలు... పుట్టింది 500 ఎకరాల భూస్వామ్య కుటుంబంలో... పెరిగింది అడవుల్లో.. గిరిజన గుడిసెల్లో.. పోరాడింది వెట్టి బ్రతుకుల వెతల తీర్చడం కోసం... భూమి, భుక్తి, విముక్తి కోసం. దొరతనాన్ని సవాల్ చేసిన ఈ దొరబిడ్డ 14 ఏండ్ల చిరుప్రాయంలోనే తెలంగాణ సంస్థానంలో దొరలు, భూస్వామ్యుల ఆగడాలకు వ్యతిరేకంగా అన్నయ్య భీమిరెడ్డి నర్సింహారెడ్డి చేయి పట్టుకొని అడవుల్లోకి వెళ్ళింది. 21 ఏండ్లు వచ్చిందాక ఇంటివైపు కన్నెత్తి చూడని గుండె నిబ్బరం కలిగిన వీరనారి

**పుట్టగానే పరిమళించిన పోరాట పుష్పం**

అది స్వాతంత్ర పోరాట కాలం. అప్పటికే బంధువులందరూ స్వాతంత్ర్య పోరాటంలో ఉన్నారు.ఆ సమయంలోనే స్వరాజ్యం తుంగతుర్తి తాలూకా కరవీరాల కొత్తగూడెంలోని భీమిరెడ్డి రెడ్డి రామిరెడ్డి,చొక్కమ్మ దంపతులకు జన్మించింది.పువ్వు పుట్టగానే పరిమళించినట్లు చిన్న వయసులోనే దోపిడీ,పీడనపై పిడికిలి బిగించింది. ఆ కాలంలో ఆడపిల్లలు చదువుకోవడం తక్కువ.గుర్రపు స్వారీ,ఆట పాటలు భూస్వామ్య కుటుంబంలోని ఆడ పిల్లలకు అరుదుగా ఉండేవి.ఆ సమయంలోనే అన్న భీమిరెడ్డితో కలిసి గుర్రపు స్వారీ, ఈత ఈదడం నేర్చుకుంది.తల్లి చొక్కమ్మకు తన బిడ్డను బాగా చదివించాలనే తపన ఉండే. స్వరాజ్యంకు చదువుకోవాలని ఉన్నా ఆనాటి పరిస్థితులు,చదువుకోవాల్సిన వయస్సులో దొరలు, భూస్వామ్యుల ఆగడాలు,సామాన్య జనం గోస, నిజాం దురాగతాలు అన్నీ కళ్లారా చూసి చలించి చావైనా బతుకైనా జనం కోసమే అనుకుంది. అన్నతో కలిసి ఆయుధం చేతబూని అడవి బాట పట్టింది.

**కూలీల కోసం దొరలకే ఎదురు తిరిగిన దొరబిడ్డ**

ఆంధ్ర మహాసభ హైదరాబాద్‌లో జరుగుతుంటే అన్న వెంటబడి ఎడ్ల బండిపై వెళ్ళింది.అక్కడ జరిగిన చర్చలు,ఉపన్యాసాలు,దేశ స్వాతంత్రం,చదువు, మహిళలకు ప్రత్యేక హాస్పిటల్,వెట్టి చాకిరి,భూస్వాముల దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాలు స్వరాజ్యంలో నూతనోత్సాహాన్ని నింపాయి.చివరికి గ్రామీణ ప్రాంతాల్లో కూలి దోపిడీకి వ్యతిరేకంగా సమ్మెల దాక వెళ్లి కూలీ పెంచుకోవడంలో పేదలను ఉద్యమానికి ఉసిగొల్పింది.కూలీ పెంచేదాకా పోరాడింది.ఒక దశలో మహిళలు భూస్వాములకు భయపడి కూలికీ వెళుతుంటే దారికి అడ్డంగా పడుకోని నన్ను తొక్కుకోని వెళ్ళండి అని స్వరాజ్యం చెప్పినప్పుడు కూలీలు దొరల చేలలో పనికి పోలేదు.చివరకి భూస్వామ్యులు దిగి వచ్చి కూలీ పెంచారు కానీ దొరలకు కోపం వచ్చి కూలీలను కొట్టడానికి వెళ్లారు. ఐతే స్వరాజ్యం ముందు నన్ను కొట్టి వాళ్ళను కొట్టండనీ ఎదురు తిరిగింది. దీంతో చేసేదేమీ లేక దొరలు తొక ముడిచారు.

**సాయుధ పోరాటానికి ఆయుధమైన ఉయ్యాల పాట**

భారతి భారతి ఉయ్యాలో...
మా తల్లి భారతి ఉయ్యాలా..
జనగామ తాలూకా ఉయ్యాలో..
విసునూరు దొరోడు ఉయ్యాలా...
నైజాం రాజ్యాన ఉయ్యాలో...
నాగిరెడ్డి పాలనా ఉయ్యాలా...
వెట్టి చేయలేక ఉయ్యాలో...
చచ్చి పోతున్నాం ఉయ్యాల....
గట్టు మీద దోరోడు ఉయ్యాలో
రొమ్ము పిండి చూసే ఉయ్యాల...
కాలు మొక్కిన గాని ఉయ్యాలో
కనికరం లేదాయే ఉయ్యాల...
కూడు గుడ్డ లేక ఉయ్యాలో...
గూడు గుడిసె లేక ఉయ్యాల...
ఎందుకు ఈ బ్రతుకు ఉయ్యాలో..
తిరగబడలేమా ఉయ్యాల...

అంటూ ప్రజల్లో మమేకమై తిరుగుతూ వారి కష్టాలకు బాణీలు కట్టి పాటలు పాడి జనాన్ని ఉగ్రూతలుగించింది.పార్టీ సమావేశాల్లో కూడా ఊర్లకు వెళ్ళండి, జనంలో తిరగండి, సమస్యలు తెలుసుకుని జనాన్ని కదిలించండి. పోరాటాలు చేయండని పదే పదే చెప్పేది...అందుకే పోరాట కాలంలో ఫీల్డ్ వర్క్ ఎంచుకుంది.సభలు ఉంటే,మూడు రోజులకు ముందే ఆడుతూ పాడుతూ జనాన్ని పోగు చేసేది. అవసరం అనుకుంటే వేదికలపై తన ఉపన్యాసాలతో జనంలో ఉత్సాహాన్ని నింపేది.

**అయిష్టంగానే సాయుధ పోరాట విరమణ**

పోరాట కాలంలో ఆమెను పట్టుకోవడం కష్టమైంది.గత్యంతరం లేక నిజాం ప్రభుత్వం స్వరాజ్యం మీద 10 వేల రివార్డ్ ప్రకటించింది.ఎవ్వరికీ స్వరాజ్యంగా తెల్వదు.ఏ ప్రాంతానికి వెళితే ఆ ప్రాంతంలో ఎల్లమ్మ,మైసమ్మ, రాములమ్మ, ముత్తమ్మ,రాజక్కగా పేర్లు మార్చేది.అందుకే పోలీసులు,రజాకార్లు కనిపెట్టలేక రివార్డ్ ప్రకటించారు.పోరాట విరమణ ఆమెను ఎంతో బాధించింది.ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి.తల్లి ఆస్తిని అమ్ముకొని రాయినిగూడెం దగ్గర భూమి కొనుగోలు చేసి వ్యవసాయం మొదలు పెట్టింది.చిన్న పిల్లలతో గుడిసె కూడా సరిగ్గా లేని పరిస్థితి..పార్టీ బాధ్యతలు...ఆమే కుటుంబ బాధ్యతలు పూర్తిగా మోయాల్సి వచ్చింది.ఆ పరిస్థితుల్లో మళ్లీ తిరిగి ఆయుధాలు పట్టుకుంటా అని నాయకులకు చెప్పింది. యూనియన్ సైన్యాలతో ఖాసీం రజ్వీ రాజీ పడిన తర్వాత కమ్యూనిస్టులపై పడి ఎక్కడ దొరికితే అక్కడా కాల్చి చంపేవారు.నాయకుల ఆచూకి కోసం జనాన్ని పిట్టలను కాల్చి చంపినట్లు చంపిరు. అప్పుడే స్వరాజ్యంపై 10వేలు రివార్డ్ ఉందని, దొరికితే చంపాలని కసితో తిరిగారు.కానీ స్వరాజ్యం ఎవ్వరీ కంట్లో పడలేదు. కానీ ఒంటరిగా ఏ ఒక్కడు కూడా స్వరాజ్యం కోసం తిరిగే ధైర్యం చేయలేదంటే ఆమె ధైర్య సాహసాలు ఎంత గొప్పవో అర్థం చేసుకోవచ్చు.ఎన్నోసార్లు రాజకార్ల, సైన్యాల కంటపడి తప్పించుకున్న సందర్భాలూ వున్నాయి.

**ప్రజలకోసం గెలిచి నిలిచిన నిరాడంబర ప్రజా ప్రతినిధి**

1978లో తుంగతుర్తి నుండి గెలిసి అసెంబ్లీలో అడుగు పెట్టినప్పుడు చప్రాసి అడ్డుకున్నాడట.కారణం అమె సాధారణ వేషధారణ. అమె ప్రజా జీవితం ఆసాంతం కూడా సాదా సీదాగానే గడిపింది. ఎవరికి కష్టం వచ్చినా కాలి నడకన వెళ్ళింది. పోరాట కాలంలో పంచిన భూముల రికార్డ్స్ కొరకు ఊర్లు తిరిగింది. పేదల నుండి గుంజు కున్న భూములు పేదలకు ఇప్పించింది.ఎమ్మెల్యేగా ఉండి కాలి నడక,బస్సు ప్రయాణం, మోటార్ సైకిల్‌పై,నియోజక వర్గం అంతా తిరిగేది. సమస్యను బట్టి డైరక్ట్‌గా అధికారులను కలిసి చెప్పేది.ప్రజలను వెంట బెట్టుకొని పని చేయించుకొని తిరిగి వచ్చేది.నిజంగా అమె ఒక ధైర్యం.ఒక పోరాటం.ఒక చైతన్యం.ఒక విప్లవం. ఒక ఉద్యమం.అమె జీవితమే ఆదర్శం.అనారోగ్య సమస్యలతో 93 సంవత్సరాల వయస్సులో 2022 మార్చి 19న కన్ను మూసింది. 60 ఏండ్లు ప్రజా పోరాటంలో ఉండి చివరి శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడిన నిండైన జీవితం ఆమెది.అమె జీవితం,పోరాటాల చరిత్ర భావితరాలకు ఆదర్శం.తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమెది ప్రత్యేక పేజీ. ఆమె చివరి దశలో దేశంలో జరుగుతున్న కుల,మత విద్వేషాలను నిరసించింది. ప్రజలు ఐక్యతతో తిప్పి కొట్టాలని చెప్పింది.

# బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై హర్షం

## - రేవంత్ కు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు
## - పట్టణంలో భారీ ప్రదర్శన బాణాసంచా కాల్చిన బీసీ నేతలు



కల్లూరు, మార్చి 18 (తెలంగాణ పత్రిక):అసెంబ్లీ లో 42% బిసి రిజర్వేషన్ బిల్ ను ప్రవేశపెట్టి ఆమోదింపచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపాయి. పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి బస్టాండ్ సెంటర్లో బాణాసంచా కాల్చారు. మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గాదే చెన్నకేశవ రావు మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీలకు కార్పొరేషన్ ద్వారా 6 వేలు కోట్ల రూపాయలు నిధులు కేటాయించడం ద్వారా యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. రాజీవ్ యువ వికాసం ద్వారా యూత్ అభ్యున్నతికి ఖర్చు చేయటం హర్షించదగ్గ విషయం అన్నారు. శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆదేశాలు మేరకు సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ, సత్తుపల్లి పట్టణం ఆధ్వర్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి సత్తుపల్లి బస్టాండ్ రింగ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు...ఆనాడు భారత్ జోడో యాత్ర లో బిసి రిజర్వేషన్ 42% ఇస్తాను అని జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు మాట నిలబెట్టుకొన్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీ లు ప్రవేశ పెట్టటం మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక నూతన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రాజీవ్ యువ వికాస్ పథకం ప్రవేశపెట్టిన ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కు, సహకరించిన సహచర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, శాసనసభ్యురా లు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ గారు ఎస్టీ, ఎస్సి, మైనారిటీ నాయకులు సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, 5 మండలాల యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

# బీసీలకు న్యాయం చెయ్యాలంటే కాంగ్రెస్ పార్టీకే సాధ్యం

## భద్రాచలం నియోజకవర్గం టీపీసీసీ మెంబర్ నల్లపు దుర్గాప్రసాద్

చర్ల మార్చి 18(తెలంగాణ పత్రిక)తెలంగాణలోని బడుగు బలహీన వర్గాలకు నేడు చారిత్రాత్మక రోజున 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బిల్లును చట్టసభల్లో ఆమోదంతో బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని భద్రాచలం నియోజకవర్గం టీపీసీసీ మెంబర్ నల్లపు దుర్గాప్రసాద్ నిరూపన అయిందన్నారు. ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బిల్లును చట్టసభల్లో ఆమోదంతో కాంగ్రెస్ పార్టీయే బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తుందన్నారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని చెప్పడానికి బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులను చట్టసభల్లో ప్రవేశపెట్టడమే దీనికి నిదర్శనం అన్నారు. బీసీ బిల్లును ఆమోదించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి, మల్లు భట్టి విక్రమార్కకి, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి, రాష్ట్ర టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కి సహచర మంత్రివర్గానికి టీపీసీసీ మెంబర్ నల్లపు దుర్గాప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.



# లక్ష్యసాధన తో చదివినప్పుడే ఉన్నత స్థాయి మార్కులు సాధిస్తారు- పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంజిరెడ్డి..




సదాశివపేట, మార్చ్ 18, (తెలంగాణ పత్రిక) జరగనున్న పరీక్షల లో లక్ష్యసాధన తో చదివినప్పుడే ఉన్నత స్థాయి మార్కులు సాధిస్తారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి అన్నారు. మంగళవారం నాడు మండలంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తంగడపల్లి యందు పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగినది ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ అంజి రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు మార్చ్ 21 నుంచి జరిగే వార్షిక పరీక్షలందు ఎటువంటి ఒత్తిళ్లకు లోను కాకుండా పరీక్షలు సజావుగా రాయాలని కోరినారు పాఠశాల యందు మేము చక్కటి ప్రణాళిక బద్ధంగా ఉదయము సాయంత్రము ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉపాధ్యాయులు అందరూ తమ అపారమైన అనుభవంతో సూచనలను ఇచ్చి పరీక్షలకు సంసిద్ధులను చేసినాము కావున అందరూ అత్యధికమైన మార్కులను సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొని రావాలని కోరినారు ఈ కార్యక్రమంలో శివలింగం,శంకర్రావు రాములు,దేవిదాస్,సంతోష్ కుమార్,మురళీ కృష్ణ,శ్రీదేవి, కల్పన మేడం,సిఆర్పి నాగరత్నంహో పాల్గొన్నారు


# భగవంతు రెడ్డికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతల

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చ్ 18.వలిగొండ మండలం లోని సంగెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బద్దం సంజీవరెడ్డి తండ్రి బద్దం భగవంతు రెడ్డి సోమవారం సాయంత్రం మృతి చెందాడు. కాగా వలిగొండ మండల కాంగ్రెస్ నేతలు భగవంతు రెడ్డి పార్థివదేహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, వలిగొండ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, సీనియర్ నాయకులు బత్తిని సహదేవ్, నాయకులు చిలుకూరు సత్తిరెడ్డి, కొండూరు భాస్కర్, కాసుల వెంకటేశం, కొండూరు సాయి, పాలకూర వెంకటేశం, ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు ఇచ్చిన సేఫ్ జిన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పై చర్య తీసుకోవాలి...

## - డిస్ట్రిబ్యూటర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి- స్పందించని మండల వ్యవసాయ అధికారులను సస్పెండ్ చేయాలి-సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్





జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,18 (తెలంగాణ పత్రిక): జయ శంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల శివారులో ని కసర వేణి కుమార్ అనే రైతు ఒక ఎకరం నర భూమిలో సేఫ్ జీన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు ఇచ్చిన వెయ్యి పది విత్తనాన్ని వరి నాటు వేయడం జరిగింది.

ఈ పొలంలో వరి గొలుసులకు బదులు తెల్లబొంతు వచ్చినది రైతు నేను వేసిన వరి పొలంలో వరి గొలుసులు రావడం లేదని వ్యవసాయ అధికారికి డిస్ట్రిబ్యూటర్ కు తెలియజేసినాడు కానీ పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిన డిస్ట్రిబ్యూటర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పట్టించుకోని వ్యవసాయ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం. వరి పొలాన్ని సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా కార్యదర్శిగా సందర్శించడం జరిగింది పొలాన్ని పరిశీలించడం జరిగింది పెట్టుబడి పెట్టి పొలం పండుతది ఆశపడ్డ రైతుకు నిరాశ మిగిలింది పెట్టిన పెట్టుబడి రాదు వారి గొలుసులు పొలం విడవదు ఇలాంటి కంపెనీలకు పర్మిషన్ ఇచ్చిన ప్రభుత్వం జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతుకు నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక పండించిన పంటకు పెట్టుబడి ఎల్లక అప్పుల పాలై ఆత్మహత్య చేసుకుంటున్నారు ఇది ప్రభుత్వ వైఫల్యం తప్ప మరొకరు కాదు... తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఆందోళన కొనసాగిస్తామని అన్నారు. జీడి రాజు రైతు కసర వేణి కుమార్ పాల్గొన్నారు

# ఎయిడ్స్ వ్యాధి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి:సీడీపీవో ప్రేమలత



ఏటూరునాగారం మార్చి 18 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ సౌజన్యంతో కస్తూరిబాయిమహిళామండలి ఆధ్వర్యంలో ఏటూరునాగారం డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో యువతకు లైంగిక వ్యాధులపై అవగాహన సమావేశం జరిగింది. మొదటగా అతిధులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. రేణుక అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏటూరునాగారం ఐడీసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో ఈపి ప్రేమలత మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజం లో యువత విలువలతో కూడిన జీవితాన్ని పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రేమ, వ్యామోహం మాటున యువత చెడు దారిలో పయనించకుండా నిగ్రహశక్తిని పెంపొందించుకొని జీవితంలో స్థిరపడిన తర్వాతనే వివాహం చేసుకొని జీవిత భాగస్వామితో మాత్రమే ఆనందంగా జీవించాలని, లేకుంటే అపరిచితులతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎయిడ్స్ వ్యాధికి గురయ్యే ప్రమాదం పొంచి ఉందని హితవుపలికారు. భారతదేశ భవిష్యత్తు యువత పైనే ఉందని, యువత శారీరక సుఖాల కోసం పెడత్రోవ పట్టకుండా, లైంగిక విషయాల పట్ల అవగాహన పెంచుకొని, సన్మార్గంలో ప్రయాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం విశిష్ట అతిధిగా విచ్చేసిన నెహ్రూ యువ కేంద్ర వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండి, ఆరోగ్యవంతమైన సమాజం కోసం యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దిశ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్రిసోర్స్ పర్సన్ గా కె.జ్యోతి హాజరై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఎయిడ్స్ వ్యాప్తి మార్గాలు, దాని నివారణ కొరకు పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు. అదేవిధంగా హెచ్ ఐ వి వ్యాధిగ్రస్తుల పట్ల సమాజం చులకన భావంతో చూడకుండా వారికి ఆత్మీయతను పంచాలని పిలుపునిచ్చారు. మరో రిసోర్స్ పర్సన్ డా. ఆకులపెల్లి మధు ఈ కార్యక్రమం లో పాల్గొన్న యువతకు వివిధ అంశాల పైన అవగాహన కల్పించారు. వివిధ సంఘాల నుండి విచ్చేసిన బాధ్యులకు, కార్యక్రమంలో పాల్గొన్న యువతకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా మహిళా మండలి అధ్యక్షురాలు కొమరగిరి సామ్రాజ్యం, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రోగ్రాం డా. సిహెచ్ వెంకటయ్య, ఐటిడిఏ నుండి స్పోర్ట్స్ ఆఫీసర్ శ్యామలత, అడ్వకేట్ బానోత్ మహేందర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగము నుండి, ప్రొటెక్షన్ ఆఫీసర్, ఎన్.హరికృష్ణ, ఓ ఆర్ డబ్ల్యూ బి. రాజు, ఐసిటీసీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, డిగ్రీ కళాశాల అధ్యాపకుల బృందం పాల్గొన్నారు . అనంతరం వివిధ యువజన సంఘాల నుండి విచ్చేసిన బాధ్యులకు, కార్యక్రమంలో పాల్గొన్న యువతకు సర్టిఫికెట్లు అందజేశారు.

# మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## - ఉపాధ్యాయ, ఉద్యోగుల బకాయిలు ఇవ్వాల్సిందే- ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ ను తీర్చాల్సిందే-డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బాకీ చంద్రబాను



మద్దూరు, మార్చి 18, (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు బకాయి పడిన ఐదు డీఎలను 2023 జూలై నుండి అమలు చేయాల్సిన పిఆర్సిని అడగొద్దని ప్రతినెల జీతాలు ఇవ్వడం కష్టమని ముఖ్యమంత్రి ప్రకటించడాన్ని డెమొక్ర టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బాకీ చంద్రభాను తీవ్రంగా ఖండించారు. మద్దూర్ మండలం రేబర్తిలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగులవి గొంతెమ్మ కోరికలు కాదని వారికి రావలసిన న్యాయమైనటువంటి బకాయిలను అడుగుతున్నామని తెలిపారు. ఈ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉపాధ్యాయ ఉద్యోగుల ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేటి వరకు 15 నెలలు గడిచిన ఒక్క సమస్యను కూడా పరిష్కరించకపోవడం చాలా బాధాకరమన్నారు. అసెంబ్లీకి హాజరు కానప్పటికిని వారికి జీతభత్యాలు అందిస్తున్న ప్రభుత్వం విద్యార్థుల ప్రజల బాగుకోరి పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయ, ఉద్యోగులకు వారికి రావలసిన బకాయిలను చెల్లించకపోవడం గమనార్హం అని తెలిపారు.ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో, ప్రజల భాగస్వాములుగా ఉన్నారని వారి సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వం యొక్క బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్నటువంటి దాదాపు 8,000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పట్టించుకోకపోవడం వల్ల ఆ ప్రభుత్వం చేయలేని న్యాయమైన కోరికలను ఈ ప్రభుత్వం చెల్లిస్తుందని అనుకుంటే ఈ ప్రభుత్వం కూడా చెల్లించకపోవడం చాలా బాధాకరం అని తెలిపారు. కావున ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న బకాయిలన్నిటిని విడుదల చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల బాధ్యులు నరసింహులు, మల్లేశం, సంపత్ కుమార్, ఎండి రఫత్ ఉమర్, ప్రశాంత్, రాజశేఖర్, తిరుమలేశు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుపురుగుల కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన విద్యార్థులు

వెల్దుర్తి, మార్చి 18, (తెలంగాణ పత్రిక ):మెదక్ జిల్లా వెల్దుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు మంగళవారం క్షేత్ర పర్యటన నిర్వహించారు. విద్యార్థులకు బడి బయట వివరాలను తెలియజేసే విధంగా మహమ్మద్ నగర్ తండా లోని పట్టుపురుగుల కేంద్రాన్ని సందర్శించారు. పట్టుపురుగుల తయారీ విధానాన్ని వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ క్షేత్ర పర్యటనలు విద్యార్థుల్లో ఒత్తిడిని తొలగించడంలో సహాయ పడతాయని విద్యా సమూపార్జనకు తోడ్పడతాయని అన్నారు. పాఠ్యపుస్తకాలతో చర్చించిన భావాలను ప్రత్యక్షంగా అనుభవించడానికి పరస్పర చర్య ద్వారా కొత్త జ్ఞానాన్ని పంపి పెంపొందించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాసరావు, నరసింహారెడ్డి, అర్చన, చార్లీ, నవనీత, శైలజ, జయసుధ, వాణిశ్రీ, విజయ్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.




## వ్యక్తిగత దూషణలు కాదు

# అభివృద్ధిపై వివరణ ఇవ్వండి



ఏటూరునాగారం మార్చి18 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎండి ఖాజా పాష అధ్యక్షతన పత్రికా మరియు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గడదాసు. సునీల్ కుమార్, మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడినారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి ప్రజా క్షేత్రం నుండి పారిపోయి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతంపై మొసలికన్నీరు కార్చిన సీతక్క కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆమె కూడా మంత్రి అయినారు. కానీ వారు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నో అంశాలపై ప్రశ్నించారు. వాటిని పట్టించుకోని పరిష్కరించాలని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని లేకుంటే ప్రజా క్షేత్రంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం కష్టం అవుతుందని,తేదీ 15.03.2025 నాడు పత్రిక సమావేశం పెట్టి ఈ నియోజకవర్గంలో జరుగుతున్న అవక తవకలపై మా జిల్లా పార్టీ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మీ నరసింహ రావు పత్రికా సమావేశంలో నిలదీయడం జరిగింది. దానిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు దుమ్మడికాయలు దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు లక్ష్మణ్ బాబు పై వ్యక్తి గతంగా దూషణలు చేయడం సరికాదని వారు ఖండించినారు. బీఆర్ఎస్ పార్టీ 9/2 సంవత్సరాల అధికార కాలంలో ఎంత అభివృద్ధి జరిగింది. ఎన్నో అంశాలపై ఈ ప్రాంతం ఎంత ఎదిగింది అనే దానిమీద వారు చెప్పారు బీఆర్ఎస్ పార్టీ కాలంలో టూరిజం ఎంతడెవలపుమెంట్ అయింది ఎన్ని రోడ్లు వచ్చినయో ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి రోడ్డు సౌకర్యం మరియు మండలాల నుండి మండలాల వరకు డబల్ రోడ్లు ప్రతి గ్రామంలో రోడ్లు నీటి సౌకర్యం 24 గంటల కరెంటు రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారని14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనల ప్రజలకు ఒరిగింది ఏమి లేదని వారు విమర్శించారు. కాంగ్రెస్ వాళ్లు నైతిక విలువలు మరిచి వ్యక్తిగత దూషణలు చేస్తే మేము కూడా అంతకంటే రెట్టింపు స్థాయిలో దూషణలు చేస్తామని మీరు భరించలేరని మీరు ఎన్ని నటన కార్యక్రమాలు చేసి ఎన్ని నాటకాలు ఆడి మీరు ఏ స్టేజికి నుంచి ఏ స్టేజ్ కి వచ్చారో తెలంగాణ ప్రజలందరికీ తెలుసుననిఇప్పటికైనా మీరు పద్ధతులు మార్చుకోకుంటే ప్రజా అగ్రహానికి గురికాక తప్పదని వారుహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి,తాడూరి రఘు, పిఏసీఎస్ చైర్మన్ కూనూర్ అశోక్ గౌడ్ ,మాదరి రామయ్య, దన్నపునేని కిరణ్, దొడ్డ కృష్ణ, కుమ్మరి చంద్రబాబు, ఈసం రామ్మూర్తి,జాడి భోజరావు,సప్పిడి రామ్ నరసయ్య, ఎండి వాలీ బాబా,కావేరిచిన్నికృష్ణ,దేవులపల్లి సమ్మయ్య,కాళ్ల రామకృష్ణ, గ్యారే ఆనందు,మాధరి రాంబాబు,ఆతుకూరి రాంబాబు,బట్టు రమేష్, చాపెల్లి చంద్రమౌళి, వావిలాల ముత్తయ్య,నాగసాగర్, ఎండి ఖలీల్,కొండగుర్ల తిరుపతి,బాసాని శేఖర్, దేపాక శ్రీరాములు, నారా ప్రశాంత్,ఆకునూరి యశ్వంతు,నునావత్ భరత్,వావిలాల కిషోర్, భాష శరత్,కటుకూరి రాకేష్ రాము,రంజిత్,వంశీ,తాళ్ల పెల్లి మోహన్,పాలకుర్తి విజయ్, బట్టు కొమురయ్య, ఉప్పల బాలకృష్ణహరిరాజు,అంతటి సతీష్,సోదారి రమేష్, జూపాక నవీన్,వావిలాల రామ్ నర్సయ్య బూర వెంకన్న తదితరులు పాల్గొనడం జరిగింది.

# అగ్రవర్ణ పేద యువతకు రాజీవ్ యువ వికాస్ పథకం వర్తింప చేయాలి

## - రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి దొనూర్ పాండురంగారెడ్డి



సదాశివపేట, మార్చి 18, (తెలంగాణ పత్రిక): నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అగ్రవర్ణ కులాల్లోని పేద యువతకు కూడా వర్తింపచేయాలని రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి దొనూరు పాండురంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో భాగంగా 5 లక్షల మంది యువతకు రూ. 6వేల కోట్లతో చేపడుతున్నారని, అయితే ఈ రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అగ్రవర్ణ కులాల్లోని పేద యువతకు అవకాశం కల్పించకపోవడంతో తీవ్రంగా అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. కులాలతో సంబంధం లేకుండా పేదరికమే లక్ష్యంగా ఏర్పాటు చేయాల్సిన యువ వికాస పథకాన్ని కులం పేరుతో అగ్రవర్ణ పేదలను పక్కకు పెట్టడం ఇది తీవ్ర నిరాశకు గురి చేస్తుందని పాండురంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రవర్ణ కులాల్లో పుట్టిన ప్రతి ఒక్కరు ధనవంతులు కారని అందులో ఉన్న పేద యువతకు, నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేదంటే అగ్రవర్ణ పేద కులాల్లోని నిరుద్యోగ యువత నిరాశ, నిస్పృహలకు గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. గత పది రోజుల క్రితమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లా మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన చంద్రశేఖర్ రెడ్డి అనే అగ్రవర్ణ పేద యువకుడు ఉద్యోగం కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో ఇద్దరు పిల్లలతో సహా భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే అని అన్నారు. ఈ సంఘటన ఒకటి చాలు అగ్రవర్ణ కులాల్లో కూడా పేద యువత, నిరుద్యోగులు ఉన్నారని తెలపడానికి నిదర్శనం అని అన్నారు. కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అగ్రవర్ణ పేదలను కూడా దృష్టిలో ఉంచుకొని ఆ నిరుద్యోగ యువతకు కూడా రాజీవ్ యువ వికాస్ పథకంలో వారిని కూడా భాగస్వామ్యులు చేస్తూ ఆ పథకాన్ని వర్తింపచేయాలని రెడీ ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి దొనూర్ పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు. లేదంటే అగ్రవర్ణ కులాల్లోని నిరుద్యోగ యువతను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు పల్వట్ల విష్ణువర్ధన్ రెడ్డి, రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర యువత ఉపాధ్యక్షుడు మనోజ్ రెడ్డి, పట్టణ రెడ్డి పరివార్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నుల పంపిణి




కల్లూరు, మార్చి 18 (తెలంగాణ పత్రిక):కల్లూరు వాస్తవ్యులు తల్లపురెడ్డి శేషిరెడ్డి కుమార్తె ఆశ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రపూర్ణ రామకిషోర్ రెడ్డి దంపతులు అందజేసిన పరీక్ష ప్యాడ్ లు, పెన్నులను మంగళవారం కల్లూరు మండలంలోని జెడ్పిహెచ్ఎస్ చెన్నూరు, మరియు జెడ్పిహెచ్ఎస్ చిన్న కోరుకొండి,పాఠశాలలు మరియు ముచ్చవరం, పాయపూర్, ఓబులరావు బంజర గ్రామాలలో పదవతరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కానున్న 150 మంది విద్యార్థులకు సర్రాబు వెంకటేశ్వరావు, షేక్ చాంద్ సాహెబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చెన్నూరు, చిన్నకోరుకోండి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పోట్రు మధుసూదన్ రావు, వై. రమణయ్య, పాఠశాల సిబ్బంది, యం. నాగేశ్వరావు, యం. కృష్ణారావు, దంతలా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆశ్రీ ఫౌండేషన్ భాద్యులు ప్రపూర్ణ కిషోర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం 'ఎల్ఆర్ఎస్' ఎత్తివేయాలి

## - రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జంగం రాజలింగం


సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 18 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ను వెంటనే ఎత్తివేసి.. ఉచితంగా రెగ్యులర్ చేస్తూ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగించాలని రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జంగం రాజలింగం డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం అంతంత మాత్రం కొనసాగుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పేరుతో ప్లాట్ల యజమానులను నిలువు దోపిడీ చేయడానికి కంకణం కట్టుకున్నట్టు కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో 25 లక్షల పైగా దరఖాస్తులు చేసుకున్నటువంటి ప్లాట్ల యజమానులను భయాందోళనకు గురి చేస్తూ రిజిస్ట్రేషన్ నిలిపివేయడం... ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రభుత్వ ఖజానా నింపుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నికల ముందు ఉచితంగా రెగ్యులర్ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి నేడు గద్దెనెక్కిన తర్వాత ఎల్ఆర్ఎస్ పేరుతో ఖజానా నింపుకోవడానికి ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఉచితంగా రెగ్యులర్ చేస్తూ ప్లాట్ల యజమానులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు రియల్ ఎస్టేట్ రంగంపై జీవనం కొనసాగిస్తుంటే వారి జీవనోపాధిని దెబ్బతీసి హైడ్రా పేరుతో, ఎల్ఆర్ఎస్ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని పూర్తిగా దెబ్బతీశారని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి రియల్ ఎస్టేట్ ను బ్రతికించడానికి ఉచితంగా రెగ్యులర్ చేయాలని... తీరుమారని పక్షంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి రియల్ ఎస్టేట్ వ్యాపారులు అందరూ స్థానిక సంస్థలు ఎన్నికల్లో కచ్చితంగా గుణపాఠం చెప్తారని, ఎంతోమంది ప్లాట్ల యజమానులు వారి పిల్లల చదువుల కోసం పిల్లల పెళ్ళిళ్ళ కోసం ప్లాట్లు కొనుగోలు చేసి పెట్టుకుంటే నేడు అసలే వ్యాపారం లేని సమయంలో ఎల్ఆర్ఎస్ పేరుతో నిలువు దోపిడీ చేస్తూ ప్లాట్ల యజమానులకు గుదిబండ లాగా మారిందన్నారు. ఈమేరకు సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు .



# చదువుకోవడానికి భయపడనవసరం లేదు

## ఇష్టంతో కష్టపడి చదవాలి-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





ఏటూరునాగారం(ములుగు) మార్చి18 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: విద్యార్థిని విద్యార్థులు చదువుకోవడానికి భయపడవద్దని, ఇష్టంతో కష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం ఏటూరు నాగారం మండలం ఆకుల వారి ఘనపురం లోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థులకు అందిస్తున్న భోజనశాల, వంటగదిని, సరుకుల స్టోరేజీ గదిని తనిఖీ చేశారు. సరుకులను వాటి బ్రాండ్ ను, నాణ్యతను, గడువు తేదీని పరిశీలించారు. వంట గదిలో శుభ్రత పాటించాలని, పరిశుభ్రత, నాణ్యతతో భోజనం తయారు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. నిర్దేశించిన కంపెనీలకు చెందిన స్టాక్ ను మాత్రమే వినియోగించాలని తెలిపారు. భోజనం రుచి, నాణ్యతను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఏ సమయానికి ఏయే ఆహారం ఇస్తున్నారని విద్యార్థులను అడిగారు. కామన్ డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు అన్ని రకాల పోషకాహారంతో కూడిన ఆహారాన్ని అందజేస్తున్నారని తెలిపారు. వివిధ రకాల విటమిన్ల, ప్రోటీన్లతో కూడిన ఈ ఆహారాన్ని కచ్చితంగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి సుఖ జీవితం పొందాలంటే విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ప్రతిరోజు నాలుగైదు గంటలు చదువుపై శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రతి విద్యార్థి సమయాన్ని వృధా చేయకుండా విద్యను అభ్యసించాలని, తెలియని విషయాలను ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవాలని అన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించడానికి నూతన విద్యా బోధన విద్యార్థులకు బోధించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. చదువులో రాణిస్తామో



రాణించమనే భయాన్ని తొలగించుకొని, ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులు కన్న కలలను విద్యలో రాణించి నిజం చేయాలని అన్నారు. యువతి యువకులు విద్యారంగంలో తమ ప్రతిభను కనబరిస్తే అన్ని రంగాల్లో రాణించవచ్చుని, వచ్చిన అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాలలో అగ్నిపత్ 2025- 26 సంవత్సరంలో భారత సైన్యంలో చేయడానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే విధానంపై అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగాకలెక్టర్ హాజరై మాట్లాడుతూ యువత తమలోని ప్రతిభ కనపరిస్తే మన దేశం లోనే కాకుండా ఇతర దేశాలలో సైతం ఉద్యోగాలు పొందే అవకాశాలు వస్తాయని, యువత ఏదో ఒక రంగంలో విద్యను అభ్యసించడానికి చొరవ చూపాలని సూచించారు. భారత సైన్యంలో చేరడానికి ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సైతం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు కష్టపడితేనే అన్ని ఫలాలను పొందుతారని అన్నారు. భారత సైన్యంలో చేరడానికి అవిహహాత యువతకు ముందుకు రావడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు.

# లే అవుట్ క్రమబద్ధీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

## జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..




జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి18, (తెలంగాణ పత్రిక): జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఎల్ ఆర్ ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియపై లే అవుట్స్ ఓనర్లు, లైసెన్స్ సర్వేయర్లు, డాక్యుమెంట్ రైటర్స్ తో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్ ఉన్న ఎల్ఎర్ఎస్ (లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం) అమలులో వేగం పెంచాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ పథకం ద్వారా ఈ నెలాఖరు వరకు ఫీజు చెల్లింపులో ప్రభుత్వం 25 శాతం రాయితీ అవకాశం కల్పించిందని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. ప్లాట్ కొనుగోలుదారులకు ఈ రాయితీని మార్చి 31 వరకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. దీంతో పాటు వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకోని వారికి, లే అవుట్ లో పెద్ద సంఖ్యలో విక్రయం కాకుండా ఉన్న ప్లాట్ల రెగ్యులరైజేషన్ వంటి పలు వెసులుబాట్లు కల్పించినట్లు తెలిపారు. ఒక లే అవుట్ లో 10 శాతం ప్లాట్లు రిజిస్టర్ అయి ఉంటే, మిగిలిపోయిన 90 శాతం ప్లాట్లకు ఎల్అర్ఎస్ పథకంలో రెగ్యులరైజేషన్ కు అవకాశం కల్పించారని, అలాంటి వారికి కూడా మార్చి 31 వరకు 25 శాతం రాయితీ పొందే అవకాశం ఉందని తెలిపారు. ప్లాట్లు కొనుగోలు చేసి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా 31 లోగా ఎస్ఆర్ఎస్ చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తిస్తుందని అన్నారు. ప్రజలు, గత నాలుగు సంవత్సరాల నుంచి ఎల్ఆర్ఎస్ కొరకు ఎదురు చూస్తున్నారని, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎల్ఆర్ఎస్ అమలులో పలు వెసులుబాట్లు కల్పిస్తున్న నేపథ్యంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఎల్ఆర్ఎస్ పథకాన్ని సులభతరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పనిచేయాలనిదిశా నిర్దేశం చేశారు. ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎస్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కోసం సంబంధించి ఏదేని సలహాలు కొరకు మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 26.8.2020న ఎల్ ఆర్ ఎస్ కు 8312 ఇంటి ప్లాట్లు, 60 లే అవుట్స్ కు దరకాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే 4909 మందికి క్రమబద్ధీకరణ సమాచారం అందినట్లు తెలిపారు. మిగిలిన దరకాస్తులు రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతి రాజ్ శాఖల అధికారులు విచారణ చేయనున్నారని అన్నారు. లే అవుట్స్ ఓనర్లు, లైసెన్స్ సర్వేయర్లు, డాక్యుమెంట్ రైటర్లు సిటిజన్ లాగిన్ లో సాంకేతిక పరమైన ఇబ్బందులు వస్తున్నాయని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సబ్ రిజిస్ట్రార్ రాము, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, టిపిఓ సునీల్, లే అవుట్ ఓనర్లు, లైసెన్స్ సర్వేయర్లు, డాక్యుమెంట్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ లైఫ్ పాలసీ ద్వారా యాక్స్ డెంట్ లో చనిపోయిన కాంట్రాక్టు కర్మికునికి ఇరువై లక్షల రూపాయలు అందజేసిన ఎస్ బి ఐ ఆర్.యం సత్యనారాయణ




కొత్తగూడెం ఆర్సి మార్చి 18 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పోస్టాఫీసు ఈ రోజు పోస్టాఫీస్ యస్.బి.ఐ బ్రాంచ్ నందు గతంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుడు వారి పిల్లల కోసం ఐదు సం యస్.బి.ఐ లైఫ్ ప్రీమియం తీసుకొని ఒక సం కాలం ప్రీమియం చెల్లించారు అనుకోకుండా ఒక యక్స్ డెంట్ లో చనిపోవడం జరిగింది అతనికి ఈ పాలసీ ద్వారా ఇరువై లక్షల రూపాయలు వారి భార్యకు ఆర్.యం సత్యనారాయణ అందించడం జరిగింది ఈ కార్యక్రమములో సత్యనారాయణ మాట్లాడుతూ వారి పిల్లల కోసం పాలసీ కట్టి ఒక సం అవుతుంది మిగిలిన నాలుగు సం కట్టవలసిన అవసరం లేదు వారి పిల్లలకు పద్దెనిమిది సం నిండిన వెంటనే పాలసీ మ్యేచురివాల్యూ రావడం జరుగుతుందని, యస్.బి. ఐ పాలసి కట్టిన కాస్తమర్లు ప్రతి సం మి ప్రీమియం మి యాక్టీవ్ గా ఉంచుకొని మి కుటుంబానికి భరోసా అవ్వండి ,ప్రజలు అందరూ కూడా ఈ పాలసీని సద్వినియోగం చేసుకోవాలని ఆర్.యం సత్యనారాయణ తెలిపారు ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ బిజినెస్ డెవలప్మెంట్ రమేష్, యస్.బి.ఐ.పి.ఓ.ఏ బ్రాంచ్ మేనేజర్ బి.రవి కుమార్,యస్.బి.ఐ లైఫ్ ఏరియా మేనేజర్ కిషోర్,యస్.బి.ఐ లైఫ్ బి.డి.యం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సంస్కారం...పోటీపడి చదివి ఉన్నత స్థాయి ర్యాంకులు సాధించాలి...

## వీడ్కోలు సమావేశంలోనూతన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రవీంద్రనాథ్....



సదాశివపేట, మార్చి 18 (తెలంగాణ పత్రిక)సదాశివపేట మార్చి 18..హా ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థులకు చదువుతోనే సంస్కారం ఏర్పడుతుందని జరగనున్న పరీక్షలలో పోటీపడి చదివి ఉన్నత స్థాయి ర్యాంకులు సాధించాలని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. రవీంద్రనాథ్ అన్నారు. మంగళవారం నాడు స్థానిక బసవసేవదన్ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకుహా వీడ్కోలు సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్ రవీంద్రనాథ్ సార్ అధ్యక్షత వహించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందమంతా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జరగనున్న పరీక్షలలో విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్పులు సాధించి చదివిన పాఠశాలకు తల్లిదండ్రులకు గుర్తింపు తేవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో 9వ తరగతి విద్యార్థులు, పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశంలో నిర్వహించి, 9వ తరగతి విద్యార్థులు, పదవ తరగతి విద్యార్థులు మాట్లాడడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందమంతా కూడా మాట్లాడి, విద్యార్థులను ఆశీర్వదించి, వారికి జ్ఞాపికను హాల్ టికెట్ ను, పెన్నులను బౌకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలోహా పదవ తరగతి విద్యార్థులుహా వారి పాఠశాలతో ఉన్న అనుభవాలను, ఉపాధ్యాయులతో వారికున్నటువంటి సాన్నిహిత్యాన్ని, ప్రేమను మాటల్లో, పాటలతో, కవితలతో, చివరికి ఏడుపుతో కూడా వ్యక్తపరిచినారు. ఈ పాఠశాలను మేము మరువబోమని, మంచి మార్కులు సంపాదించి, పాఠశాలకు, మంచి పేరు తెస్తామని , తల్లిదండ్రులకు కూడా మంచి పేరు తెచ్చి, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదుగుతామని ధీమా వ్యక్తం చేసినారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను ఆశీర్వదిస్తూ, మంచి మార్కులతో పాసై, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకుని వచ్చి, ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, జి. సంగమేశ్వర్ యాదవ్ సార్, ఎస్. రవికుమార్ సార్, పదో తరగతి క్లాస్ టీచర్స్హా ఎంఏ వేదావ్రత్,హా పి వినోద్ రెడ్డి, షేక్ ఆహ్మద్ అలీ,హా 9వ తరగతి క్లాస్ టీచర్స్ శ్రీమతి అర్షియాహా తపస్సుం, శ్రీ టి. అనంత రామ్ సార్, శ్రీమతి డి. లత మేడం మరియు పాఠశాల ఉపాధ్యాయులందరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న చాలా ప్రధాన ఉపాధ్యాయులు ఆర్ రవీంద్ర నాథ్..2. విద్యార్థులకు హాల్ టికెట్ అందజేస్తున్న ప్రధాన ఉపాధ్యాయులు రవీంద్రనాథ్

# అగ్ని ప్రమాద బాధితుడికి 25,000 రూపాయల విలువైన సామాగ్రి అందజేత



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( మార్చ్ 18):జహీరాబాద్ పట్టణంలో ఆదివారం రోజు అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ వల్ల సంబంధించిన అగ్నిప్రమాదంలో జహీరాబాద్ పట్టణానికి చెందిన మారుతికి సంబంధించిన కార్పెంటర్ దుకాణం పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది షాపులో ఉన్న మొత్తం సామాగ్రి తో పాటు పాటు తన ద్విచక్ర వాహనం కూడా కాలిపోయి బూడిద అయ్యింది బ్రతుకుతెరువు కోల్పోయి దీనావస్థలో ఉన్న మారుతికి అండగా నిలబడి సహాయం అందించాలని సదుద్దేశంతో నామ సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు నామారవి కిరణ్ తాను చదువుకున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయం పదవ తరగతి పూర్వ విద్యార్థులకు(1999 బ్యాచ్) సామాజిక మాధ్యమాల ద్వారా ఇట్టి విషయాన్ని తెలపడం జరిగింది నామ రవికిరణ్ తో పాటు వారి మిత్రులు ఇట్టి విషయంపై తక్షణమే స్పందించి ఈరోజు బాధితుడు మారుతికి 25 వేల రూపాయల విలువైన వడ్రంగి పరికరాలను అందజేయడం జరిగింది మారుతి మాట్లాడుతూ కష్టకాలంలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న తనను ఆదుకున్నందుకు శ్రీ సరస్వతీ శిశు మందిర్ (1999 బ్యాచ్)పూర్వ విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అల్లాడి వేణుగోపాల్ గొల్ల ప్రభాకర్ యాదవ్ పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మ్యాథమెటిక్స్ డే



గజ్వేల్ టౌన్, మార్చి 18,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ వారు, ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ డేను మంగళవారం నిర్వహించారు.బీఎస్సీ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం, మూడో సంవత్సరం విద్యార్థినులకు మ్యాథ్స్ సబ్జెక్టు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ తరగతుల విద్యార్థినులు పై ప్రాముఖ్యతను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య అనిత అబ్రహం మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం ద్వారా విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కళాశాల మ్యాథ్స్ విభాగాధిపతి డాక్టర్.సరోజ మాట్లాడుతూ మ్యాథమెటిక్స్ డే ప్రాముఖ్యతను వివరించారు. గణిత శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్. శ్రీలత గారు మాట్లాడుతూ 22/7 గురించి సవివరంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీలత ,అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రామంలో సీసీ రోడ్డు మరియు డ్రైనేజ్ పనులు ప్రారంభం



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 18రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి సహాయ సహకారాలతో ఎంజిఎన్ఆర్జిఎస్ నిధులతో నేరేడుచర్ల మండల పరిధిలోని సోమవారం గ్రామంలో 20 లక్షల రూపాయలతో సిసి రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులను సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ రహీం ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కే రహీముద్దీన్ కృష్ణారావు , నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెదపంగ అజయ్ , సోమవారం గ్రామ శాఖ అధ్యక్షులు పెదపంగ ప్రవీణ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తార్ , వెంకయ్య ,అజీద్ , మామిడి శ్రీను , గోపి , సైదులు , వెంకటేశ్వర్లు , విజయ్ , గఫర్ , నహీం , ఈశ్వర్ , వెంకన్న పాల్గొన్నారు.

# రామాలయం, పార్వతి భీమలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు



హుజూర్ నగర్, నియోజక వర్గ ఇన్చార్జి మార్చి 18 (తెలంగాణ పత్రిక)హుజూర్ నగర్ పట్టణములోని శ్రీ వేణుగోపాల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానము యొక్క హుండీలను మంగళవారము తెరిచి లెక్కించారు. స్థానిక రామాలయములో గోపాలాపురం ఆంజనేయ స్వామి దేవాలయ ఈఓ టీవి చలపతి పర్యవేక్షణలో తెరిచి లెక్కించగా 12 నెలలకు గాను జాతర ఉత్సవాలు కలుపుకొని రూ.53,535-00 లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. ఇట్టి లెక్కింపు కార్యక్రమములో ఆలయ స్థానాచార్యులు ముడుంబ వెంకట నర్సింహాచార్యులు అర్చకులు నరగిరినాధుని నర్సింహాచార్యులు, మురళీకృష్ణమాచార్యులు, కోట సూర్య ప్రకాష్ రావు, పొనుగుబాటి అశోక్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, అరవింద్ రెడ్డి, వంకాయల పద్మ, భారతమ్మ తదితర భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా హుజూర్ నగర్ పట్టణములోని శ్రీ పార్వతీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానము

యొక్క హుండీలను మంగళవారము తెరిచి లెక్కించారు. స్థానిక శివాలయములో గోపాలాపురం ఆంజనేయ స్వామి దేవాలయ ఈఓ టీవి చలపతి పర్యవేక్షణలో తెరిచి లెక్కించగా 3 నెలల 15 రోజులకు గాను శివరాత్రి ఉత్సవాలు కలుపుకొని రూ.43,289-00 లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. ఇట్టి లెక్కింపు కార్యక్రమములో ఆలయ అర్చకులు రెంటాల రవి శర్మ, కంచర్ల అరవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పొనుగుబాటి అశోక్, చిన్నం సురేశ్, స్వామి వంకాయల పద్మ, భారతమ్మ తదితర భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల లో ఇంగ్లీష్ ల్యాబ్ ప్రారంభం

## పాల్గొన్న జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి

గజ్వేల్ రూరల్, మార్చి 18,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ మండలం బూర్గుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛంద సంస్థలైన లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ,టివైఆర్ ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన నూతన ఇంగ్లీష్ ల్యాబ్, లైబ్రరీని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పదవ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పుస్తకాలను జిల్లా విద్యాధికారి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే వార్షిక పరీక్షలను ఎలాంటి ఒత్తిడి లేకుండా రాయాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బాగా చదివి మంచి ఫలితాలను సాధించాలని, అదేవిధంగా జీవితంలో ఒక మంచి లక్ష్యం పెట్టుకొని దానిని సాధించుటకు నిరంతరం కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి,రఫీక్, అర్జున్, కవిత, ప్రసన్న లక్ష్మి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి, ఉపాధ్యాయులు పోచయ్య, స్వామి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## నేడు గ్రామపంచాయతీ కార్యాలయంలో తై బజార్ వేలం పాట



నార్సింగి మార్చ్ 18 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో బుధవారం నాడు ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారి,స్థానిక ఎంపిడిఓ ఆనంద్ ఆధ్వర్యంలో తై బజార్ వేలం పాట నిర్వహిస్తున్నట్లు నార్సింగి గ్రామ పంచాయితీ కార్యదర్శి నాగ భూషణం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్థిక సంవత్సరం 2025 -26 కు తై బజార్ -మార్కెట్ కు సంబంధించి నిర్వహించే వేలం పాట లో పాల్గొనేవారు ముందుగా 50 వేల రూపాయలు డిపాజిట్ చేయాలని సూచించారు. ఆసక్తి గల గుత్తేదారులు,గ్రామ ప్రజలు పాల్గొనాలని కోరారు.

## కేసీఆర్ రాజీనామా చేయాలి
### - గజ్వేల్ యువకుల డిమాండ్



గజ్వేల్ టౌన్, మార్చి 18,(తెలంగాణ పత్రిక): ఓట్లేసి గెలిపించిన ప్రజలకు సేవ చేసే బాధ్యత గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ కు లేదా అని గజ్వేల్ యువకులు ప్రశ్నించారు. కేసీఆర్ సృష్టించిన సమస్యలకు ఆయనే పరిష్కారం చూపాలని యువకులు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే బాధ్యతలు గుర్తు చేస్తూ, మల్లన్న సాగర్ యువకులు ఓపెన్ లెటర్ రాసి నిరసన తెలిపారు. కేసీఆర్ అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేసి ఇతరులకు అవకాశం ఇవ్వాలని లేకపోతే ఫార్మ్ హౌస్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

## సీసీరోడ్డు పనులను ప్రారంభించిన సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి



సదాశివపేట, మార్చి 18, (తెలంగాణ పత్రిక):టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో వెంకటాపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఇరవై ఒక్క లక్ష 25 వేలతో సీసీ రోడ్డు పనులను మంగళవారం సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డితో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దన్న, తాజా మాజీ ఎంపీటీసీ ఒగ్గు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కృష్ణ, వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశం, కో ఆప్షన్ సభ్యులు మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, ముగ్ధుమ్ పటేల్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఆశి రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగులపల్లి ప్రభు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నవీన్, చింటూగౌడ్, బింబాదర్ చారి, భీమ్ సేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి రూ.లక్ష విరాళం
### -కల్వకుంట్ల వంశీధర్ రావు చేయూత

నంగునూరు, మార్చి 18 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి కల్వకుంట్ల వంశీధర రావు రూ. 1,00,000 (ఒక లక్ష)ల విరాళం అందజేశారు. శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు మంగళవారం సిద్దిపేటలో వంశీధరరావును కలిసి ఆలయ పునర్నిర్మాణానికి చేయూత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి స్పందించిన వంశీధరరావు వెంటనే తన వంతు విరాళం రూ. %శ్రీ%,00, 000లు ప్రకటించి, ఆలయ కమిటీ సభ్యులకు డబ్బులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెతుకు హనుమంత రెడ్డి, గాడిపల్లి మల్లారెడ్డి, చౌడు చర్ల వెంకట్రామిరెడ్డి, బూరుగు శ్రీనివాస గౌడ్, దాసరి శ్రీనివాస్, గోనెపల్లి శివ గౌడ్, పప్పు రాజిరెడ్డి, తుపాకుల నరేశ్, చౌడు చర్ల తిరుపతిరెడ్డి, గాడిపల్లి రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యల పరిష్కారానికి... ప్రభుత్వం బడ్జెట్ సవరణ చేయాలి.!

### - బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్






సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 18 (తెలంగాణ పత్రిక): కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బడ్జెట్లో సవరణ చేయాలని భారతీయ మద్దూర్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం బిఎంఎస్ కేంద్ర రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా చేయాలని నిర్ణయించడంలో భాగంగా సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దం రాజురెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. భారత ప్రభుత్వం ఫిబ్రవరిలో సమర్పించిన బడ్జెట్లో ఆదాయపు పన్ను పరిమితిని పెంచడం ద్వారా ఉద్యోగులకు ఉపశమనం లభించిందని, సీనియర్ సిటిజనులకు టీడీఎస్ ద్వారా ఉపశమనం కల్పించి సత్కరించారు. క్యాన్సర్ వ్యాధులకు సంబంధించిన మందులపై దిగుమతి సుంకాన్ని తగ్గించి అనేకమంది వ్యాధిగ్రస్తులకు ఉపశమనాన్ని అందించినట్లు తెలిపారు. ఈ వర్కింగ్ కమిటీ స్వాగతిస్తున్న ఇన్ఫ్రాస్ట్రక్చర్ ద్వారా ఉపాధి కల్పన దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేశారు కానీ జనవరి 6 న జరిగిన ప్రీ బడ్జెట్ సమావేశంలో ఆర్థిక మంత్రికి భారతీయ మద్దూర్ సంఘ్ ఇచ్చిన సూచనలను ఆశించినంత విధంగా పూర్తిగా అమలు చేయలేదని చెప్పారు. ప్రస్తుత బడ్జెట్ నుండి 75 లక్షల మందికిపైగా ఈపిఎఫ్ - 95 పెన్షనర్లకు ఎలాంటి ఉపశమనం లభించలేదని... ఈ ద్రవ్యోల్బణ యుగంలో రూ.1000 తో జీవించడం కుదరనందున వారిలో తీవ్ర నిరాశ ఉందని వర్కింగ్ కమిటీ భావిస్తుందని.. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం కార్మికులు, వ్యవసాయ కార్మికులు, మైనింగ్ కార్మికులు వంటి అసంఘటిత కార్మికులు కూడా నిర్లక్ష్యానికి గురయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. సమర్పించిన బడ్జెట్లో 2030 నాటికి అసెట్ మానిటైజేషన్ ద్వారా 10 లక్షల కోట్లు సమీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని... అదే సమయంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ లో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం ద్వారా ప్రభుత్వ ఆస్తుల అమ్మకానికి మార్గం తెరిచి, భారతీయ మజ్దూర్ సంఘ్ కమిటీ ఇచ్చిన సూచనలను పక్కకు పెట్టిందన్నారు.

భారతీయ మజ్దూర్ సంఘ్ డిమాండ్లు...

1. ఈపిఎఫ్ - 95 యొక్క కనీస పెన్షన్ రూ.1000 నుండి రూ.5000 వెంటనె పెంచాలని... చివరకు జీతంలో 50 శాతం మరియు డీఎ రిలీఫ్ పెన్షన్ ను చెల్లించాలన్నారు. 2. ఈపీఎఫ్ జీత పరిమితిని రూ15,000 నుండి 30,000 వరకు పెంచాలి. ఈఎస్ఐ జీతం పరిమితిని రూ 21,000 నుంచి రూ 42,000 పెంచాలి. 3. ప్రభుత్వ ఆస్తుల విక్రయాలపై తక్షణమే నిషేధం విధించాలి. 4. బీమా/ ఆర్థిక రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులను నిషేధించాలి. 5. స్కీమ్ వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతం మరియు సామాజిక భద్రత కల్పించాలి. 6. అసంఘటిత కార్మిక రంగానికి బోర్డ్ లను ఏర్పాటు చేసి వాటికి తగినన నిధులను కేటాయించాలి. 7. బీడీ కార్మికులకు జీవన భృతి 4000 వెంటనే అమలు చేయాలి 8. బీడీ కార్మికులకు జీవన భృతి అప్లికేషన్ వెంటనే తీసుకొని వచ్చేలా చూడాలి సమస్యల పరిష్కారం కోసం భారతీయ మజ్దూర్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం మార్చి 1 నుండి మార్చి 10 వరకు విస్తృతంగా కార్మికులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంది కొండ రెడ్డి, సిల్వర్ కిష్టయ్య , దొంతుల మల్లేశం, కవిత, అనిత తో పాటు సుమారు 400 మంది బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు





నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 18నేరేడు చర్ల : మండల కేంద్రంలోని పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల లో మంగళవారం ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ కౌన్సిలర్లు కొణతం చిన వెంకట్ రెడ్డి, రణపంగ నాగయ్య, టౌన్ ఎస్సై రవీంద్ర నాయక్, యం పి డి ఓ శ్యామ్ సుందర్ రెడ్డి,మండల విద్యాధికారి పి. సత్యనారాయణ రెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ వార్షికోత్సవ వేడుకలు ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయం అన్నారు .సమగ్ర విద్య యొక్క ప్రాముఖ్యతను మరియు భవిష్యత్తు నాయకులను రూపొందించడంలో పాఠశాలల పాత్ర ఎంతో గోప్పదన్నారు. విద్యార్థులు మంత్రముగ్ధులను చేసే ప్రదర్శనలు, సాంస్కృతిక నృత్యాలు, నాటకీయ నృత్యాలు మరియు సంగీత కలయిక,బుర్ర కథ కళాకారులు దొంతగాని వెంకటేశ్వర్లు, పి సైదులు, ఎస్ కృష్ణయ్యల బుర్రకథ ప్రదర్శన పిల్లలను, పిల్లల తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ప్రతి ప్రదర్శన వెనుక విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల కృషి మరియు అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందని,




హాజరైన ప్రతి ఒక్కరిపై చెరగని ముద్ర వేసిందని అన్నారు. వార్షికోత్సవం గడిచిన సంవత్సరంలో సాధించిన విజయాలను జరుపుకోవడమే కాకుండా భవిష్యత్తులో మరిన్ని గొప్ప విజయాలకు వేదికను ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పి వీరబాబు, యం సైదులు, రషీద్ ఖాన్, ఎం జానకి రాములు, ఆర్ శౌరి, కే వెంకటేశ్వరరావు, ఏ అన్నపూర్ణ, ఎన్ నరసింహారావు, ఎం మాధవి, ఎం నాగమణి, ఎస్ డి అశ్రున్, ఎన్ వెంకటేశ్వర్లు, ఎం భానుమతి, వై జానయ్య, కే వెంకటరెడ్డి, బి బికోజీ, యం యాదగిరి, ఈ.రామ్మూర్తి, ఎం బాలు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు, లాలు సాహెబ్, విజయలక్ష్మి బి, సరస్వతి, వెంకటేశ్వర్లు మరియు పూర్వ విద్యార్థులు కొదమగుండ్ల నగేష్, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మా రెడ్డి పల్లిలో ఉచిత పశువుల వైద్య శిబిరం



గజ్వేల్ రూరల్, మార్చి 18 (తెలంగాణ పత్రిక):గజ్వేల్ మండలం ధర్మారెడ్డి పల్లి గ్రామంలో మంగళవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గజ్వేల్ మార్కెట్ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ప్రారంభించారు. డాక్టర్ రమేష్ బాబు అసిస్టెంట్ డైరెక్టర్ వెటర్నరీ గజ్వేల్ వారి సిబ్బందితో కలిసి పశువుల గర్భకోశ నివారణ, సాధారణ జబ్బులకు సుమారుగా 105 గేదెలు, 20 ఆవులకు చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో జాన్ వెస్లీ,పాలక వర్గ సభ్యులు నరసింహారెడ్డి, కర్ణిక రెడ్డి, నర్సాగౌడ్, యాదయ్య, సుఖేందర్ రెడ్డి,నక్క రాములు, రమేష్ గౌడ్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, గుంటుకు శ్రీను, డబ్బు గణేష్, బాలు, జగన్,కార్యాలయ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 18)జహీరాబాద్ నియోజకవర్గం లోని కోహిర్ మండలం పిచేర్యాగడి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు మరియు పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు సాంస్కృతి కార్యక్రమాలు భాగంగా విద్యార్థులు డాన్సులు గీతాలు డ్రామాలు ప్రదర్శించడం జరిగింది విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ప్రదర్శనలు వీక్షించి ఆనందించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్ల సురేష్ మాట్లాడుతూ పదో తరగతి అయిన తర్వాత ఉన్నత చదువులు చదివి మంచిగా స్థిరపడాలని మంచి ప్రవర్తన కలిగి ఉండాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులకు లక్కీ డ్రా ద్వారా బహుమతులను మాజీ విద్యా కమిటీ చైర్మన్ కృష్ణ అందజేయడం జరిగింది డ్రాలో గెలుపొందిన తల్లిదండ్రులు భారతి సమాధాన సారమ్మ బహుమతులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గురులింగ వలి శ్రీమతి ఎల్సి పద్మయ్య స్వాతి శరణప్ప కుమారి హెప్సిబా పాల్గొన్నారు

## ఆత్మ రాములును సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



నంగునూరు, మార్చి 18 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా అదనపు కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన సాదుల ఆత్మ రాములును కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాపోలు రాజబహదూర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు తిప్పని రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఉపాధ్యక్షుడు రంగు అశోక్ గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్, సందెబోయిన తిరుపతి, వంశీ తదితరులు మంగళవారం ఆత్మరాములును కలిసి అభినందించి శాలువా కప్పి సన్మా నం చేశారు.

## బిసి, ఎస్సీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం
### - వ్యక్తిగత లబ్ధి కోసం లక్ష జీఓ లను మాయం చేసిన కేసీఆర్ ప్రభుత్వం-
### మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు నరేందర్ రెడ్డి, సర్దార్ ఖాన్

గజ్వేల్ ప్రతినిధి, మార్చి18,(తెలంగాణ పత్రిక): అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదింప చేయడం చారిత్రాత్మక నిర్ణయమని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభోత్సవానికి కృతజ్ఞతగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం గజ్వేల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక న్యాయం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటూ పేదల జీవితాలలో వెలుగులు నింపుతున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా బీసీ బిల్లు ఆమోదంతో విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో ప్రాధాన్యత దక్కనున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతుండగా, అట్టడుగున నిలిచిన దళిత సమాజం ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయంగా ముందుండాలని సీఎం రేవంత్ రెడ్డి కాంక్షిస్తున్నట్లు చెప్పారు. అలాగే తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు తీర్మానించగా, చర్లపల్లి రైల్వే టెర్మినల్ కు ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు పేరును ప్రతిపాదిస్తున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని యువతను తీర్చిదిద్దే క్రమంలో రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా వివిధ రకాల ప్రోత్సాహకాలతో ఆర్థికంగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిని జీర్ణించుకోలేని కేటీఆర్, హరీష్ రావులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తుండగా,తమ ప్రభుత్వ హయాంలో లక్ష జీవోలు మాయమైన విషయాన్ని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. జీవోలలో వ్యక్తిగత ప్రయోజనాలు, లబ్ధి పొందే అవకాశాలతోనే వాటిని వెబ్ సైట్ లలో లేకుండా చేశారన్నారు.



## బద్ధం సంజీవరెడ్డి తండ్రిగారు స్వర్గస్తులైనారు, పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా నాయకులు వాకిటి

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చ్ 18. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘము, గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్ధం సంజీవరెడ్డి గారి వారి తండ్రిగారు భగవంతు రెడ్డి అనారోగ్యం వలన స్వర్గస్తులైనారు, ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, సంఘం గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.



## కోతులు, పక్షుల బెడద వలన మొక్కజొన్న రైతులు ఆందోళన.



ఎలిగేడు, మార్చ్18, (తెలంగాణ పత్రిక)– పెద్దపెల్లి జిల్లా, ఎలిగేడు మండల్, ముప్పిరితోట గ్రామానికి చెందిన సదనవేణి తిరుపతి అనే రైతు. పక్షుల బెడద వలన మైక్ ద్వారా తన పంటను కాపాడుకోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రైతు తిరుపతి మాట్లాడుతూ ఏడు ఎకరాలలో మొక్కజొన్న పంట వేయడం జరిగిందని పంటను కాపాడుకోవడం కోసం బ్యాటరీ మైక్ లో కుక్కల అరుపులు రికార్డ్ చేసి ఉదయాన్నే నాలుగు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వినిపించేలా చేయడంతో పక్షుల బెడద, కోతుల బెడద తగ్గిందని చేతికి అందే సమయంలో పంట దెబ్బతింటుందని ఉద్దేశంతో బ్యాటరీ రికార్డ్ మైకులో కుక్కల అరుపులను రికార్డ్ చేసి దీని ద్వారా పంటను కాపాడుకోవాల్సి వస్తుందని రైతు తెలిపారు.

## రోడ్డు భద్రత గురించి నిర్వహించిన ధర్మపురి సిఐ,రామ్ నర్సింహారెడ్డి



గొల్లపల్లి మార్చి 18(తెలంగాణా పత్రిక)గొల్లపల్లి మండల కేంద్రంలో మోడల్ స్కూల్లో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, జగిత్యాల్ డిఎస్పి రఘు చందర్ సూచనలతో , కార్యక్రమం ను ఉద్దేశించి ధర్మపురి సిఐ,రామ్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ మహిళలు, చిన్నపిల్లలు పట్ల జరుగు నేరాలు, ఈవ్ టీజింగ్, షీ టీం , యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్, సైబర్ క్రైమ్ , 1930 , రోడ్డు భద్రత, డయల్ 100, కమ్యూనిటీ పోలీసింగ్, గురించి వివరిస్తూ, ఎవరైనా చిన్న పిల్లలు, మహిళలు, మరియు వృద్ధుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్య ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎస్సై సిహెచ్ సతీష్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుంకర రవి, మోడల్ స్కూల్ సిబ్బంది , పోలీస్ కళా బృందం, కమలేశ్ షీ టీం సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది హాజరైనారు.

## గంభీరావుపేటలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 18 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి హమీద్ ఆదేశాలతో గంభీరావుపేట మండల కేంద్రము లో తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి టాపాసులు పేల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా భారత దేశ భావి తరాలకు కాబోయే భారత ప్రధాని రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రలో ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేస్తూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీ జనాభా కోసం 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీని చిరకాలం గుర్తుండ కుంటారని నాయకులు సంతోషాన్ని వ్యక్తపరిచారు ఇట్టి కార్యక్రమంలో ఏఎంసి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి డైరెక్టర్లు జి రాజునర్స్ ఏ ప్రభాకర్ సోషల్ మీడియా శంకర్, ప్రసాద్ రావు పార్టీ నాయకులు అక్కు పెల్లి బాలయ్య పిట్ల వెంకటి,పర్శరాములు, లక్ష్మీనారాయణ గౌడ్, జంగం రాజులు, కుడెల్లి ప్రవీణ్, పెద్దవేని మల్లయ్య,ఎ మహేష్, దెశెట్టి రాజశేఖర్, జి.కుమార్, మహేందర్, లచ్చయ్య, లక్కం నాంపల్లి, బాబు తోపాటు ఇతరులు పాల్గొన్నారు.



# వేములవాడ వాసికి జానపద కళ వైభవ సామ్రాట్ అవార్డు





వేములవాడ,మార్చి,18, తెలంగాణ పత్రిక. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రాంతవాసికి సివి రామన్ అకాడమీ సమస్త ఆధ్వర్యంలో డాక్టర్ జవాజి అంజయ్య గౌడ్ కు జానపద కళ వైభవ సామ్రాట్ ను ప్రముఖుల చేతి మీదుగా అందజేశారు. అలాగే మరియు వేములవాడలో ఉన్న జర్నలిస్టులందరికీ ఎప్పటికప్పుడు వార్తలు రాస్తూ కలలకు జీవం పోస్తూ జాతీయ అంతర్జాతీయ కు ఎదగడానికి కృషి చేసిన ఎలక్ట్రిక్ మీడియా ప్రింట్ మీడియా ఆ తరుపున మీ అందరికీ నా కళాభివందనాలు అలాగే ఒకప్పటి కరీంనగర్ జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాదు పుట్టి పెరిగిన గ్రామం నేను మారుమూల పల్లెలో పుట్టి మట్టిలో మాణిక్యం లాగా ఆ రోజుల్లో నేను చదువుకున్న చిన్నతనంలో నన్ను స్కూల్లో టీచర్లు పాటలు పాడించుకొని వారు సంబరపడుతూ నన్ను అభినందించేది నాతో చదువుకున్న తోటి విద్యార్థులు కూడా సంబరపడేది ఆ రోజుల్లో పాటలంటే నాకెంతో ఇష్టం నేను 10 ఏళ్ల వయసులో పాటలతో పాటు ఆటలు ఆడేది ఆ రోజుల్లో కుల మతాల అతీతంగా అన్ని కులాల వారు మా ఊరి నడివల్లో నాటకాలు వేసేది కచీరు కాడ నాటకాలు ఆడేది అడొక వేదిక కట్టుకొని బండ కాడ కోలాటలాడేది అదొక వేదిక ఆ రోజుల్లో నాటకాలు కోలాటలు ఏస్తే జనం నిద్రపోయేది కాదు చూస్తూ ఆనందపడేది ఆ రోజులే బాగుండే అనిపించేది నేను కూడా ఆ రోజుల్లో బాల రామాయణం ఆడితే పట్టుచాలని జనం వచ్చేది వేషాలు మా ఆటలు చూసి ఆనందపడేది జనమంతా అలాగే నేను నిజంగా చెప్పాలంటే మా తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చను ఆ రోజుల్లో మా నాన్న ఆటలు ఆడేది ఆయన వారసత్వం లాగా నాకు కళాకారునిగా ఎదిగాను తల్లిదండ్రుల ఆశీస్సులు ఉండడంతోటే జాతీయ అంతర్జాతీయ అవార్డులు పొందాను మా తల్లిదండ్రుల పల్లె రుణానుబంధాలతో ఎంతోమందిని ప్రతిభవంతులను చేశాను వేములవాడ రాజన్న ఆశీస్సులతో జాతీయ అంతర్జాతీయ లెవెల్ లో కూడా పేరు పొందాను నేను పది రాష్ట్రాలలో వేదికలు ఎక్కాను అవార్డులు రివార్డులు పొందాను సన్మానాలను అందుకున్నాను మా నిజామాబాద్ గ్రామంలో రాముడు సీత నడిచిన నేల శివలింగాన్ని కొలిసిన రాముడు సీత అదే రామలింగేశ్వర ఆలయం మా ఊరుకు ఎంతో చరిత్ర ఉంది ఆ చరిత్రను తిరగరాసే రోజులు రావాలి 60 సంవత్సరాల చరిత్ర తీసుకొని చదువుకున్న ఎడ్యుకేషన్ అందర్నీ ఒకే వేదికపై ఏర్పాటు చేయడం జరుగుతుంది ఆ రోజుల్లో దేశమంటే మట్టి కాదు ఈ దేశం అంటే మనుషులని అన్నారు స్వార్థం ద్వేషం ఇగో లాంటి ఉండలేకపోయేది ఆ రోజుల్లో ఒకరినొకరు పలకరింపులతో ఆనందంగా ఉండేది ఈ రోజుల్లో స్వార్థం దేశం ఈగో లాంటి చాలా పెరిగిపోయిన వి ఎవ్వరు ఎలాంటి స్వార్థం లేకుండా నిజాయితీతో అందరం ఏకమవుదాం జన్మనిచ్చిన గడ్డ మారుమూల పల్లెలో జన్మించిన మహోన్నతమైన హోదాలో ఉన్న వారంతా వెనకటి జ్ఞాపకాలను యాది ఏసుకొని మీరందరూ ప్రపంచ స్థాయిలో నిలవాలని నా యొక్క విజ్ఞప్తి నేను వేములవాడ లో ఉండడం నా అదృష్టం నేను గత 35 సంవత్సరాల నుండి వేములవాడలోని ఆర్ఎంపీ డాక్టర్ గా 18 సంవత్సరాలు చేసిన మూడు సంవత్సరాలు హైదరాబాదులో యురేకా ఫోర్బ్స్ లిమిటెడ్ లో జాబ్ చేశాను కలలను ప్రోత్సహిస్తూ 400 కళాకారులను ప్రతిభవంతులను చేసిన మరుగున పడ్డ కళాకారులను కూడా ఇంకా ముందుకు రావాలి మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి ఇంకా ఎంతో మందిని ఇప్పటికీ ఐదు రాష్ట్రాలలో కూడా అవార్డులు ఇచ్చాను వండర్ బుక్ ఆఫ్ రికార్డు ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గా సేవలందిస్తాను వేములవాడ రాజన్న ఆశీస్సులతోటి ముందుకెళు న్నాను మరియు 2008 నుండి 2025 వరకు ఎంతోమందిని ప్రతిభవంతులను చేసిన గ్రామీణ కళాజ్యోతి అవార్డు పూర్వ విద్యార్థుల పురస్కారం జానపద రత్న అవార్డు జానపద బ్రహ్మ అవార్డు ఏసియన్ ఎక్సెలెంట్ అవార్డు నంది అవార్డు సర్దార్ సర్వాయి పాపన్న పురస్కారం వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్ జీ న్యూస్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్ గోల్డెన్ స్టార్ వరల్డ్ ఇంటర్నేషనల్ రికార్డ్ నుండి పట్టుకుంటే డాక్టరేట్ పట్టా సాధించాను మరియు అంతర్జాతీయ ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్నా వేములవాడలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులతో ఉద్యమాలు చేసిన ధూంధాములు పెట్టిన మరియు దీక్షలలో పాటలు పాడుతూ నేను ఎన్నో సేవా కార్యక్రమాలు అనుభవాలు నేర్పించాయి హనుమాన్ దీక్షలు నాన్ స్టాప్ గా పాటలు పాడేది శివ దీక్షలో నాన్ స్టాప్ గా పాటలు పాడేది నన్ను ఎంతోమంది అభినందించారు బెంగళూరులో కన్నడ భాషలో పాడాను ఆనందపడుతూ నాకు ఘనంగా సన్మానం చేశారు ప్రముఖ పండితులు నిస్వార్ధంతో కాకుండా నిజాయితీతో మనం ముందుకు వెళ్దాం అందరి మన్ననలతో ఒక వేదికను ఏర్పాటు చేసుకొని ఎవరు ఏ సేవ చేస్తున్నారు అదే సేవలోనే అందరికీ ప్రతిభవంతులను తయారు చేద్దాం మారుమూల ప్రాంతాన్ని మార్పు కోరుదాం నాకు జానపద కళావైభవ సామ్రాట్ వచ్చినందుకు సార్ సివి రామన్ అకాడమీ సంస్థ ఆధ్వర్యంలో ఇచ్చినందుకు ప్రముఖులందరికీ ధన్యవాదములు అలాగే వేములవాడ నియోజకవర్గ ప్రజలందరికీ ప్రత్యేకంగా మీ అందరికీ పేరుపేరునా ధన్యవాదములు.

# పొన్నం కృషి ఫలితమే బీసీ రిజర్వేషన్ బిల్లు...

**- పులి ఆంజనేయులు గౌడ్**





కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 18:రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ బీసీ లకు స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ప్రవేశపెట్టిన రెండు బిల్లులకు శాసన సభ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నేడు జిల్లా కాంగ్రెస్ మరియు నగర కాంగ్రెస్ బీసీ సెల్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ వద్ద బాణాసంచా కాల్చి, స్థానిక ప్రజలకు, వాహనదారులకు మిఠాయిలు పంచి సంబరాలు చేశారు.ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, రహ్మత్ హుస్సేన్ గారితో పాటు పలువురు నాయకులు హాజరైనారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, నగర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ బోనాల శ్రీనివాస్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఆమోదం పొందిన బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కృషి ఫలితమే అని పులి ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ఆధ్వర్యంలో చేపట్టిన సంబరాల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట కట్టుబడి ఉండే పార్టీఅని రాహుల్ గాంధీ జోడయాత్రలో భాగంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సరంలోపే కుల గణన చేపట్టి బీసీ బిల్లుకి శాసనసభలో అసెంబ్లీ సాక్షిగా ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని దాని కృషి వెనక బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ అలోచన విధానం అమోఘమని ప్రశంసించారు.. ఇక మిగిలింది పార్లమెంటు బిల్లులో బిజెపి దాగుడుమూతలు మాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లుకి తక్షణమే ఈ సమావేశాల్లోనే అమలు చేయాలని లేకపోతే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ హౌస్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి చర్ల పద్మ, డిసిసి ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు శాయిరి దేవన్న, వరహాల చారి, పోతుగంటి శ్రీనివాస్, అధికార ప్రతినిధి మాచర్ల ప్రసాద్, నాయకులు వంగల విద్యాసాగర్, రామిడి తిరుపతిరెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి, నాగుల సతీష్, నరేష్, మల్లికార్జున్,అహ్మద్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, అజయ్, తదితరులు పాల్గొన్నారు

# ఆర్నకొండలో మంత్రి, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం



చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 18.బీసీ లకు స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులకు ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు మచ్చ రమేష్ ఆధ్వర్యంలో ఆర్నకొండ బస్టాండ్ వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొన్నంప్రభాకర్ గౌడ్, అభిమాన నాయకుడు చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ శ్రీ మేడిపల్లి సత్యం చిత్ర పటానికి పాలాభిషేకం చేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడమల్ల గంగారాం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జక్కుల అనిల్, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు చిలుముల స్వప్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమిడి శ్రీనివాస్,పిట్ల కనకయ్య ఐరుకుల్ల సంతోష్, జక్కుల జనార్దన్,గర్శకుర్తి సునీత, బందారి రమేష్,బూస అజయ్,గౌడ ఆనంద్, ఎనగందుల వెంకటేశం,దొంత శ్రీధర్, బొమ్మిడి శ్రీనివాస్,పిట్ల పరుశురాం, భూతగడ్డల అజయ్, పసుల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## కథలాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు సంబరాలు



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 18 కథలాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సంబరాలు జరిపారు అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం పొందడం పై హర్షం వ్యక్తం చేశారు సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాయితి నాగరాజ్ , మండల శాఖ నాయకులు, గ్రామ శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేలా చర్యలు చేపట్టాలి



**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.**

గొల్లపల్లి మార్చి 18(తెలంగాణా పత్రిక)గొల్లపల్లి మండలం లోని లోత్తునూరు మరియు వెల్గటూర్ మండలం కుమ్మరపల్లి గ్రామంలో %ఎ-64, ఎ%-53, డిస్ట్రిబ్యూటరీ ట్రైలింగ్ కెనాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కెనాల్ ఆవరణలోని ఉన్న పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని దాని కోసం కావాల్సిన మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపాలని నిన్న ఎన్ఆర్ఈజీఎస్ నుంచి కావలసిన నిధులు మంజూరు చేస్తాము అని అధికారులకు ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో మధు సుధను, ఇరిగేషన్ ఈ,ఈ ఖాన్ , తహశీల్దార్ వరందన్, మండల వ్యవసాయ అధికారి కరుణశ్రీ, ఎంపిడిఒ రామ్ రెడ్డి ,ఎంపీఓ సురేష్ రెడ్డి, ఆర్ ఐ అనూష, రెవెన్యూ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రామాలయం నిర్మాణానికి వీరబత్తిని నారాయణబూలక్ష్మీ లక్ష విరాళం



కొడిమ్యాల మార్చి 18.తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నూతనంగా నిర్మాణ పనులు జరుగుతున్నందున రామాలయ నిర్మాణానికి తమ వంతు సహాయంగా పూడూర్ గ్రామ వాస్తవ్యులు వీరబత్తిని బూలక్ష్మీ. నారాయణ 100000/- ఒక లక్ష రూపాయలు నూతన నిర్మాణం జరుగుతున్న రామాలయానికి విరాళంగా ఇవ్వడం జరిగింది. రామాలయం నిర్మాణానికి దాతలు విరాళాలు ధన రూపేనా వస్తురూపమైన సహకరించి ఇవ్వవలసిందిగా నూతన రామాలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.రామాలయం ఆలయ నిర్మాణానికి దాతలుగా సహకరించిన వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీరాముడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని రామాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో కడారి మల్లేశం వడ్లకొండ నర్సయ్య ఇనుగొండ ప్రభాకర్ రెడ్డి ఎగుర్ల పోచయ్య కుంట శ్రీనివాస్ మానుపటి అనిల్ హొటల్ రాజమల్లయ్య ఎగుర్ల ఎల్లయ్య పాల్గొన్నారు.దేవాలయ అభివృద్ధికి,దాతలు సహాయ, సహకారాలు అందించాలని రామాలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు, ప్రజలు కోరారు.

# రాజన్న సేవలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్, రిటైర్డ్ జస్టిస్



వేములవాడ,మార్చి,18, తెలంగాణ పత్రిక. తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్,రిటైర్ జస్టిస్ దేవరాజు నాగార్జున్ మంగళవారం వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వారికి ఆలయ అర్చకులు వేద పండితులు స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం తర్వాత అర్చకులు వారిని ఆశీర్వదించగా ఈవో వినోద్ లడ్డు ప్రసాదం అందజేశారు.కోడె మొక్కులు సైతం చెల్లించుకొని సేవలో తరించారు.వారి వెంట ఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్,పర్యవేక్షకులు శ్రీకాంతాచారి,ఆలయ ఇన్స్పెక్టర్ నరేందర్,జూనియర్ అసిస్టెంట్ సింహాచారి,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# భయాన్ని తీసివేసి పరీక్షలు నిర్భయంగా రాయలి



**- దమ్మన్నపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఏ శ్రీలత**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 18 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట లోని మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో ఎక్స్పెక్ట్ టాక్ అని కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ ఏ శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ మరియు కెరీర్ గైడెన్స్ నిపుణులు డాక్టర్ రవి సిద్ధుల ప్రత్యేకంగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలపై భయాన్ని పోగొట్టుకోవడం నిర్భయంగా పరీక్షలు రాసే విధానం గురించి వివరించడం జరిగింది విద్యార్థులకు ముఖ్యంగా క్రమశిక్షణ అవసరం చదువు యొక్క అవసరం చదవంటే ఏమిటి తో పాటు దివ్య అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఏ శ్రీలత ఉపాధ్యాయులు సుమలత బాబు జాన్ శ్రీనివాస్ అంజుమ్ చంద్రశేఖర్ రేణుక సుహాసిని అబ్దుల్ రావుఫ్ తదితరులు పాల్గొన్నారు

# రసమయి ఒళ్ళు దగ్గర పెట్టుకో

**- ఎమ్మెల్యే కవ్వంపల్లిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం**
**- 6 కోట్ల అవినీతి నిరూపించే దమ్ముందా**
**- అంబేద్కర్ విగ్రహం దగ్గర బహిరంగ చర్చకు సిద్ధమా**
**- జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ సవాల్**



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 18:మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన ఆరోపణలను కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ తీవ్రంగా ఖండించారు.కరీంనగర్ లో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రసమయి బాలకిషన్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని తగిన శాస్తి చేయవలసి ఉంటుందని హెచ్చరించారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి పీహెచ్డీ చదివిన వ్యక్తికి ఎల్వోసీ మీద సీఎంఆర్ఎఫ్ మీద కనీస విషయ పరిజ్ఞానం లేకపోవడం బాధాకరమని, అసలు ఎల్వోసీలు ఏ ఆసుపత్రులకు ఇస్తారో తెలియని వ్యక్తి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఏ విధంగా పని చేశారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు, ముఖ్యంగా నిమ్స్ లాంటి ఆసుపత్రులకు ఇచ్చే ఎల్ ఓ సి లలో ఎవరి ప్రమేయం ఉండదని నేరుగా ప్రభుత్వం నుండి ఆసుపత్రికి డబ్బులు వెళతాయి అన్న కనీస పరిజ్ఞానం లేని వ్యక్తి రసమయి బాలకిషన్ అని ఆయన అన్నారు. ఉన్నత విద్యావంతుడు డాక్టర్ అయిన కవంపల్లి సత్యనారాయణ మానకొండూరు ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుండి ఒక ఆరోగ్య ప్రదాతగా మారి కుల మతాలకతీతంగా వేల మందికి ఆసుపత్రి ఖర్చులకు ఎల్ఓసిలు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇప్పిస్తుంటే అది చూసి ఓర్వలేని రసమయి బాలకిషన్ వాటిలో కోట్ల రూపాయల కుంభకోణం జరుగుతుందని నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, వారు చేస్తున్న ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ పక్షాన బహిరంగ చర్చకు సిద్ధమని, రసమయి బాలకిషన్ కు దమ్ముంటే పూర్తి ఆధారాలతో సహా అలుగునూర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గరికి వచ్చి ఆయన ఎమ్మెల్యే పై చేసిన ఆరోపణలను నిరూపించాలని సవాల్ విసిరారు. లేనిపక్షంలో అదే అంబేద్కర్ విగ్రహం దగ్గర ముక్కు నేలకు రాసి ఎమ్మెల్యే కి, మానకొండూరు నియోజకవర్గం ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.గతంలో కేసీఆర్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోతే ఆయనను బ్లాక్ మెయిల్ చేసి టికెట్ సంపాదించుకొని గోసి గొంగడి నినాదంతో సిద్దిపేట నుంచి మానకొండూరు నియోజకవర్గానికి వలస వచ్చిన రసమయి బాలకిషన్ ల్యాండ్, సాండ్, రియల్ ఎస్టేట్ మాఫియా తో వేలకోట్ల రూపాయలు సంపాదించి, ఫామ్ హౌస్ లు కట్టుకున్న మాట వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. రసమయి బాలకిషన్ చేస్తున్న అరాచకాలు అక్రమాలు భరించలేక ప్రజలు ఆయనను ఎన్నికల్లో ఓడించి సిద్దిపేటకు పంపిస్తే మల్ల ఏ ముఖం పెట్టుకొని మానకొండూరు నియోజకవర్గంలో తిరుగుతున్నాడో రసమయి సమాధానం చెప్పాలన్నారు. కాలేశ్వరం నీళ్లను తన సొంత ఫామ్ హౌస్ స్విమ్మింగ్ పూలుకు, చేపల చెరువుకు, పంట పొలానికి మళ్లించుకున్న మాట వాస్తవం కాదా అని, ఇవాళ రైతుల దగ్గరికి వెళ్లి మొసలి కన్నీరు కారుస్తున్నాడని అన్నారు.కచ్చితంగా రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని రాబోయే రోజుల్లో ప్రతి ఎకరానికి సాగు నీరు అందించే విధంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి కృషి చేస్తారన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారురసమయి బాలకిషన్ నీచ స్థాయికి దిగజారి అంబేద్కర్ విగ్రహం మీద కూడా రాజకీయం చేస్తున్నారని ఆయన ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఎందుకు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.గతంలో దళితులు రసమయి బాలకిషన్ అరాచకాలను ప్రశ్నిస్తే వారిపై రౌడీషీట్లు పె, దళితేతరులు ప్రశ్నిస్తే వారి మీద అట్రాసిటీ కేసులు పెట్టించిన ఘనత రసమయి బాలకిషన్ కు దక్కుతుందన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పార్టీని బుజస్కందాలపై వేసుకొని విజయవంతంగా నడిపించిన వ్యక్తి, ఇప్పుడు మానకొండూరు ఎమ్మెల్యేగా విద్యా వైద్యం అభివృద్ధి మీద దృష్టి సారించి, దాదాపు 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటుకు కృషిచేసి మానకొండూరు నియోజకవర్గాన్ని ఆధునికరిస్తున్న కవ్వంపల్లి సత్యనారాయణ మీద ఇంకొకసారి నిరాధారమైన ఆరోపణలు అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు జీడి రమేష్, మీసాల సాయిలు,దండి రవీందర్, అస్తపురం రమేష్, దుబ్బాసి కుమార్,సముద్రాల అజయ్, బోయినపల్లి చంద్రయ్య, మెరుగు సంపత్, అందె పరశురాములు, తంగేళ్ల కిరణ్, గాలి అనిల్ కుమార్, బత్తుల రాజకుమార్, అక్కపల్లి మల్లేశం, దావ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికలె లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

**- సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి**




కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 18: రానున్న కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ సత్తా చాటె%శీ%దుకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు సన్నద్ధం కావాలని,కరీంనగర్ కార్పొరేషన్ లో గత పాలక వర్గం హాయంలో జరిగిన స్మార్ట్ సిటీ పనుల్లో కోట్ల రూపాయల అవినీతి అక్రమాలు జరిగాయని వాటిపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరిపించాలని సురేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రోజున నగరంలోని సిపిఐ శాఖ కార్యదర్శుల సమావేశం పైడిపల్లి రాజుఅధ్యక్షతన బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరిగింది.ఈ సందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ నగరంలోని 60 డివిజన్లలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త శాయశక్తుల కృషి చేయాలని ఆయన కోరారు. గతంలో పార్టీకి ఎంతో ప్రాముఖ్యత ఉందని గత వైభవం తీసుకువచ్చేందుకు పార్టీ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పని చేయాలని వాడల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలన్నారు. నగరంలో పేదలు ఇండ్లు లేక చాలామంది గుడిసెల్లో, కిరాయి ఇండ్లలో ఉంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పుతూ కాలం వెల్లదిస్తుందని వెంటనే ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. చాలామంది పేదలకు రేషన్ కార్డు లేక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వ నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన కోరారు. నగరంలో ఇప్పటికీ చాలామందికి 500 రూపాయల గ్యాస్ పథకం అమలు కావడం లేదని, 200 యూనిట్ల లోపు కరెంటు ఫ్రీ కూడా అమలు జరగడంలేదని అర్హులైన పథకాలు అందని ప్రజలందరినీ సమీకరించి భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.నగరంలో రోడ్లు,పుట్ పాత్ లు అక్రమలకు గురవుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలో పూర్తిగా విఫలం చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం పలు రోడ్లలో శంకుస్థాపనలు చేసిందని ఏళ్లు గడుస్తున్న వాటికి నిధులు రాక మధ్యలోనే ఆగిపోయాయని వెంటనే ఆగిపోయిన పనులన్నింటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శులుపైడిపల్లి రాజు, కిన్నెర మల్లమ్మ,న్యాలపట్ల రాజు,నలువాల సదానందం, సాయివేణి రాయమల్లు, చెంచలమురళి, కసి బోజుల సంతోష్ చారి, గామినేని సత్తయ్య, టి.సదయ్య,జి. సాంబరాజు, టీ. సంపత్ తదితరులు పాల్గొన్నారు

# పొన్నంకు భాద్యత లేదా...?

**- మహనీయుల చరిత్రను కనుమరుగు చేయకండి**
**- కరీంనగర్ మాజీ మేయర్ వై. సునీల్ రావ్.**



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 18:కరీంనగర్ జిల్లాకు సింహాద్వారం,కూత వేటు దూరంలో ఉన్నటువంటి తిమ్మాపూర్ మండల కేంద్రం లో గల ఆర్ టిసి బస్టాండ్ ముందర నెలకొల్పిన మహనీయుల విగ్రహాలు తొలగించాలని గత 9 రోజులుగా రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నా కూడా స్పందించకపోవడం పై స్థానికుడు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు భాద్యత లేదా? అంటూ కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావ్ ఆగ్రహం వ్యక్తం చేసారు.పొలిటికల్ జేఏసి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలకు మద్దతుగా మంగళవారం బీజేపీ జిల్లా పార్టీ పక్షాన హాజరైన సునీల్ రావ్ సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ రాజ్యాం వ్యవస్థ కు మూలమైన అంబేద్కర్, తొలి ఉప ప్రధాని జగ్జీవన్ రాం ల విగ్రహలను నెలకొల్పి రెండేళ్లు దాటుతున్నా కూడా అధికార పార్టీ నాయకులు నిర్లక్ష్యం వహించడం చాలా శోచనీయమన్నారు.మహనీయుల విగ్రహలు నెలకొల్పడమంటే వారి చరిత్ర ను భావితరాలకు తెలపడమేనని అన్నారు.నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో చోట్ల మహనీయుకు సంబందించిన విగ్రహాలను పార్టలకతీతంగా ఏర్పాటు చేసామని తెలిపారు. కానీ తిమ్మాపూర్ మండలం లో ఏర్పాటు చేసిన విగ్రహ విషయలో గత ఎమ్మెల్యే, అలాగే ప్రస్తుత ఎమ్మెల్యే ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ విగ్రహల ముసుగులు తొలగించడం లో అశ్రద్ద వహించడం చాలా భాదాకరమన్నారు.ముసుగులు తొలగించాలని పార్టీలకతీతంగా జేఏసి ఆధ్వర్యంలో పోరాటాలు చేయడం అభినందనీయమన్నారు. బీజేపీ పక్షాన పూర్తి తెలుపుతున్నామని ప్రకటించారు. ముసుగులు తొలగించడం లో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పూర్తి భాద్యత తీసుకోవాలని పేర్కొన్నారు.ఎమ్మెల్యే పరిధిలోని అంశం కాదంటే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేసారు.మాజీ సర్పంచ్ దన్నమనేని నర్సింగా రావ్,బొంతల కళ్యాణ్ చంద్ర,మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి,బూట్ల శ్రీనివాస్, బీజేపీ నాయకులు చింతం శ్రీనివాస్,వేల్పుల రవీందర్,గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,గడ్డం అరుణ్, కామెర శ్రీనివాస్,నేదునూరి గంగరాజం,సముద్రాల లక్ష్మణ్,ఉప్పులేటి రాజు,కామెర వెంకటేష్ లు సంఘీభావం ప్రకటించగా,జేఏసి నాయకులు సుగుర్తి జగదీశ్వరాచారి,మాతంగి శంకర్,దుంద్ర రాజయ్య, వంతడుపుల సంపత్,కనకం రాములు,బోయిని కొమురయ్య,మేడి అంజయ్య,పార్నంది జలపతి,ఎలుక అంజయ్య,సంగుపట్ల మల్లేశం,కోయడ మురళి,వేల్పుల మల్లయ్య,బుర్ర శ్రీనివాస్ గౌడ్,పిట్టల మహేష్, సునీల్ రెడ్డి,మల్లేశం గౌడ్,గొల్ల గణేష్,ఇనుకొండ సంపత్,పాములగారి రాజ్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దుర్గం ప్రహర్ష ను ప్రశంసించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..

**- జడ్.పి.హెచ్.ఎస్ పోతిరెడ్డిపల్లి విద్యార్థి పిచ్చుక గూడు నిర్మాణం అద్భుతం...**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 18.అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం మార్చి 20 ని పురస్కరించుకొని,జీవ వైవిధ్యం లో భాగంగా పిచ్చుకల సంరక్షణ కోసం విద్యార్థులకుచిత్రలేఖనం,పిచ్చుక గూడు నిర్మాణం వివిధ అంశాలలో సృజనాత్మక పోటీలు జిల్లా కేంద్రంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వీణవంక మండలానికి చెందిన జడ్పీ హెచ్ఎస్ పోతిరెడ్డీపల్లి విద్యార్థి దుర్గం ప్రహర్ష తన సైన్స్ ఉపాధ్యాయులు నాత రాజేష్ మార్గదర్శకత్వం లో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నెస్ట్ మేకింగ్ లో విద్యార్థి ప్రతిభను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్ నివేదిత విద్యార్థి దుర్గం ప్రహర్ష ను అభినందించారు.



## మానసిక, శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వండి



**- పవర్ లూమ్ కార్మికులకు ప్రముఖ సైకాలజిస్ట్ పున్నం చందర్ సూచన**

సిరిసిల్ల టౌన్ మార్చి 18 (తెలంగాణ పత్రిక) సిరిసిల్ల ప్రభుత్వ సాధారణ వైద్యశాల మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం పవర్లూమ్ కార్మికులకు ప్రముఖ సైకాలజిస్ట్ కే. పున్నం చందర్ మనో వికాస సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పున్నం చందర్ మాట్లాడుతూ పవర్లూమ్ కార్మికులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని కోరారు. కార్మికులకు నిరంతరం ఉపాధిని అందించడానికి ప్రభుత్వం మహిళా శక్తి చీరల తయారీ కోసం ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తుందన్నారు. వస్త్ర పరిశ్రమలోని ఆసాములు యజమానుల కోసం యార్న్ డిపో ఏర్పాటు చేసి సబ్సిడీపై ఇస్తూ సహకారాన్ని అందిస్తోందన్నారు. కార్మికులు తమ ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచిస్తూ అనేక రకాల మానసిక తుగ్మతలకు తంబాకు, మద్యపాన సేవనం కారణమవుతుందన్నారు. తగ్గించుకోవాలన్నారు. కార్మికుల మానసిక సమస్యల పరిష్కారానికి ఈ సెంటర్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు . అవసరమైన కార్మికులు నేరుగా సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మర మగ్గాల పారిశ్రామికులు దూస ప్రసాద్, మైండ్ కేర్ సిబ్బంది వేముల అన్నపూర్ణ, రాపల్లి లత, కొండ ఉమా, బూర శ్రీమతి పాల్గొన్నారు.

## వీణవంక గ్రామ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఓరేం శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక..



**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 18.వీణవంక గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఒరేం శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా దసరపు రాజేశంలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .అనంతరం వారు మాట్లాడుతూ.. వీణవంక గ్రామం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతంకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలి రాబోవు స్థానిక సంస్థ లో పార్టీ జండా ఎగురవేయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య మార్కెట్ డైరెక్టర్ మాదాసు సునీల్,నాయకులు రాజ్ కుమార్, మోటం శ్రీనివాస్, దసారపు రమేష్, శాంతి కుమార్, లోకిని రాజయ్య, ఒరేం భాస్కర్, ఒరేం అఖిల్, ఎండీ రాజాక్, హరీష్, ఎండీ ఆజ్జు తదితరులు పాల్గొన్నారు.

# తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్







తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక మార్చ్ 18 తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్ మంగళవారం సందర్శించి స్టేషన్ పరిసరాలు,స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో స్వాదీనం చేసుకున్న వాహనాల వివరాలు,స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న,నమోదైన కేసుల వివారలు, స్టేషన్ రికార్డ్ లు పరిశీలించి, పెండింగ్ కేసులపై అరా తీసి త్వరగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...నమోదు అయిన కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందిస్తూ ,ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకొని,బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ఎస్పీ వెంట సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ మొగిలి, ఎస్సై రామ్మోహన్ సిబ్బంది ఉన్నారు.

# బిసి బిల్లు ఆమోదంపై సిరిసిల్లలో సంబరాలు...

**- కేంద్ర ప్రభుత్వం తక్షణం ఆమోదించాలని బిసి సంక్షేమ సంఘం నేతల డిమాండ్**

**- చిత్తశుద్ధితో ముందుకెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు**





సిరిసిల్ల టౌన్ మార్చ్ 18 (తెలంగాణ పత్రిక) అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదంపై బీసీ సంక్షేమ సంఘం, బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో సిరిసిల్లలో నేతలు టపాసులు పేర్చి స్వీట్లు పంచుకున్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. చిత్తశుద్ధితో ముందుకెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపును కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదించాలని నేతలు కోరారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హనుమాండ్లు మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బీసీలకు 29 శాతం నుండి 42 శాతానికి రిజర్వేషన్లు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కేంద్రం పార్లమెంట్లో ఈ బిల్లుకు వెంటనే ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో భాగంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే, బీసీ కులగణన చేసి తీరుతామని హామీ ఇచ్చారని, ఆ హామీని ఎన్నికల మేనిఫెస్టోలో కామారెడ్డి డిక్లరేషన్ పేరిట స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించారని హనుమాన్లు గుర్తు చేశారు. దీనికి అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుల గణన సర్వే చేసి, ఇప్పుడు 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఆమోదించడం చారిత్రాత్మకం అని పేర్కొన్నారు. చిత్తశుద్ధితో కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ శ్రీనివాస్ లకు తమ సంఘం పక్షాన ధన్యవాదాలు తెలిపారు. అలాగే బీసీ బిల్లుకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బి.ఆర్.ఎస్,.బి.జె.పి,.ఎం.ఐ.ఎం,సి.పి.ఐ పార్టీలకి పర్ష హనుమాన్లు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు బీసీ బిల్లు ఆమోదం సవ్యంగా ముందుకు వెళ్లిందని దీనిని పూర్తిచేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వం బిజెపి పై ఉందన్నారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే బీసీ బిల్లును ఆమోదింప చేయాలని కోరారు. లేకపోతే ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము, పద్మశాలి సంఘం సిరిసిల్ల అధ్యక్షుడు గోలి వెంకటరమణ, యాదవ సంఘం అధ్యక్షుడు జెగ్గాని మల్లేష్ యాదవ్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు సమ్మెట రవి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఇల్లంతకుంట తిరుపతి, నాయకులు పంబాల దేవరాజు, తోట్ల రాములు, బోయిన శ్రీనివాస్, బచ్చు ప్రసాద్, కొండ విజయ్, సామల తిరుపతి, సత్యనారాయణ, బూరం ఆంజనేయులు, శ్రీధర్, శేఖర్, మల్లేశం, గౌతమ్, రాజు పాల్గొన్నారు.

# ఇంటికే భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాలు

హుజురాబాద్ మార్చి 18 (తెలంగాణ పత్రిక)శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రుల కల్యాణ తలంబ్రాలను కోరుకున్న భక్తుల ఇళ్లకు చేర్చాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఎప్పటిలాగానే ఈ సారి కూడా తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో రాములోరి కల్యాణ తలంబ్రాలను హెూం డెలివరీ చేసే పవిత్ర కార్యానికి సంస్థ శ్రీకారం చుట్టింది.తలంబ్రాలు కావాల్సిన భక్తులు టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాల లో రూ.151 చెల్లించి.. వివరాలను నమోదు చేసుకోవాలి. శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవం అనంతరం ఈ తలంబ్రాలను భక్తులకు సంస్థ హెూం డెలివరీ చేస్తుంది.హుజురాబాద్ డిపో లో మంగళవారం భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్ను టీజీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ గారు ఆవిష్కరించి.. తలంబ్రాల బుకింగ్ను ప్రారంభించారు.భద్రాద్రిలో ఏప్రిల్ 6న అంగరంగ వైభవంగా జరిగే శ్రీరామనవమి వేడుకలకు వెళ్లలేని భక్తులు ఈ సేవల్ని వినియోగించుకోవాలని టీజీఎస్ఆర్టీసీ కోరుతోందని డిపో మేనేజర్ రవీంద్రనాథ్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని లాజిస్టిక్స్ కౌంటర్లతో పాటు ఆన్లైన్ ద్వారా కూడా తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ చంద్ర మౌళి వద్ద నేరుగా ఆర్డర్లను స్వీకరిస్తారని తెలిపారు. తలంబ్రాల సేవను పొందాలనుకునే భక్తులు టీజీఎస్ఆర్టీసీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ చంద్ర మౌళి :9154298559,హుజురాబాద్ కౌంటర్ 9281471199,జమ్మికుంట కౌంటర్ :9014363256 సెంటర్ ఫోన్ నంబర్లైను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రవీంద్రనాథ్ డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ చంద్ర మౌళి, రవీందర్ రెడ్డి సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ ఆఫీస్ సూపరిండెంట్(పి), అకౌంటెంట్ (ఎఫ్), రమేష్ బాబు( ఎ డి సి), రాజేశం (ఆర్ టి), రమేష్ సిస్టం సూపర్ వైజర్ తదితరులు పాల్గొన్నారు.




# విద్య ఒక వజ్రాయుధం...

**- విద్యార్థులకు డిప్యూటీ కలెక్టర్ రాధా భాయ్ ఉద్బోధ**

సిరిసిల్ల టౌన్ మార్చ్ 18 (తెలంగాణ పత్రిక) జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య హై స్కూల్లో మంగళవారం జరిగిన పదవ తరగతి విద్యార్థులు విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ రాధాబాయి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు విద్యతోనే విచక్షణా జ్ఞానం పెంపొందుతుందన్నారు. వ్యక్తి విజయానికి అది ఒక వజ్రాయుధంలా పనిచేస్తుందన్నారు. విద్యార్థి జీవితాన్ని సరైన దిశలో మలుచుకొని సామర్థ్యం లభిస్తుందన్నారు. వ్యక్తిగత జీవితాన్ని కాకుండా సమాజ వికాసానికి, అభివృద్ధికి విద్య దోహదపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడుతూ ఇష్టపడి చదవాలని, సమయం వృధా చేయకుండా సమీపిస్తున్న పరీక్షలకు సంసిద్ధులు కావాలని పిలుపు ఇచ్చారు. 10వ తరగతి ప్రతి విద్యార్థి కి ఓ మైలు రాయి అని పేర్కొంటూ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే పాఠశాల ఉపాధ్యాయులు కీలకమని వివరించారు. విద్యార్థి ఆయా ఉపాధ్యాయుల నుండి అవసరమైనంత మేరకు జ్ఞానాన్ని




సముపార్జిస్తూ, ఉత్తమ పౌరులుగా ఎదగడానికి కృషి చేస్తున్న తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆకాంక్షలు నెరవేర్చాలని కోరారు. సమాజంలో పేరు ప్రఖ్యాతులు, గౌరవ ప్రతిష్టలు పొందడంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎందులోనూ తీసి పోరని దీనికి తానే ఉదాహరణ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మోతిలాల్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఉమా, మాజీ కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్, స్టాఫ్ సెక్రెటరీ మల్లేశం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన దీక్ష ..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 18రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు మండల అధ్యక్షులు బరుకుటం తిరుపతి ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణ పై చేస్తున్న నిర్లక్ష్యపు ధరణికి నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మాట్లాడుతూ వర్గీకరణ చట్టాన్ని ఆమోదించే వరకు ఏటువంటి ప్రభుత్వ ఉద్యోగ నియమాకాలు చేపట్ట వద్దని ఈ నిరసన దీక్ష ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరుగుతుందని తెలిపారు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పుకు తగిన న్యాయం చేయగలరని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ నిరసన ధర్నా ద్వారా కోరుతున్నాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బరుకుటం తిరుపతి



ప్రధాన కార్యదర్శి శనిగారపు నరేష్ వర్మ కార్యదర్శి ఇరిగి పరుశరాములు పట్టణ ఉపాధ్యక్షులు ఇరిగి ప్రవీణ్ సీనియర్ నాయకులు ఇరిగి పరుశరాములు లింగన్నపేట అధ్యక్షులు కొత్తపల్లి ప్రవీణ్ ప్రధాన కార్యదర్శి బరుకుటం దేవేందర్ తోపాటు ఎమ్మార్పీఎస్ నాయకుల తోపాటు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు

# అగ్రవర్ణ పేద యువతకు రాజీవ్ యువ వికాస్ పథకం వర్తింప చేయాలి



గంగాధర (తెలంగాణ పత్రిక మార్చి 18) గంగాధర బిరెడి కరుణాకర్ రెడ్డి (ఆల్ ఇండియా రెడ్డి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు)మాట్లాడుతూనిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అగ్రవర్ణ కులాల్లోని పేద యువతకు కూడా వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని కోరారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం లో భాగంగా 5 లక్షల మంది యువతకు రూ .16 వేల కోట్లతో చేపడుతున్నరు. అయితే ఈ రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అగ్రవర్ణ కులాల్లోని పేద యువతకు అవకాశం కల్పించకపోవడంతో తీవ్రంగా అన్యాయానికి గురవుతున్నారు. కులాలతో సంబంధం లేకుండా పేదరికమే లక్ష్యంగా ఏర్పాటు చేయాల్సిన యువ వికాస పథకాన్ని కులం పేరుతో అగ్రవర్ణ పేదలను పక్కకు పెట్టడం ఇది తీవ్ర నిరాశకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రవర్ణ కులాల్లో పుట్టిన ప్రతి ఒక్కరు ధనవంతులు కారని అందులో ఉన్న పేద యువతకు, నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేదంటే అగ్రవర్ణ పేద కులాల్లోని నిరుద్యోగ యువత నిరాశ, నిస్పృహలకు గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. అగ్రవర్ణ కులాల్లో కూడా పేద యువత, నిరుద్యోగులు ఉన్నారని అని అన్నారు. కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అగ్రవర్ణ పేదలను కూడా దృష్టిలో ఉంచుకొని నిరుద్యోగ యువతకు కూడా రాజీవ్ యువ వికాస్ పథకంలో వారిని కూడా భాగస్వాములు చేస్తూ ఆ పథకాన్ని వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని కోరారు

# ఏఐ ద్వారా అభ్యసన సామర్థ్యాలు మెరుగు



**- 20 పాఠశాలల్లో కృత్రిమ మేధతో విద్యాబోధనకు శ్రీకారం.**
**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.**

గోదావరిఖని: మార్చి 18 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)పైలెట్ ప్రాజెక్టు కింద పెద్దపెల్లి జిల్లాలో 20 ప్రాథమిక పాఠశాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా విద్యాబోధనకు మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శ్రీకారం చుట్టారు. ఈ మేరకు గోదావరిఖనిలోని గాంధీ పార్క్ ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం ఎంపీపీఎస్, ఇంగ్లీష్ మీడియం స్కూల్ లను కలెక్టర్ తనిఖీ చేసి ఏఐ విద్యాబోధన కోసం ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ లను ప్రారంభించినారు. ఈ సందర్భంగా టీచర్లకు కలెక్టర్ పలు సూచనలను చేశారు. ఏఐ ద్వారా ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థ్యాలు మెరుగు పరచడానికి కృషి చేయాలి అన్నారు. రాయడం, చదవడంతోపాటు తెలుగు, ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించేలా కృషి చేయాలన్నారు. గణితంలో నైపుణ్యం సాధిస్తారని, పిల్లల్లో సృజనాత్మకత పెరిగేందుకు ఏఐ విద్య ఎంతో ఉపకరిస్తుందన్నారు. కంప్యూటర్ ల్యాబ్ లో పిల్లలతో కాసేపు ముచ్చటించారు. ప్రతీరోజు ల్యాబ్ ను వినియోగించాలని టీచర్లకు సూచించారు. ఉపాధ్యాయుల పనితీరును ఎంఈవోలు పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని రోజువారీగా సమీక్షించాలని ఆదేశించారు.

# దళితుల పక్షపాతి కాంగ్రెస్!!

**- అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం హర్షనీయం.**
**- మొదటి తరం ఎమ్మార్పీఎస్ నాయకులు దాసరి ఎల్లయ్య**

గోదావరిఖని: మార్చి 18 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం హర్షనీయం అని మొదటి తరం ఎమ్మార్పీఎస్ నాయకులు దాసరి ఎల్లయ్య అన్నారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో..... ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభలో ఆమోదం తెలపడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం బాణాసంచా కాల్చి మిఠాయి పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు దాసరి ఎల్లయ్య మాట్లాడుతూ...... దళితుల పక్షపాతి అని నిరూపించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వంకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. 59 ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరిస్తూ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు అని గ్రూపు-1లోని అత్యంత వెనుకబడిన 15 కులాలకు 1 శాతం రిజర్వేషన్, మాదిగలు ఉన్న గ్రూప్-2లోని కులాలకు 9 శాతం రిజర్వేషన్, మాలలు ఉన్న గ్రూప్-3లోని కులాలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును రూపొందించడం దళిత జాతి హర్షించదగిన విషయమని సంబరాలు చేసుకున్నారు. ఈ వేడుకలలో ఎమ్మార్పీఎస్ నాయకులు కోటగిరి పాపయ్య, మచ్చ సదానందం, ఇల్లందుల ఆనంద్, ఎలకలపల్లి వెంకటేష్, లక్ష్మణ్, రామరాజు, రాజయ్య,

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం..

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

కరీంనగర్లితెలంగాణ పత్రిక మార్చి 18:తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకమని, దేశంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభలో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టిన వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఇతర మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు రాజేందర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం సాయంత్రం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంలో ముఖ్యమంత్రి పాత్ర చాలా గొప్పదని, దళిత జాతిలో దేవుడిలాగా నిలిచారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీల ఎమ్మెల్యేలు మద్దతు తెలపడం అభినందనీయమని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం దాదాపు 30 ఏళ్లుగా దళితులు పోరాటం చేస్తున్నారని, ఈ పోరాటంలో అనేక కుటుంబాలు త్యాగాలు చేశాయని పేర్కొన్నారు. కొందరు ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాటంలో కీలకంగా వ్యవహరించారని గుర్తు చేశారు. దశాబ్దాలుగా వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి తెలంగాణ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక బిల్లుతో దళితులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని రాజేందర్ రావు వ్యాఖ్యానించారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, దేశానికి మొదటి దళిత ముఖ్యమంత్రిని అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని పేర్కొన్నారు 1960లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దామోదరం సంజీవయ్యను సీఎంగా నియమించడం దళితుల అభ్యున్నతికి కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. దళితుల హక్కులను కాపాడేందుకు, వారి జీవితాలను మెరుగుపరిచేందుకు కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు.



"మల్లికార్జున ఖర్గేను ఏఐసీసీ అధ్యక్షుడిగా నియమించడమే దళితుల సంక్షేమంపై కాంగ్రెస్ ఎంత ప్రాధాన్యత ఇస్తున్నదో కళ్ళ ముందే కనిపిస్తున్నదని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఢిల్లీలోసుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే మొట్టమొదటగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ శాసనసభలో తీర్మానం చేశారని చెప్పారు. ఈ నేపథ్యంలో దీనికోసం ప్రత్యేక మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి, న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని, వన్ మెన్ కమిషన్ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఆ కమిషన్ నివేదిక ప్రకారం, 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించి సర్కారు 15% రిజర్వేషన్లు కల్పించిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో దళితుల హక్కులను పరిరక్షించడమే కాక, వారిలో సమానత్వాన్ని తీసుకురావడానికి మొదటి ముందడుగు పడిందని అని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతూ ప్రాణాలు కోల్పోయిన వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో హామీ ఇచ్చారని రాజేంద్రరావు తెలిపారు. ఈ ఉద్యమంలో ప్రాణాలను కోల్పోయిన కుటుంబాలకు మాత్రమే కాక, దళితుల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అన్ని వర్గాలు ప్రశంసిస్తున్నాయని వెలిచాల రాజేందర్ రావు ఆనందం వ్యక్తం చేశారు. మాట ఇస్తే కాంగ్రెస్ పార్టీ వెనక్కు తగ్గే పరిస్థితి ఉండదని, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందేలా అహర్నిశలు కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజేందర్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వన్ నేషన్ , వన్ ఎలక్షన్తో దేశానికి ఎంతో మేలు

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ బొంతల కళ్యాణ్ చంద్ర.**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 18:వన్ నేషన్ , వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికల) ఎన్నికల నిర్వహణ తో సమూల మార్పులు వస్తాయని , లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు చేపట్టడం వల్ల దేశానికి లాభమే తప్ప నష్టం లేదని, పైగా ఎంతో మేలు జరిగే అవకాశం ఉందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ కళ్యాణ్ చంద్ర అన్నారు. బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున వన్ నేషన్ , వన్ ఎలక్షన్ వర్క్ షాప్ కార్యక్రమం మహాత్మా నగర్ లోని శ్రీ తపాల లక్ష్మీనరసింహస్వామి దేవాలయప్రాంగణంలోజరిగింది ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతో పాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారంతా పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలకు తరుచూ ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం కూడా తగ్గుతుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్ల పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా స్వాతంత్రం వచ్చిన తర్వాత 1967 వరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు, లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేవని, ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దు కావడం, 1970 లో ఏడాది ముందే లోక్ సభ రద్దు చేయడంతో ఈ విధానం మారిపోయిందన్నారు. 1983లో ఎన్నికల కమిషన్ మరోసారి జమిలి ఎన్నికల ప్రతిపాదనను తెరపైకి తెచ్చిందని , 1999లో లా కమిషన్ నివేదిక ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని లేవనెత్తిన అది ఆచరణలోకి రాలేదన్నారు. రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్ సభ ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చులు చేస్తుందని , వేర్వేరు సమయాల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల జరుగుతున్న భారీ ఖర్చులను అరికట్టడానికి, ప్రజా ధనాన్ని వృధా కాకుండా, ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు చేపట్టడానికి జమిలి ఎన్నికలను తీసుకురావాల్సిన అవసరం ఉందని మోడీ ప్రభుత్వం భావించిందన్నారు. ఆదిశగానే 2016 లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జమిలి ఎన్నికల ఆలోచనలను ప్రతిపాదించగా, దీనిపై 2017లో నీతి ఆయోగ్ కసరత్తు చేసిందన్నారు. 2022 డిసెంబర్లో జెమిని ఎన్నికలపై లా కమిషన్ వివిధ పార్టీలు, ఈసీ, అధికారులు ,విద్యావేత్తలు, నిపుణుల, అభిప్రాయాలను ఆహ్వానించిందన్నారు. ఆ తదనంతరం కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని కూడా ఏర్పాటు చేసిందన్నారు. దీనిపై కమిటీ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక కూడా అందజేసిందన్నారు. ప్రధానంగా ఈ నివేదికలో లోక్సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలు, చట్టపరమైన మార్పులను సూచించిందని , అలాగే ఈ జమిలి ఎన్నికల విధానం ద్వారా ఎన్నికల నిర్వహణ ఖర్చులు తగ్గించి, అభివృద్ధి, సామాజిక ఐక్యతను పెంపొందించవచ్చని కమిటీ పేర్కొందన్నారు. కమిటీ నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. ఈ ప్రతిపాదన చట్టంగా మారితే, లోక్సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయని, . అనంతరం 100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే యోచన ఉంద న్నారు.కమిటీ సిఫార్సులను



అమలు చేయడానికి పార్లమెంట్ ఆమోదంతో పాటు, కొన్ని రాజ్యాంగ సవరణలకు రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదం తెలపాలని, ఈ ప్రతిపాదనపై రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని, కొన్ని పార్టీలు జమిలి, ఎన్నికలపై మద్దతు తెలుపుతుంటే, మరికొన్ని వ్యతిరేకిస్తు, పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నాయన్నారు. జమిలి ఎన్నికలపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, ఓబీసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్,కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బోనాల మోహన్,అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్,బుర్ర శ్రీనివాస్ గౌడ్,కానుగంటి మధుకర్ రెడ్డి,జంగ సునీల్ రెడ్డి,అన్నాడి రమణారెడ్డి,సిరిసిల్ల నర్సయ్య,గొల్లపెల్లి మల్లేశం గౌడ్, జాడి రాజు,వర్ణ దేవేందర్ రెడ్డి,బండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం కావాలని మృతుని కుటుంబసభ్యులు అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా

**- నేరస్తున్ని కఠినంగా శిక్ష పడేలా చూస్తామని పోలీస్ లు చెప్పడంతో**
**- ధర్నా విరమించుకున్న మృతుని కుటుంబ సభ్యులు**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,18) బోయినిపల్లి-వేములవాడ వెళ్లే దారిలో పెట్రోల్ బంక్ సమీపంలో సోమవారం రాత్రి బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన సురకాని మల్లేశం (45 ) గొర్ల మంద వద్దకు వెళుతుండగా రామన్నపేటకు చెందిన ట్రాక్టర్ ఢీ కొనడంతో పోలీసులు హుటాహుటిన 108 వాహనం లో ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా వైద్యులు మృతి చెందాడని రాత్రి నిర్ధారించారు. విషయం తెలుసుకున్న మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మృతుడు మల్లేశం కుటుంబానికి న్యాయం చేయాలని బోయినిపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు ధర్నకు దిగారు రెండు గంటల పాట పోలీస్ లు ఎంత చెప్పిన వినకుండా విసిగిపోయి అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా ను సాయంత్రం వరకు కొనసాగించారు నేరస్తుడిని మాకు అప్పగించాలని మృతుని కుటుంబ సభ్యులు ఆవేదన య్యక్తం చేస్తూ ,వెంటనే సత్వర న్యాయం చేయాలంటూ ధర్నా నిర్వహించారు.కాసేపు పోలీసులకు గ్రామస్తులకు వాగ్వాదం జరిగింది.స్థానిక ఎస్సై పృధ్వీధర్ గౌడ్, రూరల్ సి ఐ శ్రీనివాస్,వేములవాడ టౌన్ సి ఐ వీరప్రసాద్ లు చేరుకొని ఎంత చెప్పినా గ్రామస్తులు వినక పోవడం తో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి రంగం లోకి దిగి మృతుని కుటుంబానికి సత్వర న్యాయం చేసేలా,నేరస్తుని తరుపు వారిని పిలిపించి మృతుని కుటుంబం తో మాట్లాడించడంతో వారి ఇరువురి మధ్య చర్చలు ఫలించకపోవడంతో పోలీస్ లు మృతుని కుటుంబానికి సత్వర న్యాయం జరిగేలా చూస్తామని చెప్పడంతో మృతుని కుటుంబ సభ్యులు ధర్నా విరమించుకున్నారు.





# లింగాపూర్ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు పార్టీ...

**-విద్యా ప్రయాణంలో ముఖ్యమైన మైలురాయి టెన్త్**
**- కృషి, అంకితభావం, పట్టుదలతో దేన్నైనా సాధించవచ్చు.**
**- భవిష్యత్తును ప్రకాశవంతంగా, అందంగా మలచుకోండి**
**- లింగాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సదానందం**

గోదావరిఖని: మార్చి 18 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)విద్యా ప్రయాణంలో ముఖ్యమైన మైలురాయి టెన్త్ అని లింగాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సదానందం అన్నారు. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో వీడ్కోలు పార్టీ ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థుల గీతాలాపనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సదానందం మాట్లాడుతూ...... కృషి, అంకితభావం, పట్టుదలతో దేన్నైనా సాధించవచ్చు అని తెలిపారు. భవిష్యత్తును ప్రకాశవంతంగా, అందంగా మలచుకోండి అని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి పరీక్షలు మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా రాసి అద్భుతమైన జిపిఏ సాధించాలని సూచించారు. కొంచెం బాధ, కొంచెం సంతోషం కలిసి ఎంజాయ్ చేస్తూ మధుర జ్ఞాపకాలను తమ తమ ఫోన్లలో



చిత్రీకరించుకున్నారు 9వ ,10వ తరగతి విద్యార్థులు. తల్లిదండ్రుల ఆశలమేరకు బాగా చదువుకుని జీవితంలో ఉన్నతమైన స్థానంలో స్థిరపడి సమాజానికి సైతం సేవ చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ పార్టీలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# "కోరుకంటి" గోదారి గోసకు "భారీ" స్పందన




**- బొట్టుపెట్టి ఆశీర్వదిస్తున్న ఆడబిడ్డలు.**
**- రామగుండం మాజీ ఎమ్మెల్యే చందర్.**

గోదావరిఖని: మార్చి 18 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)గోదావరిఖనిలోని గోదావరి నది వద్ద నుండి ఎర్రవెల్లి వరకు గోదావరి గోస పేరిట రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టిన మహా పాదయాత్రకు మహా స్పందన లభిస్తున్నది. తొలి రోజు రాత్రి పెద్దపల్లిలో బస చేసిన అనంతరం మరునాడు రెండవ రోజు మంగళవారం ఉదయం పెద్దపల్లి నుంచి బయలుదేరి వెళ్లినది మహా పాదయాత్ర. ఈ సందర్భంగా పెద్దపల్లిలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేశారు చందర్. మహా పాదయాత్రలో దారి పొడవునా అన్ని వర్గాల ప్రజలు మాజీ ఎమ్మెల్యే మెడలో పూల మాలలు వేసి, శాలువాలతో సత్కరిస్తూ, ఫోటోలను దిగుతూ మహా పాదయాత్రకు మహా మద్దతు తెలుపుతున్నారు. ఇక ఆడబిడ్డలు బొట్టు పెట్టి మరి యాత్ర విజయవంతముగా మగియాలని ఆశీర్వదిస్తున్నారు. ఈ సందర్భంగా చందర్ మీడియాతో మాట్లాడుతూ..... ప్రాజెక్టులను ఎండగొట్టి రాక్షస ఆనందం పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల తిరుగుబాటుకు గురికాక తప్పదని హెచ్చరించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రైతాంగంను దేశానికి తలమానికంగా చేస్తాం అని తెలిపారు

# ఎండి జనరల్ మెడిసిన్ లో గోల్డ్ మెడల్ అందుకున్న చింతోజు అక్షయ్ ..

సిరిసిల్ల టౌన్ మార్చు 18 (తెలంగాణ పత్రిక) కొల్హాపూర్ డివై పాటిల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఎండి జనరల్ మెడిసిన్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సిరిసిల్లకు చెందిన చింతోజు అక్షయ్ కుమార్ మంగళవారం గోల్డ్ మెడల్ అందుకున్నారు.మహారాష్ట్ర కొల్హాపూర్ లోని డివై పాటిల్ యూనివర్సిటీ లో జరిగిన కాన్వకేషన్ లో ఎండి జనరల్ మెడిసిన్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అక్షయ్ కుమార్ కు మిస్టర్ రామ్నాథ్ వాఘ్ గోల్డ్ మెడల్ అవార్డును అందజేశారు. ప్రతిష్టాత్మక డివై పాటిల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఎండి జనరల్ మెడిసిన్ లో గోల్డ్ మెడల్ ను సాధించిన డాక్టర్ చింతోజు అక్షయ్ కుమార్ ను సిరిసిల్ల ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు చింతోజు శంకర్, డా. పెంచలయ్య, డా. సత్యనారాయణ స్వామి, డా. రమణారావు, డా. ప్రసాద్ రావు డా. శ్రీవాణి, డా. శిరీష, డా. సంతోష్ చారి, డా.ఎన్ శ్రీనివాస్, డా. అభినయ్, అంతేగాక మానేరు



స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చింతోజు భాస్కర్, కార్యదర్శి ఈష్ కుమార్, డా.ఆకాంక్ష, చింతోజు అనూష తదితరులు అభినందించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చరిత్రాత్మకం!.

**- దేశంలో తొలిసారి కుల గణన చేసిన పార్టీ కాంగ్రెస్.**
**- రాబోవు రోజుల్లో అన్ని వర్గాలకు బంగారు భవిష్యత్తు.**
**- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.**

గోదావరిఖని: మార్చి 18 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చరిత్రాత్మకం అని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అసెంబ్లీ సాక్షిగా తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ మేరకు మంగళవారం శాసనసభలో రామగుండం నియోజకవర్గ ప్రతినిధిగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.....దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వమే కులగణన సర్వే చేసిందని చెప్పారు. సర్వే వివరాల ఆధారంగా రిజర్వేషన్ కల్పించడం సంతోషకరమన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకొచ్చిన బిల్లును శాసనసభ



ఏకగ్రీవంగా ఆమోదించడంపై తెలంగాణ చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలకనుందని పేర్కొన్నారు. రిజర్వేషన్ల ఆలోచనలతో అన్ని వర్గాలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.

# ముగిసిన హాకీ టోర్నమెంట్..

**- హుజురాబాద్ వేదికగా మరిన్ని టోర్నమెంట్ లు జరగాలి..**
**- బహుమతులు ప్రధానం చేసిన ప్రణవ్.**

హుజురాబాద్ మార్చి 18 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ పట్టణంలోని హైస్కూల్ మైదానంలో మూడు రోజులుగా జరుగుతున్న హాకీ టోర్నమెంట్ ముగిసింది.చివరి రోజున జరిగిన మ్యాచ్ లో మెదక్,నిజామాబాద్ జట్లు తలపడగా మెదక్ జట్టు విజేతగా నిలవగా,నిజామాబాద్ జట్టు రన్నరప్ గా నిలిచింది,హైదరాబాద్ జట్టు మూడో స్థానంలో నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు.గెలిచిన విజేతలకు ప్రణవ్ బహుమతులు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ హుజురాబాద్ వేదికగా అనేకరకమైన క్రీడా టోర్నమెంట్ లు జరగాలని,రానున్న రోజుల్లో ఈ



ప్రాంతంలో విద్యా,వైద్యంతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని,మైదానాలకు సరిపడా నిధులు కేటాయిస్తామని తెలిపారు.హాకీ టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులను ప్రణవ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,నిర్వాహకులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేసిన-నిర్మల్ జిల్లా బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 18:- ఎన్నో ప్రభుత్వాలు మారినప్పటికీ దశాబ్దాలు గడిచినప్పటికీ బీసీ బిడ్డల బాగు కోసం ఆలోచించిన వ్యక్తులుగా ఎవరు లేకపోవడం వల్ల చాలా హక్కులను కోల్పోవాల్సి వచ్చింది. అలాంటిది పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగం, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కలిపిస్తామని ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కులగణన చేపట్టి బిసి లకు



న్యాయం చేకూర్చే లాగా మంగళవారం అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం ముద్ర వేయించి, బీసీ సమాజానికి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు క్యాబినెట్ మంత్రి వర్గం మొత్తానికి చేసిన నిర్మల్ జిల్లా బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నిర్మల్ జిల్లా కార్యదర్శి నిమ్మ గణేష్ మరియు బీసీ బిల్లుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

# నిర్మల్ జిల్లా మానవ హక్కుల సంఘం చైర్మన్ గా బైండ్ల శ్రీనివాస్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 18:- జాతీయ మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర చైర్మన్ యం.ఎ సలీం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ సయ్యద్ హైదర్ సమక్షంలో లో నిర్మల్ జిల్లా మానవ హక్కుల సంఘం చైర్మన్ గా బైండ్ల శ్రీనివాస్ ని నియమించి, నియామక పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర చైర్మన్ సలీమ్ ఆదేశానుసారంగ ఆయన మార్గదర్శకాలను పాటిస్తూ, వైస్ చైర్మెన్ సయ్యద్ హైదర్ నమ్మకాన్ని గౌరవిస్తూ మానవ హక్కుల పరిరక్షణకు తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలలో సమాచారహక్కు చట్ట పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు సీ.హెచ్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ...

మందమర్రిటౌన్ మార్చి18 (తెలంగాణ పత్రిక)పూర్వన్ష్ వర్మ గారిపుట్టినరోజు సందర్భంగానిరుపేదైన మల్లేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం మరియు 8000 వేల గల నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది.మందమర్రి పట్టణ అధ్యక్షుడు నంది పాట రాజ్ కుమార్ మాట్లాడుతూ.గత కొన్ని నెలలుగా మల్లేష్ అనే వ్యక్తి తన వృత్తి డ్రైవర్ డ్రైవింగ్ చేస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదానికి గురైయ్యాడుఆ సమాచారం కొంతమంది స్థానికులు మా ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీకి సమాచారం ఇవ్వడం జరిగింది.వెంటనే మేము స్పందించి వారికి సహాయం చేయడం జరిగింది.అలాగే మీ ,పెళ్లి రోజులు కానీ పుట్టిన రోజులు ఉన్నప్పుడు కానీ ఆహారాలు మిగిలితే మా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ కి సమాచారం ఇచ్చినట్లయితే మీ వంతుగా మేము పేద ప్రజలకు అందిస్తాం.అని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది..ఈ కార్యక్రమానికి సహకరించిన పూర్వాన్ష్ వర్మ కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం



జరిగింది.ఈ కార్యక్రమంలో. ఎం డీ జావిద్ పాషా,గోపాల్, ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి మనం కాంగ్రేస్ పార్టీ-డీసీసీ

**- ఆ గ్రామానికి త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 18:- మామడ మండలం వాస్తాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంపూర్ ఆదివాసి గూడెంకి త్రీ ఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుకి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి పెంబి మండలం నుండి సింగిల్ ఫేస్ విద్యుత్ ఉందని, దీంతో పంటలు సాగు చేసేందుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలపడంతో స్పందించిన డీసీసీ అధ్యక్షులు వారి సమస్యకి పరిష్కారం చూపేలా



వెంటనే విద్యుత్ డీఈ నాగరాజుతో మాట్లాడారు. గ్రామానికి త్రీఫేస్ విద్యుత్తు ఏర్పాటు చేయాలని కోరారు.

# లింగాపూర్ మండల ఎన్ హెచ్ ఆర్ సి కార్యవర్గం ఎన్నిక

కొమురంభీమ్ ఆసిఫాబాద్ మార్చి 18, తెలంగాణ పత్రికకొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లో లింగాపూర్ మండల జాతీయ మానవ హక్కుల కమిటీ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ అధ్యక్షతన మండల కమిటీని ఎన్నుకున్నారు.మండల చైర్మన్ గా జాదవ్ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా అడే అశ్విన్ వైస్ చైర్మన్ గా జాదవ్ వినోద్ కూమార్ కన్వీనర్ గా రాథోడ్ హిరణ్ కూమార్ ఈసీ సభ్యునిగా రాథోడ్ అనిల్ కూమార్ లను నియామక పత్రాలు అందజేశారు. మండల్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో అవినీతి అక్రమాలు బహిర్గతం చేయడంతో పాటు మానవ హక్కుల ఉ లంగనలు నిరోధించడానికి కృషి చేస్తానని,తమపై నమ్మకం ఉంచి



అప్పగించిన బాధ్యతను తప్పకుండా నిర్వహిస్తానని, జాదవ్ శ్రీనివాస్ పేర్కొన్నారు .

# ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులు వేగవంత చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి**

కొమురంభీమ్ ఆసిఫాబాద్ మార్చి 18,తెలంగాణ పత్రికఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారిఅన్నారు,మంగళవారం జిల్లాలోని సిర్పూర్ (టి) మండలం మేడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రావణ పల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 31లోపు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పునాది పనులు పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలకు మిషన్ భగీరథ పథకం ద్వారా శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎ. ఈ. ను ఆదేశించారు. వేసవికాలం దృష్ట్యా ప్రజలకు ఎలాంటి



ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికబద్ధంగా నిరంతరం త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# అడవుల సంరక్షణ మనందరి భాద్యత

చెన్నూర్ /మార్చి 18 (తెలంగాణ పత్రిక):అటవీ ప్రాంతాల సంరక్షణ మనందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు అటవీ చట్టాలపై అవగాహన పెంచుకొని అదవులను సంరక్షించు కోవాలని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ (అవడం) సీ రేపతిరెడ్డి ఆన్నారు. మందమర్రి మండలంలోని పొన్నారం గ్రామం లో మంగళవారం మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాలను పరిశీలించి ఉపాధి కూలీలకు అటవీ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 51 (ఏ)(జి) ప్రకారం అడవులను కాపాడుట, వన్య ప్రాణుల సంరక్షణ మన అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. అడవులలో జరిగే అగ్ని ప్రమాదాలు జరుగకుండా చూడాలని కోరారు. ప్రమాద



వశాత్తు ఏదైనా అగ్ని ప్రమాదం సంభావిస్తే వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (మామిడిగట్టు) కే రమేష్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 18)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో నిన్న అసెంబ్లీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా బీసీ కులగణన బిల్లును తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఏకగ్రీవంగా ఆమోదం చేసుకున్న విషయం మీకు తెలిసిందేకాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు,ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ, భారత్ జొడో యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే మొదటిసారిగా కుల గణన నిర్వహించి అసెంబ్లీలో 42 శాతానికి పెంచుతూ బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ,బీసీ సెల్ జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, చిత్ర పటాలకు పాలభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం...

**- మల్లేశం,ప్రణవ్.**

**- గ్రంథాలయాల సమూల మార్పుకు శ్రీకారం.**

**- కౌశిక్ రెడ్డి వార్డు మెంబర్ కు ఎక్కువ ఎమ్మెల్యేకి తక్కువ.**

**- ఎమ్మెల్సీ,విప్ గా ఉన్నప్పుడు హుజురాబాద్ కు వెయ్యి కోట్ల నిధులు ఏందుకు తీసుకురాలేదు?**

**- కౌశిక్ రెడ్డి పై తీవ్రస్థాయిలో మండిపడిన ప్రణవ్.**



హుజురాబాద్ మార్చి 18 (తెలంగాణ పత్రిక)రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతీ,యువకులకు చేయూత అందిస్తున్నామని అలాగే హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేసి పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా తయారుచేస్తామని కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేషం,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ తో కలిసి సందర్శించారు.వసతులపై ఆరా తీశారు.1994లో మాజీ ఎంపీ స్వర్గీయ వొడితల రాజేశ్వర్ రావు చేతుల మీదుగా ప్రారంభం కాగా మరల ప్రణవ్ చేతుల మీదుగా అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నామని,పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఇరువురు పరిశీలించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీలో మీడియా పాయింట్ వేదికగా ఆరోపణలు చేసిన కౌశిక్ రెడ్డి వార్డు మెంబర్ కి ఎక్కువ ఎమ్మెల్యే కి తక్కువ అని,హుజురాబాద్ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెడితే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.స్థాయి గురించి మాట్లాడే కౌశిక్ రెడ్డి నీ స్థాయి ఏంటో తెలుసుకోవాలని,సొంత ఇమేజ్ తో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యారని అది గమనించాలని హితవు పలికారు.ఇదే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కేసీఆర్ గురించి ఏమన్నాడో సామాజిక మాధ్యమాల్లో ఇంకా ఉన్నాయని వాటిని గుర్తు చేసుకోవాలని,కాంగ్రెస్ పార్టీ,సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వకపోతే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవాడా అని,అప్పుడు మీ పరిస్థితి ఎంటో ఆలోచించుకోవాలని అన్నారు.ఇంకోసారి ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడితే కమలాపూర్ లో పట్టిన గతే హుజురాబాద్ నియోజకవర్గం మొత్తం పడుతుందని,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఎమ్మెల్సీగా ప్రభుత్వ విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి హుజురాబాద్ కు వెయ్యికోట్ల నిధులు ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు?ప్రభుత్వంలో ఉన్నప్పుడు పనిచేయడం చేతకాక చేసేవారి మీద నిందలు వేస్తున్నడాని,అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడని అన్నారు.జర్నలిస్టులపై కౌశిక్ రెడ్డిది కపట ప్రేమ.జర్నలిస్టుల గురించి కౌశిక్ రెడ్డి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందని,గతంలో హుజురాబాద్ లో రిపోర్టర్ ను బూతులు తిడుతూ,కొట్టిన వీడియోలు,రైతులను అధికారులను అన్న మాటలు సామాజిక మాధ్యమాల్లో ఇంకా ఉన్నాయని కౌశిక్ రెడ్డి వ్యవహార శైలి జర్నలిస్ట సంఘాలకు తెలుసు అని అన్నారు.సిఎంఆర్ఎఫ్,కల్యాణ లక్ష్మి చెక్కులు లాప్స్ అవుతున్నాయి..అభివృద్ధిపై సోయిలేని కౌశిక్ రెడ్డి కనీసం హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల గురించి కూడా ఆలోచించడంలేదని సకాలంలో పంచాల్సిన సీఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి చెక్కులను ఒక్క రోజు ముందు పంచితే లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.పేద ప్రజల కోసం ప్రభుత్వం,మేము ఆలోచిస్తే తన రాజకీయ లబ్దికోసం పేద ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని ఇది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ప్రజలను ఇబ్బంది పెట్టే పనులు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

## బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదం పట్ల కాంగ్రెస్ శ్రేణుల హర్షం

**- ముఖ్యమంత్రి, మంత్రి, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం, స్వీట్ల పంపిణి**



చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 18.తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వములో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ లకు స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులకు ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ రొజు చొప్పదండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆద్వర్యంలొ స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నంప్రభాకర్ గౌడ్, మన అభిమాన నాయకుడు చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం చిత్ర పటానికి పాలాభిషేకం చేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమంలో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,ముద్దం తిరుపతి గౌడ్, వొల్లల కృష్ణ హరి, మునిగల చందు, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్ ,తోడేటి డేవిడ్, దూస కైలాసపతి, మావురాపు రాములు, దామెర విద్యాసాగర్ రెడ్డి, మారం శ్రీనివాస్, పెరుమండ్ల రవీందర్, ఈర్ల స్వామి, పెద్ది శ్రీనివాస్, చిలుక సంజీవ్, కొత్తపల్లి నవీన్ కుమార్, జక్కుల అనిల్ కుమార్, పత్తిపాక నరేష్,అనుమండ్ల సత్యం,బొడిగే తిరుపతి, చీకట్ల గంగారాజు,యామ తిరుపతి, గర్శకుర్తి సునీత, ఎస్కే మస్తాన్,చిల్ల సంతోష్, జహంగీర్, చాంద్ పాషా, పాషా, కనుమల రాజశేఖర్, భీమయ్య, సోమిడి శ్రీనివాస్, గడమల గంగారం, మచ్చ రమేష్, విజయప్రభ, రాజేందర్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ అసెంబ్లీలో ప్రవేశపెట్టడం గొప్ప విషయం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు



వేములవాడ,మార్చి,18, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ పెంచడం పట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో బిల్లు పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వేములవాడపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో, సీఎం, మంత్రుల మరియు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 22 శాతం రిజర్వేషన్ ఉన్న దాన్ని 42 శాతం పెంచడం జరిగిందని అన్నారు. అలాగే కేంద్రం కూడా బీసీ రిజర్వేషన్ కు మద్దతు తెలుపలనీ కోరారు. అలాగే దీనికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు , ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ సాగర వెంకటస్వామి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ నాయకులు కూరగాయల కొమురయ్య, బింగి మహేష్, ఇప్పపులా అజయ్, అన్నారం శ్రీనివాస్, పుల్కం రాజు, నాగుల రాము, వస్తాది కృష్ణ, కోలకాని రాజు, కొక్కుల రాజు, చందు, తదితరులు ఉన్నారు.

## ఎస్ ఓ ఎఫ్ ఒలింపియాడ్ లో సైనిక్ స్కూల్ విద్యార్థులకు బంగారు పతకాలు

చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 18.తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల, రుక్మాపూర్, మండలం చొప్పదండి, జిల్లా కరీంనగర్ విద్యార్థులు ఇటీవల జరిగిన ఎస్ ఓ ఎఫ్ ఒలింపియాడ్ జిల్లా, రాష్ట్ర స్థాయి గణితం ఒలింపియాడ్ మరియు సైన్స్ ఒలింపియాడ్ టెస్ట్ లో 60 మంది విద్యార్థులు పాల్గొనగా 12 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ తో పాటు మెరిట్ సర్టిఫికెట్స్, ఇంకో ఇద్దరు విద్యార్థులు హయ్యర్ లెవెల్ కి ఎంపికయ్యారు.ఈ విద్యార్థులను గణిత ఉపాధ్యాయుడు ప్రమోద్ రాజు, సైన్స్ ఉపాధ్యాయురాలు గౌతమి కృష్ణ కుమారిని పాఠశాల డైరెక్టర్ కర్నల్ కె.సి రావు,ప్రిన్సిపాల్ జి. కాళహస్తి లు అభినందించారు.

## ఆంజనేయస్వామి ఆలయానికి భక్తుల విరాళం



హుజురాబాద్ మార్చి 18 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన పాటి మీద ఆంజనేయస్వామి వారి ఆలయానికి భక్తులు భక్తిశ్రద్ధలతో విరాళాలు అందిస్తున్నారు.తాజాగా, ముసుకు సుష్మిత – శ్రీకాంత్ రెడ్డి ( ఎన్ఆర్ఐ ) దంపతులు రూ. 20,000 విలువైన దీపపు చెమ్మలను స్వామివారికి సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి, విరాళం అందించిన కుటుంబాన్ని ఆశీర్వదించారు. ఆలయ చైర్మన్ గందె శ్రీనివాస్ మాట్లాడుతూ, భక్తుల సహాయ సహకారాలు దేవస్థానం అభివృద్ధికి తోడ్పడతాయని, మరింత మంది భక్తులు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఐదో వార్డ్ తాజా మాజీకౌన్సిలర్ అపరాధ ముత్యం రాజు ఆలయ అర్చకులు తిరుమలయ్య, ప్రదీప్ పాల్గొన్నారు .

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక మార్చి 18 తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడంజరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు రిజర్వేషన్లు కల్పించడానికి అభినందిస్తూ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పాలాభిషేకం చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల మేరకు 29 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 42 కు చేస్తూ స్థానిక చట్టసభల్లో బిల్లు పెట్టడంపై మెజార్టీ సభ్యులు ఆమోదం తెలపడంతో బిల్లుపై అవగాహన నిర్వహించడంతో అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు సైతం ఒక్కొక్కటిగా నెరవేర్చడంతో రాష్ట్రం నుండి కాంగ్రెస్ పెద్దలకు బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ కి రాష్ట్ర మంత్రివర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ముందు ముందు అన్ని కులాలకు ఎస్సీ బీసీ మైనార్టీ కులాలకు రిజర్వేషన్ కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ పెద్దలకు మంత్రివర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్(టోని), ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీ రాము, పార్టీ సీనియర్ నాయకులు మచ్చ శ్రీనివాస్, సామల గణేష్, సుద్దాల కర్ణాకర్, సుద్దాల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ఆరోగ్యం జాగ్రత్త...!!





**- పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిది**

**- రోజుకు కనీసం నాలుగు లీటర్ల మంచినీరు తప్పక తీసుకోవాలి**

**- సింగరేణి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే.పద్మ**

గోదావరిఖని: మార్చి 18 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)వేసవిలో ఆరోగ్యం జాగ్రత్త అని సింగరేణి కార్మికులకు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే.పద్మ పలు సూచనలను చేశారు. ఈ మేరకు మంగళవారం జీడికే 11వ గని ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలను క్లుప్తంగా వివరించారు డాక్టర్ పద్మ. పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిది అని అన్నారు. రోజుకు కనీసం నాలుగు లీటర్ల మంచినీరు తప్పక తీసుకోవాలి అని తెలిపారు. అలాగే పల్చటి కాటన్ వస్త్రాలు, ముఖ్యంగా లైట్‌కలర్స్ ధరించడం మేలు. చేతులను కప్పివేసే షర్టులను ధరించండి. తలకు టోపి పెట్టుకోవడం లేదా గొడుగు వాడడం వల్ల సూర్యకిరణాల నుంచి రక్షణ లభిస్తుంది అని తెలిపారు. ఎండలో భయటకి వెళ్ళినపుడు చల్లటి ప్రదేశాలలో ఉండటానికి ప్రయత్నించండి అని వేసవికాలంలో ఆల్కహాల్, సిగరెట్, కెఫీన్ వంటి వాటికి దూరంగా ఉండండి అని హెచ్చరించారు. డోకులు, వాంతులు, అలసట, తలనొప్పి వంటివి రాకుండా చూసుకోవాలి అని వెంటనే డాక్టరును సంప్రదించాలని సూచించారు.

## టెన్త్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ,పెన్నులు పంపిణీ.

**- అమ్మ ఫౌండేషన్ -మల్లారెడ్డిపల్లి..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 18.వీణవంక మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన కీ.శే,లు జున్నూతుల కౌసల్య స్మారకార్థం వారి 5 వ వర్ధంతిని పురస్కరించుకొని వారి భర్త జున్నూతుల నారాయణరెడ్డి, వారి కుమారుడు జున్నూతుల రాఘవరెడ్డి,ప్రధానమంత్రిసురక్ష అధికారి, పోతిరెడ్డిపల్లి, బేతిగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ,పెన్నులు అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ ఆదేశాల మేరకు ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, సభ్యులు నూనె కుమార్ లు ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. నారాయణరెడ్డి, ప్రధానమంత్రి ముఖ్య భద్రత అధికారి రాఘవరెడ్డి కి అభినందనలు తెలుపుతూ, విద్యార్థిని, విద్యార్థులు టీవీలకు ,సెల్ ఫోన్ లకు ఆకర్షితులు కాకుండా మంచి చదువులు చదువుకొని ఉన్నతమైన స్థానంలో ఉండాలన్నారు.ఈఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్,సభ్యులు నూనె కుమార్ ,బేతిగల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ రెడ్డి, పోతిరెడ్డిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నివేదిత,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# ఎన్ సి సి తో ఉజ్వల భవిష్యత్తు






యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్ 18విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవరచుకుని దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల,ఎన్ సి సి అధికారి దూడల వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం స్థానిక జడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 2025-26 సంవత్సరానికి గాను పదో ఎన్సీసీ వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆర్మీ వింగ్ కి సంబంధించిన ఎంపికలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..క్రమశిక్షణ, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించి ఉత్తమ లక్షణాలు గలయువతను తయారు చేసేందుకు ఎన్ సి సి ఉపయోగపడుతుందని అన్నారు. ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగ పరచుకుంటే విద్యార్థుల భావి జీవితం బంగారు బాటఅవుతుందని అన్నారు.ఎన్ సి సి క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఇంకా ఎన్నో విషయాలు అలవాడుతాయని అన్నారు.దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా సాధిస్తాననే నమ్మకం పెరుగుతుందని అన్నారు. దేశం కోసం పని చేయాలన్న ఆలోచన కలుగుతుందని అన్నారు.ఈ శిక్షణ రెండు సంవత్సరాలు విద్యార్థులకు సైనిక విభాగానికి సంబంధించి డ్రిల్, పరేడ్, వెపన్ ట్రైనింగ్,మ్యాప్ రీడింగ్, హెల్త్ అండ్ అవేర్నెస్, జాతీయ సమైక్యత,సామాజిక బాధ్యత, ఫీల్డ్ క్రాఫ్ట్ బాటిల్ క్రాఫ్ట్ మరియు శారీరక తదితర అంశాలలో ఉంటుందన్నారు.అంతేకాకుండా విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్లు కూడా లభిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా 74 మంది విద్యార్థులకు వారి వారి శారీరక సామర్థ్యాన్ని పరీక్షించి, 50 మందిని ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో పదవ తెలంగాణ ఎన్ సి సి బెటాలియన్ వరంగల్ అధికారులు అజిత్ కదమ్, బాబాసాహెబ్ గీతే,ఉపాధ్యాయ బృందం, కాడెట్లు అఖిల, వైష్ణవి, మనోజ్, భరత్, వినయ్,శ్రీరామ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణే లక్ష్యం.... ఎట్టి పరిస్థితుల్లోను మడమతిప్పం

## ఎమ్మార్పీఎస్ దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన బీసీ నేత ధనుంజయ నాయుడు



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 18ఎస్సీల ఏ,బి,సి,డి వర్గీకరణే లక్ష్యంగా ముందుకు సాగాలని అందుకు ఎంఆర్పిఎస్ వారు చేస్తున్న దీక్షకు బీసీ హక్కుల సాధన సమితి సంపూర్ణంగా అండగా నిలబడుతుందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు స్పష్టం చేశారు మంగళవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో జరుగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... గత మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న మహత్తర పోరాటం విజయాల అంచుకు చేరిందని ఈరోజు శాసనసభలో చర్చ జరుగుతుందని రాబోయే కొద్ది రోజుల్లో బిల్లుకు ఆమోదముద్ర వేసి కేంద్రానికి పంపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అటు బీసీల 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఇటు ఎంఆర్పిఎస్ ఎ,బి,సి,డి, బిల్లు ఒకే సమావేశంలో ఆమోద ముద్ర పడటం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల విజయంగా భావిస్తున్నామని ఆయన ఆనందం వెలిబుచ్చారు. గత ఎనిమిది దశాబ్దాలుగా మాదిగలు వివక్షతకు అణచివేతకు గురవుతున్నారని, విసిగి వేసారిన మాదిగలు ఉద్యమ బాట పట్టి విజయం సాధించారని, ఎమ్మార్పీఎస్ సాధించే విజయాలను అన్ని ఉద్యమపార్టీలు గమనంలోకి తీసుకొని మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగి పోరాటం చేయాలని ఆయన సూచించారు. దీక్షా శిబిరం లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇంజమూరి మల్లయ్య ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి యడవల్లి చంద్రయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వడ్లమూడి ఉపేందర్ మాదిగ,,,,యల్ నాగార్జున నేరేడుచర్ల పట్టణ అధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య మాదిగ పట్టణ ఉపాధ్యక్షుడు వెంకన్న మాదిగ సీని యర్ నాయకులు ఆవిరెళ్ళ గురవయ్య ప్రభాకర్ పాల్వాయి సుదర్శన్ పవన్ సందీప్ నవీన్ పాల్వాయి ఉదయ్ పాల్గొన్నారు

# పది పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



గుండాల, తెలంగాణ పత్రిక: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల లో చదువుకుంటున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాల చేరుకోవాలని అన్నారు. విద్యార్థి ది శ పదో తరగతి మోస్తుంది అని ఆ తర్వాత పై తరగతులకు వెళ్లే విద్యార్థులు ఇక్కడ క్రమశిక్షణతో చదువుకొని మంచి ఫలితాలు సాధించినట్లయితే ముందు ముందు ఎలాంటి ఇబ్బంది ఉండవని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యార్థులకు వీడికోలు పలికి ఆటపాటలతో ఉపాధ్యాయుల ప్రసంగింస్తు విద్యార్థులు కష్టపడి చదివి మంచి స్థాయికి చేరుకోవాలని ఉపాధ్యాయుల సూచనలు సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి బాలరాజ్ జి రామకృష్ణ కె రవి ఆర్ భాగ్యలక్ష్మి కే ఉపేందర్ పి ఝాన్సీ రాణి పి రాణి ఎండి నిజాం శిరీష కృష్ణవేణి ఎం గంగాభవాని కవిత ఆర్ నరసమ్మ సిఆర్పి లింగయ్య మహేశ్వరి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి




గుండాల, తెలంగాణ పత్రిక: మహిళలు తమ హక్కులు, చట్టాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో మారుతున్న కాలానుగుణంగా పురుషులతోపాటు సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని మోత్కూర్ పురపాలక సంఘం చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం లోని తుర్కలశాపురం గ్రామంలో నీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ సమితి జిల్లా కమిటీ సభ్యులు కు నగల్ల మల్లేశం అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ అని ఆశక్తిని కాపాడుకోవాలని అమ్మగా, ఆలీగా, చెల్లిగా కూతురుగా ఇలా అన్ని తానై ఉన్న మహిళలను ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. కార్యక్రమం నిర్వహణ దాతలు డాక్టర్ కృష్ణ డాక్టర్ మధు ఈ కార్యక్రమంలో నీడ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం, సఖి సెంటర్ సి ఎ లావణ్య, విలీడ్ ఎన్జీవో మల్లీశ్వరి, మండల వైద్యాధికారిని డాక్టర్ హైమావతి, కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ విజయలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ షేక్ యాక్ పాషా పాషా బేగం, మాజీ ఎంపిటిసి కొర్న.నరేష్ మాజీ సర్పంచ్ కోమటి సోని, మాజీ ఉపసర్పంచ్లు ఇమ్మడి దశరథ, కునగల్ల ఎల్లయ్య , పి ఎల్ వి ఎండి మౌలానా, వైద్య సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, కునగల మైసయ్య, చెడ నాగయ్య గడ్డం దయాకర్ మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఊసరవెల్లి రాజకీయాలు

# మానుకో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## -ఎం జె ఫ్ జిల్లా అధికార ప్రతినిధి :దేవపంగుబాబు మాదిగ





మఠంపల్లి, మార్చి 18(తెలంగాణ పత్రిక ) సుప్రీం కోర్టు ఎస్సి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికి దానిని అమలు చేయకుండా గ్రూప్ 1,2,3 ఫలితాలు వెల్లడించి ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్ జారిచేయడం సుప్రీం కోర్టు ను దిక్కరించటమేనని తెలంగాణ ముక్యమంత్రి రేవంత్ రెడ్డి ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్నారని మాదిగ జర్నలిస్టల ఫోరమ్ జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు మాదిగ అన్నారు.

మంగళవారం సూర్యాపేట జిల్లా మండలకేంద్రంలో ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు జరుగుతున్న రిలేనిరాహార దీక్షలు మంగళవారం తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. ఇట్టి దేక్షలకు ఎం జె ఫ్ జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీలు సంఘీభావం తెలిపి దీక్షలో భాగస్వాములయ్యారు. ఈసందర్బంగా ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి మాదాసు గోపి మాదిగ, ఎం జె ఫ్ జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ ఎం జె ఫ్ హుజుర్ నగర్ నియోజకవర్గఅధ్యక్షులు బయ్యారపు రవీంద్ర మాదిగ లు మాట్లాడుతూ అసెంబ్లీలో ఎస్సి వర్గీకరణ పై చర్చ జరుగుతుండగానే గ్రూప్స్ ఫలితాలు వెల్లడించడమే కాక అవమానించడమే అని అన్నారు.ఎస్సి వర్గీకరణ అమలువిషయంలో మాదిగల సత్తా పాలక ప్రభుత్వానికి చూపుతామన్నారు.ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఎం జె ఫ్ మండల అధ్యక్షులు పల్లె సుధాకర్, చిలక సైదులు,ఎం ఎస్ పి మండల అధ్యక్షులు కస్తాల వెంకటేశ్వర్లు, పి ఎ సి ఎస్ మాజీ చైర్మన్ ద్వైద రాయేలు, ఎం ఆర్ పి ఎస్ మండల సీనియర్ నాయకులు కుర్రి శ్రీను, చిన్నపంగు నరేందర్, మంద రమేష్,ఎం ఆర్ పి ఎస్ మఠంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కూరాకుల సైదులు, కూరాకుల నర్సయ్య, కొత్తపల్లి గణేష్, పొట్టేపంగు అశోక్, కుర్రి నాగేశ్వరరావు, గుండెపంగు సైదులు, గుండెపంగు సురేష్, ఉబ్బపల్లి శ్రీను, గుండెపంగు కృష్ణయ్య, అశోక్, మాదిగ ఉద్యోగుల సమాఖ్య మండల నాయకులు అమరారపు దేవబిక్షం, మేడి బుంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వయం భూ లక్ష్మీనసింహ స్వామి క్షేత్రంలో

# ఘనంగా స్వాతి నక్షత్ర ఉత్సవం

## - నవ కళశాభిషేకం,సుదర్శన నరసింహ హోమం..





సిద్దిపేట, మార్చి 18 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు బండ శ్రీ స్వయంభూ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వాతి నక్షత్ర ఉత్సవం ఘనంగా జరిగింది. మంగళవారం ఉదయం స్వయంభూ లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. దేవాలయ వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్య, పొడిచేటి రామకృష్ణమాచార్యులు, పొడిచేటి శ్రీనివాసాచార్యులు, విజయ్ కుమార్ ల నేతృత్వంలో నేత్రుత్వంలో ఉదయం స్వామివారికి పంచామృతాలతో నవ కలశ అభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం ఉత్సవమూర్తులని దేవాలయ దేవాలయ ఆవరణలో అలంకరించి ఉంచి సుదర్శన నరసింహ హెూమం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో సిద్ది పేట, పుల్లూరు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున శ్రీ పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వాతి నక్షత్రం నిర్వహించడం చాలా సంవత్సరాలుగా జరుగుతుంది. అందులో భాగంగానే దేవాలయ వంశపారంపర్య అర్చకులు ఆధ్వర్యంలో సంప్రదాయ శాస్త్రబద్ధంగా ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# ఐదుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



వెల్దుర్తి, మార్చి 18, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేసుకున్న ఐదుగురు బాధితులకు ప్రభుత్వం రెండు లక్షల 50 వేల రూపాయల నిధులు మంజూరు చేయడంతో జిల్లా గ్రంథాల చైర్పర్సన్ సుహాసిని రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడం కోసం కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం ఇచ్చిన హామీలే కాకుండా కొత్త కొత్త పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి, జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మత్స్య సహకార సంఘం రాష్ట్ర నాయకుడు మల్లేశం, మండల సీనియర్ నాయకులు పోతిరెడ్డి, నమోద్రి గుప్తా, నరసింహారెడ్డి, శేఖర్ గౌడ్, కిష్టా గౌడ్, శ్రీనివాస్, మల్లేశం చారి, శ్రీశైలం, దుర్గ గౌడ్, జీతయ్య గారి కృష్ణ కవితలు పాల్గొన్నారు.

# యాదవులు లేని మొదటి క్యాబినెట్ దురదృష్టం

## - ఐక్య ఉద్యమాల వల్లే అధికారంలో వాట సాధ్యం - అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్.



దుబ్బాక ప్రతినిధి, మార్చి18(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండల కేంద్రంలో రెడ్డి ఫంక్షన్ హాల్లో మంగళవారం అఖిల భారత యాదవ మహాసభ దుబ్బాక మండల సమావేశం గొల్ల రాజేశ్వర్ యాదవ్, సిద్దరబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్ హాజరై మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో, యాదవులు లేని మొదటి క్యాబినెట్ కొనసాగడం దురదృష్టకరమని, నేడు యాదవులు అత్యంత వివక్షతకు గురవుతున్నారని అన్నారు. ఓట్లు వేసే కాడ మేము కావాలి కానీ అధికారంలో మా వాటా ఏది.!?అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఐక్య ఉద్యమాల ద్వారా మాత్రమే అధికారంలో వాట సాధ్యమవుతుందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో, జనాభా దామాషా ప్రకారం బీసీలకు వాటా కోసం జరుగుతున్న ప్రజా ఉద్యమాలలో చైతన్యవంతమైన యాదవ యువకులు క్రియాశీలక, పాత్ర పోషించాలని భవిష్యత్తులో జనాభా ప్రకారం అన్ని రంగాలలో విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సాంఘిక, సంక్షేమ రంగాలతో, పాటు రాజకీయ రంగంలో వాట దక్కే వరకు ఉద్యమాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.పొన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు సల్కం గాంధీ, ప్రధాన కార్యదర్శి మాదుగుల పర్శారములు యాదవ్, కారదర్శి అసరి సుధాకర్ యాదవ్, యువజన విభాగం అధ్యక్షుడుగా దొరగొల్ల శ్రీకాంత్ యాదవ్, ఉపాధ్యక్షుడు సల్కం బాలకిషన్, ప్రధాన కార్యదర్శి సల్కం పర్శారములు యాదవ్, కార్యదర్శిగా అసరి బాలకిషన్, దొరగొల్ల మహేశ్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో యాదవ యువత జిల్లా అధ్యక్షులు బొల్లు రాము యాదవ్, సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షులు ఉడుత రవి యాదవ్, జిల్లా యువజన విభాగం ప్రధానకార్యదర్శి సందేబోయిన నాగరాజు యాదవ్, అరేపల్లి మాజీ సర్పంచ్ తొట్ల సత్తయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి...

- కలెక్టర్ అభిలష అభినవ్
- త్రాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ట్యాంకర్ ల ద్వారైనా అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి
- జనసంచారం ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో చలివేంద్రాల ఏర్పాటు చేయాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 18:- మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ కార్యాలయంలో వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ కూలీలకు ఉపాధి కల్పన, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. త్రాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు షెడ్యూల్ ప్రకారం ట్యాంకర్ల ద్వారా ప్రతి రోజూ త్రాగు నీటిని అందించాలన్నారు. బస్టాండులు , ప్రధాన కూడళ్లు, జనసంచారం అధికంగా ఉన్న ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు సంయుక్తంగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని, త్రాగు నీటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. పశువులకు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన చోట చేతి పంపులు, బోరు బావులకు మరమ్మత్తులు చేయాలన్నారు. త్రాగు నీటి వృధాను అరికట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట త్రాగు నీటి పైపులకు మరమ్మత్తులు చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అనువైన స్థలాల గుర్తింపును వెంటనే పూర్తిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అనేది నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు అందుతాయనే భరోసా ప్రజల్లో కల్పించాలన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగివున్న ప్రతీ ఒక్కరికీ ఉపాధిని కల్పించాలన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున, ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాలలో టెంట్లను ఏర్పాటు చేయాలన్నారు. తాగునీరు, ఓఆర్ఎస్ పొట్లాలు సరిపడినన్ని ఉపాధి హామీ ప్రదేశాలలో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైనచోట ఈజీఎస్ నిధుల ద్వారా మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టాలని తెలిపారు. అనంతరం పలు రెవెన్యూ అంశాలపై కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా మండలాల పరిధిల్లోని ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రజలు దరఖాస్తులు చేసుకున్న ఆదాయ, కుల, నివాస, తదితర పౌరసేవల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియ వెంట వెంటనే పూర్తిచేయాలన్నారు. మండలాల వారిగా పెండింగ్ లో ఉన్న పలు పౌరసేవల ధ్రువీకరణ పత్రాల వివరాలను తహసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు వచ్చిన కళ్యాణ లక్ష్మి, షాది



ముభారక్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, జెడ్పి సిఈఓ గోవింద్, అన్ని మండలాల తహసిల్దార్ లు, ఎంపిడిఓలు, ఎంపిఓ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దళిత వాడపై వివక్షేందుకు




మందమర్రి టౌన్ మార్చి18 (తెలంగాణ పత్రిక)రోడ్డు,మురుగు కాల్వ, దోమల సమస్యలతో నరకయాతన అనుభవిస్తున్నా ఎస్సీ కాలనీ.సిపియం ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై బస్తీ బాటలో వెలుగులోకి వాస్తవాలు.మందమర్రి ఏరియాలోని కెకె-2 యాపల్ మొదటి వార్డు ఎస్సీ కాలనీలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా సంకె రవి సీపీఎం జిల్లా కార్యదర్శి, దూలం శ్రీనివాస్ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పర్యటించడం జరిగింది. పర్యటనలో ఇక్కడ నివాసముంటున్న నిరుపేద ప్రజలను కలుసుకోని వారి సమస్యలను, ఏదుర్కొంటున్నా ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఇక్కడ మురుగునీరు పోవడానికి సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగు నీరంతా ఎక్కడికక్కడ మురుగునీరు నిల్వ ఉండటం వల్ల విపరీతమైన దోమలు పెరిగి నరక యాతన అనుభవిస్తున్నారు. అలాగే రోడ్ల సౌకర్యం లేదు.ప్రజలు మురుకు కూపంలో తీవ్ర ఇబ్బందులు పడుతు జీవిస్తున్నారు.దరకస్తులు పెట్టుకున్న డబుల్ బెడ్ రూం,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయలేదు అంతేకాకుండా చెట్లు పెరిగి కరెంటు తీగలపై ఎప్పుడు విరిగిపడతాయో తెలియని పరిస్థితి. దీనిపై ఏ ఈ కి పిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదు. 50 కుటుంబాలు ఉంటున్న కాలనీలో చాలామందికి రేషన్ కార్డులు లేక, ఒంటరి మహిళలకు పెన్షన్లు మంజూరు రావడం లేదు. అలాగే కేకే- 2 ఓసి ఆఫీసు వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్ లేక కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైన పాలకులు, సంబంధిత అధికారులు దళిత వాడ అనే వివక్షను చూపించకుండా కనీస సౌకర్యాలను ఏర్పాటు చేసి , సమస్యలను పరిష్కరించాలని సిపియం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం.లేకుంటే సమస్యల పరిష్కారం కోసం నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలియజేశారు.

## పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- ఉదయం 9:30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు పరీక్షలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 18:-మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి బోర్డు పరీక్షల నిర్వహణకు సంబంధించిన సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 9129 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఇందుకుగాను 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఉదయం 9:30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల ప్రశ్న, జవాబు పత్రాల తరలింపు సమయంలో పోలీసు భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తు ను ఏర్పాటు చేయాలని సూచించారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను నిర్వహించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, వైద్య సిబ్బంది, ఓఆర్ఎస్ పొట్లాలు, ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు జరిగే సమయాలలో కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని, 144 సెక్షన్ అమలు పరచి, పటిష్ఠ పోలీసు




బందోబస్తును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రహరీ గోడలు లేని పరీక్ష కేంద్రాల వద్ద అదనపు భద్రత కల్పించాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా పరీక్షల సమయానికి తగ్గట్లుగా ఆయా మార్గాల్లో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం పదవ తరగతి పరీక్షల నిర్వహణపై ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, పరీక్షలను నిర్వహించాలన్నారు. పరీక్షల నిర్వహణకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షలను రాయబోవు విద్యార్థుల మానసిక ఒత్తిడిని దూరం చేసే విధంగా వారిలో మానసిక స్థైర్యం నింపాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, డిఎంహెచ్ఓ రాజేందర్, విద్యుత్ శాఖ డిఈ వెంకటేశ్వర్లు, విద్యాశాఖ అధికారులు పద్మ, లింబాద్రి, ప్రవీణ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

మందమర్రి టౌన్ మార్చి 18 (తెలంగాణ పత్రిక )సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కి వినతిపత్రం ఆశావర్కర్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు సోమిడి సమ్మక్కఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, కనీస వేతనాలు చెల్లిస్తూ ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆశావర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి మందమర్రి ఆశ వర్కర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి. బడ్జెట్ సమావేశంలో ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీ అమలుచేయాలి. 26 వేల కనీస వేతనం చెల్లించాలి. పూర్తి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మార్చి 19 న కలెక్టర్ ఆఫీస్ ముట్టడి, 21 న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ముందు ప్ల కార్డులతో నిరసన, 24న ఛలో హైదరాబాద్ సభకు ఆశ వర్కర్లు అందరూ భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దూలం శ్రీనివాస్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, సంకె రవి సిఐటియు, బ్రహ్మయ్య, తాటికొండ కవిత జిల్లా కమిటీ సభ్యులు, వి. నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం మీద దాడి..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-18నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధి లో ఎడ్ పల్లి లో పేకాట స్థావరం మీద టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు.పట్టుబడ్డ రైస్ మిల్ లో జూదం ఆడుతున్న 6 గురిని అదుపులో కి తీసుకోని 15780 నగదు ఆరు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు



## బస్సు సౌకర్యం లేక.. ఎండలోనే కాలి బాట'

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-18 బస్సు సౌకర్యం లేక నవీపేట మండలం మద్దేపల్లి గ్రామానికి చెందిన బడి పిల్లలు మిట్ట మధ్యాహ్నం ఎండలోనే నడుచుకుంటూ వెళ్తున్నారు. నాగేపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న సుమారు 30 మంది విద్యార్థులు ఒంటి పూట బడుల నేపథ్యంలో ఫకీరాబాద్ మెయిన్ రోడ్డు నుంచి మద్దేపల్లి వరకు సుమారు 4 కిలోమీటర్లు కాలి నడక సాగిస్తున్నారు. అధికారులు స్పందించి, ఒంటిపూట బడి అయిపోయే వరకైనా బస్సు సౌకర్యం కల్పించాలని వారు కోరుతున్నారు.



## "ఉత్సాహంగా పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ"



- సంస్కృతిక కార్యక్రమాలతో ఆలరించిన విద్యార్థులు

ఎల్లారెడ్డి, మార్చ్18(తెలంగాణ పత్రిక):ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సదాశివనగర్ మండల విద్యాఅధికారి యోసేఫ్ అన్నారు.మండలంలోని ధర్మారావుపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంఈఓ సభ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.వార్షిక పరీక్ష పరీక్షలలో సమయపాలన పాటిస్తు ఉత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకుగ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.అనంతరం హెల్పింగ్ ఫర్ ఎడ్యుకేషనల్ సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు,పెన్నులు,పెన్సిళ్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షులు ప్రమీల,ప్రాథమిక పాఠశాల కమిటీ అధ్యక్షులు రేణుక, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదశివ్,ఉపాధ్యాయులు రాజగౌడ్,సుకున,నిత్యజీవలత,అన్వర్ హుస్సేన్,దయానంద్,స్వామి,నరేందర్,జైపాల్ రెడ్డి,కృష్ణకర్ రావు,జాస్మిన్,చిన్నయ్య,విజయశ్రీ,శ్రీనివాస్,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## నిజామాబాదు మరియు ఆర్మూర్ పట్టణ పరిధిలో ఫుట్ పాత్ అక్రమనలను తొలగించిన ట్రాఫిక్ పోలీసులు





- పోలీస్ కమీషనర్ వెల్లడి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-18 నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్. ఉత్తర్వుల ప్రకారం నిజామాబాదు ట్రాఫిక్ ఏ.సి.పి ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని దేవీ రోడ్డు మరియు రైల్వే స్టేషన్ రోడ్డు దుకాణాల ముందు ఉన్న ఫుట్ పాత్ దుకాణాల యజమానులు మరియు చిరు వ్యాపారులు అక్రమంగా కబ్జా చేసి తమ యొక్క వ్యాపారాలకు ఉపయోగించుకుంటున్నారు ఇట్టి అక్రమణాలను ట్రాఫిక్ ఏ.సి.పి మరియు ట్రాఫిక్ సిబ్బంది తో కలిసి అక్రమానాలను తొలగించి ట్రాఫిక్ కు అంతరాయాలు కలగకుండా చేయడమైనది. అంతేకాకుండా ఆర్మూర్ బస్టాండ్ ముందర కూడా అక్రమంగా ఆక్రమించినటు వంటి ఫుట్ పాత్ ల ను తొలగించడం జరిగినది

# పసుపుకొనుగోలుదారులు, విక్రేతల సమావేశం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-18జిల్లా కేంద్రంలోనినిఖిల్ సాయి హెూటల్లో మంగళవారం పసుపు కొనుగోలుదారులు, విక్రేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఉన్న పసుపు కొనుగోలుదారులు తెలంగాణపై దృష్టి సారించేందుకు సమావేశం ఏర్పాటు చేశారు.మద్దతు ధర కంటే ముందు పసుపు నాణ్యతపై దృష్టి సారించాలని కోరారు.బోర్డు ఏర్పాటైన తర్వాత రైతులకు మద్దతు ధరపై కూడా కసరత్తు చేస్తున్నామన్నారు. అనంతరం ఆయా కంపెనీల ప్రతినిధులు, రైతులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తమిళనాడు, కేరళ, తెలంగాణ పసుపు పరిశ్రమల ప్రతినిధులు మాట్లాడారు. సమావేశంలో జాతీయ పసుపు బోర్డు సెక్రెటరీ భవానిశ్రీ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముప్పగంగారెడ్డి, స్పైసిస్ బోర్డు డైరెక్టర్ రేమాశ్రీ,


డిప్యూటీ డైరెక్టర్ సుందరీషన్, అసిస్టెంట్ డైరెక్టర్ విజిజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్ ఆమోదం పై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 18.మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ ఆధ్వర్యంలో రాష్ట్ర శాసనసభలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఆమోదం తెలపడంతో కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమ సందర్భంగా ఎంపిటిసి కొట్టం మనోహర్ మాట్లాడుతూ.... బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడంపై లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూమన్నారు. బిసి కులస్తులందరూ ఎల్లవేళలా ఆయన చేసిన రిజర్వేషన్ ఆమోదం బిల్లును మర్చిపోలేని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఏఎంసీ మాజీ డైరెక్టర్ కోటగిరి సుదర్శన్


ముదిరాజ్,ఆయా గ్రామాల ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా పీడీఎస్ బియ్యం పట్టివేత ...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-18నిజామాబాద్ నగరంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు భారీగా పీడీఎస్ బియ్యం పట్టుకున్నారు.ఏసీపీ శ్రీనివాస్ అద్వర్యం లో వన్ టౌన్ స్టేషన్ పరిధి లో ని కొజ్జా కాలొనీ లో బొలోరో వాహనంలో అక్రమ రవాణా అవుతున్న 75 క్వింటాళ్ల బియ్యం ను స్వాధీనం చేసుకున్నారు.బియ్యం విలువరూ 2 .45 లక్షలు ఉంటుంది. తదుపరి కేసు దర్యాప్తు కోసం వన్ టౌన్ పోలీసులకు అప్పగించారు.



# స్నేహితుడి ఇంట్లో దావత్.. గొడ్డలితో దాడి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-18 తాగిన మైకంలో ఇద్దరు స్నేహితుల మధ్య జరిగిన వాగ్వాదం గొడ్డలితో వేటు వరకు దారితీసింది. ఈ ఘటన మాక్లూర్ పోలీస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కల్లెడ గ్రామానికి చెందిన దేవతి పోశెట్టి అనే వ్యక్తి సోమవారం దుబాయ్ వెళ్లాల్సి ఉండగా, తన స్నేహితుడైన తెడ్డు లింగం ఇంట్లో దావత్ ఇచ్చాడు. దేవతి పోశెట్టి, తెడ్డు లింగం ఇద్దరికి మద్యం మత్తులో గొడవ జరిగింది. దీంతో లింగం, పోశెట్టిపై గొడ్డలితో దాడిచేశాడు.



# బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ..

ఎల్లారెడ్డి, మార్చ్18(తెలంగాణ పత్రిక):మండలంలోని ధర్మారావుపేట్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశాల మేరకు క్యాలెండర్లను మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎల్లప్పుడూ పోరాడుతారని అన్నారు.బిఆర్ఎస్ పార్టీతోనే సంక్షేమ పథకాలు అమలు జరుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జనార్దన్ రెడ్డి,నర్సారెడ్డి,లింగం,ఉమర్,శ్రీమోహన్,రవి,సాయిలు,రాములు పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపిన 9 మందికి జైలు శిక్ష మరియు 33 మందికి జరిమాన

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-18నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్. ఆదేశానుసారంగా నిజామాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాదారులు మద్యం త్రాగి వాహనాలునడుపడం వలన 42 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించడం జరిగింది. నిజామాబాద్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ పరిధిలలో పలు పోలీస్ స్టేషన్ల వారిగా పట్టుబడిన వారికి సంబంధింత పోలీస్ స్టేషన్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి, జిల్లా మార్నింగ్ కోర్టులో హాజరు పర్చగా వారికి గౌరవనీయులు నూర్జహన్ బేగం స్పెషల్ జుడిషియల్ 2వ క్లాస్ మెజిస్ట్రేటు ఈ దిగువ విధంగా శిక్షలు విధించడం జరిగింది.టౌన్ 5 పి.యస్ పరిధిలోని షేక్ శాఫీయోద్దిన్, స్వస్థలం: సిర్పూర్, నిజామాబాదు కు 2 రోజుల జైలు శిక్ష.టౌన్ 2 పి.యస్ పరిధిలోని జె.రాజ్ రతన్, స్వస్థలం: నాగారం, నిజామాబాదు కు 1 రోజుల జైలు శిక్షటౌన్ 3 పి.యస్ పరిధిలోని వాసి రెడ్డి రేవంత్, స్వస్థలం: ఎల్లమ్మగుట్ట, నిజామాబాదు కు 2 రోజుల జైలు శిక్షటౌన్ 3 పి.యస్ పరిధిలోని షిండే సంతోష్, స్వస్థలం: దుబ్బా, నిజామాబాదు కు 2 రోజుల జైలు శిక్ష5టౌన్ 1 పి.యస్ పరిధిలోని మోరేలాల్, స్వస్థలం: రఘునాథ్పూర్, నిజామాబాదు కు 1 రోజుల జైలు శిక్షటౌన్ 1



పి.యస్ పరిధిలోని మాగంటి కేశవ్, స్వస్థలం: భాగ్య నగర్ కాలనీ, నిజామాబాదు కు 2 రోజుల జైలు శిక్షనవీపేట్ పి.యస్ పరిధిలోని ఉట్పూర్ గంగాధర్, స్వస్థలం : సిహెచ్.కొండూర్ కు 2 రోజుల జైలు శిక్షనిజామాబాద్ రూరల్ పి.యస్ పరిధిలోని ఎండి. ఆజార్, స్వస్థలం : బోర్గం కు 1 రోజుల జైలు శిక్షనిజామాబాద్ రూరల్ పి.యస్ పరిధిలోని కనుగుడ్డి అశోక్ రెడ్డి , స్వస్థలం : ఉన్న గురువాయ పాలెం కు 2 రోజుల జైలు శిక్షప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదు వాహనదారులు తమ వాహనాలకు సంబంధించి పత్రాలను సక్రమముగా ఉంచుకోవలెను.ఎల్. రాజా వెంకట్ రెడ్డి అసిస్టెంటు కమీషనర్ ఆఫ్ పోలీస్ నిజామాబాద్ తెలిపారు.

# టీడీపీ, జనసేనతో కలిస్తే మాకే నష్టం

**- బీజేపీ ఎమ్మెల్యే పైడి**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-18 తెలంగాణలోనూ బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి కూటమిగా పోటీ చేస్తాయని జరుగుతున్న ప్రచారంపై ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు పార్టీలతో కలిసి పోటీ చేస్తే తమ పార్టీకే నష్టం జరుగుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో సొంతంగా ఎదుగుతున్న సమయంలో ఇతర పార్టీలతో పొత్తు సరికాదన్నారు. కొన్ని అంశాలపై ప్రాంతీయ, జాతీయ పార్టీల వైఖరుల మధ్య తేడాలుంటాయని పేర్కొన్నారు.



# సిరికొండ పోలీస్ స్టేషను పర్యవేక్షించిన పోలీస్ కమీషనర్






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-18 నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య, ఐ.పి.యస్. సిరికొండ పోలీస్ స్టేషన్ పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ పోలీస్ స్టేషన్ మొత్తం కలియతిరిగి పోలీస్ స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు రిసిప్షన్ సెంటర్ పనితీరును , కంప్యూటర్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకు న్నారు. 5 ఎస్ విధానం అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకొని మొత్తం చూసారు.వాహనాల పార్కింగ్ చూసారు.రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రధానంగా ఎక్కువ ప్రమాదాలు ద్విచక్ర వాహనాదారులకు జరుగుతున్నందున, తప్పనిసరి హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు.గంజాయి నిర్మూలనకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందని, ఎవరయిన గంజాయికి బానిస అవుతే వారికి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు , దాని నిర్మూలనకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.సైబర్ మోసగాండ్ల నుండి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారుగెమింగ్ అప్ ల పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహి%శీ%చాలని అన్నారు.సిబ్బ%శీ%ది సాధక బాధలు ప్రతీ ఒక్కరిని అడిగి తెలుసుకొనరు.ఈ సందర్భంగా ధర్పల్లి సీఐ భిక్షపతి, సిరికొండ ఎస్.ఐ ఎల్. రాము లు పాల్గొన్నారు.


# నిజామాబాద్ నుంచి సిద్దిపేటకు నూతనబస్సులు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-18 నిజామాబాద్ జిల్లా నుంచి సిద్దిపేటకు నూతన ఎలక్ట్రిక్ ఎక్స్ప్రెస్ బస్సులను ప్రారంభిస్తున్నట్లు నిజామాబాద్-2 డిపో మేనేజర్ సాయన్న సోమవారం తెలిపారు. ఈ బస్సులు నిజామాబాద్ నుండి కామారెడ్డి మీదుగా సిద్దిపేట వరకు నడపనున్నట్లు వెల్లడించారు. కావున ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సురక్షితమైన, సుఖవంతమైన ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సులో ప్రయాణించి సంస్థను ఆదరించాలని తెలిపారు.



# చికిత్స పొందుతూ బాలుడు మృతి..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-18చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందారు. ఈ ఘటన నగరంలోని మూడవ టౌన్ పరిధిలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్లితే..నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ రోడ్డులో ఆదివారం సైకిల్ పై వెళ్తున్న చంద్రశేఖర్ కాలనీకి చెందిన సయ్యద్ షాహిజాద్ (11)ను తప్పించబోయి కారు అదుపుతప్పి సైకిల్ ఢీ కొనడంతో బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.దీంతో చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.



# ఆస్థి పన్ను బకాయిలవసూళ్ల వివాదాలు...

**- అయిదు వేల బకాయి ల కోసం పది మంది హంగామా చేయి కోసుకొని నిరసన ..గాజులపేట లో ఘటన**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-18మార్చి నెలాఖరు లోగ నిర్దేశిత లక్ష్యం మేరకు ఆస్థి పన్ను వసూళ్లు చేసుకోవడానికి మున్సిపల్ యంత్రాంగం దూకుడు పెంచింది.కానీ ఏళ్ల తరబడిగా పేరుకు పోయిన మొండి బకాయి ల జోలికి వెళ్లకుండా సాధారణ ప్రజల బకాయిల కోసం సైతం రచ్చ చేస్తుండడం తో వివాదాలు తలెత్తుతున్నాయి.తాజాగా నగరంలోని గాజులపేట్ లో నరేందర్ అనే వ్యక్తి ఇంటికి బకాయి వసూళ్ల కోసం పది మంది స్పెషల్ టాస్క్ ఫోర్స్ వెళ్ళింది. వెంటనే బకాయి కట్టాలంటూ ఇంటి ఓనర్ నరేందర్ ను దబాయించారు. అయ్యో మర్చి పోయా సార్ నాలుగైదు రోజులు గడవు ఇవ్వండి అంటూ మోర పెట్టుకున్నాడు.అయినా నా బకాయి అయిదు వేల రూపాయలే కదా అన్నాడు ఎహే ఉ న్నపలంగా కట్టాలంటూ వారు ఓవర్ యాక్షన్ చేయడంతో అసహనం కు గురైన నరేందర్ బ్లేడ్ తెచ్చుకొని ఎడమ చేతిమీద గట్ల వేసుకొని నిరసన వ్యక్తం చేశారు. బకాయి వసూళ్ల కోసం వచ్చిన మున్సిపల్ అధికారులు వ్యవహరించిన తీరును స్థానికులు సైతం నిరసించారు.దీనితో చేసేది లేక వెనుదిరిగారు. సరే బకాయి వుంటే డిమాండ్ నోటీస్ ఇచ్చి ఒత్తిడి చెయ్యాలి క ముఖ్యంగా నగరంలో




కొందరు రాజకీయ వ్యాపార ప్రముఖులు ఆస్థి పన్నులు చెల్లించే విషయంలో మొండికేస్తున్నారు. అనేక మంది బడా నేతల ఇండ్లకు టాక్స్ చెల్లించ కుండా కాలయాపన చేస్తున్నారు.ఇలాంటి వారి విషయంలో ఇలాంటి పౌరుషం ఎందుకు చూపలేక పోతున్నారనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి గత పదేళ్లుగా డైరెక్ట్ ఐ ఏ యస్ లే కమిషనర్ లు గా పనిచేస్తారు వేరెవ్వరు బడా నేతల ఆస్థి పన్ను బకాయి వసూళ్ల కోసం కనీసం కన్నెత్తి కూడా చూడలేదు.సాధారణప్రజలు వ్యాపారుల బకాయి విషయంలో మూకుమ్మడిగా వెళ్లి రూల్స్ పేరుతొ బెదరగొట్టి హంగమా చేసి వసూళ్లు చేసుకోవడం మున్సిపల్ అధికారులకు ఆనవాయితీ వస్తున్నదే.

# 'ఇండియా' కూటమి లేనట్టేనా?..

సిపిఎం పొలిట్ బ్యూరో సమన్వయకర్త ప్రకాశ్ కరత్ ఈ నెల 9వ తేదీన గమనార్హమైన వ్యాఖ్యలు చేశారు. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం తర్వాత ఇంకా ఎవరూ ఆ స్థానంలోకి రాలేదు. కరత్ పొలిట్ బ్యూరో సమన్వయకర్తగా నియమితులయ్యారు. అది ప్రస్తుతానికి ప్రధాన కార్యదర్శి వంటి హోదా. పైగా ఆయన స్వయంగా లోగడ ఆ హోదాలో పని చేశారు. అందువల్ల తన మాటలకు తగినంత ప్రాధాన్యత ఉంటుంది. అంతేకాదు. కరత్‌కు మార్క్సిస్ట్ సిద్ధాంతాలలో నిష్ణాతుడనే పేరు పార్టీలో, బయటా కూడా ఉన్నది. హరికిషన్ సింగ్ సూర్జిత్ ప్రధాన కార్యదర్శిగా ఉండినపుడు, సిపిఎంతో పాటు మొత్తం వామపక్షాలను మధ్యే మార్గ పార్టీలతో మైత్రి వైపు మళ్లించారు. సీతారాం అందుకు అనుకూలురు కాగా, కరత్ వ్యతిరేకి. కరత్ మాట్లాడిన సందర్భం సిపిఎం కేరళ శాఖ సభలు కొల్లామ్ పట్టణంలో జరగటం. ఆ సభలు ఒక రాష్ట్రానికి సంబంధించినవి. ఆయన మాటలు నేరుగా తన ప్రసంగంలో అన్నవి గాక, విడిగా ఒక పత్రికా ప్రతినిధితో చెప్పినవి. అందువల్ల వాటికి తగిన ప్రచారం రాలేదు. కానీ అవి మొదట అనుకున్నట్లు గమనార్హమైనవి: 'ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్, ఇంక్లూజివ్ అలయన్స్ (ఇండియా) పేరిట ఏర్పడిన 26 బిజెపి యేతర పార్టీల కూటమి 2024 లోక్‌సభ ఎన్నికలలో పోటీకి ఏర్పడింది మాత్రమే. ఆ ఎన్నికల తర్వాత ఏమి చేయాలన్నది ఎవరూ ఆలోచించలేదు. ఆ కూటమికి ఒక వ్యవస్థాత్మక నిర్మాణాన్ని మేము వ్యతిరేకించాం. ఎందుకంటే రకరకాల విధా నాలు, సిద్ధాంతాలు, నాయకులు ఆ కూటమిలో ఉన్న స్థితిలో ఏకీకృత కేంద్ర స్థాయి నిర్మాణం సాధ్యం కాదు. ఒక సమన్వయ కమిటీ ఏర్పాటుకు ఇతర పార్టీలు ప్రయత్నించాయిగానీ అది ఆచరణలో పని చేయగలది కాదన్నాము. దానితో, నాయకులు మాత్రం కలుస్తుండేవారు. కొన్ని కమిటీలు ఏర్పాటు చేశారు గానీ అవేవీ పని చేయ లేదు. సీట్ల సర్దుబాటుపై జాతీయ స్థాయి చర్చలు వీలయేవి కాదు గనుక ఆ పని ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంగా జరగాలన్నాము మేము. ఉదాహరణకు మా పార్టీ బెంగాల్‌లో, కేరళలో కాంగ్రెస్‌తో కలిసి పనిచేయదు. మొత్తానికి ఆ పద్ధతి పనిచేసి బిజెపి సొంత మెజారిటీ కోల్పోయి 240 స్థానాలకు తగ్గింది. అందువల్ల, ఇండియా కూటమి అన్న ఆలోచనే లోక్‌సభ ఎన్నికలకు పరిమితమైనటువంటిది%ొ% లోక్ సభ ఎన్నికల అనంతరం తమకు అసలు ఒక ఉమ్మడి వేదిక అవస రమా? అయితే ఏ విధంగా? అన్నది ఈ పార్టీలు ఆలోచించాలి. ఒక వేళ వేదిక ఎన్నికల కోసమేకరత్ వెల్లడించిన అభిప్రాయాలలో ఇండియా కూటమి ఏవిధంగా వ్యవహరించిందన్న గత పరిస్థితులకే పరిమితమ య్యారనే భావన కలగవచ్చు. కానీ అందులో అంతర్లీనంగా, ప్రతిపక్షాలు మౌలికంగా ఎట్లా పనిచేస్తున్నాయి, భవిష్యత్తులో ఏ విధంగా పని చేయా లనే కోణాలు కూడా కనిపిస్తాయి. చెప్పాలంటే ఈ ప్రశ్నలు ప్రతి పక్షాలకు 1977 నాటి జనతా పార్టీ నుంచి మొదలుకొని తర్వాత కాలంలో నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్‌ల కాలంలో, ఇంకా తర్వాత కాంగ్రెస్ నాయకత్వాన ఏర్పడిన యుపిఎ హయాంలోనూ కొనసాగినవే. ఇండియా కూటమి బలహీనతలు, వైఫల్యాల వెనుక కూడా ఇదంతా ఉంది. కూటమికి వ్యవస్థాత్మక నిర్మాణాన్ని సిపిఎం వ్యతిరేకించటానికి కారణం అందులో పలు రకాల విధానాలు, సిద్ధాంతాలు గల పార్టీలు, నాయకులు ఉండటం. దీనికి సమాధానాలు కనుగొనలేకపోయినందువల్లనే అసెంబ్లీ ఎన్నికలు వచ్చేసరికి కూటమికి భంగపాట్లు ఎదురు కావటం జరిగింది. అటువంటి భంగపాట్లు జనతా పార్టీ కాలం నుంచి గత 48 సంవత్సరాలుగా ప్రతిపక్షాలకు ఎదురవుతూనే ఉన్నాయి. అందుకు ఒక కారణం వారి వైఫల్యాలు కాగా, మరొకటి భారతదేశపు మహా విస్తారమైన వైవిధ్యత.ఇన్నిన్ని ప్రాంతాలు, సైద్ధాంతిక, విధానపర, రాజకీయ వైవిధ్యతలు ఉన్నపుడు ఏకాభిప్రాయాలు, విభేదాలకు అవకాశం ఉండని సమష్టి నాయకత్వాలు తేలిక కాదు. కాంగ్రెస్, బిజెపి ల వలె నిర్దిష్ట దీర్ఘకాలిక చరిత్రలు, నాయకత్వాలు, సిద్ధాంతాలు ఉన్నపుడు అది సాధ్యమవుతుంది. లేదా ఎమర్జెన్సీ వంటి అసాధారణ పరిస్థితి ఏర్పడి దేశాన్ని ఒకటి చేయటం వంటిది జరగాలి. వీటన్నింటి మధ్య స్వాతంత్ర్యోద్యమ కాలం నుంచి ఒక పాయగా సాగుతుండిన సోషలిస్టు రాజకీయం సరిగా కుదురుకొని ఉంటే ఏమి జరిగేదో గానీ పలు కారణాలవల్ల అది ఛిన్నాభిన్నమైంది.మరొకవైపు, కేవలం ఎమర్జెన్సీ పట్ల వ్యతిరేకతతో ప్రజాస్వామ్య పరిరక్షణ పేరిట ఏర్పడిన జనతా పార్టీ, తర్వాత 'యాంటీ కాంగ్రెసిజం' ఆలోచనలతో ముందుకు వచ్చింది. తాము ఒకప్పటి కాంగ్రెస్ సంప్రదాయంలో వామపక్షపు మొగ్గు గల మధ్యే మార్గ ప్రత్యామ్నాయం కాగలమన్న ఫ్రంట్ కూటములు అదే దశలో చెదిరిపోయాయి అయితే, ప్రకాశ్ కరత్ మాటలను పరిగణనలోకి తీసుకుని ఆలోచిస్తే, 1977 నాటి జనతా పార్టీ కాదుగానీ, 1989లో ఏర్పడిన నేషనల్ ఫ్రంట్ కొంత భిన్నంగా కనిపించింది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై వచ్చిన తీవ్ర అవినీతి ఆరోపణలతో అదే పార్టీకి చెందిన వి.పి. సింగ్ వంటి ముఖ్య నేతలు బయటకు రావటం.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరించి వేస్తున్నదనే ఫిర్యాదుతో పలు ప్రాంతీయ పార్టీలు, ప్రభుత్వాలు, ఎమర్జెన్సీ–జనతా పార్టీ దశలో ఒకటై తిరిగి చెదిరిపోయిన సోషలిస్టు వర్గాలు, ఉభయ కమ్యూనిస్టులు, దేశవ్యాప్తంగా సమాజంలోని ప్రజాస్వామికవాదులు ఒకే వేదిక పైకి వచ్చి చేరారు.అంతేగాక, వి.పి. సింగ్, ఎన్టీఆర్‌ల నాయకత్వాన బిజెపి ని ఒక అడుగు దూరంలోనే ఉంచివేశారు. ఈ వైవిధ్యతల మధ్య అపుడు ప్రకాశ్ కరత్ ఉద్దేశిస్తున్నది ఒకటి జరిగింది. అది, ఎన్నికలకన్నా ముందే వివిధ పార్టీల మధ్య సుదీర్ఘ చర్చల ద్వారా 'కనీస ఉమ్మడి కార్యక్రమం' ఒకటి రూపొందించటం. అది దేశ ప్రజానీకానికి ఒక కొత్త విశ్వాసాన్ని కలిగించిన మాట నిజం.అయితే కొందరు సీనియర్ల అధికార కాంక్షలు, మందిర్–మండల్ వివాదాల మూలంగా ఆ ప్రయోగం భంగపడటం తెలిసిందే. అది జరగనట్లయితే దేశ రాజకీయాలు మరొక విధంగా ఉండేవేమో. సిపిఎం సమన్వయకర్త ప్రకాశ్ కరత్ అపుడంతా జాతీయ స్థాయిలో ఈ పరిణామాలను ప్రత్యక్షంగా గమనించిన వ్యక్తి. ప్రస్తుత 'ఇండియా' కూటమికి సంబంధించిన పరిణామాల వరకు తనకు తెలియనిది లేదు. అందువల్లనే ఆ కూటమి ఏర్పాటు తీరు, లక్ష్యాలు, పని తీరు, పరిమితులు, సాఫల్య వైఫల్యాల గురించి అంత స్పష్టంగా చెప్పగలిగారు.ఈ విషయాన్ని కొంత ముందుకు తీసుకువెళ్ళినట్లయితే, ఆయన ఎత్తి చూపిన సైద్ధాంతిక, విధానపరమైన వైవిధ్యతలు, వైరుధ్యాల నుంచి, నాయకుల వ్యక్తిగత ధోరణుల నుంచి బిజెపి యేతర పార్టీలు బయటకు రాగలగటం

# నిజామాబాద్ జిల్లా సమస్యలపై అసెంబ్లీలో గళం

# ఎత్తిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:–18మంగళవారం అసెంబ్లీ సమావేశంలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ సూర్యనారాయణ జిల్లా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్త మాట్లాడుతూ..నిజామాబాదు అర్బన్ నియోజకవర్గం నుండి దాదాపు 50,000 మంది ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దసరా, దీపావళి, సంక్రాతి పండుగల పేర్లు చెప్తూ కాలం గడుపుతుందని అన్నారు పేపర్ ప్రకటనలకు కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు చేస్తూ ప్రకటనాలకే పరిమితం అవుతుందని అన్నారు.అర్బన్ నియోజకవర్గంలో స్థలం లేని లబ్ధిదారులు వేల సంఖ్యలో ఉన్నారని ప్రభుత్వం తక్షణమే మొదటి విడుతలోనే వారికీ ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేసారు.అలాగే నాగారంలో 396 కలెక్టర్ బైపాస్ లో 252 డబుల్ బెడ్రూం ఇల్లులు కట్టి గత ప్రభుత్వం లబ్ధిదారులకు ఇవ్వకుండా వదిలేశారని అవి ప్రస్తుతం శిధిలావస్థలో ఉన్నాయని అన్నారు వాటి మరమ్మత్తులకై గతంలో ప్రభుత్వానికి వినతి చేసేటప్పుడు, ఈ ఇళ్ల మరమ్మతు పనులకు 1.25 కోట్లు మంజూరయ్యాయని ఆవి నామ మంత్రం పనులకే సరిపోతాయని పూర్తి స్థాయి లో పనులు అవ్వడానికి మరో 3 నుండి 4 కోట్లు అదనంగా ఖర్చు అవుతుందని వాటిని వెంటనే విధుల చేస్తే వచ్చే జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం కల్లా అర్హులకు అందించలని డిమాండ్ చేసారు.యావత్ తెలంగాణ ఆడబిడ్డల ఆశలు ఆశలు గానే మిగిలిపోకుండా ఉండాలంటే తక్షణమే ప్రభుత్వం పూర్తిస్థాయి లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇప్పడి నుండి ప్రారంభిస్తారు ఎప్పుడు నూతన గృహాలకు శంకుస్థాపన చేస్తారో, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పెండింగ్ లో ఉన్నా ఇళ్ల పంపిణి ఎప్పుడికల్లా చేస్తారో సమాధానం చెప్పాలన్నారు.మంత్రి ఆవాస్ యోజన పథకం కలుపుకొని రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఇవ్వాలనుకుంటుందా? లేక మొత్తం ఐదు లక్షలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందో స్పష్టం చేయాలన్నారుఒకవేళ కేంద్ర ప్రభుత్వం నిధులు కూడా కలుపుకొని ఇస్తే ప్రకటనల్లో మరియు పథకంలో ప్రధానమంత్రి ఫోటో కూడా పెట్టాలని డిమాండ్ చేసారు.తెలంగాణ యూనివర్సిటీ తెలంగాణ రాష్ట్రం పేరు మీద ఏర్పడ్డ తెలంగాణ యూనివర్సిటీ మెయిన్ క్యాంపస్ లో మహిళలకు 800 మందికి ఒకటే హాస్టల్ ఉంది అధ్యక్షా , ఒక రూమ్ కి 8 నుండి 10 విద్యార్థినిలు ఉంటున్నారు, దీని వల్ల వారికి హాస్టల్ లో రూములు సరిపోక మరియు చదువుకోవడానికి బాగా ఇబ్బంది అవుతుందని అన్నారుకాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మహిళలకు మరొక నూతన గర్ల్స్ హాస్టల్ నిర్మించ వలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీ లలో ఇంజనీరింగ్ కళాశాలలున్నాయి కానీ ఒక తెలంగాణ యూనివర్సిటీలో మాత్రమే లేదనితెలంగాణ యూనివర్సిటీ కి కూడా ప్రభుత్వం తక్షణమే ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయవలసిందిగా డిమాండ్ చేసారు.బస్ స్టాండ్ నిజామాబాద్ జిల్లా కేంద్రం బస్సు స్టేషన్ దారుణమైన పరిస్థితి ఉందని,ఎటువంటి మౌలిక సదుపాయాలు లేవనిబస్సు స్టాండ్ అభివృద్ధికి తక్షణమే చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.నిజామాబాదు బస్సు స్టాండ్ రెన్నొవేషన్ వర్క్ అండ్ అప్ గ్రేడేషన్ కు కూడా నిధులు ఇవ్వ వలసిందిగా సంబంధిత మంత్రి ని కోరారు. రెన్నోవేషన్ లో భాగంగా వెయిటింగ్ ఏరియాస్, అధునాతన పార్కింగ్ వ్యవస్థ, సీసీ టీవీ, డిజిటల్ డిస్ప్లే బోర్డ్స్, బయో డిగ్రేడబుల్ టాయిలెట్స్ వంటి ముఖ్య మైన మౌలిక సదుపాయాలతో అప్ గ్రేడేషన్ కు కావాల్సిన నిధులు విడుదల చేయవలసిందిగా డిమాండ్ చేసారు.ఐటీ హబ్నిజామాబాద్ ఐటీ హబ్‌ని భారీ ప్రాజెక్టుగా ప్రకటించి, వేలాది ఉద్యోగాలు వస్తాయని మాయమాటలు చెప్పిన బి.ఆర్.ఎస్ ప్రభుత్వ విఫలత ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోందని అన్నారుఅసెంబ్లీ ఎన్నికల ముందు, ఆగస్టు 9, 2023న, మాజీ ఐటీ మంత్రి కె. టీ. రామారావు చేతుల మీదుగా ఐటీ హబ్‌ను ప్రారంభించినప్పటికీ, అది కేవలం పబ్లిసిటీ స్టంట్‌గానే మిగిలిపోయిందని అన్నారు600 మంది ఉద్యోగులకు అవసరమైన వసతులు ఉన్నా కేవలం 9 కంపెనీలే పనిచేస్తున్నాయనిదానికి కారణం బి ఆర్ ఎస్ హయాంలో మోసం %–% కాంగ్రెస్ హయాంలో నిర్లక్ష్యం జరుగుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క హనీమూన్ పీరియడ్ అయిపోయింది ఇప్పడికైనా సీరియస్ గా తెలంగాణ యువతకు మరి ముక్యంగా నిజామాబాద్ జిల్లా బిడ్డలకు ఉపాధి అవకాశ కల్పన పైన దృష్టి సారించవలసిందిగా సూచించారు. ఐటీ హబ్ అభివృద్ధికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. టియర్ 1 అండ్ టియర్ 2 కంపెనీలను స్థాపించేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలన్నారు ఐటీ హబ్‌ను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవాలన్నారు ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు



చేయాలన్నారు.నిజామాబాదు ను తెలంగాణ ఐటీ ఎక్సపెన్షన్ హబ్ గా మార్చవలసింది గా కోరారు.ఎస్ డి ఎఫ్ప్రతి నియోజకవర్గానికి సమానమైన ఎస్ డి ఎఫ్ నిధులు %–% ఇవ్వాలని డిమాండ్ చేసారు.బి. ఆర్. ఎస్. లో ఎస్ డి ఎఫ్ నిధులు – సిరిసిల్ల, గజ్వేల్, సిద్ధిపేట నియోజకవర్గాలకు మాత్రమే! పోయాయానికాంగ్రెస్ ప్రభుత్వంలో కొడంగల్, ఇతర ముఖ్య శాఖ మంత్రుల నియోజకవర్గాలకే వేల కోట్లు! వెళ్తున్నాయి అన్నారు.ఈ ధోరణి మారాలని విజ్ఞప్తి చేసారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు సమానంగా ఎస్ డి ఎఫ్ నిధులు కేటాయింపులు జరగాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఎస్ డి ఎఫ్ కింద రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల అభివృద్ధికి సమంగా నిధులు కేటాయించాలి. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాలను కూడా సమానంగా చూడాలి. ప్రజా ధనాన్ని ఒకరికి తగ్గించి మరొకరికి పెంచే రాజకీయాలు మానుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి నియోజకవర్గానికి సమాన నిధులు కేటాయించకపోతే బంగారు తెలంగాణ ఎలా సాధ్యం, అవుతుందని ప్రశ్నించారు. మనం ప్రత్యక రాష్ట్రం సాధించుకుందిబంగారు కొడంగల్ కోసమో? బంగారు గజ్వేల్ కోసమో? బంగారు సిద్ధిపేట కోసమో? బంగారు సిరిసిల్ల కోసమో?లికాదని తెలంగాణ లో ఉన్న అన్ని జిల్లాల బంగారు భవిషత్తు కోసం రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నాం అని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తే %–% ప్రతి నియోజకవర్గానికి సమానంగా ఎస్ డి ఎఫ్ నిధులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

# పొట్టి శ్రీరాములు విద్యాలయం పేరు మార్పు...

**- సీఎం దిష్టిబొమ్మ దగ్ధం**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:–18పొట్టి శ్రీరాములు విద్యాలయం పేరుమార్పు వైశ్య జాతికే అవమానమని నిజామాబాద్ ఆర్యవైశ్యులు ముక్తకంఠంతో నిరసన వ్యక్తం చేశారు. పొట్టి శ్రీరాములు పేరుమార్పుపై ప్రభుత్వం పునారాలోచన చేయాలని ఆర్యవైశ్యులు డిమాండ్ చేశారు. పొట్టి శ్రీరాములు విద్యాలయం పేరుమార్పుపై నిజామాబాద్ లో భగ్గుమన్న ఆర్యవైశ్యులు.. మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ నుంచి ఆర్యవైశ్యులు భారీ సంఖ్యలో పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ధర్నా చౌక్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆర్యవైశ్యుల ముద్దుబిడ్డ ఆయన పొట్టి శ్రీరాములు పేరు మార్పును వెంటనే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీరు మార్చుకోకుంటే పెద్ద ఎత్తున ఆర్య వైశ్యులు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఆర్యవైశ్యుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి పేరు మార్పుపై పునరాలోచించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జర్నలిస్టుల ఆరోగ్యం పై శ్రద్ధ కలిగి ఉండాలి...

**- సమాజంలోని సమస్యలను వెలికితీయడంలో జర్నలిస్టులదే కీలక పాత్ర**

**- ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 18 మంగళవారం టీయూడబ్ల్యూజే ( ఐజేయు) ఆధ్వర్యంలో చిట్యాల గ్రామ శివారులోని దేశినేని శ్యామలమ్మ ఫంక్షన్ హాల్లో మెడికోవర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ వారి సహకారంతో జిల్లాలోని జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. టీయూడబ్ల్యూజే (ఐజెయూ) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య పరీక్షలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ఎన్నో సమస్యల్ని వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారం దిశగా చొరవ చూపుతారని చెప్పారు. మన దేశంలో ఎంతోమంది గొప్ప జర్నలిస్టులు ఉన్నారని, పెద్ద పెద్ద కుంభకోణాలను బయట పెట్టడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. జర్నలిస్టులు సమయాభావం లేకుండా పని చేస్తుంటారు కాబట్టి, వారి సొంత ఆరోగ్యం పైన సైతం శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించకపోతే డయాబెటిస్, బిపి, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలన్నారు. శారీరకంగా ఫిట్ గా ఉండడం అనేది చాలా ముఖ్యమని, ఎన్ని కోట్లు పెట్టిన కొనలేనిది ఆరోగ్యమేనని కాబట్టి జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. నిత్యం వ్యాయామం చేయడంతో పాటు, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.వ్యాయామం చేయడానికి తీరికలేని పరిస్థితుల్లో కనీసం ఫోన్లో మాట్లాడేటప్పుడు అయినా వాకింగ్ చేయడం ఉత్తమమని సూచించారు. నిత్యం వాకింగ్ చేయడం, వ్యాయామం చేయడం వల్ల అనేక వ్యాధుల్ని దరిచేరనీయకుండా చేయవచ్చని అన్నారు. ఏదైనా వ్యాధిని ముందుగానే గుర్తించడం ఉత్తమం అని, అందులో భాగంగానే జర్నలిస్టులు ఈ మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకొని తమ జీవనశైలిలో మార్పులు చేసుకోవడం మేలని చెప్పారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎన్నో మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయని కలెక్టర్ గుర్తు చేశారు. మిషన్ మధుమేహ, టీబీ స్క్రీనింగ్ వంటి కార్యక్రమాలతో ఉచితంగా ఇంటింటికి వెళ్లి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీటన్నిటిని అందరూ సద్వినియోగం చేసుకోవడమే, ప్రజల్లోకి కూడా తీసుకువెళ్లాలని కలెక్టర్ సూచించారు.జిల్లా పౌర సంబంధాల అధికారి పి సీతారాం మాట్లాడుతూ ఆరోగ్యం అనేది ప్రతి ఒక్కరికి ఎంతో ముఖ్యమని, మంచి జీవన శైలిని పాటించడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని చెప్పారు. జిల్లాలో ప్రభుత్వం ద్వారా నాణ్యమైన విద్య, వైద్యం అందించబడుతుందని ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రజల్లోకి కి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. మీడియా వారు సమాజంలో ఉన్న సమస్యల్ని పత్రికల్లో రాయడం ద్వారానే ఉన్నతాధికారులకు విషయాలు తెలుస్తాయని, తద్వారా అవి పరిష్కారం అవుతాయని చెప్పారు. కేవలం సమస్యలే కాకుండా ప్రభుత్వం చేసే మంచిని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. టి యు డబ్ల్యు జే రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో టి యు డబ్ల్యూ జె ప్రారంభమై 70 సంవత్సరాలు పైగా అవుతోందని, ఉమ్మడి జిల్లాలో 40 సంవత్సరాలుగా జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కరోనా కష్టకాలంలో జర్నలిస్టుల కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందించడమే కాకుండా, వైద్య పరంగా కూడా సహకారం అందించినట్లు చెప్పారు. జిల్లా వైద్యశాఖ అధికారులు కూడా సహాయం కోరిన వెంటనే ఆ సమయంలో స్పందించి జర్నలిస్టులకు ఇంటికి వచ్చి మరి సహాయం చేశారని తెలిపారు. జర్నలిస్టులకు ఎప్పుడు ఆపద వచ్చినా ఆర్థికంగానే కాకుండా అండగా కూడా ఉంటుందని చెప్పారు.వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అనేక మంచి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లా కలెక్టర్ వైద్యరంగంపై ప్రత్యేక చొరవ తీసుకొని అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. నిత్యం ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి జిల్లా వైద్యశాఖను బలోపేతం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో భారీగా ప్రసవాలు జరుగుతున్నాయని చెప్పడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న పరీక్షలు ప్రైవేటు ఆసుపత్రిలో చేయించుకుంటే ₹10,000 ఖర్చు అవుతుందని, కాబట్టి ఇప్పుడు ఇక్కడ ఉచితంగా వచ్చిన ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సీనియర్ జర్నలిస్టు మల్యాల బాలస్వామి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి జర్నలిజం గొప్ప అవకాశం అని భావించి, వనపర్తి జిల్లాలో దాదాపు 40 ఏళ్ల నుంచి జర్నలిస్టుగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, మంచి ఆరోగ్యంతో జర్నలిస్టులు అందరూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు యూనియన్ తరపున జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. అదేవిధంగా డిపిఆర్ఓ సీతారాంను, జిల్లా వైద్యశాఖ అధికారి శ్రీనివాసులును, మెడికవర్ ఆసుపత్రి కార్డియాలజిస్ట్ దయా వాస్వనిని శాలువాతో సన్మానించారు.కార్యక్రమ నిర్వహణను ముందుండి నడిపించిన జర్నలిస్టులు బొడ్డుపల్లి లక్ష్మణ్, మన్యం, తైలం అరుణ్ రాజ్ , గంధం దినేష్, కుమార్ లను కలెక్టర్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ ప్రతినిధులు, జర్నలిస్టులు, వైద్యశాఖ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా..5 గురిపై కేసు: ఎస్సై రమేష్ బాబు.



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 18: ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపారు. మండలంలోని మునిగల వీడు శివారు ఆకేరు వాగు నుంచి మూడు ట్రాక్టర్ల తో అనుమతులు లేకుండా ఐదుగురు వ్యక్తులు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు.మూడు ట్రాక్టర్లతో పాటు, నంబంధిత ఇతే మురళి,బానొత్ నర్సింహా,ఎండి.సైదులు,గద్దల యాకయ్య,ఎండి.యాకూబ్ ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు. అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 17 మందికి రూ.13 వేల జరిమానా




గజ్వేల్ ప్రతినిధి, మార్చి 18, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 17 మందికి 13 వేల రూపాయల జరిమానా విధించినట్లు గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి పేర్కొన్నారు. గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 17 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొన్నారు. వారికి బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు వచ్చింది. మంగళవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి 17 మందికి 13 వేల రూపాయల జరిమాన విధించారని తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## వడ్లకొండలోనూతన కంఠ మహేశ్వర స్వామి ప్రతిష్టపనలో పాలుగోన్నా మాజీ మంత్రి ఎర్రబెల్లి



వర్ధన్నపేట, మార్చి 18 (తెలంగాణ పత్రిక)మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్వతగిరి మండలం, వడ్లకొండ గ్రామములో నూతన కంఠ మహేశ్వ స్వామి దేవాలయం కాటమయ్య పండగ సందర్భంగా గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు పట్టపురం ఎల్లగౌడ్, అధ్యక్షులు పట్టపురం బిక్షపతి, మోడెం రమేష్ గౌడ సంఘం నాయకులు లతో ప్రత్యేక పూజలు నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి సొసైటీ అధ్యక్షులు యం. మనోజ్ కుమార్, పర్వతగిరి మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, చింతపట్ల సోమేశ్వర్ రావు బిఆర్ఎస్ రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు, చిన్నపాక శ్రీనివాస్ మండల మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, రంగు కుమార్ మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, ఆమడగాని రాజు యాదవ్ వడ్లకొండ మాజీ సర్పంచ్, ,కరిమిల్ల దుర్గారావు, పంతంగి సంపత్,బైరి రాజు, బైరి సదానందం, కార్యకర్తలుతదితరులు ఉన్నారు. జిల్లా, మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డి ఎ లు విడుదల చేయాలి..డిటిఎఫ్

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 18: ఉద్యోగులకు ఇవ్వాల్సిన డిఏలు,పిఆర్సీ వెంటనే ఇవ్వాలని డిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ మద్ది మాధవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రం ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన డి టిఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..డి ఏ లు,పిఆర్సీ ఇవ్వడానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదనడం విడ్డురమన్నారు.అనంతరం డిటిఎఫ్ మండల శాఖను ప్రకటించారు. అధ్యక్షులు గా బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మహమూద్,ఉపాధ్యక్షులు యుగేందర్,కార్యదర్శులు రమేష్,సాగర్,ఆడిట్ కమిటీ కన్వీనర్ సాయికుమార్ లు ఏకగ్రీవముగా ఎంపికైనట్లు తెలిపారు.కార్యక్రమంలో నెల్లికుదురు శాఖ అధ్యక్షులు మండల రాజు పాల్గొన్నారు.

# పెద్దమ్మ దేవాలయం నాల్గవ వార్షికోత్సవం

చిన్నశంకరంపేట( తెలంగాణ పత్రిక) చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో శ్రీ శ్రీపెద్దమ్మ తల్లి చతుర్థ వార్షికోత్సవ మహోత్సవం బుధవారం ఈరోజు నుండి ప్రారంభమై మూడు రోజులపాటు జాతర ప్రారంభం కానున్నాయి బుధవారం 11 గంటలకు పందిర్ల రంగ బోనం గురువారం 10 గంటలకు శ్రీ పెద్దమ్మ బోనం సాయంత్రం 6 గంటలకు గ్రామదేవతలకు బోనాలు రాత్రి 9 గంటలకు శ్రీ మిద్ది రాములు శిష్యుడు శ్రీ శ్రీర. పరశురాములు బృందం చే ఒగ్గు కథ కాలక్షేపం శుక్రవారం రోజున శ్రీ పెద్దమ్మ పెద్దరాజుల కళ్యాణ మహోత్సవం మధ్యాహ్నం ఒంటి గంట ముప్పై నిమిషాల నుండి అన్నదాన కార్యక్రమం జరుగును పెద్దమ్మ బోనాలు పెద్దమ్మ పెద్ద రాజుల



దేవాలయం కమిటీ సభ్యులు తెలిపారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకొని విజయవంతం చేయగలరని కోరారు

## పెద్దమ్మతల్లి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

# అమ్మవారికి విశేష పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



వెల్దుర్తి, మార్చి 18, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పర్యటించారు. గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీపెద్దమ్మతల్లి వార్షికోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అమ్మవారికి విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి జగ్గా అశోక్ గౌడ్, కొడిపల్లి ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి, మానేపల్లి ముదిరాజ్ సంఘం నాయకులు రాముడు, స్వామి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం :కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా మార్చి 18 (తెలంగాణ పత్రిక) సి ఇ ఓ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి తో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పొలిటికల్ పార్టీ ప్రతినిధుల తో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు నియోజక వర్గాల వారీగా ఎలక్టోరల్ డ్రాఫ్ట్ మొత్తం ఓటర్లు 771139, కాగా అందులో ఆడిషన్స్ 3777 డెలిశాన్స్ 2092 ఉన్నాయని ఫైనల్ ఎలెక్టోరల్ ఓటర్లు 772824 ఉన్నాయని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ అనేది నిరంతర ప్రక్రియ అని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫామ్ 6ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఫామ్ 7 ద్వారా ప్రస్తుతమున్న ఓటరు జాబితాలో ప్రతిపాదిత పేరును చేర్చడం తొలగించడం కొరకు అభ్యంతరాలకు సంబంధించిన వివరాలను పొందుపరిచి నట్లుయితే వారిని పేరును ఓటరు లిస్ట్ నుండి తొలగించడం జరుగుతుందని వారు అన్నారు.పొలిటికల్ పార్టీల ప్రతినిధుల ఈ సందర్భంగా వారి సమస్యలను జిల్లా కలెక్టర్ కి తెలియజేయడమైనది. ఓటరు కుటుంబ సభ్యులు ఇంటి కోడలు




కావచ్చు,లేదా 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు వారి కుటుంబ సభ్యుల బూతులలోని వారి ఓటును కలిగి ఉండాలని ప్రస్తుతం అలా జరగకుండా వేర్వేరు బూతులలో వారి పేర్లు నమోదు అవుతున్నాయని ఇట్టి విషయాన్ని ప్రత్యేక చొరవ తీసుకొని కుటుంబ సభ్యుల ఓట్లు ఒకే పోలింగ్ బూతులు ఉండేలా చూడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి,ఎలక్షన్ డి. టి రంజిత్, కాంగ్రెస్ నుండి ఈవి శ్రీనివాసరావు, బిజెపి నుండి హరి శంకర్, టిడిపి నుండి కె శ్యామ్, ఏఐఎంఐఎం నుండి సయ్యద్ ఫిరోజోల్లా, బీఎస్పీ నుండి జె అనిల్ కుమార్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్ బాబు అనుచిత వాక్యాలు సమంజసం కాదు:భూక్య జంపన్న



ఏటూరునాగారం(ములుగు) మార్చి18 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: – పత్రికలో వచ్చిన ప్రకారంగా తాను మాట్లాడడం జరిగింది ఎవరిని కించపరిచే విధంగా తాను ఎప్పుడు మాట్లాడలేదు గిరిజన ఆదివాసీ బిడ్డల పై తనకు ఎంతో గౌరవం ఉంటుంది నేను కూడా గిరిజన బిడ్డనే తాను అందరి కోసం ఆలోచిస్తారు అందరికి న్యాయం చేయాలనే తపన తనలో ఎప్పుడికిఉంటుంది,మల్లంపెల్లి ని మండలం చేసింది బి ఆర్ ఎస్ పార్టీ అన్ని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయించడం కోసం ప్రజల తరుపున పోరాడుతూనే ఉంటాము. కాకులమర్రి లక్ష్మణ్ పై ఇసుక క్వారీ ప్రస్థానం తీస్కారవడం సిగ్గుచేటు 2010 లో అప్పుడు టిడిపి లో పని చేసి ఇప్పుడున మంత్రి ఉన్నారనిమర్చిపోయారఏంది,ములుగు జిల్లా గా చేసింది బి ఆర్ ఎస్ పార్టీ.ములుగు జిల్లాకు మెడికల్ కాలేజీ ఇచ్చింది బి ఆర్ ఎస్ పార్టీ.ములుగు జిల్లా కేంద్రలో హాస్పిటల్ కట్టించింది పార్టీ. మల్లంపెల్లి ని మండలం గా ప్రకటించింది బి ఆర్ ఎస్ పార్టీ. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల ప్రజల పక్షాన ప్రశ్నింతూనే ఉన్నాము, పోరాటాలు బి ఆర్ ఎస్ పార్టీ కి కొత్త కాదు, బెదిరింపులతో ప్రజల గొంతు నొక్కలేరు అన్ని బి ఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న అన్నారు.ఈ కార్యక్రమం తమతో పాటు గుండారపు రాజు గంగపుత్ర , నేరేలా శ్రీకాంత్, శ్రీను రెడ్డి , విక్రమ్ యాదవ్ , నాగార్జున , రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల అభివృద్ధినే కాంగ్రెసు పార్టీ లక్ష్యం

## -పులి గణేష్ గౌడ్ టి.పి.సీ.సీ ఓబిసి స్టేట్ కోఆర్డినేటర్



పాలకుర్తి,మార్చి18(తెలంగాణ పత్రిక):దేశ చరిత్రలో ఎవరు చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎలక్షన్ ముందు కామారెడ్డి బీసీ డెకరేషన్ సభలో ఎఐసిసి అగ్రనేత పార్లమెంట్ ప్రతిపక్ష నేత లిరాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తూచా తప్పకుండా బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల రిజర్వేషన్ 42% పెంచుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ (ఎమ్మెల్సీ) ఆధ్వర్యంలో బిసి సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి అసెంబ్లీలో బిల్లు బీసీ ప్రవేశపెట్టడం.. ఒక సంచలనం అని చెప్పొచ్చు. 42% రిజర్వేషన్ పెంచుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన... కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ బీసీ కుల సంఘాలు , బీసీ ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నటువంటి వేళ,రాష్ట్రంలో గత పది సంవత్సరాలు పరిపాలించిన టువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను అన్ని రకాలుగా అనగ తొక్కుతే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు పెద్ద పిట వేస్తూ రిజర్వేషన్ ఫలాలు పెంచుతూ తీసుకున్న నిర్ణయం పట్ల రాష్ట్ర ప్రజలు ఎంతో సంతోషంగాఉన్నారు. ఇటువంటి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవాలంటే అది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని పులి గణేష్ గౌడ్ అన్నారు.

## మానేపల్లిలో ఘనంగా పెద్దమ్మతల్లి వార్షికోత్సవ వేడుకలు

వెల్దుర్తి, మార్చి 18, (తెలంగాణ పత్రిక ):మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం పెద్దమ్మ తల్లి వార్షికోత్సవం సందర్భంగా బోనాల ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ బోర్డ్ చైర్పర్సన్ సుహాసినిరెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. ఆలయానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మచ్చ సహకార సంఘం రాష్ట్ర



నాయకుడు మల్లేశం, మండల సీనియర్ నాయకులు పోతిరెడ్డి, నమోద్రి గుప్తా, నరసింహారెడ్డి, శేఖర్ గౌడ్, కిష్టా గౌడ్, శ్రీనివాస్, మల్లేశం చారి, శ్రీశైలం, దుర్గ గౌడ్, జీతయ్య గారి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## మండలంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చెయ్యాలి



మంగపేట,మార్చి,18(తెలంగాణ పత్రిక):మంగపేట మండల కేంద్రము లో చాకలి ఐలమ్మ విగ్రహ నిర్మాణానికి స్థలం ఎర్పాటు చేసి విగ్రహం ఏర్పాటు చెయ్యాలని రజకులకు ధోబిఘాట్ గౌరారం వాగులో నీటి ఎద్దడి లేకుండా చెయ్యాలని ప్రభుత్వం అందిచ్చే పతకాలలో అత్యంత వెనకబడిన రజకులకు అందేటట్లు చూడాలని మంగళవారం మండల తహసీల్దార్ తోట రవీందర్ కు మండల రజక సంఘం తరుపున వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షులు నూతులకంటి రాజు తాటి రమణ రాము వెంకటేష్ నగేష్ రాకేష్ నాగలక్ష్మి రాధిక పద్మ పాల్గొన్నారు.

## ఎగ్జామ్ సెంటర్ తహసిల్దార్ సందర్శన



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 18:10వ,తరగతి వార్షిక పరీక్షలు ఈనెల 21 నుంచి జరగనున్న దృష్ట్యా మండల కేంద్రం నెల్లికుదురుకు చెందిన ఎగ్జామ్ సెంటర్ గౌట్ హైస్కూల్ ను స్థానిక తహసిల్దార్ కోని చింతల రాజు మంగళవారం సందర్శించి వసతులపై ఆరా తీశారు. హెచ్ఎం జీవన్ కుమార్ ను ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. స్వయంగా గదులను పరిశీలించి సంతృప్తి చెందారు. కార్యక్రమంలో ఆర్ ఐ అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులపై సీఎం వ్యాఖ్యలు సరికాదు

**-టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్**



పాలకుర్తి,మార్చి 18(తెలంగాణ పత్రిక):ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని డీఏలు చెల్లిస్తామని,పిఆర్సీని వెంటనే ప్రకటిస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగింది. ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఉద్యోగులు,ఉపాధ్యాయులు తమ సమస్య లు పరిష్కారం కానప్పటికీ ప్రభుత్వానికి సహకరించడం జరిగింది. కానీ ప్రభుత్వం అధికారం చేపట్టి 15 మాసములు గడిచినప్పటికీ డిఏ బకాయిలు, పిఆర్సీ అమలను అడగొద్దని అవి కావాలంటే నెల నెల జీతాలే ఇవ్వలేమని ముఖ్యమంత్రి ప్రకటించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఉద్యోగులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదు.న్యాయంగా రావలసిన డి ఎ బకాయిలను మరియు దాచుకున్న సొమ్మును తిరిగి చెల్లించాలని మాత్రమే అడుగుతున్నాము. ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఉద్యోగుల ఆగ్రహాన్ని ప్రభుత్వం చవిచూడాల్సి వస్తుందని తెలియజేస్తున్నాము.

## మూడవ జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీలో పాల్గొన్న సిద్దు మాస్టర్ టీమ్

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 18)జహీరాబాద్ నియోజకవర్గం లోని ఝరాసంగం మండల కేంద్రం లోని సిద్దు మాస్టర్ తరపున మేడ్చల్ సుమంగళి గార్డెన్లో జరిగిన యూనివర్సల్ 369 చోటుఖాన్ కరాటే వారి ఆధ్వర్యంలో (జి ఆర్) మెమోరియల్ మూడవ జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ఆరు రాష్ట్రాల నుండి సుమారు 1650 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ ఒక్క పోటీల్లో సిద్దు కరాటే అకాడమీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని బంగారు పతకాలు సాధించడం జరిగింది ఈ పోటీల్లో పథకాలు సాధించిన టువంటి విద్యార్థిని విద్యార్థులు అందరిని కూడా ఘనంగా సన్మానించి రాబోయే రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో ఆడి మన రాష్ట్రానికి మన జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని పిల్లల పర్ఫామెన్స్ మెచ్చి సీనియర్ కరాటే మాస్టర్ సిద్దు కి బెస్ట్ మాస్టర్ మాస్టర్ అవార్డు టోర్న మెంట్ చీఫ్ ఆర్గనైజర్ యూనివర్సల్ 369 కరాటే ఫౌండర్ జి సాయికుమార్ గారి చేతుల మీదుగా సిద్దు మాస్టర్ కి బెస్ట్ మాస్టర్ అవార్డు ఇవ్వడం జరిగింది



## శ్రీ సోమేశ్వర ఆలయానికి 8 వెండి హారతులు సమర్పించిన భక్తుడు



పాలకుర్తి, మార్చి 18(తెలంగాణ పత్రిక): శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి భక్తుడు వెండితో తయారుచేసిన 8 రకాల హారతులను భక్తుడు మంగళవారం సమర్పించినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ అర్చకుడు దేవగిరి లక్ష్మన్న సూచనల మేరకు స్వామివారి పూజా కార్యక్రమాల్లో హారతులు ఇచ్చేందుకు ఎన్ఆర్ఐ, నల్లగొండకు చెందిన భక్తుడు సోమ కార్తీక్, తేజశ్రీ దంపతులు రూ. 2,26,900 విలువైన 2 కేజీల 292 గ్రాముల మిశ్రమ వెండి తో తయారు చేసిన 8 హారతులను ఆలయానికి సమర్పించినట్లు ఈవో తెలిపారు.

## క్షేత్రస్థాయిలో పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి ఝూన్సీ



వెల్దుర్తి, మార్చి 18, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని పలు వ్యవసాయ పొలాలను మండల వ్యవసాయ అధికారి ఝూన్సీ మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఎండల తీవ్రత విపరీతంగా ఉన్న నేపథ్యంలో పంటల రక్షణ కోసం తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. భూగర్భ జిల్లాలు అడుగంటి పోవడం వల్ల పంటకు నీరందక చీడపీడలు తెగులు సోకే అవకాశం ఉన్నందున రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నీటి ఎద్దడి ఉన్న పొలాలలో ప్రత్యామ్నాయ తడులను ఎంచుకుంటూ వరి పంటను కాపాడుకోవాలని రైతులకు సూచించారు. నీటిని వృధా చేయకుండా వరికి అవసరం మేరకు నీరు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మసీద్ అలీ, రేవతి, వందన, ఉత్తం, రైతులు పాల్గొన్నారు.

## రమేష్ ఆధ్వర్యంలో వీధిలైట్లు ఏర్పాటు..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 18: మండలంలోని నల్లగుట్ట తండ గ్రామపంచాయతీ పరిధిలోని భానోత్ భోజ్య తండా నుంచి సపావట్ తండా వరకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బానోతు రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం వీధిలైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సంబంధిత రెండు తండాలకు వీధిలైట్లు లేకపోవడంతో రాత్రివేళ చిమ్మ చీకటి ఉండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.ఇది గమనించి తాను దగ్గరుండి వీధిలైట్లు బిగింప చేసినట్లు తెలిపారు.కాగా ఆయా తండాలవాసులు రమేష్ ను అభినందించారు.

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు.... దశాబ్దాల ఉద్యమ ఫలితం

సిద్దిపేట, మార్చి 18 (తెలంగాణ పత్రిక): దశాబ్దాల కాలంగా సామాజిక, ఆర్థిక న్యాయం కోసం మాదిగలు చేసిన ఉద్యమం ఫలించి... ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదం పొందిందని ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు గుర్రాల శ్రీనివాస్ మాదిగ అన్నారు. మంగళవారం ఆయన సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ ఉద్యమ వీరుల రక్తం చెమటగా మారి వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం పొందడం శుభ పరిణామమని పేర్కొన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు శాసనసభలో ఆమోదించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి, శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తరపున కృతజ్ఞతలు తెలిపారు. రిజర్వేషన్ వర్గీకరణ బిల్లు చట్ట రూపం దాల్చి ఉద్యోగ, ఉపాధి రంగాలలో రిజర్వేషన్ అమలయి మాదిగ ఉప కులాలకు ఆర్థిక న్యాయం లభిస్తుందని చెప్పారు. దశాబ్దాలుగా మాదిగలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి మద్దతు తెలిపిన అన్ని వర్గాల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి.!

### - గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్





దుబ్బాక ప్రతినిధి, మార్చి18(తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం పెంచిన నూతన మెస్ చార్జీల ప్రకారమే విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ అధికారులకు సూచించారు. మంగళవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చేర్వాపూర్ గేట్ వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులను మ్యాథ్స్, ఫిజిక్స్ సంబంధించి తెల్స్ సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతాల గూర్చి అడిగి తెలుసుకొని విద్యార్థులకు వాటి పూర్తిగా గురించి వివరించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడగడం జరిగింది. జవాబు చెప్పిన విద్యార్థులు సి హెచ్ ప్రణీత్, జి చరణ్, టి నవీన్ కుమార్ లను అభినందించారు. కష్ట పడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అనంతరం వంట గదిని, స్టోర్ రూమ్ ను, భోజన శాలను పరిశీలించి, అప్పుడే వండిన అన్నంను పరేశిలించగా మెత్తగా అవ్వడంతో డీఎం సివిల్ సప్లైకి ఫోన్ చేసి పాతవి నాణ్యమైన బియ్యం అందించాలని ఆదేశించారు. తహశీల్దార్ సివిల్ సప్లై డిటి తో మాట్లాడి వెంటనే బియ్యాన్ని రీప్లేస్ మెంట్ చేశారు. పాఠశాలకు ఆర్ఓ ప్లాంట్ అవసరం ఉందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక తహాసిల్దార్ సంజీవ్ కుమార్, ఎంపీడీవో భాస్కర్ శర్మ, ఎంఈఓ జోగు ప్రభుదాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు.... దశాబ్దాల ఉద్యమ ఫలితం

### - ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు గుర్రాల శ్రీనివాస్ మాదిగ

సిద్దిపేట, మార్చి 18 (తెలంగాణ పత్రిక): దశాబ్దాల కాలంగా సామాజిక, ఆర్థిక న్యాయం కోసం మాదిగలు చేసిన ఉద్యమం ఫలించి... ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదం పొందిందని ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు గుర్రాల శ్రీనివాస్ మాదిగ అన్నారు.
మంగళవారం ఆయన సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ ఉద్యమ వీరుల రక్తం చెమటగా మారి వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం పొందడం శుభ పరిణామమని పేర్కొన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు శాసనసభలో ఆమోదించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి, శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తరపున కృతజ్ఞతలు తెలిపారు. రిజర్వేషన్ వర్గీకరణ బిల్లు చట్ట రూపం దాల్చి ఉద్యోగ,
ఉపాధి రంగాలలో రిజర్వేషన్ అమలయి మాదిగ ఉప కులాలకు ఆర్థిక న్యాయం లభిస్తుందని చెప్పారు. దశాబ్దాలుగా మాదిగలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి మద్దతు తెలిపిన అన్ని వర్గాల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### - మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



,చిన్నశంకరంపేట: తెలంగాణ పత్రిక:మంగళవారం చిన్న శంకరంపేటలోని రాదే శ్యామ్ ఫంక్షన్ హాల్ లో 52 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ కింద రూ.52,06,032 చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ, 14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ సమన్యాయంగా సీఎం ఫండ్ కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందిస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన 14 నెలలోనే ముఖ్యమంత్రి రేవంత రెడ్డిని మెదక్ జిల్లాకు తీసుకొచ్చి వనదుర్గ దేవాలయానికి, మెదక్ చర్చికి తీసుకొచ్చి అభివృద్ధి పనులు కోసం నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. అలాగే ఏడాది పాలనలో 24 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ చేశామని ?7,000 కోట్ల రూపాయలతో రైతు భరోసా ప్రభుత్వం చేసిందని తెలిపారు. అలాగే మెదక్ నియోజకవర్గం లో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం నిధులు మంజూడయ్యా అని తెలిపారు. అలాగే చిన్న శంకరంపేట రోడ్ల అభివృద్ధికి 17 వేల కోట్ల రూపాయలతో రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సాన సత్యనారాయణ, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, ఆవుల గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ బోయిన అరుణ ప్రభాకర్ మోహన్ నాయక్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, గడీల సుధాకర్, అంజా గౌడ్, జీవన్, తాసిల్దార్ అబ్దుల్ మన్నన్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# 7వ రోజురీలే నిరాహార దీక్ష

### మాదిగలంతా వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చేంతవరకు పోరాటం చేయాలి



వర్ధన్నపేట, మార్చి 18 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా పర్వతగిరి మండలంల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష 7 వ రోజు చేరుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి పర్వతగిరి మండల అధ్యక్షులు యాకన్న మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ధర్మన్న మాదిగ హాజరై దీక్ష ప్రారంభించి మాట్లాడుతూ మాలల కుట్రలు వర్గీకరణపై ఎత్తులు చివరి క్షణం వరకు కూడా అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు మాదిగలంతా వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చేంతవరకు పోరాటం చేయాలి పైకి ఎస్సీ రిజర్వేషన్లు పెంచాలని మాట్లాడుతున్నట్టు కనిపిస్తున్న లోపల ఎస్సీ వర్గీకరణ ఆపాలనే డిమాండ్ ప్రధానంగా మాలలకు ఉన్నది ఎస్సీ కులాల జనాభా మళ్ళీ గణన చేయాలని ఏకసభ్య కమిషన్ నివేదిక అమలు చేయొద్దని ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయంగా లేదు రాజ్యాంగ విరుద్ధమని కమిషన్ను రద్దు చేయాలని అంతిమంగా వర్గీకరణ ఆపాలని మాలల ప్రజాప్రతినిధులు మాల నాయకులు డిమాండ్ చేస్తూ ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచుతున్నారు వీళ్ళ ఒత్తిడి వల్లే ఇన్ని రోజులుగా జాప్యం జరిగింది వాయిదాల మీద వాయిదాలు వేసుకుంటూ ఉద్యోగాల భర్తీ పూర్తి చేస్తున్నారు కనుక ఎస్సీ వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చేంతవరకు యుద్ధంలో ఉండాల్సిన బాధ్యత ప్రతి మాదిగ బిడ్డ మీద ఉన్నదని స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో.వళ్ళపుదాసు రంగన్న మాదిగ,కాసర్ల యాకన్న మాదిగ,గద్దల పరమేశ్వర మాదిగ, హర్షం యాకయ్య మాదిగ, పసుల హరిప్రసాద్ మాదిగ, జిల్లా యాకయ్య మాదిగ,కట్ల రాము మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## హోప్ స్వచ్ఛంద సంస్థ విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణి




మంగపేట,మార్చి18 (తెలంగాణ పత్రిక)మంగపేట మండలం కమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు హోప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా పరీక్ష మెటీరియల్ అందిచడమైనది. ఈ సందర్భంగా హోప్ సంస్థ అధ్యక్షులు ఖలీద్ మాట్లాడుతూ హోప్ సంస్థ చేస్తున్న చిన్న చిరు కానుకగా భావించాలి విద్యార్థులు పరీక్షలు బాగా రాసి ఉన్నతమైన చదువులు చదివి అత్యుత్తమైన స్థాయికి చేరుకోవాలని ఆశిస్తున్నాను మీ మీద మీ తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఉపాధ్యాయులు లకు మంచి పేరు తీసుకురావాలని కోరారు విద్యార్థులు అతి వేగంగా బైక్ రైడ్ చేసి ప్రమాదాలకు గురి కావొద్దు అని కోరారు.. ప్రధానోపా ధ్యాయులు గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు డ్రగ్స్ కు బానిసలుగా మారొద్దు అని పిలుపునిచ్చారు. హోప్ సంస్థ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమం లో హోప్ సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఖాలీద్ హుస్సేన్ . ఆర్గనైజయింగ్ సెక్రటరీ సుంకోజు ప్రశాంత్, ఉపాధ్యాయులు ప్రసాద్ సునీత రమేష్ నాగలక్ష్మి నాగమ్మ లావణ్య మౌలాలి హోప్ సభ్యులు సాయి గణేష్, అసిఫ్ రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

## పైచదువుల కోసం వెళ్లక తప్పదు: హెచ్.ఎం.ఎం.రవి

### హై స్కూల్ లో ఘనంగా ఫేర్వెల్,వార్షికోత్సవం.




(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 18: పై చదువుల కోసం పాఠశాలను వీధికి వెళ్ళక తప్పదని హెచ్ఎం.ఎం.రవి టెన్త్ విద్యార్థులకు సూచించారు.స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో హెచ్ఎం ఎం.రవి అధ్యక్షతన ఉపాధ్యాయులు విద్యార్థులు మంగళవారం వార్షికోత్సవం,స్పోర్ట్స్ డే,టెన్త్ విద్యార్థులకు ఫేర్వెల్ ఘనంగా నిర్వహించారు.విజేతలైన బాల బాలికలకు ఫిజికల్ డైరెక్టర్ చెడుపల్లి ఐలయ్య బహుమతులు అందజేశారు.టెన్త్ విద్యార్థులకు ఎండి నూరుద్దీన్ ప్యాడ్స్ వితరణ చేశారు. వీడ్కోలు లో 10వ, తరగతి విద్యార్థులు సహచర విద్యార్థులతో పాటు వివిధ క్లాసుల వారితో, టీచర్స్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగాలకు లోనయ్యారు. హెచ్ ఎం మాట్లాడుతూ.టెన్త్ వార్షిక పరీక్షలు ఒత్తిడికి లోను కాకుండా రాసి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులను ఆశీర్వదించారు.అంతకుమునుపు విద్యార్థులు ప్రదర్శించిన ఆటపాటలు అలరించాయి.కార్యక్రమంలో హెచ్ ఎం రవి ఎపిసి చైర్మన్ పొన్నం మమత నూరుద్దీన్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి



తెలంగాణ పత్రిక మార్చ్ 18మునిపల్లి మండలంలోని తక్కెడపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం సీసీ రోడ్డు పనులను రాయికోడ్ మునిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి గ్రామ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి మంత్రి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేశారని తెలిపారు.ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు

## వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో ట్వినింగ్ పాఠశాలల బృందం సందర్శన



వెల్దుర్తి, మార్చి 18, (తెలంగాణ పత్రిక):ట్వినింగ్ పాఠశాలల సందర్శనలో భాగంగా మంగళవారం మెదక్ జిల్లా వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కుక్కునూరు, యశ్వంత్ రావు పేట, పందులపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది నుండి పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు తరగతి గది లోపల, వెలుపల విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించడానికి గాను ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఉపాధ్యాయులు తెలిపారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యాదగిరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, కుకునూరు ప్రధానోపాధ్యాయులు ఎం సీతారాం, వెంకట్ స్వామి, శ్రీనివాసరావు, నరసింహారెడ్డి, చార్లెస్, అర్చన, అమూల్య, జయసుధ, పద్మజ, నవనీత, శైలజ, రాధిక, రాము వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లు ఆమోదం పొందడం హర్షనీయం

నంగునూరు, మార్చి 18 (తెలంగాణ పత్రిక):బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును శాసనసభ సమావేశాల్లో సోమవారం ఆమోదించడం హర్షణీయమని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు యండి ఇమ్రాన్, కాంగ్రెస్ నాయకులు బడుగు సదానందం, బొజ్జగోపి, రాము, అశోక్, నవీన్ తదితరులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ డిక్లరేషన్ కు అనుగుణంగా ప్రభుత్వం ఏర్పాటయిన తరువాత క్యాబినెట్ ఆమోదముద్ర వెయ్యడమే కాక అసెంబ్లీలో ఆమోదం పొందడం శుభ పరిణామం అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన బిసి డిక్లరేషన్, ఏఐసీసీ అగ్ర యువ నాయకుడు రాహుల్ గాంధీ సూచన ఆలోచన కార్యరూపం దాల్చడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ నిర్మూలన కోసం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథ కాన్ని ప్రవేశ పెట్టడం అభినందనీయం అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగులకు విస్మరించిందని ఆరోపించారు.

# ఏరులై పారుతున్న మద్యం

# పర్మిషన్ 3 రోజులే అమ్మేది ఇంకెన్ని రోజులో

- పవిత్ర దేవాలయం వద్ద మద్యం అమ్మకాలకు ఎక్సైజ్ శాఖ అధికారుల అనుమతులు.?-అడుగడుగునా మద్యం బెల్టు దుకాణాలే జాతరలో దర్శనం.-దేవాలయం అధికారుల పర్మిషన్ లెటర్ ద్వారానే అనుమతులు ఇచ్చమంటూ సిఐ ?-ఈ నెల 16 తో ముగిసిన మద్యం అమ్మకాల గడువు..-మద్యం బెల్టు షాపులకు అనుమతులు ఇవ్వలేదు.. దేవాలయ ఈ.ఓ నాగేశ్వర్ రావు..- చరవానికి స్పందించనిఎక్సైజ్ సీఐ తాతాజీ.



వరంగల్ జిల్లా మార్చి 18 (తెలంగాణ పత్రిక) పవిత్రమైన దేవాలయం వద్ద మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.భక్తి శ్రద్ధలతో కొమ్మాల జాతరకు వెళ్లిన భక్తులకు ముందుగా మద్యం దుకాణాలు,బెల్టుషాపులే దర్శనం ఇస్తున్నాయని భక్తులు వాపోతున్నారు.ఈ నేపథ్యంలో కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతరలో ఎక్కడ చూసినా మద్యం ఏరులైపారే పరిస్థితి నెలకొన్నది. వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతర గత ఐదు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్నది.వివిధ రాజకీయ పార్టీలు,ఇతర ప్రభ బండ్లతో మొదలైన జాతర మంగళవారం ఐదవరోజు రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది.దేవాదాయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినప్పటికీ ఆలయ ప్రాంగణంలో మద్యం దుకాణాలు,బెల్టు షాపుల జోరు కొనసాగుతూనే ఉన్నది.దైవ దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులు కొందరు ఉద్యోగులు,రైతులు రాత్రివేళలో వస్తున్నారు.ఐతే జాతరలో ఎక్కడ చూసినా బెల్టు షాపులు,అక్కడే మద్యం సేవించి మత్తులో తిరగటం వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అవేదన వ్యక్తం చేస్తున్నారు.ఐతే దేవాలయం వద్ద పోలీస్ కంట్రోల్ రూం వద్దనే బెల్టు షాపులు ఏర్పాట్లు చేసి విచ్చలవిడిగా అమ్మకాలు చేపట్టడం పలు అనుమానాలకు దారితీస్తున్నది.పవిత్రమైన దేవాలయం వద్ద జాతరలో ఫెస్టివల్ ఈవెంట్ అనుమతులు అంటూ ఎక్సైజ్ శాఖ అనుమతులు ఇవ్వడం ఒకెత్తు అయితే అక్కడ మద్యం దుకాణాలకు ఈవెంట్ కు దేవాలయం అధికారులు పర్మిషన్ లెటర్ ఇస్తారు.. వారు ఇస్తేనే మూడు రోజులకు



పర్మిషన్ ఇచ్చాము అని గీసుకొండ పరిధిలో, పరకాల ఎక్సైజ్ శాఖ సీఐ తాతాజీ పేర్కొనడం కొసమెరుపు. ఐనప్పటికీ తాత్కాలిక మద్యం దుకాణాలకు అనుమతులు ఇచ్చిన గడువు ఈ నెల 16 తో ముగిసినప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అని భక్తులు వాపోతున్నారు.ఇప్పటికైనా పవిత్రమైన దేవాలయం వద్ద మద్యం అమ్మకాలు ఆపివేసి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు,భక్తులు కోరుతున్నారు. పవిత్రమైన



శ్రీ కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతరలో అక్రమంగా నిర్వహిస్తున్న మద్యం షాపులపై చర్యలు తీసుకొని వాటిని నిలుపదల చేయాలని భక్తులు కోరుతున్నారు.గీసుకొండ మండల పరిధి శ్రీ కొమ్మల లక్ష్మీ నరసింహ స్వామి జాతరలో మద్యం షాపులకు మూడు రోజులే అనుమతి14-15-16 వరకు ఇచ్చాము ఎక్సైజ్ శాఖ సీఐ తాతాజీ తెలంగాణ పత్రిక కు వివరణ ఇచ్చారు. కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతరకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని విధాల జాగ్రత్తగా తీసుకున్నామని దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగేశ్వర్ రావు తెలిపారు. దేవాలయము పరిసర ప్రాంతాలకు 200 మీటర్ల లోపు మద్యం బెల్టు షాపులకు ఎలాంటి అనుమతులు లేవని ఈ.ఓ తెలిపారు. దర్శనం కోసం వచ్చే భక్తులకు ఆటంకం కల్పిస్తున్న బెల్టు షాపులపై చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని కొమ్మాల దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగేశ్వర్ రావు తెలిపారు.

## నర్సరీ పనులను పరిశీలన



రాయికోడ్ తెలంగాణ పత్రిక మార్చ్ 18 రాయికోడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను అల్లాపూర్ గ్రామ శివారులో నర్సరీలను మంగళవారం పీడీ రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు అడిగిన వారందరికి కల్పించాలని సూచించారు. రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టాలన్నారు. మస్టర్లలో తప్పులు లేకుండా చూసుకోవాలని ఈ కార్యక్రమం ఏపీవో రమేష్ టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్ ఫీల్డ్ అసిస్టెంట్ లు మల్లప్ప యాదప్ప ఈసీ విష్ణువర్ధన్ పంచాయతీ కార్యదర్శి హనుమంతు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ



వెల్దుర్తి, మార్చి 18, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు మంగళవారం పంపిణీ చేశారు. స్థానిక అంబేద్కర్ యూత్, భీమ్ వారియర్స్ తరపున ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కస్తూరిబాగాంధీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

## అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నాం



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి,18(తెలంగాణ పత్రిక): బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రాజకీయ రిజర్వేషన్ లను 42 శాతం పెంచుతూ సోమవారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు, ఈ చట్టం బీసీల మొదటి పోరాట విజయమని ఆయన ప్రకటించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ చట్టం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మదాయ మంత్రి కొండా సురేఖలకు, ఇదే సమయంలో ఈ బిల్లుకు బేషరతుగా మద్దతు తెలిపిన బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ పార్టీల నేతలకు సమస్త బీసీ సమాజం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన తెలిపారు. బీసీ బిల్లు ఆమోదం తదుపరి అమలు కోసం ఢిల్లీ కేంద్రంగా జరిగే పోరాటం పైన అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని ఆయన కోరారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ని కలిసిన మద్దిశెట్టి

సత్తుపల్లి, మార్చి 18 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ని మంగళవారం బీజేపీ బీజేఎంసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు అశ్వారావుపేట గెస్ట్ హౌస్ లో కలిసి శాలువతో సత్కరించారు. అదే విధంగా 14 మండలాలకు సంబంధించి గిరిజన బహుజనుల సమస్యలపై మెమొరాండం ఇవ్వడం జరిగింది. ప్రధానంగా పక్కా ఇళ్లు, సీసీ రోడ్లు, అంగన్వాడీ పాఠశాలలు, కరెంటు మరియు మంచినీటి సదుపాయం పలు సమస్యల మీద మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ బీజేఎంసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పలగాని శ్రీనివాసరావు గౌడ్, గాదె సత్యం, కూరం మహేంద్ర, లక్ష్మణ్, చెవుల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆశాస్త్రీయంగా తెలంగాణ శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టం చేయడాన్ని న్యాయపరంగా ఎదుర్కొంటాం. :పూల. రవీందర్


కొత్తగూడెం ఆర్సి మార్చి 18 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం:- తెలంగాణ శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును మాలల మీద విషం కక్కుతూ అన్ని రాజకీయ పార్టీలు దుర్బుద్ధితో ఆశాశ్రీయంగా,ఎంపరికల్ డేటాను పరిగణలోనికి తీసుకోకుండా, ప్రస్తుతం జనాభా లెక్కలు ఆధారం చేసుకోకుండా,
కనీసం సొంత పార్టీ ఎమ్మెల్యేలు కూడా ఏకసభ్య కమిషన్ షమీము అత్తర్ గారి రిపోర్టు బట్ట బయలు చేయకుండా అంతా లోపాయి కార ఒప్పందంగా ఎస్సీ వర్గీకరణ బిల్లును తెలంగాణ శాసనసభలో చట్టం చేయడాన్ని న్యాయపరంగా ఎదుర్కొంటామని, మాల సామాజిక వర్గం ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి ముందుంది ముసళ్ళ పండగ కాంగ్రెస్ పార్టీ పతనమే ధ్యేయంగా మాలల భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని, ఈరోజు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆ శాస్త్రీయంగా చట్టం చేయడాన్ని నిరసిస్తూ పై విధంగా స్పందించడం జరిగింది.

## ఎన్‌సీసీకి ఎంపికైన డఫోడిల్స్

# సి.బి.ఎస్. పాఠశాల విద్యార్థులు...

- విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడమే ఎన్‌సీసీ లక్ష్యం- టీజీ బెటాలియన్ కమాండెంట్ కల్నల్ రామదురై

నర్సంపేట మర్చి 18 (తెలంగాణ పత్రిక) విద్యార్థులకు విద్యతో పాటు, క్రమశిక్షణ,ఎన్ సి సి లాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అంటూ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ ను అభినందించిన ఎన్ సి సి అధికారులు.విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడమే ఎన్‌సీసీ లక్ష్యం అని ఎన్.సి.సి టీజీ బెటాలియన్ కమాండెంట్ కల్నల్ రామదురై అన్నారు.మంగళవారం నర్సంపేట పట్టణంలో డఫోడిల్స్ సి.బి.ఎస్. ఈ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎన్ సి సి ఎంపిక కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా బెటాలియన్ కమాండెంట్ అధికారి కల్నల్ రామదురై ను పుష్ప గుచ్ఛంలతో ఘనంగా స్వాగతం పలికి విద్యార్థుల నియామక దేహ దారుఢ్య పరీక్షలు పరిశీలించి ఈ పరీక్షలో 17 బాలురు,8బాలికలు మొత్తం 25 మంది విద్యార్థులను ఎంపిక చేశారు ఈ సందర్భంగా కమాండెంట్ కల్నల్ రామదురై మాట్లాడుతూ.. ఎన్ సి సి విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని క్రమశిక్షణ, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించి ఉత్తమ లక్షణాలు గలయువతను తయారు చేసేందుకు ఎన్ సి సి లో ఉపయోగపడుతుందని అన్నారు. ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగ పరచుకుంటే విద్యార్థుల భావి జీవితం బంగారు బాటఅవుతుందని అన్నారు. ఎన్ సి సి క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఇంకా ఎన్నో విషయాలు అలవాడుతాయని అన్నారు. దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా సాధిస్తాననే నమ్మకం పెరుగుతుందని అన్నారు. దేశం కోసం పని



చేయాలన్న ఆలోచన కలుగుతుందని ఈ సర్టిఫికెట్తో భవిష్యత్లో ఉన్నత చదువులకోసం కాలేజిలో ప్రవేశాలకు తగు రిజర్వేషన్ ఉంటుందని,ఎన్ సి సి గూర్చి విధి విధానాలు గురించి సలహాలు సూచనలు చేస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులకు విద్యతో పాటు, క్రమశిక్షణ,ఎన్ సి సి లాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అంటూ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ ను,ఎన్‌సీసీ క్యాడెట్లగా ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బి హెచ్ ఎం సందీప్ బెటగిర్కర్,హవెల్దార్ మాక్బుల్ బాషా, ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజిముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు రీటా, హెచ్. ఆర్. డి విజయ లక్ష్మి,శశికల, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి



డోర్నకల్, మార్చి 18 (తెలంగాణ పత్రిక)పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘు వీరా రెడ్డి అన్నారు. మంగళవారం నాడు స్థానిక ఆర్ %డ%బి గెస్ట్ హౌస్ లో లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పంపిణి చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆసుపత్రి ఖర్చులతో కుదేలైన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ స్వాంతన కలిగిస్తుందన్నారు, గత ప్రభుత్వంలో కన్న మిన్నగా రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో త్వరితగతిన చెక్కుల పంపిణి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులతో పాటు జిల్లా కార్యదర్శి గుగులోత్ రవి నాయక్,మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ తాజుద్దిన్, జిల్లా మైనార్టీ నాయకులు ఎండీ ఆఫ్సర్,విష్ణు, బుచ్చిబాబు కారంపూడి ఉపేందర్,దేవరశెట్టి లక్ష్మినారాయణ,బోడ రమేష్ నాయక్, లెజెండ్ పర్శురాములు తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజే(ఐజేయు) జర్నలిస్టుల సభ్యత్వ నమోదు ప్రారంభం

జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి:– ఎస్కే ఖాదర్ బాబా
కల్లూరు మార్చి 18 (తెలంగాణ పత్రిక) రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టియుడబ్ల్యూజే ఐజేయు ఖమ్మం జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు ఎస్కే ఖాదర్ బాబా అన్నారు. మంగళవారం ఆయన పట్టణ కేంద్రంలో జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి ఆ కమిటీ సభ్యత్వాలు అందించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా అనేక సంవత్సరాల నుంచి పని చేస్తూ ప్రభుత్వం నుంచి రావలసిన రాయితీలు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అక్రిడిటేషన్ కార్డులు వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని కోరారు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించాలని కోరారు. మండలంలో పనిచేస్తున్న ప్రతి వర్కింగ్ జర్నలిస్టు టియుడబ్ల్యూజే(ఐజేయు )కమిటీ నందు సభ్యత్వం తీసుకోవాలని కోరారు. తమ సభ్యత్వం కొరకు 630 5929 199 , 9866655654నంబర్ను సంప్రదించి సభ్యత రుసుము చెల్లించి రసీదు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ బాధ్యులు సతీష్, శ్రీకాంత్, నియోజకవర్గ కమిటీ బాధ్యులు ధర్నాసి బాలరాజు, వేము రాంబాబు, కోట పుల్లయ్య, జర్పుల సురేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్తు బహుజన వాదానిదే

## - బి ఎస్ పి మండల అధ్యక్షుడు కారం చిరంజీవి

వాజేడు తెలంగాణ పత్రిక మార్చి 18: బీసీ రిజర్వేషన్ బిల్లుని అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఆమోదించి పాస్ చేయడం సంతోషకరం. బహుజనులను విస్మరిస్తే ఏ పార్టీకి రాజకీయ భవిష్యత్తు ఉండదు అసెంబ్లీలో బీసీ బిల్లు పాస్ చేయాల్సిన అనివార్యత అన్ని పార్టీలకు వచ్చింది బీసీల చైతన్యం వల్లనే అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం అయ్యింది రాజ్యాధికారంలో బీసీలకు సమాన వాటా ఇవ్వడం ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుంది రాజ్యాధికారంలో బీసీల జనాభాకు తగ్గ సమాన వాటా కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి ఏ రాజకీయ పార్టీ ఇవ్వలేదు రెడ్ల చేతుల్లోనే అధికారం ఉండాలని నాడు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి అన్న మాటలు సమాజం ఇంకా మర్చిపోలేదు 34% ఉన్న బిసి రిజర్వేషన్ నీ 18 శాతానికి తగ్గించింది గత బిఆర్ఎస్ ప్రభుత్వమే రాష్ట్రంలో జరుగుతున్న ఈ పరిణామాలే రానున్న బహుజన రాజ్యానికి నిలువెత్తు సాక్ష్యాలు పార్లమెంట్లో బీసీ బిల్లు ఆమోదానికి చట్ట సాధనకు బిఎస్పి కృషిచేస్తుంది ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీలు ఐక్యమై బీఎస్పీకి అధికారం ఇచ్చినప్పుడే బహుజన రాజ్యం స్థాపించబడుతుంది బహుజన రాజ్య స్థాపన ద్వారానే సామాజిక న్యాయం సాధ్యపడుతుంది అని బహుజన్ సమాజ్ పార్టీ వాజేడు మండల అధ్యక్షులు కారం చిరంజీవి మాట్లాడడం జరిగింది. బీసీ రిజర్వేషన్ బిల్లుని అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఆమోదించి బిల్లు పాస్ చేయడం సంతోషకరమని బహుజన్ సమాజ్ పార్టీ వాజేడు మండల అధ్యక్షులు, కారం చిరంజీవి అన్నారు. బహుజనులను విస్మరిస్తే ఏ పార్టీకి రాజకీయ భవిష్యత్తు ఉండదనీ తెలంగాణ రాష్ట్రంలో బహుజనులైన ఎస్సీ ఎస్టీ బీసీలు చైతన్యవంతం అయ్యారని అసెంబ్లీలో బీసీ బిల్లు పాస్ చేయాల్సిన అనివార్యత అన్ని పార్టీలకు వచ్చిందనీ తెలిపారు తెలంగాణ రాష్ట్రంలోని బీసీల చైతన్యం వల్లనే అసెంబ్లీలో



బీసీ బిల్లు ఆమోదం అయ్యింది అన్నారు రాజ్యాధికారంలో బీసీలకు సమాన వాటా ఇవ్వడం ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందనీ అన్నారు రాజ్యాధికారంలో బీసీల జనాభాకు తగ్గ సమాన వాటా కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి ఏ రాజకీయ పార్టీ ఇవ్వడం లేదని ధ్వజమెత్తారు నాడు రేవంత్ రెడ్డి గారు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రెడ్ల చేతుల్లోనే అధికారం ఉండాలని అన్న మాటలు సమాజం ఇంకా మర్చిపోలేదనీ విమర్శించారు 34% ఉన్న బిసి రిజర్వేషన్ నీ 18 శాతానికి తగ్గించిన ఘనత నాటి గత బిఆర్ఎస్ ప్రభుత్వనిదే అని ఎద్దేవా చేశారు రాష్ట్రంలో జరుగుతున్న ఈ పరిణామాలే భవిష్యత్తులో రానున్న బహుజన రాజ్యానికి నిలువెత్తు సాక్ష్యాలనీ హితవు పలికారు పార్లమెంట్లో బీసీ బిల్లు ఆమోదానికి చట్ట సాధనకు బిఎస్పి కృషిచేస్తుందనీ అన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీలు ఐక్యమై బీఎస్పీకి అధికారం ఇచ్చినప్పుడే బహుజన రాజ్యం స్థాపించబడుతుందనీ బహుజన రాజ్య స్థాపన ద్వారానే సామాజిక న్యాయం సాధ్యపడుతుందనీ, కారం చిరంజీవి అన్నారు.

## రాజీవ్ యువవికాసంతో
# యువతకు ఉపాధి అవకాశాలు
### -చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి18, (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం..ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినందుకు అలాగే ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనార్టీలకు చెందిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కార్పొరేషన్ ల ద్వారా 6 వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించి..రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు అందిస్తున్న సందర్భంగా చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాడు భారత్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్ లను 42 శాతం పెంచుతామని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింపజేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలు ప్రవేశ పెట్టడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక నూతన సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులకు, రాష్ట్ర మంత్రివర్గానికి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు ఈ సందర్భంగా బండి సుదర్శన్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## పాకాల తూములు,లైనింగ్ మరమ్మతుకు అనుమతులు ఇవ్వాలని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట మార్చి 18 (తెలంగాణపత్రిక) తెలంగాణ శాసనసభ సమావేశాల్లో భాగంగా ఈరోజు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో పాకాల సరస్సు నుండి అధికారికంగా 30 వేల ఎకరాలు అనధికారికంగా మరో 10 వేల ఎకరాలు రవి, ఖరీఫ్ రెండు పంటలు పండుతున్నాయని దాన్లో భాగంగా చివరి ఆయికట్టు వరకు మీరు వెళ్లడానికి కాలువల మరమ్మత్తు చేయాలని, తూముల లీకేజీ ద్వారా ఐదారు వేల ఎకరాలకు ఉపయోగపడే నీరు వృధాగా పోతుందని వాటి మరమ్మత్తుకై నిధులు కేటాయించాలని గతంలో కోరామని ఉప ముఖ్యమంత్రి నుండి ఆమోదం పొందిన ఇంకా పనుల మంజూరు కి ఇవ్వలేదని వేసవిలో మరమ్మత్తులకు వాతావరణం అనుకూలం గా ఉంటుందని వెంటనే నిధులు మంజూరు చేయాలని, నర్సంపేట పట్టణ దాదాపు 70 వేల మంది ప్రజలకు తాగునీరు అందించే ఉద్దేశంతో మిషన్ భగీరథ ఏర్పాటు చేసినప్పటికీ ప్రజలకు త్రాగునీరు పూర్తి స్థాయిలో అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గత 20 సంవత్సరాల క్రితం నిర్మించిన డీ ఫ్లోరైడ్ ప్రాజెక్ట్ మరమ్మత్తు ద్వారా పట్టణ ప్రజలకు పూర్తిస్థాయిలో దాహం తీర్చే అవకాశం ఉందని అట్టి పనులకు సైతం అంచనాలు పంపించామని, నుండి వెళ్తున్న హై వోల్టేజ్ వైర్లు తొలగించేందుకు నిధులు మంజూరు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరగా రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కోరినవన్నీ సంబంధిత శాఖ మాత్యులు సంబంధిత అధికారులను సమన్వయపరిచి వెంటనే నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# ఆరువేల కోట్లతో రాజీవ్ యువ వికాసం
### -నిరుద్యోగ యువతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
### -కొ ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



వర్ధన్నపేట, మార్చి 18 (తెలంగాణ పత్రిక)ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ యువ వికాసం పథకం కింద 6 వేల కోట్లు నిరుద్యోగ యువత కు కేటాయించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేక కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మరియు మాజీ ఎంపీపీ మార్నెని మధుమతి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందని అందుకే నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కింద రాజీవ్ యువ వికాసం పథకం తెచ్చి వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్నామని,6 వేల కోట్లతో చేపట్టనున్న ఈ పథకం ద్వారా 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీల నిరుద్యోగులకు లబ్ధి చేకూరనుందిఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు ఋణం మంజూరు చేయనున్నారు. 60 నుండి 80 శాతం వరకు రాయితీ తో ఈ ఋణాలను మంజూరు చేయనున్నారని కావున నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు..గత ఏ ప్రభుత్వాలు చేయని విధంగా నిరుద్యోగ యువత ఉపాధి కోసం ఎంత పెద్ద ఎత్తున నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి,జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,సీతక్క,సురేఖ కి మరియు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బుచ్చి రెడ్డి,రాయపురం సాంబయ్య,మండల యూత్ అధ్యక్షులు సుదీర్, రాకేష్ రెడ్డి,సునీల్,భాస్కర్,రాజు, రవి,సమ్మయ్య,సతీష్,కుమారస్వామి, రహీం పాషా,సాంబయ్య,శ్రీని వాస్,మహేం దర్,మొగిలి,ప్రశాంత్,జనార్ధన్,ఉత్తం కుమార్,జగన్, అరవింద్,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు...

## బీసీ లకు 42 శాతం రిజర్వేషన్
# కేటాయింపు నిర్ణయం చారిత్రాత్మకం
### -మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘు వీరా రెడ్డి



డోర్నకల్, మార్చి 18 (తెలంగాణ పత్రిక)సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తీర్మానం చారిత్రత్మక నిర్ణయమని మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘు వీరా రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ,రాజీవ్ యువ వికాస్ పథకాన్ని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ఆమోదించినందుకు ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు ఆర్ %డ% బి గెస్ట్ హౌస్ ఎదురుగా తెలంగాణ రాష్ట్ర సీఎం, అనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, భట్టి విక్రమార్క మల్లు, మంత్రి పొన్నం ప్రభాకర్ ,ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని రాహుల్ గాంధీ ఆలోచన మేరకు చేపట్టిన కార్యక్రమం అమలు జరిపే క్రమంలో అసెంబ్లీ లో ప్రవేశ పెట్టి ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం గొప్ప నిర్ణయమని అన్నారు, మున్ముందు ప్రభుత్వం సబ్బండ వర్ణాల వారి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు , మరిపెడ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు తాజుద్దీన్, జిల్లా మైనార్టీ నాయకులు అప్సర్,జిల్లా కార్యదర్శి గుగులోతు రవి,సీనియర్ నాయకులు కొండం దశరథం, సూరబోయిన ఉప్పలయ్య,గుండగాని వేణు,మండల యూత్ ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్,గంధసిరి బిక్షపతి గౌడ్ ,అల్వాల ఉపేందర్,లెజెండ్ పర్శరాముల, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్



వర్ధన్నపేట, మార్చి 18 (తెలంగాణ పత్రిక) పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కార్యక్రమం నిర్వహించారు. ప్రజా ప్రభుత్వంలో రాజీవ్ యువ వికాస్ కార్యక్రమాన్ని ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టడం చాలా గొప్ప విషయమని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ప్రజా ప్రభుత్వంలో చదువుకున్న యువతీ, యువకులకు యువ వికాస్ ద్వారా ఎన్నో సంక్షోమ పథకాలు అందే విధంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ,వర్గాలకు ఎన్నో సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దలు రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి వారి కళ్ళలో ఆనందం చూడడమే లక్ష్యంగా మా నాయకుడు పని చేస్తున్నారని తెలిపారు. మా ప్రాంత వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు చదువుకున్న యువకులకు ఎన్నో పథకాలు అందే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన అన్నారు.నిండు అసెంబ్లీ సభలో ఎస్సీ రిజర్వేషన్, బీసీ రిజర్వేషన్, బిల్ ప్రవేశపెటి ప్రకటించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్, మైనారిటీ సెల్ నాయకులు ఎండి సర్వర్, యూత్ కాంగ్రెస్ నాయకులు రమేష్, వంగ సాయి కృష్ణ, మాజీ సర్పంచ్ వెంకటరావు, మైనార్టీ మహిళ నాయకురాలు ఎంపి సుల్తానా, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,ఎస్సీ సెల్ కన్వీనర్ నరకుడు రవీందర్,గోపనపల్లి దేవస్థానం డైరెక్టర్ బోట్ల వీరస్వామి, వెంకన్న, యువజన కాంగ్రెస్ నాయకులు సుధాకర్, మణికంఠ, తదితరులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లాలో కమ్యూనిస్టు పార్టీకి ప్రజాదరణ భేష్



కొత్తగూడెం టౌన్ మార్చి 18 ( తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీకే ప్రజాదరణ మెండుగా ఉందని, ప్రజలపక్షం వహించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా అన్నారు. జగదల్పూరులో సమావేశం ముగించుకొని కొత్తగూడెం మీదుగా విజయవాడ వెళుతున్న క్రమంలో సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్' సందర్శించి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాతో సమావేశమయ్యారు, జిల్లా రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే ప్రజా పోరాటాలకు రాష్ట్రంలోనే భద్రాద్రి జిల్లా ఆదర్శ%శీ%గా నిలుస్తోందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎందరో జాతీయ నాయకులను కమ్యూనిస్టు పార్టీకి అందించిందని, ప్రజా ప్రతినిధులుగా ప్రజా గొంతుకను వినిపించే నేతలను చట్టసభలకు పంపిందన్నారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జిల్లాలో పార్టీ విస్తరణకు, ప్రజా ప్రతినిధిగా ప్రజా సమస్యల పరిష్కారంకోసం నిత్యం శ్రమిస్తుండటం హర్షణీయమన్నారు. జిల్లాలో ఉన్న పోడుభూముల సమస్యపై, పేదలకు నివేశన స్థలాలు కోసం, రైతాంగ, కార్మిక సమస్యలపై భద్రాద్రి జిల్లా కమ్యూనిస్టు పార్టీ బలమైన ఉద్యమాలు నిర్వహించిందని తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

పాలకుర్తి,మార్చి18(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలంలోని వావిలాల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారి గత స్మృతులను నెమరు వేసుకున్నారు. 6 నుండి 9వ తరగతి విద్యార్థులు ఆటపాటలతో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికి పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలతో సాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉస్మానియా రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకట రాజయ్య ,వావిలాల ఉన్నత చదువులకు కళాశాల స్థాయికి వెళ్లినప్పుడు ఎంతో క్రమశిక్షణగా తెలివిగా సమాజం పట్ల మంచి విజ్ఞత కలిగి ఉండాలని కోరారు. పదవ తరగతిలో మంచి ఫలితాలను సాధించినట్లయితే భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగం సాధించడానికి ఇది ప్రారంభ పరీక్షగా ఉపయోగపడుతుందని అన్నారు. రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకట రాజయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలంటే యోగ, ధ్యానం, క్రమశిక్షణ పాటిస్తూ చదువుపై ఏకాగ్రత ఉంచినట్లయితే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చు అని చెప్పారు. ఇంగ్లీషు పై మంచి పట్టు ఉన్నట్టయితే అంతర్జాతీయ స్థాయి పరీక్షలలో కూడా అవలీలగా విజయం సాధించవచ్చు అన్నారు. వావిలాల గ్రామ వాస్తవ్యులు మహాత్మ హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపక అధ్యక్షులు గంటా రవీందర్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు ,పెన్నులు, సామాగ్రి అందించి ఉత్తమ ఫలితాలు సాధించినట్లయితే గ్రామానికి,మండలానికి, జిల్లాకే మంచి పేరు తెస్తారని ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో మంచి ఫలితాలను సాధించే విధంగా కృషిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మండల విద్యావరణల కేంద్రం సిబ్బంది ,వర ప్రసాద్, సోమని నాయక్, నీలకంఠం, కొండయ్య, జసితారాణి,జ్ఞాన కుమారి కవిత రెడ్డి, సుగుణ దేవి ,బాలాజీ, మంజుల ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## గోపనపల్లి శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయ ధ్వజ స్తంభ మహాప్రతిష్ట శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



వర్ధన్నపేట, మార్చి 18 (తెలంగాణ పత్రిక)మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని గోపనపల్లి గ్రామం లోని శ్రీ దూడల మల్లికార్జున స్వామి వారి ఆలయ ధ్వజస్తంభ మహా ప్రతిష్ట శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అనంతరం ఆలయంలో ప్రత్యేకపూజలునిర్వహించారు తొలుతఆలయప్రధానార్చకులు మాజీ మంత్రిని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో మాజీ మంత్రి కి ఆశీర్వచనలు అందించారు.అదేవిధంగా ఆలయ చైర్మన్ మరియు గ్రామ పెద్దలు నాయకులు మాజీ మంత్రి ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి సొసైటీ అధ్యక్షులు యం. మనోజ్ కుమార్, పర్వతగిరి బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, చింతపట్ల సోమేశ్వర్ రావు మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు, చిన్నపాక శ్రీనివాస్ మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, అనంతరాం మాజీ సర్పంచ్ దేవేందర్, దేవస్థానం చైర్మన్ రాధిక –రాజు, మాసాని సువర్ణ, ఉపాధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి, దేవస్థానం కమిటీ డైరెక్టర్లు బొట్ల వీరస్వామి, గోపనపల్లి మాజీ సర్పంచ్ లు సూర అశోక్, పంజా మహేష్, మాజీ ఎంపీటీసీ సూర రమేష్ దంపతులు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కింద లబ్ధి పొందిన రైతులకు కొత్త పంట ఋణాలు మంజూరు చేయాలి
### - డిపాజిట్లు,రుణాల రికవరిపై దృష్టి సారించాలి-గడువులోగా లక్ష్యాలను సాధించాలి



వర్ధన్నపేట, మార్చి 18 (తెలంగాణ పత్రిక)వర్ధన్నపేట మున్సిపాలిటీ లోని డిసిసిబి బ్యాంక్ లో రాయపర్తి,నందనం,ఐనవోలు మరియు వర్ధన్నపేట సోసిటీలు మరియు ఐనవోలు, వర్ధన్నపేట డీసీసీబీ బ్యాంకుల మేనేజర్లు ,నోడల్ అధికారులు,సొసైటీ సిబ్బందితో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మరియు డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రుణమాఫీ కింద లబ్ధి పొందిన రైతులకు తిరిగి కొత్త పంట ఋణాలు ఇవ్వాలని ,సాంకేతిక కారణాలతో పంట రుణమాఫీ కానీ రైతుల ఖాతాలు మెరుగు పరిచి వారికి మాఫీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు.సంఘాల ద్వారా ఇచ్చి ఉన్న ఋణాలను కూడా లీగల్ గా కవర్ చేసి రికవరీ చేయాలని,బ్యాంకు లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు,విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని,డిపాజిట్లు మరియు బంగారు రుణాలపై దృష్టిసారిస్తూ బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని సిబ్బందికి తెలియజేశారు.ఈ సమీక్ష సమావేశంలో నోడల్ అధికారిణి ఏజిఎం గొట్టం స్రవంతి, బ్రాంచ్ మేనేజర్లు సమత, శ్రావణ్,బద్రునాయక్,నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు,వర్ధన్నపేట %డ% రాయపర్తి పాక్స్ చైర్మన్లు రాజేష్ ఖన్నా,రామచంద్ర రెడ్డి,సొసైటీ సీఈఓలు వెంకటయ్య,యాదగిరి,సంపత్,సోమయ్య,సిబ్బంది సురేష్,సమ్మయ్య,ఉమేష్ తదితరులు పాల్గొన్నారు..

# ఆదివాసీ గ్రామంలో పర్ణిఖ మానస్ జన్మదిన వేడుక

## అక్షర జ్ఞానంతోనే ఆదివాసి ప్రజల అభివృద్ధి సాధ్యం - 70 మంది చిన్నారులకు పెన్నులు, నోట్ బుక్స్ పంపిణీ

చర్ల, మార్చి 18, (తెలంగాణ పత్రిక) చర్ల మండల పరిధిలో ఉన్న కొయ్యూరు గ్రామస్తుడు గ్రామీణ వైద్యులు( ఆర్ ఎం పీ), జర్నలిస్ట్ చల్లగుండ్ల సతీష్, మనీషాలకు జన్మించిన పుత్రిక పర్ణిఖ మానస్ జన్మదిన వేడుకలను మండల పరిధిలో గల అటవీ ప్రాంత గ్రామమైన రాళ్ళపురంలో ఉన్న అంగన్వాడీ కేంద్రం నందు గ్రామ అంగన్వాడీ పిల్లల సమక్షంలో నిర్వహించారు. ఆదివాసి ప్రజల ఆశీస్సులు తన కూతురుకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని, ఆదివాసి ప్రజల భవిష్యత్ మార్చేది అక్షర జ్ఞానం మాత్రమేనని అన్నారు. ఈ సందర్భంగా 70 మంది పిల్లలకు పలకలు, పెన్నులు, బలపాలు, నోట్ బుక్స్, చాక్ పీస్, ఎరేజర్, చెక్ మార్, పెన్సిల్స్ పంపిణీ చేశారు. హాజరైన ప్రతీ ఒక్కరికీ చాక్లెట్స్, బిస్కెట్స్ పంచినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాళ్ళపురం గ్రామస్తులు పర్ణిఖ మానస్ పుట్టినరోజు వేడుకను మాలాంటి పేద ఆదివాసి ప్రజలతో మా గ్రామంలో జరుపుకోవడం సంతోషంగా ఉందని, చదువుతోనే మా పిల్లలకు బంగారు భవిష్యత్ ఏర్పడుతుందని పలకలు, నోట్స్ వంటి చదువుకు సంబందించిన సామాగ్రిని ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని పర్ణిఖ మానస్ ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాళ్ళపురం పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఇండ్ల స్థలాల కోసం పోరాటాలు తప్పవు..

# జిల్లా మహాసభలు గొప్పగా నిర్వహించాలి

## - జర్నలిస్టుల గుర్తింపు పై సీఎం వ్యాఖ్యలను బలపరుస్తున్నాం

## - టి యు డబ్ల్యు జే (ఐ జేయు )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామ్ నారాయణ



తెలంగాణ పత్రిక ఖమ్మం /వైరా మార్చి 18 జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, అక్రిటిషన్ కార్డులు, హెల్త్ కార్డుల సమస్యలపై పోరాటాలు చేయక తప్పదని టీయూడబ్ల్యూజేఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామనారాయణ అన్నారు. మంగళవారం వైరాలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన మ్మం జిల్లా టియుడబ్ల్యూజేఐజేయు మహాసభల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆ సంఘం ఖమ్మం జిల్లా మహాసభలు వైరాలో నిర్వహించేందుకు నాయకత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా రామ్ నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఐ జె యు ఆధ్వర్యంలో గొప్ప గొప్ప పోరాటాలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. జిల్లా స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు జర్నలిస్టుల సమస్యలపై ఐజేయు నాయకత్వంలో పోరాటాలు జరుగుతున్నాయని టియుడబ్ల్యూజే ఐజేయు అనుబంధంగా రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు చేస్తుందన్నారు. ఒక గొప్ప సంఘంలో పనిచేస్తున్న మనం క్రమశిక్షణతో ఉండాలని విలువలతో కూడిన జర్నలిజాన్ని అలవర్చుకొని మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా మహాసభలు రాజకీయ చైతన్యం కలిగిన గొప్ప గొప్ప నేతలను అందించిన వైరాలో నిర్వహించాలని సంఘం నిర్ణయించిందన్నారు. రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ సొంత పట్టణమైన వైరాలు జరగబోతున్న మహాసభలు గొప్పగా నిర్వహించాలని ఆయన సంఘ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

.... నిజమైన జర్నలిస్టుపై సీఎం వ్యాఖ్యలను బలపరుస్తున్నాం... ప్రస్తుత పరిస్థితుల్లో కొంతమంది జర్నలిస్టుల పేరుతో అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని నిజమైన జర్నలిస్టులను జర్నలిస్టు సంఘాలు గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడం ద్వారా నిర్ధారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తమ సంఘం బలపరుస్తుందని రామనారాయణ పేర్కొన్నారు. విలువలతో కూడిన జర్నలిజం బలపడాలని జర్నలిస్టులు క్రమశిక్షణ కలిగిన వ్యక్తులుగా బాధ్యతాయుతమైన వృత్తిలో ఉన్నందున తమ గౌరవాన్ని తాము నిలబెట్టుకోవాలని ఆయన సూచించారు. అందుకే సంఘ సభ్యత్వం ఇచ్చే సందర్భంలో ఆ జర్నలిస్టు యొక్క గుణగణాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. పెద్ద ఎత్తున సభ్యత్వం సంఖ్యను చూపించుకోవడం ముఖ్యం కాదని విలువలు ఉన్న జర్నలిస్టులను చేర్చుకోవడం ద్వారా మంచి విలువలు ఉన్న సంఘంగా మనకున్న గుర్తింపు దెబ్బతినకూడదని ఆయన అన్నారు. అవసరమైతే సీఎం సూచించినట్లు నిజమైన జర్నలిస్టులకు తమ సంఘం గుర్తింపు కార్డులను కూడా ఇస్తుందని ఆయన అన్నారు. కొంతమంది జర్నలిస్టులు సాటి జర్నలిస్టుల మీద పోరాటాలు చేస్తున్నారని ఇది మంచి సంప్రదాయం కాదన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వాల మీద తమ హక్కుల కోసం పోరాటాలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టంలో జర్నలిస్టులను ఆటో డ్రైవర్లు ట్రక్ డ్రైవర్లతో సమానం చేసిందని అటువంటి మౌలికమైన సమస్యలపై పోరాడాలని ఆయన అన్నారు. మహాసభలకు సంబంధించి కార్యాచరణ ఏ విధంగా ఉండాలి సబ్ కమిటీలు వేసుకోవడంతో సహా అనేక సూచనలు చేశారు ఈ సందర్భంగా రామ్ నారాయణ జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు ఇంకా రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులతో కలిసి జిల్లాలోని నియోజకవర్గ ఇన్చార్జిలకు సభ్యత నమోదు పుస్తకాలను అందజేశారు. ఇళ్ల స్థలాల సమస్యను రాష్ట్ర కమిటీ ఎప్పుడు కూడా రాష్ట్ర వ్యాప్తంగా పరిష్కరించాలని కోరుతున్నామని అందరికీ ఇండ్ల స్థలాలు సాధించడమే లక్ష్యంగా పోరాటాలు చేసేందుకు సిద్ధం కావాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. హెల్త్ కార్డు విషయంలో ఇటీవలే హెల్త్ మినిస్టర్ ను కలిసి రాష్ట్ర నాయకత్వం చర్చించామని ఒక జర్నలిస్టుకు సంబంధించి కార్పొరేట్ వైద్యం చేయించి హెల్త్ కార్డు పై సుమారు 5 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, ఖాదర్ , ఖమ్మం నగర అధ్యక్షులు మైస పాపారావు, జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దీన్, తాతా శ్రీనివాసరావు, ఖమ్మం నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ఏపూరి రాజారావు, , కొత్త వెంకటేశ్వరరావు, ఎక్కిరాల శ్రీనివాసరావు దాసరి శ్రీనివాసరావు పులి కృష్ణార్జునరావ్ మోటపోతులు బాబురావు ప్రసన్నన్ వైరా డివిజన్ నాయకులు అక్కి శెట్టి రవితేజ గొల్లమందల విజయ్ లక్ష్మణాచారి గోవిందా చారి బహుదూర్ రవీందర్ అబ్బూరి హరి శ్రీకాంత్ హతావుల్లా ప్రేమ్ కుమార్ కృష్ణ శ్రీకాంత్ మహేష్ సామినేని శ్రీనివాసరావు మధిర డివిజన్ నాయకులు యోగి, పి. బాలస్వామి, పాలేరు డివిజన్ నాయకులు నాగేశ్వరరావు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం : గర్జించిన ఖమ్మం మాలలు

# ఖమ్మం నడి బొడ్డున రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించిన మాలలు





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 18): ఖమ్మం నగరం: ఖమ్మం నగరంలో తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఖమ్మం జిల్లా మాల మహానాడు కమిటి కన్వీనర్ గుంతెటి వీరభద్రం ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లో మాల నాయకులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు, అనంతరం వీరభద్రం, పల్లా రాజశేఖర్, లింగాల రవికుమార్, జిల్లా అధ్యక్షులు కొట్టే సుధాకర్, మూడుసు జాకొబ్ లు మాట్లాడుతూ..341 ఆర్టికల్ ప్రకారం అంటరాని కులాలు కలిసి రావాలని అంబేద్కర్ గారు చెప్పిన విధంగా జరగకుండా మనువాదుల ఏజెంట్ మందకృష్ణ మాదిగ స్వార్థ పూర్వకంగా రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తున్న మనువాదుల వినతి పత్రాన్ని అదునుగా చేసుకొని ఏక పక్షంగా అసెంబ్లీలో బిల్లు పెట్టడం మాలల ఆత్మగౌరవం దెబ్బతీయటమే అన్నారు, 59 కులాల్ని విడదీసి విచ్చిన్నం చేసి ఐక్యతను దెబ్బతీ స్తున్నారని రాజకీయ పబ్బం గడుపుతూ దురదృష్టమైన వర్గీకరణ చేపట్టి ప్రభుత్వాలు ధమనకాండ సృష్టిస్తూ దళితుల మధ్య చిచ్చు పెడుతున్నారని అన్నారు, దీనికి తోడు మనవాద శక్తులు గ్రూపు లుగా తయారై రాజకీయ లబ్ధి పొందడానికి బానిసలుగా మారి మా జనాభా ఎక్కువ మా ఓట్లు ఎక్కువ అని పిచ్చి ప్రలాపన చేసి రాజకీయ నాయకుల వద్ద అడుక్కొని లబ్ధి పొందుతుంటే రాబోవుకాలంలో దళితుల మొత్తానికి ఎసరు వస్తుందని తప్పుడు లెక్కలు తీసుకొని ఈ దుర్మార్గానికి ఒడికట్టారని అన్నారు, గడ్డుకాలం ఏర్పడి రిజర్వేషన్లు ఎత్తేసే ప్రయత్నం జరుగుకపోదని అన్నారు, భారత అత్యున్నత న్యాయస్థానం క్లియర్ గా చెప్పిన ప్రకారం ఎమరికల్ డేటా, సాంకేతికపరమైన సైంటిఫికల్ డేటా తీసుకొని వర్గీకరణ చేయాలి తప్ప అడ్డగోలుగా వర్గీకరణ చేయొద్దని జడ్జిమెంట్ కాపీలో క్లియర్ గా చంద్ర చూడ్ గారు చెప్పింది తెలిసిందే అని అన్నారు,

మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి మద్దతు ఇచ్చి కాంగ్రెస్ పార్టీని ఓడించాలని ప్రయత్నించిన మాదిగ సామాజిక వర్గానికి మేలు చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మాలలే కారణమని తెలుసుకోవాలని,ఎస్సీ వర్గీకరణ అమలు విషయంలో ప్రభుత్వం మాలలకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని , మాలల మద్దతుతో గద్దెనెక్కిన తమని ఆ మాలలే మీ ఓటమికి కారణం అవుతారని మాలల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు, అందుకు ఈ వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి మాలలు అంతా కలిసి రావాలని మొత్తం జరిగిపోయాక ఏమి చేయలేమని కనుక గ్రామ గ్రామాన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి నడుం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల నాయకులు కొరివి దయానంద్, కొరివి భాస్కర్, కామ ప్రభాకర్, రెంటాల ఆనంద్, మర్రి ప్రకాష్, గుమ్మడి కనకరాజు, కోరిట్ల చిరంజీవి, పేరం మల్లయ్య, కొప్పుల రామారావు, దాసరి శ్రీనివాస్, పాలపాటి మిన్ను, కామా ప్రభాకర్, తలారి రాధాకృష్ణ, కరాటే వేణు, పాగ యోనా, వుల్లోజు జగన్మోహన్రావు, దారా సంజీవరావు, నల్లపు రమేష్, నవీన్, కొట్టే రమేష్, చింతల రవి, నీరుడు రాంబాబు, ఆమడాల ఉపేందర్, తోకల ప్రవీణ్, రాచమల్ల ప్రశాంత్, కాలంగిమిట్టు నవీన్, మొంద్రో రాజేష్, తదితరులు అధిక సంఖ్యలో మాలలు పాల్గొన్నారు.

## - చెన్నూరు గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన -బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు,



కల్లూరు మార్చి 18 (తెలంగాణ పత్రిక) మండల పరిధిలో చెన్నూరు గ్రామానికి చెందిన అరిగెల కృష్ణ కోటా లక్ష్మీ లు ఇటీవల మరణించిన విషయము పాఠకులకు విదితమే అందులో భాగంగా సోమవారం మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు చెన్నూరు లో గల నివాస గృహాలకు వెళ్లి అరిగెల కృష్ణ కోట లక్ష్మీల చిత్రపటాలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అట్టి ఇరువురు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కలుగ జేశారు. అందులో భాగంగా సోమవారం అదే గ్రామానికి చెందిన(దళిత వాడకు చెందిన) కర్రీ జయరావు సతీమణి లక్ష్మి అనారోగ్యతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలుగజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు


# హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 18): వ్యక్తిని గొడ్డలితో దారుణంగా నరికి చంపిన కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ సత్తుపల్లి 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం.శ్రీనివాస్ మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. పాత కక్షల నేపథ్యంలో 19.2.2023న కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన పాటిబండ్ల శ్రీనివాసరావు ను అదే గ్రామానికి చెందిన అతడి బంధువు పాటిబండ్ల శివ చెన్నూరు – రంగాపురం రోడ్డుపై కత్తితో దారుణంగా నరికి చంపాడని మృతుడి భార్య కృష్ణమ్మ కల్లూరు ఠాణాలో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ప్రధాన నిందితుడు శివతోపాటు అతడి తల్లి రమాదేవి, తండ్రి అర్జునరావు, నూతలపాటి నారాయణరావు, పస్తం రంగారావు మొత్తం ఐదుగురు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం ఎ1 శివ, ఎ5 రంగారవులపై నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ అబ్దుల్ బాషా వాదించగా ఐవోలుగా హనోక్ (సీఐ), రఘు (ఎస్సై), %జణూ% మల్లికార్జునరావు సహకరించారు. వీరిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.



# పోడు వ్యవసాయానికి విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి...

## వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం (క్రైమ్ 18 మార్చ్ ( తెలంగాణ పత్రిక) జిల్లావ్యాప్తంగా పోడు వ్యవసాయం చేసే రైతులకు నీటి సౌకర్యం కొరకు విద్యుత్తు లైన్ ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని పోడు వ్యవసాయంకు విద్యుదీకరణ, ఉపాధి హామీ పనుల పురోగతి, త్రాగునీటి సంరక్షణ చర్యలు, మొక్కల పెంపకం, ఇంకుడు గుంతలు త్రవ్వకాలు, మీసేవ దరఖాస్తులు, ధరణి మరియు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోడు పట్టాలు పొందిన రైతులు వ్యవసాయం చేయడానికి వీలుగా నీటి వసతి కల్పించుటకు గాను వ్యవసాయ భూములకు విద్యుదీకరణ కు అవసరమైన లైన్ల ఏర్పాటుకు అటవీశాఖ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు సమన్వయంతో తగిన ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఎక్కడ అయితే విద్యుత్తు లైన్లు అవసరమో పంచాయతీ సెక్రటరీ గుర్తించి, విద్యుత్ లైన్ల మంజూరుకు అవసరమైన పత్రాలు మరియు గ్రామసభ ఆమోదంతో అటవీశాఖ అధికారులకు తెలపడం ద్వారా విద్యుత్ లైన్లు ఏర్పాటు చెయ్యాలని కలెక్టర్ తెలిపారు. విద్యుత్ లైన్ల ఏర్పాటు సాధ్యం కాని ప్రదేశాలలో అటవీ శాఖ అధికారులు ఆమోదంతో బావులు త్రవ్వి సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు ద్వారా పోడు సాగుకు నీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. పోడు భూములలో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గిరిజన రైతులకు నీటి సౌకర్యం కల్పించేందుకు గాను విద్యుత్ లైన్ లో ఏర్పాటు సహకరించాలని అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ ను కలెక్టర్ కోరారు. జిల్లాలోని అన్ని మండల అటవీ శాఖ రేంజర్లు అటవీ శాఖ పరిధిలో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టవలసిన పనులను గుర్తించి నివేదికలు అందించటం ద్వారా త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఉపాధి హామీ పథకం లక్ష్యాలను పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని వ్యవసాయ భూముల్లో ఫామ్ పౌండ్ ( నీటి గుంటలు) త్రవ్వకాల కోసం రైతులకు అవగాహన కల్పించడంలో వ్యవసాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ భూముల్లో బోర్ ద్వారా సాగు చేసే రైతులు వివరాలు రేపటిలోగా అందించాలని కలెక్టర్ ఆదేశించారు. బోర్ ద్వారా వ్యవసాయం చేసే ప్రతి రైతు వ్యవసాయ భూమిలో కచ్చితంగా నీటి గుంటల నిర్మాణం చేపట్టాల్సిందే అని కలెక్టర్ స్పష్టం చేశారు. జల శక్తి అభియాన్ లో భాగంగా పంచాయతీ పరిధిలోని ప్రతి కార్యాలయాల్లో, పాఠశాలల్లో, రోడ్డు ప్రక్కన ప్రాంతాలు గుర్తించి ఇంకుడు గుంతలు ఎన్ని నిర్మాణం చేపట్టవచ్చు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. పంచాయతీ పరిధిలో ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టేలా పంచాయతీ సెక్రటరీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఘనంగా నిర్వహించేటువంటి బతుకమ్మ పండుగలో పూజకు ఉపయోగించే తంగేడు పువ్వు జిల్లాలో ఎక్కడా కనపడటం లేదని, ప్రజలకు ఉపయోగపడే మొక్కలను పెంచాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని నర్సరీలలో ఇప్ప, కరక్కాయ, చింత, విష ముష్టి, కుంకుడు, తంగేడు వంటి మొక్కలను పెంచాలని సూచించారు. మొక్కలు పెంచడానికి వీలుగా గింజల సేకరణ చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గింజల సేకరణలో అత్యధికంగా గ్రామస్థాయిలో 1000, మండల స్థాయిలో 5000 మరియు జిల్లాస్థాయిలో 50,000 బహుమతిగా ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు పాఠశాలల నుండి ప్రకృతి మరియు పర్యావరణం పట్ల అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా మునగ సాగు, అజోల్ల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, చేపల పెంపకం మరియు వెదురు సాగుపై అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు రైతులు తమకు ఈ పంటల గురించి ఎవరూ చెప్పలేదని, అవగాహన కల్పించలేదని దృష్టికి వచ్చిందని, వ్యవసాయ అధికారులు పద్ధతి మార్చుకొని క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని లేనియెడల కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా పెండింగ్ ఓటర్ మార్పులు, చేర్పులు మరియు నూతన ఓటర్ దరఖాస్తులు, మీసేవ కేంద్రాలలో వివిధ అవసరాల నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులు, ఎల్ఆర్ఎస్ మరియు ధరణి పెండింగ్ దరఖాస్తులు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ఓటర్ల జాబితా పై అఖిలపక్ష నాయకులతో సమావేశం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 18 :రాజపేట మండలం అఖిలపక్ష నాయకులతో మంగళవారం ఇన్చార్జి తహసీల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి ఓటర్ల జాబితా నమోదు విషయంలో కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఏప్రిల్ 30 వరకు 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని,ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న రాజపేట మండల వాసులు ఓటు బదిలీ విషయంలో నిబంధనల ప్రకారమే బదిలీ చేయాలని,గత ఎంపీ ఎమ్మెల్యే ఎన్నికల్లో మండలంలో ఓటు వేసిన వారే స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని తీర్మానించారు.ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, దాచేపల్లి శ్రీనివాసులు,శేఖర్ రెడ్డి,ఎర్రగోకుల జస్వంత్ తదితరులున్నారు.



# అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు - ఉభయ రాష్ట్రాల్లో 43 కేసుల్లో నిందితుడు

## 461 గ్రాముల బంగారం, 424 గ్రాముల వెండి, 3,33,000 నగదు, 45 లక్షల విలువైన ఆస్తి రికవరీ-వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్





సత్తుపల్లి, మార్చి 18 (తెలంగాణ పత్రిక)ఈ నెల 10వ తేదీ రాత్రి 9 గంటలకు సమయంలో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ నరేష్ కుమార్ కు అనుమానాస్పద వ్యక్తి తారసపడటంతో పట్టుకునే ప్రయత్నం చేయగా హత్య చేయాలనే ఉద్దేశంతోనే కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచి పారిపోయిన నిందితుడు అంతర్ రాష్ట్ర దొంగగా గుర్తించారు. మంగళవారం వేంసూర్ రోడ్డులో స్మశాన వాటిక సమీపంలో గమనించిన కొందరు పోలీసులకు సమాచారం అందించగా పట్టణ సీఐ నరేష్, ఎస్సై కవిత కొందరు కానిస్టేబుల్ లో వెళ్లి చూడగా అంతర్రాష్ట్ర గజదొంగ పేరుగాంచిన తిరవీధుల సురేంద్ర గా గుర్తించారు. దాడిలో గాయపడిన నరేష్ కుమార్ సురేందర్ ను గుర్తించడంతో పోలీసులు అతడిని విచారించారు. కానిస్టేబుల్ నరేష్ కుమార్ పై దాడికి సంబంధించి సత్తుపల్లి పిఎస్ లో క్రైమ్ నెంబర్ /2025 గా నమోదు చేయడం జరిగింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ విలేకరులకు వివరించారు.. కానిస్టేబుల్ నరేంద్ర పై దాడి చేస్తున్న సమయంలో దగ్గర్లో ఉన్న ప్రసాద్ రాజు అనే వ్యక్తులు నిందితుడు తిరువేదుల సురేందర్గా గుర్తించారన్నారు. గాయపడిన కానిస్టేబుల్ ను రక్షించి ఆసుపత్రికి తరలించారన్నారు. తిరువీధుల సురేంద్ర తాపీ మేస్త్రీ గా పని చేస్తూ ఆస్తి దొంగతనాలు అలవాటు పడ్డాడు అన్నారు. ఆంధ్రప్రదేశ్లోని ఏలూరు జిల్లా చాట్రాయి మండలం చిత్తూరు గ్రామం అన్నారు. తల్లికి రూ. 300 విలువ చేసే చీర కొనడానికి సురేందర్ మొదట దొంగతనం చేశారన్నారు. ఆ తర్వాత రెండు రాష్ట్రాల్లో 90కి పైగా నేరాలు చేస్తూనే ఉన్నాడన్నారు. చర్లపల్లి పోలీస్ స్టేషన్లో ఓ కేసులో నేరస్థుడిగా శిక్ష అనుభవిస్తు 25.11.2024 బెయిల్పై విడుదలయ్యాడన్నారు. అప్పటి నుంచి మూడు నెలల వ్యవధిలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఏడు జిల్లాల్లో 43 దొంగతనాలు చేశారన్నారు. ఖమ్మం కమిషనరేట్లో 15 దొంగతనాలు చేసాడన్నారు . కొత్తగూడెంలో 4 దొంగతనాలు, మహబూబాబాద్లో 3 దొంగతనాలు, వరంగల్ కమిషనరేట్లో 3 దొంగతనాలు సూర్యాపేటలో 7, నల్గొండలో 5, ఏలూరులో 5, పశ్చిమ గోదావరిలో 1 దొంగతనం చేయడం ద్వారా మొత్తం 43 దొంగతనాలు చేశారన్నారు. నిందితుడు నేరం చేయడానికి ఆఫ్లైన్ గూగుల్ మ్యాప్లను ఉపయోగిస్తాడన్నారు. సాధారణంగా దొంగతనం చేయడానికి ఎంచుకున్న ఇళ్లను ఫ్లాగ్ చేస్తాడన్నారు. అతను ఎక్కువగా శ్మశాన వాటికలో ఆశ్రయం పొందుతాడన్నారు. దొంగిలించబడిన సొత్తును అదే స్థలంలో దాచేవాడన్నారు. మంగళవారం మధ్యాహ్నం 03.00 గంటలకు సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామంలోని వైకుంఠ ధామం లో గుర్తు తెలియని వ్యక్తి ఉన్నట్లు పట్టణ సీఐ టి కిరణ్ కు విశ్వసనీయ సమాచారం రావటంతో ఎస్సై టి కవిత, కానిస్టేబుల్ ఎం నరేష్కుమార్, ఎం శ్రీనివాస్లను సంఘటనా స్థలానికి పంపి నిందితులను పట్టుకున్నారన్నారు. సత్తుపల్లిలో హత్యాయత్నం కేసులో నిందితుడిగా గుర్తించి అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. నిందితుడు త్రివిధుల సురేంద్ర ఇప్పటివరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 90 ఆస్తి నేరాలకు పాల్పడ్డాడన్నారు. రెండు కేసుల్లో అతని నుంచి స్వాధీనం చేసుకున్న సొత్తు వెల్లడించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 43 కేసుల్లో మొత్తం స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ రూ. 45,00,000 ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కల్లూరు ఏసిపి రఘు సత్తుపల్లి సిఐ టి కిరణ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేణుశ్రీ అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 18 రాజపేట మండలం వాసులు సామల సురేష్-వాణి ల కుమార్తె సామల రేణుశ్రీ సోమవారం సాయంత్రం హైదరాబాదు శిల్పారామంలో ఇందిరా మహిళ శక్తి సందర్భంగా శిల్పారామం లో ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలో పేరిణి నృత్యం నిర్వహించినారు.ఈ నృత్య ప్రదర్శనలో రేణుశ్రీ అత్యద్భుతంగా చేసిన పేరిణి నృత్యం అందరిని ఆకట్టుకుంది,అలరించింది.ఈ సందర్భంగా రేణుశ్రీ పేరిణి నృత్యానికి అకర్షితులైన మంత్రి పొన్నం ప్రభాకర్ మున్సిపల్ కమిషనర్ పలువురు ప్రముఖులు అభినందించినారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ పేరుమాండ్ల సంతోష్ కుమార్. రేణుశ్రీ తల్లిదండ్రులు సామల సురేష్ వాణి లు, వై వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్నారి రేణుశ్రీ కి పలువురు ప్రముఖులు స్నేహితులు బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపి అభినందించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా చిన్నారి రేణుశ్రీ అభినందించి శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపింది.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏ.పీ.వో

నేలకొండపల్లి, తెలంగాణ పత్రిక ప్రతినిధి నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను మండల ఏపీవో సునీత పరిశీలించారు. గ్రామంలో రూ. 15 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణం చేపట్టారు.ఈ పథకం కింద నాలుగు రోడ్లు, రైతుల డొంక రోడ్లు, గ్రావెల్ రోడ్ల నిర్మాణం కోసం రూ. 52 లక్షలు మంజూరయ్యాయి. అలాగే ఉపాధి హామీ కూలీల కోసం టెంటులు, వాటర్ క్యాన్లు, మెడికల్ కిట్లు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏపీవో పనుల పురోగతిని సమీక్షించి, జాబ్ కార్డు లేకుండా ఎవరూ పని చేయరాదని, అలాగే ఒకరి పేరు మీద మరొకరు హాజరు నమోదు చేసుకోవడం నిషేధమని స్పష్టం చేశారు. కూలీల హాజరు నమోదు కోసం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రత్యేక యాప్ ద్వారా ఫోటోలు అప్లోడ్ చేయాలని సూచించారు.పనుల నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇచ్చిన కొలతల ప్రకారం పనులను పూర్తి చేయాలని, ఎటువంటి అక్రమాలు చోటుచేసుకోకుండా అధికారుల పర్యవేక్షణ కొనసాగుతుందని ఏపీవో తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత మౌలిక వసతులు మెరుగుపడేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రవి, ఫీల్డ్ అసిస్టెంట్ కొక్కిరేణి శ్రీను, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం

### - నిరుద్యోగ సమస్య పై,మతోన్మాద పాసిస్ట్ విధానాలకి వ్యతిరేకంగా పోరాడుదాం

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 18 మార్చ్ ( తెలంగాణ పత్రిక) భగత్ సింగ్, రాజ గురు,సుఖ దేవ్ ల 94 వ వర్ధంతి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో కాగడాల ప్రదర్శనలు, సభలు జరుపండి రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించి, నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా,పరాయి పాలనను ఎదిరిస్తూ నవ యవ్వన ప్రాయం లోనే దేశ స్వాతంత్ర%శీ%, సమానత్వం కోసం నవ్వుతు ఉరికంభం ఎక్కి ఉరితాడును ముద్దాడి తమ అమూల్యమైన ప్రాణాలని తృణా ప్రాయంగా దేశం కోసం అర్పించిన విప్లవకారులు భగత్ సింగ్, రాజగురు, సుఖ దేవ్ ల 94 వ వర్ధంతి సందర్భంగా ఇల్లందు మండలంలోని అన్ని గ్రామాలలో విస్తృతంగా సభలు, కాగడాల ప్రదర్శనలు నిర్వహించాలని యువతరానికి పిలుపునిచ్చారు. ప్రగతిశీల యువజన సంఘం ఇల్లందు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం రావూరి ఉపేందర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఇల్లందు మండల కార్యదర్శి వి.మోతిలాల్ మాట్లాడుతూ పి వై ఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఇల్లందు మండలంలోని అన్ని గ్రామాలలో కాగడాలు కొవ్వొత్తులతో ప్రదర్శనలు, గ్రూప్, కార్నర్ మీటింగ్ లు నిర్వహించాలని తెలిపారు. మార్చి 23వ తేదీన కొమరారంలో భగత్ సింగ్ విగ్రహ%శీ% వద్ద వర్ధంతి సభ, కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్నామని యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నేడు కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల మధ్య కులమతాల పేరుతో మంటలు రాజేస్తూ దేశాన్ని విచ్ఛిన్నం చేసి అశాంతిని నెలకొల్పడానికి కుట్రలు చేస్తుందని, మణిపూర్ రాష్ట్ర%శీ%లో మతం పేరుతో మంటలు పెట్టి రాష్టాన్ని రావణ కాష్టం గా మార్చివేసిందని విమర్శించారు. ఒక సంవత్సర కాలంలో కోటి ఉద్యోగ అవకాశలు కల్పిస్తామని చెప్పి నేడు ఉన్న ఉద్యోగానికి రక్షణ లేకుండా చేసిందని, ఉద్యోగం రాక నిరుద్యోగులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని,



నిరుద్యోగుల సమస్యను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఆవేదన చెందారు. దేశ ప్రగతిలో యువతని భాగస్వామ్యం చేసుకోవలసిన పాలక ప్రభుత్వాలు,నేడు డ్రగ్స్, పబ్స్,గంజాయి, మత్తు పదర్ధాలతో యువ శక్తిని నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. పెట్టుబడి దేశాల ఆధిపత్య పోరాటం లో భాగంగా మూడవ ప్రపంచం యుద్ధం వచ్చే సూచనలు ఉన్నాయని, కొత్తగా ఎన్నికైన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత నిరుద్యోగ యువతని లక్ష్యం చేసుకొని సంకెళ్లు వేసి దేశానికి తీసుకొచ్చి వదిలేస్తుంటే భారత ప్రధాని మోడీ ఎందుకు మౌనంగా ఉన్నాడో యువత ఆలోచన చేయాలనీ కోరారు. భగత్ సింగ్, రాజగురు, సుఖ దేవ్ ఇచ్చిన స్ఫూర్తితో పోరాడాలని యువతరానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ ఇల్లందు మండల నాయకులు కుంజా కిషోర్, జోగా క్రిష్ణ, లక్ష్మణ్, మాధవ్, బావుసింగ్, ఇర్ప విజయ్, జోగా రమేష్, ఎట్టి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ ముసుగులో మోసం చేస్తున్న ముగ్గురుపై కేసు నమోదు: పోలీస్ కమిషనర్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 18): రియల్ ఎస్టేట్ ముసుగులో అక్రమాలకు పాల్పడుతూ అమాయకుల నుండి లక్షల రూపాయల దోచుకుంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై %జజూ% పోలీసులు కేసు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం అగ్రహారం ప్రాంతంలోని సర్వే నెంబరు 42/%జు,42/జుజు% లో తమకు సంబంధం లేని పలు ప్లాట్ల పై తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించి పలువురికి విక్రయించి మోసం చేసిన మానుకొండ శ్రీనివాస్ (ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట) తల్లాపల్లి రాజగిరి, (ఖమ్మం టౌన్) సిలివెరూ రవి (శ్రీనివాస్ నగర్, ఖమ్మం) ప్రాంతానికి చెందిన ఈ ముగ్గురు కలసి 5 లక్షల రూపాయల వరకు మోసం చేశారని, అదేవిధంగా మరో ఇద్దరు నుండి 25 లక్షల వరకు తీసుకొని మోసం చేశారని ఖమ్మం పార్శిబందం ప్రాంతానికి చెందిన వినుకొండ మరియన్న ఫిర్యాదు చేయడంతో సీసీయస్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు విచారణ జరిపినట్లు తెలిపారు. ముఖ్యంగా భూములు, ప్లాట్లు కొనుగోలు చేసే ముందు సంబంధిత పత్రాలు సక్రమంగా



వున్నది లేనిది క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించుకోవాలని సూచించారు. ఇటీవల రియల్ ఎస్టేట్ వ్యాపారులు/ భూమి యాజమానలు ప్లాట్ల అభివృద్ధి పేరుతో ఫైనాన్సర్ల నుండి డబ్బు తీసుకొని ఫైనాన్సర్లకు రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. అదే ప్లాట్లను మరొకరికి %ఱూా% చేసి డబ్బులు తీసుకొని రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేస్తున్నట్లు పలు ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు.

# సమంత కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టాలి...

### కోట శివశంకర్ డిమాండ్...

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 18 మార్చ్ ( తెలంగాణ పత్రిక)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం... మరియు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్ పి ఐ పార్టీ అత్తవాళ్లే పార్టీ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కోట శివశంకర్ డిమాండ్ చేయడం జరిగింది... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి నియోజకవర్గం లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సింగరేణి బొగ్గు గని సంస్థ ద్వారా అక్రమ మార్గంలో సుమారు 400 కోట్ల రూపాయల టెండర్ దక్కించుకొని పర్చేస్ డిపార్ట్మెంట్లో పర్చేస్ జీఎం లకు లంచాల రూపంలో కమిషన్ల రూపంలో ముడుపులు అప్పజెప్పి 400 రూపాయల కోట్ల టెండర్ను దక్కించుకొని సుమారు 100 కోట్ల రూపాయల లాభాలను అర్జించి అధికారులకు కమిషన్లకు కక్కుర్తి చూపించి నాసిరకంగా సత్తుపల్లి ప్రాంతంలో బొగ్గు లోడింగ్ బంకర్ ను నిర్మించి అతి తక్కువ కాలంలోనే పగుళ్లకు కారణమైన సమంత కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టాలని మంగళవారం రోజు కోట శివశంకర్ సత్తుపల్లి ప్రాంతంలో అంబేద్కర్ నగర్ కాలనీలో బొగ్గు బంకర్ పగుళ్లు ఏర్పడిన బంకర్లు తదితర ప్రాంతాలలో రైల్వే వ్యాగన్ ప్రాంతంలో కోట శివశంకర్ తన నిజనిర్ధారణ కమిటీ బృందంతో పర్యటించడం జరిగింది... సింగరేణి సంస్థను సత్తుపల్లి ప్రజలను సత్తుపల్లి ఏరియా ప్రాంతాలను ఎస్సీ ప్రజలను కాలుష్య రక్కసిగా చేసిన సమంత కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టాలని సింగరేణి వ్యాప్తంగా అవినీతి రాజ్యమేలుతుందని కాసులకు కక్కుర్తిపడి నాసిరకం నిర్మాణాలను సింగరేణి యాజమాన్యం సింగరేణి అధికారులు ప్రోత్సహిస్తున్నారని దీనివలన సింగరేణి అధికారులకు పెద్దపెద్ద అపార్ట్మెంట్లు పెద్దపెద్ద వి ల్లాలు అప్పజెప్పితే సింగరేణి అధికారులు సింగరేణి ప్రాంతాలను సింగరేణి సంస్థను తమ స్వార్ధ ప్రయోజనాలకు వేలం వేసే పరిస్థితి వస్తుందని నాసిరకం నిర్మాణాలను తప్పుడు దారిలో అప్రూవల్ చేస్తూ కాసులకు కక్కుర్తి బడి నాసిరకం నిర్మాణాలు కడుతూ ఉంటే చూసి చూడకుండా సింగరేణి అధికారులు బడాబడా కార్పొరేట్ కంపెనీలకి ప్రైవేట్ సంస్థలకి వత్తాసు పలుకుతున్నాయని సమంత కంపెనీ పై వెంటనే సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్ రంగంలోకి దిగి సత్తుపల్లి ప్రాంత ప్రజల మానప్రాణాలను కాపాడాలని నాసిరకం బొగ్గు లోడింగ్ బంకర్ కట్టడం వలన ప్రజలు అరచేతిలో ప్రాణాలను పెట్టుకొని ఎప్పుడు బంకర్ కూలిపోతుందో అని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్న సింగరేణి యాజమాన్యం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వెంటనే సింగరేణి యాజమాన్యం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమంతా కంపెనీపై సిట్టింగ్ జడ్జించే న్యాయవిచారణ జరిపించాలని సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ చే ఎంక్వయిరీ చేయించాలని నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్లు సుమోటోగా సత్తుపల్లి నాసిరకపు బొగ్గు లోడింగ్ బంకర్ కేసు సుమోటోగా తీసుకుని సత్తుపల్లి నియోజకవర్గం ఎస్సీ నియోజకవర్గం కాబట్టి అంబేద్కర్ కాలనీ ఎస్సీ ప్రజలు సత్తుపల్లిలో అనేక ప్రాంతాలు ఈ బంకర్ ప్రభా వానికి లోన్ అవుతున్నారని దుమ్ము దూళితో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారని 2005 టన్నుల బొగ్గు లోడింగ్ బంకర్ కట్టాలని సింగరేణి యాజమాన్యం చెబితే 100 టన్నుల బొగ్గు లోడింగ్ బంకర్ ను కట్టి చేతులు దులుపుకున్నారని ఐదు సంవత్సరాల వరకు సమంత కంపెనీనే బొగ్గు లోడింగ్ బంకర్ మెయింటెనెన్స్ చేయాలని నిబంధన ఉన్నప్పటికీ సంవత్సరం పాటు చేసి చేతులు దులుపుకుంది సమంత కంపెనీ అందుకే సమంత కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టాలని అక్కడ ఉన్న అంబేద్కర్ కాలనీ తదితర బొగ్గు లోడింగ్ బంకర్ ప్రభావిత ప్రాంతాల ప్రజలను అంబేద్కర్ కాలనీ తదితర ప్రాంతాల ప్రజలను వేరే చోటికి



మార్చి ఎస్సీ ప్రజల మానప్రాణాలను కాపాడాలని కోట శివశంకర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది గత నెల రోజుల నుంచి తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి నియోజకవర్గంలో అంబేద్కర్ కాలనీ వాసులు మరియు సమంత కంపెనీ నిర్మించిన నాసిరకపు బొగ్గు లోడింగ్ బంకర్ బాధితులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తా ఉంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని నాసిరకం బొగ్గు లోడింగ్ బంకర్ కట్టిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని భారత దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్స్టిట్యూషన్ సత్తుపల్లిలో నిర్మించిన బొగ్గు బంకర్ నాసిరకంగా పగుళ్లు రావడానికి డిజైన్ లోపమే అని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంస్థ తేల్చినప్పటికీ సింగరేణి యాజమాన్యం సమంత కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టకుండా నిర్లక్ష్యం వహించడాని కోట శివశంకర్ తీవ్రంగా వ్యతిరేకించడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు జంగా శ్యామ్ చందర్ బొంపల్లి పూర్ణచందర్ విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు....

## బీసీల బిల్లు రెండు వేరువేరుగా పెట్టినందుకు స్వాగతిస్తున్నాం

కొత్తగూడెం ఆర్ సి మార్చి 18 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని.బీసీల బిల్లు ప్రవేశపెట్టడం వల్ల ఉద్యోగాలలో విద్యలో బీసీలకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాను కానీ ఓబీసీ 56.36 శాతం ఉన్న 42 శాతానికి మాత్రమే రిజర్వేషన్ అమలు చేయడం సరైనది అనిపించడం లేదు. మొదటినుంచి బీసీల ఉద్యమం మొదలుపెట్టి రాష్ట్రమంతటా పర్యటించి బీసీల రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి బీసీల గొంతుక కవిత కి ప్రత్యేక ధన్యవాదాలు. కానీ ఈ 42% బిల్లు ప్రవేశ పెట్టడం ద్వారా బీసీలు బీసీలే కొట్లాడే పరిస్థితి ఏర్పడుతది కావున ప్రభుత్వం మరోసారి ఆలోచన చేయాలి 56% ప్రభుత్వం ఆలోచించాలి అదేవిధంగా రాజకీయ బిల్ కూడా ప్రవేశపెట్టాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను.



# ఏజెన్సీలో కయ్యాల కవ్వింపులు

**- గిరిజన కుటుంబాల్లో చిచ్చులు పెడుతున్న దాదాలు!- భార్యాభర్తలను సైతం విడదీస్తున్న కంత్రి గాళ్ళు?- గ్రామాలలో భయభ్రాంతులను కలిగిస్తున్న కేటుగాళ్లు!- పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం- ఇల్లు ఆస్తులను వదిలి వెళ్లేందుకు సిద్ధపడుతున్న గిరిజనలు- భూములనే టార్గెట్ చేస్తూ కుటుంబాల్లో కారు చిచ్చులు- పోలీసుల తో సంబంధాలు కొనసాగించటమే కారణం- బాధితులే స్టేషన్ చుట్టూ తిరిగిన ఫలితం శూన్యం?- ఈ పాపం ఎన్నటికీ పండుతుందో అంటూ రోదనలు!**





అశ్వరావుపేట మార్చి 18 (తెలంగాణ పత్రిక) ఏజెన్సీలోని కొందరు బడా బాబులు కయ్యాలకు కవ్వింపులు చేస్తూ గిరిజన కుటుంబాలలో చిచ్చులు పెడుతూ దండాలు చేస్తూ చివరికి భార్యాభర్తలను సైతం విడదీయడంతో గ్రామస్తులు సైతం భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇటువంటి బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు చేసిన పట్టించుకునే పరిస్థితి లేకపోవడంతో ఇల్లు ఆస్తులను వదిలేసి వలసలు వెళ్ళేందుకు అమాయక గిరిజనులు సిద్ధపడుతున్నారని కేవలం ఇటువంటి కేటుగాళ్లు భూములను టార్గెట్ చేస్తూ కుటుంబాలలో కారుచులు పెడుతున్నారని కొందరు కేటుగాళ్లు పోలీసులతో సంబంధాలు ఏర్పాటు చేసుకొని ఉండటంతో బాధితులు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగిన ఫలితం లేకపోవడం ఈ పాపం ఎన్నటికీ పండుతుందో అంటూ బాధితులు రోదిస్తున్న ఘటనలు మండలాల్లో సంచలనాలు సృష్టిస్తున్నాయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని రెడ్డిగూడెం, వినాయకపురం, ఉసుర్లగూడెం, తిరుమలకుంట, సున్నం బట్టి. వంటి గ్రామాలలో గిరిజనలు ఏళ్ల తరబడి వ్యవసాయ భూములను సాగు చేసుకుంటూ జీవన కొనసాగిస్తున్నారు ఇటువంటి సందర్భాలలో కొందరు వారి కుటుంబ సభ్యుల అవసరాల నిమిత్తం స్థిరాస్తులను వారసత్వం మరియు గిఫ్ట్ గా వీలునామాలు రాయటం సర్వసాధారణంగా జరుగుతున్న ప్రక్రియ ఇటువంటి విధానంలో కొందరు వీలునామా రాసిన ధ్రువీకరణ పత్రాలు భద్రపరచుకోవటం లో నిర్లక్ష్యం వహించడం వంటి అవకాశాన్ని గ్రామంలోని కొందరు కాంగ్రెస్ వలస వాదులు కుటుంబాలలో చిచ్చులు రేపుతూ చివరికి భార్య భర్తలకు సంబంధాలు తెగ తెంపులు చేసుకునే స్థాయికి కవ్వింపు కార్యక్రమాలను కొనసాగించడం ఓ ఆనవాయితీగా వస్తుందని కొందరు బాధితులు మీడియా ముఖంగా తెలుపుతున్నారు నిజానికి కుటుంబీకులలో ఒకరిని లేక ఇద్దరినీ కాంగ్రెస్ వలసవాదుల ఉచ్చులో పడటంతో చివరికి ఊర్లో ఉన్న ఆస్తులను సైతం వదులుకొని వలసలకు కూడా సిద్ధపడుతున్నట్లు తెలుస్తుంది ఇటువంటి ప్రక్రియను పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ ముందుగానే కాంగ్రెస్ వలసవాదులు పోలీసులతో సంబంధాలు ఏర్పాట్లు చేసుకోవడం వల్ల ఫలితాలు మాత్రం శూన్యమని చెప్పాలి ఇటువంటి దానిని పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు సైతం వారికి అన్ని రకాలుగా సహకారాలు అందించడంతో గ్రామాలలో ఉన్న కేటుగాళ్లు ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతుంది చివరికి ఇంటి ఆవరణలో యుద్ధానికి సిద్ధపడ్డారని బాధితులు పోలీసులకు తెలిపిన ఎటువంటి స్పందన లేకపోవడం దురదృష్టకరంగా ఉంటుందని దీనికి గ్రామస్తుల సైతం భయపడే పరిస్థితి నెలకొందని పోలీసులు కంటే కాంగ్రెస్ వలసవాదుల వల్ల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఇటువంటి విధానాన్ని పోగొట్టే పరిస్థితి లేకపోతుందని బాధితులు బోరును వినిపిస్తున్నారు

**సిరాస్తి ఆస్తులైన భూములపై దాదా కన్ను**


అశ్వరావుపేట మండలంలోని ఉన్న పంచాయతీలలో ఒకటి రెండు తప్ప అన్ని పంచాయతీలు ఏజెన్సీ ప్రాంతాల్లో కలిగి ఉంటున్నాయని అధికారుల వాదన ఇటువంటి ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులకు నేటికీ భూములు పై యాజమాన్యం హక్కులు ప్రభుత్వం కల్పించలేకపోవటం దురదృష్టకారం నిజానికి ఇటువంటి పరిస్థితి ప్రభుత్వ యంత్రాంగం అవగాహన కల్పించకపోవటమే ప్రదానాంశం కొందరు అమాయక గిరిజనలు తమ భూములకు హక్కులు కల్పించాలని కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం మాత్రం శూన్యమే ఏజెన్సీలోని గిరిజనులకే అన్ని హక్కు పత్రాలు అని ప్రభుత్వం పదేపదే చెబుతున్న కేవలం మాటలకు తప్ప పనులకు సాధ్యపడదని గిరిజనుల వాదన ఇటువంటి సందర్భంలోని రెడ్డిగూడెం శుద్ధగతులు గూడెం ఆసుపాక తిరుమల కుంట ఉసుర్లగూడెం వంటి గ్రామాలలో ఏళ్ల తరబడి నివసిస్తున్న గిరిజనులకు నేటికీ పట్టాదారు పాసుపుస్తకాలు ప్రభుత్వం అందించిన దాఖలాలు లేకపోవడంతో కేవలం వ్యవసాయానికి మాత్రమే యాజమాన్యం హక్కు పత్రాలు యాజమాన్యం కాదని గ్రహించిన కేటుగాళ్లు ఇటువంటి వాటిపై కన్ను వేసి వారి కుటుంబ సభ్యులలో కారు స్విచ్ రేపి కవ్వింపు చర్యలను కొనసాగించటం చివరికి భార్య భర్తల మధ్య చిచ్చులో పెట్టటం వీరికి వెన్నతో పెట్టిన విద్య మారుతుందని దీని తోడు గ్రామాలలో గ్రామస్తులను సైతం భయభ్రాంతులను గురి చేయటం ప్రధాన కారణం గ్రామాలలో ప్రచారం జోరుగా కొనసాగుతున్నాయి.

**కేటుగాళ్లకు రక్షక బటుల సహకారాలా !**

మండలాల్లో ఉన్న తిరుమల కుంట మావుళ్ళవారిగూడెం రెడ్డిగూడెం ఉసుర్లగూడెం శుద్ధ గత్తుల గూడెం వంటి గ్రామాలలో కొందరు కాంగ్రెస్ వలసవాదులు ఓ గ్రూపుగా ఏర్పడి ప్రభుత్వం నిషేధించబడిన క్రీడలైన కోడిపందాలు పేకాట వంటి క్రీడలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర వహిస్తూ ఉంటారు ఇటువంటి క్రీడలు కొనసాగాలంటే స్థానికంగా అధికార పార్టీ అండదండలతో పాటు రక్షక బటుల సహకారాలు సైతం ఉండటం తో వీరు ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతుందని నిజానికి కొందరు అధికారులు గ్రామాలలోని ప్రభుత్వ భూములను కొనుగోలు చేసి వాటిలో విందులను ఏర్పాట్లు చేయటంలో కీలక పాత్ర వహించడం వంటి కార్యక్రమాల్లో సహకారాలు అందించడం వల్ల వీరికి వారు వారికి వీరు అన్నట్లుగా ఏజెన్సీ ప్రాంతాల్లో కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వినికిడి.

**చంపుతానని బెదిరించిన పట్టించుకోని ఫ్రెండ్లీ పోలీస్**

మండల పరిధిలోని వస్తుర్లగూడెం గ్రామంలో సీసం సువార్త భర్త పరమేశ్వరరావు కుటుంబాల్లో గ్రామంలోని కొందరు కాంగ్రెస్ వలసవాదులు కవ్వింపు చర్యలు కొనసాగించి ఇంటిపై దాడులు చేయటం భార్య భర్తల మధ్య విభేదాలు చిచ్చు పెట్టడంతో చివరికి కుటుంబాలు చెల్లాచెదురు కావడంతో కొందరు గ్రామస్తులు పంచాయితీ నిర్వహించి సమస్యను పరిష్కరిస్తామని హామీ పలికి కొంత సమయపాలన చేయడంతో ఆలస్యం



అయినప్పటికీ బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన కరువైందని లక్ష్మి సువార్త పరమేశ్వర భార్యాభర్తలు మీడియా ముఖంగా వాపోయారు తమ తల్లి స్థిరాస్తి అయిన భూములకు సంబంధించిన విషయంలో కాంగ్రెస్ వలసవాదులు పంట పొలంలో ఉన్న జీడి మామిడి చెట్లను సైతం నరికించి ధ్వంసం చేశారని అంతేకాకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా చిత్రహింసలు గురి చేస్తున్నారని ఇట్టి విషయంపై 17 -3- 2025 నాడు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడం దురదృష్టకరమని వీరు చంపుతారని బెదిరిస్తున్నారని పోలీస్ శాఖకు తెలిపినప్పటికీ స్పందించటం లేదని బాధితులు లక్ష్మి సువార్త భర్త పరమేశ్వరరావు తెలిపారు



# నేటితో ముగిసిన అంకమ్మ జాతర

## దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో శాశ్వత పరిష్కారం దొరికేనా

**- ఏళ్లకు ఏళ్లుగాగుడి ఆధీనంలో ప్రైవేటు వ్యక్తులులి..?- మొన్నటి దాకా నేలకొండపల్లి నేడు చెరువు మాదారంలో..?- ఆస్తులు ఉంటేనే పట్టించుకుంటారా..!- లేకపోతే ప్రజల ఆకాంక్షలను మనోభావాలను వదిలేస్తారా..!!- నేలకొండపల్లి దేవాదాయ శాఖ తీరే సపరేటు.. - ఎన్నో ఏళ్ల నుండి డిమాండ్ చేస్తున్న పట్టించుకోని దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా అధికారులు**



నేలకొండపల్లి తెలంగాణ పత్రిక ప్రతినిధి :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని చెరువు మాదారం గ్రామంలో సుమారు 60 70 సంవత్సరాల నుండి అంకమ్మ తల్లి ఇలవేల్పుగా విశేష పూజలు అందుకుంటూ ప్రతి ఏడాది హెూలీ పర్వదినం నుండి ఐదు రోజులపాటు అంకమ్మ తల్లి జాతర వైభవంగా జరుగుతోంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సహాయ సహకారాలతో సుమారు 12 లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో కబడ్డీ ఎడ్ల పందాలను నిర్వహించి వైభవంగా అంకమ్మ తల్లి జాతర నిర్వహించిన సందర్భం జిల్లా ప్రజలకు తెలిసిందే. కానీ ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రెండో విడత అంకమ్మ తల్లి జాతర నిర్వహించినా గానీ అంతా వైభవంగా జరగలేదని పలువురు భక్తులు అంటున్నారు. ధర్మాదాయ దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో గుడి ఆలనా పాలన ఉండటం కూడా అంకమ్మ జాతరకు గుడి అభివృద్ధికి ఆటంకంగా మారిందని గ్రామస్తులు అంటున్నారు. గత సంవత్సరం గ్రామంలోని అంకమ్మ గుడిని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకొని అభివృద్ధి చేసి చెరువు మాదారం రాయి గూడెం కొంగర రాజారాంపేట మంగాపురం తండా చిన్న తండా అజయ్ తండా భక్తుల మనోభావాలను ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేసి నిచ్చే నైవేద్య దీపారాధన లాంటి కార్యక్రమాలు నిర్వహించాలని కొందరు గ్రామస్తులు ప్రభుత్వాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులను కోరిన నేపథ్యంలో ఈ ఏడాది ఇటీవల దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు జాతరకు ముందుగా గ్రామంలోని అంకమ్మ తల్లిని గుడి ప్రాంగణాన్ని పరిశీలించి గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. జాతరకు ముందు దేవాదాయ ధర్మాదాయ శాఖ చర్యలు తీసుకునేందుకు వెనకడుగు వేసినట్లు జాతర అడ్డుకున్నట్లుగా ఉంటుందని భావించినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులే అంగీకరిస్తున్న నేపథ్యం. ఈ ఏడాది కూడా యధావిధిగా జాతర కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ అంతా వైభవంగా జరగలేదని ప్రభుత్వ ఆధీనంలో గుడి ఆలనా పాలన ఉండాలని ముదిగొండ మండలం ముత్తారం మాదిరిగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉండాలని పలువురు గ్రామస్తులు ప్రజలు భక్తులు కోరుతున్నారు. కాగా అంకమ్మ తల్లి గుడిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంటే ఓ పూజారితో పాటు పారిశుద్ధ్య కార్మికులకిఉపాధి దొరుకుతుందని దాతలు కూడా సహకరించేందుకు అవకాశం ఉన్నదని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. గుడి నిర్వహణ నిత్య నైవేద్య దీపారాధన ఆంటీ కార్యక్రమాలు దేవాదాయ శాఖ పరిధిలో నిర్వహించాలని ఓ భక్తురాలు సుమారు రెండు ఎకరాల భూమిని దేవుడికి కానుకగా ఇచ్చినట్లు ఆ భూమిని లావాదేవీలు నిర్వహించి సుమారు 5 ఎకరాల భూమి కొనుగోలు చేసినట్లు కొందరు గ్రామ ప్రజలు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు అధికారులు అంగీకరిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత తెలంగాణ లో దేవాలయాలకు గత ప్రభుత్వ హయాంలో విధులు కేటాయించే అభివృద్ధి చేసిన పరిస్థితులు ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు స్పందించి అంకమ్మ తల్లి జాతర గుడి వైభవం దేదీప్యమానంగా ప్రకాశవంతంగా వెలుగొందేటట్లు చర్యలు తీసుకోవాలని పలువురు భక్తులు పరిసర గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. నాటి నుండి నేటి వరకు జిల్లా ప్రపంచానికి అధికారిక గణాంకాలలో నమోదు కానీ దేవాలయంగా అంకమ్మ దేవాలయం ఉన్నదని పలువురు అంగీకరిస్తున్నారు. నాడు దేదీప్యమానంగా వెలుగొందిన అంకమ్మ తల్లి వైభవం నేటికీ కూడా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండటం భక్తులు మదన పడుతున్నారు. మండల జిల్లా స్థాయి అధికారులకు తెలిసినప్పటికీ గుడి అభివృద్ధికి ప్రభుత్వం వైపు నుండి చర్యలు తీసుకోలేదని విమర్శలు సైతం ఉన్నాయి.

## పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు పెన్సిల్స్ స్కేల్స్ పంపిణి



సత్తుపల్లి, మార్చి 18 (తెలంగాణ పత్రిక)ఎంఎల్ఏ మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు పెన్సిల్స్ స్కెల్స్ ను మంగళవారం సదాశివునిపాలెం జెడ్పిఎస్ ఎస్ స్కూల్ లో పంపిణి చేశారు. అలాగే సత్తుపల్లి మండల ఫస్ట్ మరియు సెకెండ్ వచ్చిన వాళ్లకు 10116/-రూపాయలు ప్రైజ్ మని ఇవ్వటం జరుగుతుంది అని తెలియ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, గ్రామ నాయకులు సత్తుపల్లి ఎఎంసి డైరెక్టర్ వినుకొండ కృష్ణ మరియు టోపీ శ్రీను , ఈడా రాఘవరావు, సూరంశెట్టి సాయి కుమార్ తదితరులు మరియు స్కూల్ టీచర్ రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర దొంగ అరెస్ట్..

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 18): 90 చోరీ కేసుల్లో నిందుతుడు తిరువీదుల సురేందర్. 35సం,,సాంకేతిక పరిజ్ఞానం కలిగిన నిందుతుడు ఆఫ్లైన్ గూగుల్ మ్యాప్ మార్కింగ్ ద్వారా చోరీలు..2024 నవంబర్ 25 న రాజమండ్రి జైలు నుండి బెయిల్ వచ్చిన మూడు నెలలలోనే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలోని ఏడు జిల్లాలో 43 దొంగతనాలు. 45 లక్షల విలువ చేసే 461 గ్రాముల బంగారం, 424 గ్రాముల వెండి ఆభరణాలు చోరీ..దొంగిలించిన చోరీ సొత్తు శ్మశానవాటికలో పాతిపెట్టిన నిందుతుడు. ఇటీవల సత్తుపల్లి బస్టాండు లో కానిస్టేబుల్ నరేష్ పై కత్తితో దాడిచేసి పారిపోయిన నిందుతుడు. సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్..





# ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ ను వేగవంతం గా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ హనుమంత రావు



యాదాద్రి జిల్లా భువనగిరి ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్ 18ఇందిరమ్మ ఇండ్లకు సంబదించిన లబ్ధిదారుల నిర్మాణాల పనుల ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.మంగళవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు,యమ్ పి ఓ ల తో ఇందిరమ్మ ఇండ్లు,త్రాగు నీరు, పన్ను వసూళ్లు, ఎల్అర్ఎస్, ల పై అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలసి మండలాల వారిగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ ను వేగవంతం గా పూర్తి చేయాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి %ా-1,ా-2,ా%-3 జాబితాలోని కుటుంబ వివరాలను పరిశీలించాలన్నారు. అర్హులైన నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించే విధంగా కృషి చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన వారందరూ గడువు లోగా తమ ప్లాట్లు రేగులరెట్కజ్ చేసుకోవాలన్నారు.ఈ నెల 31లోపు ఎల్ఆర్ఎస్ రాయితీని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు.జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో సమగ్రంగా గ్రామాలలో పరిశీలన చేయాలని సూచించారు. అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు.ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితిని నిరంతరం సమీక్షించాలని అన్నారు.చేతి పంపులు,బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని,అవసరమైన చోట ముందస్తు మంచి నీటి బోర్ వేల్ ను, హైర్ బోర్ వేల్ ను ముందుగానే గుర్తించాలి. ముందు ముందు ఎండలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి తగు ఏర్పాట్లు చేసుకోవాలి తెలిపారు.టాక్స్ కలెక్షన్ ఖచ్చితంగా వసూల్ చేయాలి వసూల్ చేసిన టాక్స్ రికాన్సిలేషన్ చేసి బ్యాంకు లో జమ చేయాలి. లేనిచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా రెవిన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గ్రామాలలో ఎంపికైన ఇండ్లకు మార్కింగ్ ను వేగవంతం గా పూర్తి చేయాలని, ఎంపికైన గ్రామ పంచాయతి సెక్రెటరీలను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలన్నారు. మిగిలిన అన్ని గ్రామాలలోని సంబంధించిన ఇండ్ల వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి నివేదిక సమర్పించాలని ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు.



# ఎండిపోయిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించాలి

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగర్జున రెడ్డి

మునగాల – ప్రతినిధి, మార్చి 18, (తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున ప్రభుత్వం డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ పాలకులు మారిన పాలించే పద్ధతి మారలేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో అధికారలో కీ వచ్చి 14 నెలలు అవుతున్న 6 గ్యారెంటీలు నెటికి అమలుకు నోచుకోలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల కోసం ప్రజలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు మహిళల ఉచిత బస్సు సౌకర్యం తప్ప ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు,రేషన్ కార్డులు, వృద్ధాప్య, వితంతువు పెన్షన్, ఉపాధిహామీ పనితో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 12 వేల రూపాయలు చెల్లించాలి రైతు రుణమాఫీ రైతు బంధువు రైతు భరోసా, తో పాటు సన్నధాన్యానికి బోనస్ ప్రకటించాలని, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. అనంతరం



మునగాల తాసిల్దార్ ఆంజనేయులుకు పలు డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం షేక్ సైదా , జె విజయలక్ష్మి, చందా చంద్రయ్య, డి వెంకట్ రెడ్డి, బి ఉపేందర్, ఎన్ సైదులు, టీ సతీష్, ఆర్ లింగయ్య, ఎస్ పిచ్చయ్య, ఎస్ నరసయ్య, జి వినోద్, ఆరే శేఖర్ రెడ్డి, బి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ వ్యక్తులతో భూ రికార్డులు స్కానింగ్

## - అసలా వ్యక్తి ఎవరు రికార్డు రూమ్ కి ఆయనకు సంబంధం ఏమిటి- స్కాన్ చేసి కంప్యూటర్ లోకి ఎక్కించుకోవడానికి కారణం ఏమిటి- రికార్డు లు భద్రపరిచే రూములోకి. ఆయనకు అనుమతి ఇచ్చింది ఎవరు





మఠంపల్లి, మార్చి 18(తెలంగాణ పత్రిక )సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ సంస్థకు చెందిన వ్యక్తులతోని ఓల్డ్ రికార్డు పహాణి లను స్కాన్ చేసి కంప్యూటర్ లోకి ఎక్కించుకుంటున్న వైనం వెలుగులోకి వచ్చింది. రికార్డు భద్రపరిచే గదిలో కూర్చుని గుట్టుగా రికార్డు మొత్తం స్కాన్ చేసి కంప్యూటర్ లోకి పంపించుకుంటుంటే అక్కడున్న రైతులకు అనుమానం రావడంతో మీడియాకు సమాచారం ఇవ్వటంతో. రికార్డులు స్కానింగ్ చేస్తూ దొరికిపోయిన ప్రైవేట్ వ్యక్తి తహసీల్దార్ ఆఫీస్ కు అతనకు ఏం సంబంధం లేకుండా అతను ఎలా రికార్డు స్కానింగ్ చేస్తారు అంటు రైతుల గుసగుసలు.అసలు ఆ వ్యక్తి ఎవరు ఎందుకు రికార్డు స్కానింగ్ చేస్తున్నారు. రికార్డు తారుమారు చేసే ప్రయత్నంలో ఉన్నారా. రికార్డులల్లో కొత్త పేర్లు సవరించడానికి చూస్తున్నారా ఏ అధికారి పర్మిషన్ తో రికార్డు స్కానింగ్ చేస్తూ కంప్యూటర్ లోకి ఎంచుకుంటున్నారు అంటూ రైతులు ఆలోచన చేస్తున్నారు గతంలో కూడా ఇలా రికార్డు తారుమారు చేస్తూ ఒకరు సస్పెండ్ అయిన విషయం అందరికీ తెలిసిందే.మళ్లీ అదే జరుగుతుందా అనే అనుమానాలు ఖవ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే ఎంతోమందికి భూమి లేకుండా ఈ మండల కేంద్రంలో ఎన్నో అనేక అక్రమ పట్టాలు ఇవ్వడం జరిగింది.మరి ఇప్పుడు ఆ ప్రైవేటు సంస్థకు రికార్డుతో పని ఏమిటి. స్థానిక ఎమ్మార్వో నే పర్మిషన్ ఇచ్చింది అంటున్న ప్రైవేట్ వ్యక్తి. స్థానిక ఎమ్మార్వో పర్మిషన్ ఇవ్వడానికి అతనకు ఆఫీస్ కు సంబంధం ఏమిటి.ఇట్టి విషయంపై జిల్లా స్థాయి అధికారులు చొరవ తీసుకొని నిర్ధారణ చేసి తగు అధికారులపై సస్పెన్షన్ వేటు వేయాలని రైతులు డిమాండ్



చేస్తున్నారు.ఆర్డిఓకోరగా , ప్రైవేట్ వ్యక్తులను అలా అనుమతించకూడదు . రికార్డుల స్కానింగ్ చేయకూడదు ఇట్టి విషయంపై మేము దర్యాప్తు చేస్తాం అన్నారు.స్థానిక తహసీల్దార్ ను మీడియా వివరణ కోరగా మేము ఎలాంటి వాయిస్ లు ఇవ్వము పై స్థాయి అధికారులకు వివరణ ఇస్తాము గాని మీకు వీడియో వాయిస్ ఇవ్వను నా పర్మిషన్ తోనే అతను ఒక సంస్థకు చెందిన దరఖాస్తు పెట్టుకుంటే ఆ రికార్డు ఇవ్వడానికి ఎక్కువ మొత్తంలో ఉండి కష్టంగా ఉంటుందని. మేమే స్కానింగ్ చేసుకోమన్నామని చెప్పడం జరిగిందిఅంటూ సమాధానం ఇవ్వడం జరిగింది.

## నిరుద్యోగ యువత అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

# వినూత్న పథకం రాజీవ్ యువ వికాసం

## -బీసీ సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

## -మార్చి 17 నుండి ఏప్రిల్ 4 వరకు దరఖాస్తుల స్వీకరణ

తెలంగాణ పత్రిక,హైదరాబాద్ మార్చి 18:కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నిరుద్యోగ యువతకు వినూత్న పథకాలు ప్రవేశపెట్టాలని చేస్తున్న కృషిలో భాగంగా "రాజీవ్ యువ వికాసం" అనే వినూత్న కార్యక్రమాన్ని అమల్లోకి తెచ్చిందని బిసి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మంగళవారం నాడు గాంధీ భవన్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువ వికాస్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ పథకం క్రింద నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించడానికి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ రుణం మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు అకౌంట్ నెంబర్, పాస్పోర్ట్ ఫోటో మొబైల్ నెంబర్లు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది అని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం యువ వికాసానికి మార్చి 17 నుండి ఏప్రిల్ 4 వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని అన్నారు. ఏప్రిల్ 6 నుండి 30 వరకు లబ్ధిదారుల ఎంపిక యూనిట్ల కేటాయింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. క్యాటగిరి-1 లో లక్ష వరకు రుణం 80% రాయితీ, క్యాటగిరి రెండు లో రెండు లక్షల వరకు సహాయం 70% రాయితీ, మూడవ కేటగిరిలో మూడు లక్షల వరకు సహాయం 60 శాతం రాయితీ కల్పించడం జరుగుతుందని శ్రీకాంత్ అన్నారు. పాలన ప్రక్షాళన పారదర్శకత తమ ప్రభుత్వ లక్ష్యమని, అర్హులకే పథకాలు ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఆరంభించడం జరిగిందని. ప్రభుత్వం ఆదాయం తగ్గిన అప్పులు పెరిగిన ధైర్యంతో ముందడుగు వేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ యువత ఉపాధికి సన్నద్ధమైందని అన్నారు. గత ప్రభుత్వం యువతను పట్టించుకోకపోవడంతో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు జరిగిందని,




అలా అంటే నష్టం జరగకూడదని తమ ప్రభుత్వం 6000 కోట్ల ప్రణాళికతో రాజీవ్ యువ వికాస్ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. 50 వేల నుంచి 4 లక్షల వరకు రాజీవ్ యువ వికాసం రుణాలు అందజేయడం జరుగుతుంది. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద 50 వేల నుంచి నాలుగు లక్షల మంజూరు కి దరఖాస్తులు ప్రక్రియ ప్రారంభమైందని శ్రీకాంత్ అన్నారు. ఈ పథకం ద్వారా నియోజకవర్గానికి నాలుగు నుంచి ఐదు వేల మందికి ఉపాధి కలిగించే అవకాశం ఉందని అన్నారు. ఏప్రిల్ 4 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు అప్లై చేసుకోవచ్చని ఏప్రిల్ 6 నుంచి 30 వరకు లబ్ధిదారుల ఎంపిక యూనిట్ల మంజూరు ఉంటుందని జూన్ 2న లబ్ధిదారుల జాబితా ప్రకటిస్తామని అన్నారు. నిజమైన నిరుద్యోగులకు ఈ పథకం అందాలనే లక్ష్యంతో ప్రజల పథకంగా దీనిని ముఖ్యమంత్రి పేర్కొన్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూ నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించాలని ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. యువ వికాస పథకాన్ని ఉపయోగించుకుని యువత ఉపాధి కల్పించుకోవాలని ఈ సందర్భంగా శ్రీకాంత్ కోరారు.వారి వెంట తెలంగాణ స్టేట్ ఓబిసి డిపార్ట్మెంట్ కోఆర్డినేటర్ దేశబోయిన రవి తదితరులు ఉన్నారు.

# సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టరేట్ లోకి చొచ్చుకెళ్లిన అంగన్వాడీ ఉద్యోగులు

## - కలెక్టర్ హామీతో ధర్నా విరమణ - రేపు మార్చి 19 న ప్రవేశ పెట్టే రాష్ట్ర బడ్జెట్ లో ఐసీడీఎస్ కు కేటాయింపులు పెంచాలి- కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలు అమలు అసెంబ్లీలో ప్రకటించాలి- అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 18 :మార్చి 19 న రేపు రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశ పెట్టే బడ్జెట్ లో ఐసీడీఎస్ కి నిధులు పెంచాలని తెలంగాణ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతరాజు జయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అంగన్వాడీ సమస్యలపై అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన 48 గంటల వంట వార్పు మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు కొనసాగింది.ఈ సందర్భంగా సందర్భంగా కలెక్టరేట్ ముందు భోజనాలు వండుకుని నిన్నరాత్రి కూడా ఇక్కడే నిద్రించడం జరిగింది.ఈ రోజు ఉదయం,మధ్యాహ్నం వంటలు వండుకుని ఇక్కడే భోజనాలు చేయడం జరిగింది.కలెక్టరేట్ టెంట్ నుండి ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్ గేట్ నెట్టుకుని లోపలికి చొచ్చుకొని వెళ్ళడం జరిగింది.పోలీసులకు అంగన్వాడీ ఉద్యోగులకు తోపులాట జరిగింది.కలెక్టరేట్ ఛాంబర్ ముందు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ "వేసవి సెలవులు ఇవ్వాలని ,అంగన్వాడీ వ్యవస్థను ఎత్తివేయవద్దని,మొబైల్ అంగన్వాడీ సెంటర్స్ ని ఎత్తివేయాలని,బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పి జయలక్ష్మి మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో అంగన్వాడీలకు నెలకు 18 వేలు ఇస్తామని,పి యఫ్ సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నదని గతంలో ఇచ్చిన హామీలను నేడు బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి ప్రకటించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర బడ్జెట్ లో ఐసీడీఎస్ కు తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.గుజరాత్ హై కోర్ట్ ఇచ్చిన తీర్పు,సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు పేమెంట్ ఆఫ్ గ్రాట్యూటీ యాక్ట్ ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.నరేంద్ర మోదీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం (%చీజూ%) ని జూన్ నుండి అమలు చేయడం కోసం కుట్ర చేస్తుందని దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.నూతనంగా తెచ్చిన %ఫావీ వాఎ=×% పథకాన్ని రద్దు చేయాలనిమొబైల్ సెంటర్



విధానం రద్దు చేసి ఐసీడీఎస్ సేవలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.మినీ నుండి మెయిన్ అయినా 4 వేల మంది అంగన్వాడీ టీచర్స్ పెండింగ్ లో ఉన్న 10 నెలల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.వేసవి సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.బిఎల్ ఓ డ్యూటీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.కలెక్టర్ ఛాంబర్ ముందు ధర్నా నిర్వహించడంతో కలెక్టర్ గారి పిలుపు మేరకు నాయకత్వాన్ని ఛాంబర్ లోకి స్థానిక పోలీస్ లు ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ కి సమస్యలు తెలియజేయగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది.ఈ కలెక్టరేట్ ముట్టడితో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం,అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బురుగు స్వప్న,చిలువేరు రామకుమారి,సిఐటియు నాయకులు మాయ కృష్ణ , కొల్లూరు ఆంజనేయులు, యూనియన్ జిల్లా నాయకులు కళ్యాణి ,గంగుల రమ,పద్మ , రుక్మిణి,ప్రమీల,వసంత,సయేదా,ఉమ,జ్యోతి ,శ్యామల,సునీతసుజాత , సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ వ్యవసాయ మార్కెట్లో రెండవ సర్వసభ్య సమావేశం



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 18: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని వలిగొండ వ్యవసాయ మార్కెట్ మరియు రామన్నపేట వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం సభ్యులు పాల్గొని, చైర్మన్ భీమ్లా నాయక్, వైస్ చైర్మన్ సింగిరెడ్డి మల్లారెడ్డి. ఆధ్వర్యంలో,వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి వెంకటలక్ష్మి సమక్షంలో, సర్వసభ్య సమావేశం నిర్వహించినారు. మీడియాతో మాట్లాడుతూ మార్కెట్ కు సంబంధించిన అభివృద్ధి గురించి చర్చించుకున్నామని , మార్కెట్ అభివృద్ధి కోసం రెండు కోట్ల 25 లక్షలు రూపాయలు నిధులు కేటాయించిందని, ఇంకా ఏమన్నా పనులు పెండింగ్లో ఉంటే స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారం తీసుకొని, అన్ని విధాలుగా మార్కెట్ను అభివృద్ధి చేసుకుంటామని, రైతులు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని,ఈ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న పాలకవర్గానికి, రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

## ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు చేయడంతో

# యాదగిరిగుట్టకు పూర్వ వైభవం

## - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 18 యాదగిరిగుట్ట ఆలయానికి ట్రస్టు బోర్డు ఏర్పాటు కోసం దేవాదాయ శాఖ పై అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..యాదగిరిగుట్ట ఆలయానికి ట్రస్టు బోర్డు ఏర్పాటు చేయడం ద్వారా ఆలయానికి పూర్వ వైభవం వస్తుంది.యాదగిరిగుట్ట దేవస్థానకి ట్రస్టు బోర్డు ఏర్పాటు చేయడం చాలా సంతోషం.యాదగిరిగుట్ట ఆలయానికి దేశం నలుముల నుండి భక్తులు వచ్చి తమ మొక్కులను చెల్లించుకుంటారు.గతంలో ఉన్న ట్రస్టు బోర్డుని నిర్వీర్యం చేశారు.,%బిణాూ% పేరు అభివృద్ధి మీద స్థానికుల యొక్క భూములు తీసుకొని అభివృద్ధి చేయలేదు.ఆలయం నిర్మాణం చేసినప్పటికి భక్తులకు ఎలాంటి సదుపాయాలు కల్పించలేదు.యాదగిరిగుట్ట ఆలయ వార్షిక ఆదాయం 224కోట్ల రూపాయల వస్తుంది.యాదగిరిగుట్ట కొండపైన గతంలో 8,9 ఎకరాల్లో చాలా సత్రాలు ఉండేవి.కానీ ఇప్పుడు నిద్ర చేయడానికి స్థలం లేదు.కానీ ఈ ప్రభుత్వం వచ్చాక భక్తులు నిద్ర చేయడం కోసం డార్మెంటరీ హాల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ట్రస్టు బోర్డు ఏర్పాటు చేయడం వల్ల అనేక రకాల సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఇదే యాదగిరిగుట్ట లో టెంపుల్ సిటీ లో 1224 ఎకరాల భూమీ ఉంది కాని అక్కడ ఎలాంటి అభివృద్ధి జరపలేదన్నారు.ఆ భూమి లో అభివృద్ధి కోసం ఎంతో మంది దాతలు ముందుకు వచ్చిన ట్రస్టు బోర్డు లేక వెనక్కి వెళుతున్నారు.ఈ ట్రస్టు బోర్డు ద్వారా అక్కడ కూడా అభివృద్ధి చేయవచ్చు.స్థానిక,బయట నుండి వచ్చే వేదపడితుల కోసం వేద పాఠశాల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారు.గత ప్రభుత్వం వల్ల యాదగిరిగుట్ట అభివృద్ధి పేరుమీద స్థానిక ప్రజలు భూములు,షాపులు కోల్పోయరని వారికి న్యాయం చేయాలన్నారు.రాష్ట్ర నలుమూలల 40,50 వేల మంది భక్తులు వస్తున్న నేపథ్యంలో పార్కింగ్ సమస్య ఎక్కువగా ఉంది.2000వేల నుండి 5000వేల కార్లు నిలిపేందుకు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గారిని కోరామన్నారు.గతంలో ఉండే ఆచారాలు గతప్రభుత్వం నిలిపివేసింది.ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చాక కొబ్బరికాయ కొట్టే స్థలం, డార్మెంటరీ హాల్ ఓపెనింగ్, షాపుల పునరుద్ధరణ,ఆటోలను కొండపైకి అనుమతి,శఠగోపం,లాంటి ఆచారాలను పునరుద్ధరించాము.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మంత్రి



శ్రీధర్ బాబు చొరవతో 350 ఆటోలు కొండపైకి అనుమతించాం. ఆలయ వార్షిక ఆదాయం 224కోట్ల రూపాయల వస్తుంది.యాదగిరిగుట్ట కొండపైన గతంలో 8,9 ఎకరాల్లో చాలా సత్రాలు ఉండేవి.కానీ ఇప్పుడు నిద్ర చేయడానికి స్థలం లేదు.కానీ ఈ ప్రభుత్వం వచ్చాక భక్తులు నిద్ర చేయడం కోసం డార్మెంటరీ హాల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ట్రస్టు బోర్డు ఏర్పాటు చేయడం వల్ల అనేక రకాల సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఇదే యాదగిరిగుట్ట లో టెంపుల్ సిటీ లో 1224 ఎకరాల భూమీ ఉంది కాని అక్కడ ఎలాంటి అభివృద్ధి జరపలేదన్నారు.ఆ భూమి లో అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ నిర్ణయం సాహసోపేత నిర్ణయం అన్నారు.భారత దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఆలయ గోపురానికి బంగారు తాపడం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కొండా సురేఖ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.యాదగిరిగుట్ట అభివృద్ధి విషయం లో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది.ఈ ట్రస్ట్ బోర్డు వల్ల యాదగిరిగుట్టకు పూర్వ వైభవం తీసుకోస్తాం.పూర్వవైభవం తీసుకొచ్చి ప్రపంచంలో వ్యాప్తంగా శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆశీస్సులు ఉండే విధంగా ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది.ఈ బడ్జెట్ లో కూడా యాదగిరిగుట్ట అభివృద్ధి చేసేందుకు ఎక్కువ నిధులు కేటాయించాలని కోరుతున్నామన్నారు.

# సమస్యలు వెలికి తీయడంలో జర్నలిస్టుల కృషి వెలకట్టలేనిది

## - జర్నలిస్టులు ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలి- ఉచిత వైద్య శిబిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి







వనపర్తి ప్రతినిధి/ఎం.గోపాలకృష్ణ మార్చి 18 (తెలంగాణ పత్రిక): సమాజంలోని సమస్యలను వెలికితీయడంలో జర్నలిస్టులదే కీలక పాత్ర అని, అటువంటి జర్నలిస్టులు తమ ఆరోగ్యం పై శ్రద్ధ కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం టీయూడబ్ల్యూజే ( ఐజేయు) ఆధ్వర్యంలో చిట్యాల గ్రామ శివారులోని దేశినేని శ్యామలమ్మ ఫంక్షన్ హాల్లో మెడికోవర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ వారి సహకారంతో జిల్లాలోని జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. టీయూడబ్ల్యూజే (ఐజెయూ) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ఉచిత మెగా వైద్య శిబిరాని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ఎన్నో సమస్యల్ని వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారం దిశగా చొరవ చూపుతారని చెప్పారు. మన దేశంలో ఎంతోమంది గొప్ప జర్నలిస్టులు ఉన్నారని, పెద్ద పెద్ద కుంభకోణాలను బయట పెట్టడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. జర్నలిస్టులు సమయాభావం లేకుండా పని చేస్తుంటారు కాబట్టి, వారి సొంత ఆరోగ్యం పైన సైతం శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించకపోతే డయాబెటిస్, బిపి, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉ ందని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలన్నారు. శారీరకంగా ఫిట్నెస్ తో ఉండడం అనేది చాలా ముఖ్యమని, ఎన్ని కోట్లు పెట్టిన కొనలేనిది ఆరోగ్యమేనని కాబట్టి జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. నిత్యం వ్యాయామం చేయడంతో పాటు, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. వ్యాయామం చేయడానికి తీరికలేని పరిస్థితుల్లో కనీసం ఫోన్లో మాట్లాడేటప్పుడు అయినా వాకింగ్ చేయడం ఉత్తమమని సూచించారు. నిత్యం వాకింగ్ చేయడం, వ్యాయామం చేయడం వల్ల అనేక వ్యాధుల్ని దరిచేరనీయకుండా చేయవచ్చని అన్నారు. ఏదైనా వ్యాధిని ముందుగానే గుర్తించడం ఉత్తమం అని, అందులో భాగంగానే జర్నలిస్టులు ఈ మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకొని తమ జీవనశైలిలో మార్పులు చేసుకోవడం మేలని చెప్పారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎన్నో మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయని కలెక్టర్ గుర్తు చేశారు. మిషన్ మధుమేహ, టీబీ స్క్రీనింగ్ వంటి కార్యక్రమాలతో ఉచితంగా ఇంటింటికి వెళ్లి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీటన్నిటిని అందరూ సద్వినియోగం చేసుకోవడమే, ప్రజల్లోకి కూడా తీసుకువెళ్లాలని కలెక్టర్ సూచించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సీతారాం మాట్లాడుతూ ఆరోగ్యం అనేది ప్రతి ఒక్కరికి ఎంతో ముఖ్యమని, మంచి జీవన శైలిని పాటించడం ద్వారా ఆరోగ్యంగా ఉ ండవచ్చని చెప్పారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నాణ్యమైన విద్య, వైద్యం అందించబడుతుందని ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రజల్లోకికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. మీడియా వారు సమాజంలో ఉన్న సమస్యల్ని పత్రికల్లో రాయడం ద్వారానే ఉ న్నతాధికారులకు విషయాలు తెలుస్తాయని, తద్వారా అవి పరిష్కారం అవుతాయని చెప్పారు. కేవలం సమస్యలే కాకుండా ప్రభుత్వం చేసే మంచిని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అనేక మంచి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లా కలెక్టర్ వైద్యరంగంపై ప్రత్యేక చొరవ తీసుకొని అనేక కార్యక్రమాలు, చేపడుతున్నారన్నారు. నిత్యం ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి జిల్లా వైద్యశాఖను బలోపేతం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో భారీగా ప్రసవాలు జరుగుతున్నాయని చెప్పడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న పరీక్షలు ప్రైవేటు ఆసుపత్రిలో చేయించుకుంటే ?10,000 ఖర్చు అవుతుందని, కాబట్టి ఇప్పుడు ఇక్కడ ఉచితంగా వచ్చిన ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి గుంద్రాతి మధు గౌడ్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం ఐజేయు గత కొన్ని సంవత్సరాలు నుంచి అనేక కార్యక్రమాలు చేపడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, రాజకీయాల కచ్చితంగా జర్నలిస్టులు ఉన్నది ఉ న్నట్లు లేనిది లేనట్లు తమ విధి నిర్వహణను బాధ్యతలను నిర్వహిస్తున్నారని ఆయన సందర్భంగా అన్నారు, వనపర్తి లో ఇంత ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం సంతోషకరమని అన్నారు, జర్నలిస్టుల కష్టాలు నష్టాలు తెలిసిన యూనియన్ గా తెలంగాణలో ఐజేయు ముందంజలో ఉందని అన్నారు, పార్టీలకు అతీతంగా తమ యూనియన్ పని చేస్తుందని అన్నారు,సీనియర్ జర్నలిస్టు బాలస్వామి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి జర్నలిజం గొప్ప అవకాశం అని భావించి, వనపర్తి జిల్లాలో దాదాపు 40 ఏళ్ల నుంచి జర్నలిస్టుగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, మంచి ఆరోగ్యంతో జర్నలిస్టులు అందరూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు యూనియన్ తరపున జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. అదేవిధంగా డిపిఆర్ఓ సీతారాంను, జిల్లా వైద్యశాఖ అధికారి శ్రీనివాసులును, మెడికవర్ ఆసుపత్రి కార్డియాలజీ విభాగం ప్రతినిధి ని శాలువాతో సన్మానించారు. కార్యక్రమ నిర్వహణను ముందుండి నడిపించిన జర్నలిస్టులు బొడ్డుపల్లి లక్ష్మణ్, తైలం అరుణ్, గంధం దినేష్, కుమార్, మన్యం లను కలెక్టర్ శాలువాతో సత్కరించారు. వనపర్తి ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరావు, ప్రజా ప్రతిభ దినపత్రిక ప్రతినిధి కే రవిశంకర్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ శ్రీనివాసరావు, పౌర్ణ రెడ్డి, పోలిశెట్టి బాలకృష్ణ, విజయ్, రవికాంత్, మన్యం, పెద్దమందడి మండల జర్నలిస్టులు ఈశ్వర్, వెంకట్ గౌడ్, యాదిరెడ్డి, శేఖర్, నాగర్ కర్నూల్ జిల్లా నుండి చిక్కిరాల పట్టాభి, నాగయ్య కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ ప్రతినిధులు, జర్నలిస్టులు, వైద్యశాఖ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ,బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 18:ఓటరు జాబితా సవరణ,బూత్ స్థాయి ఎజెంట్ల నియామకం వంటి నిర్వహణ ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం రోజు మినీ మీటింగ్ హాలులో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సూచనలను,అభిప్రాయాలను స్వీకరించడం జరిగింది.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భువనగిరి జిల్లాలోని భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి 257 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయని,అందులో పురుషులు 1,09,820, మహిళలు 1,12,830 ,ఇతరులు ఒక్కరు చొప్పున ఉన్నారని, అలాగే ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి 309 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయని, అందులో పురుషులు 1,18,297,స్త్రీలు 1,19,93 ,ఇతరులు 20 చొప్పున ఉ న్నారని,మొత్తం కలిపి 4,60,899 ఓటర్లు ఉన్నారన్నారు.బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్ళి కొత్త ఓటర్లను పరిశీలించి నమోదు అయ్యేలా చూడాలన్నారు.చిరునామా మార్పు, తప్పుల సవరణ వంటి పనులు నిర్వహించడం జరుగుతుందని , ఒకే చిరునామా పై ఎక్కువ ఓట్లు వంటి అంశాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.మరణించిన వారి ఓటర్ల వివరాలు తొలగింపు ఫారం 6,7,8 లలో వివరాలను క్షుణంగా నమోదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భువనగిరి , చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణా రెడ్డి,శేఖర్ రెడ్డి,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

# అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు





వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల మార్చి 18 తెలంగాణ పత్రిక: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుతీరి సుమారు 15 నెలలు గడుస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని నియమించకుండా రాష్ట్రంలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తుండడమే కాక ప్రపంచానికి అనేకమంది ఆణిముత్యాలైన విద్యావంతులను అందించి, తెలంగాణ రాష్ట్రానికి మకుటాయమానంగా నిలిచిన ఉస్మానియా విశ్వవిద్యాలయం భూముల అమ్మకానికి అదే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని తీసుకోవడాన్ని నిరసిస్తూ మంగళవారం బిఆర్ఎస్వి రాష్ట్ర శాఖ తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనడానికి సిద్ధమవుతున్న బిఆర్ఎస్వి నాయకులు ముంత శివ యాదవ్, మంగ దొడ్డి శేఖర్ యాదవ్, మండ్ల వీరబాబు, నల్ల బోతుల క్రాంతి, సాయిరాజ్, అశోక్, చెన్నయ్య మహేంద్ర లను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం కాకుండా పోరాడుతున్న తమను ముందస్తు ఆరెస్టులతో రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడం తగదని బిఆర్ఎస్వి నాయకులు తీవ్రంగా ఖండించారు ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టించినా తమ పోరాటాలు ఆపబోమని వారు హెచ్చరించారు.

## సి.సి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక18:వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ గ్రామంలో నూతన సి.సి రొడ్డు పనులకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ పథకం ద్వారా 17.50 లక్షల రూపాయలు మంజూరు చేయించారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామంలో ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు మంత్రి ద్వారా మంజూరు చేయిస్తామని ఏ సమస్య లేకుండా చూస్తామని గ్రామంలో మిగిలిన గల్లీలకు కూడా సి.సి రోడ్లు మంజూరు చేయించుకుంటామని పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.చుక్కారావు,హనుమంతరావు,మహేష్ రావు,జల్లి కురుమయ్య,ఎం.నరేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీ కొట్టిన లారీ...ప్రయాణికుడు మృతి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 18:మిర్యాలగూడ శంబా శివ రైస్ మిల్లు సమీపంలోని శ్రీనివాస్ నగర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం ప్రయాణికుడు మృతి.వివరాల ప్రకారం:మృతుడు కృష్ణ కుమార్(22) బీహార్ రాష్ట్రం.ప్యాసింజర్ ఆటో డ్రైవర్ ఆంజనేయులు(38)అడవి దేవులపల్లి గ్రామం.ధిరావత్ తాండా ఎక్స్ రోడ్డు వద్ద సుమారు 4:30 గంటలకు లారీ డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యంగా ఆటోను వెనుక నుండి ఢీకొట్టాడు, ప్రయాణికుడు కృష్ణకుమార్ అక్కడికక్కడే మృతి.ఆటో డ్రైవర్ అతని కుటుంబం స్వల్ప గాయాలతో బయటపడ్డారు.మృతి దేహాన్ని ప్రభుత్వ ఏరియా హాస్పటల్ కి తరలించారు. లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ తెలిపారు.

## జోగులాంబ ఆలయ అభివృద్ధిపై సమీక్షాచిన్నారెడ్డి, అజయ్ కల్లం భేటీ



మార్చి, 18గద్వాల్/అల్లంపూర్ తెలంగాణ పత్రిక : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రఖ్యాత జోగులాంబ ఆలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ అజయ్ కల్లం సమీక్ష నిర్వహించారు. మంగళవారం ప్రజా భవన్ లో జరిగిన ఈ భేటీలో జోగులాంబ ఆలయ అభివృద్ధికి తీసుకోవాల్సిన ప్రణాళికపై చిన్నారెడ్డి, అజయ్ కల్లం చర్చించారు. కొన్నేళ్ల క్రితం మహబూబ్ నగర్ కలెక్టర్ గా విధులు నిర్వహించిన సందర్భంగా అజయ్ కల్లం జోగులాంబ ఆలయాన్ని వెలుగులోకి తీసుకుని వచ్చి అభివృద్ధి పనులు చేపట్టారు. జోగులాంబ ఆలయ అభివృద్ధిలో ఉన్న అనుభవాన్ని అజయ్ కల్లం పంచుకున్నారు. జోగులాంబ ఆలయ అభివృద్ధి కోసం దేవాధాయ, ధర్మాధాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ సహా ఆలయ కమిటీతో ఇప్పటికే రెండు సార్లు సమీక్షా సమావేశాన్ని నిర్భహించినట్లు చిన్నారెడ్డి తెలిపారు. వచ్చే 20 వ తేదీన మరోమారు సమావేశాన్ని నిర్వహించి జోగులాంబ ఆలయ అభివృద్ధి పనులపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు చిన్నారెడ్డి వివరించారు. సత్వరమే చేపట్టాల్సిన పనుల కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని చిన్నారెడ్డి పేర్కొన్నారు. తక్షణ పనులలో భాగంగా ఆలయ ప్రాంగణంలో లైటింగ్, పార్కింగ్, ఆలయ చరిత్రతో ప్రచార బోర్డులు పెట్టాలని, అందుకు బస్సు స్టాండ్స్, రైల్వే స్టేషన్స్, ముఖ్య ప్రదేశాలను ఎంపిక చేయాలని కమిటీకి ఆదేశించినట్లు చిన్నారెడ్డి తెలిపారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా బోటింగ్, టూరిజం అభివృద్ధి, అతిథి గృహాల నిర్మాణాలు, ఎవెన్యూ ప్లాంటేషన్, ఆర్చిల ఏర్పాటు వంటి పనులు చేపట్టనున్నట్లు చిన్నారెడ్డి పేర్కొన్నారు.

## ఆలయ ప్రధాన అర్చకుడిపై తెలంగాణ ప్రభుత్వం చర్యలు

మార్చి, 18గద్వాల్/అల్లంపూర్ (తెలంగాణ పత్రిక):ఐదవ శక్తి పీఠం అయిన జోగులాంబ బాలబ్రహ్మేశ్వర ఆలయంలోని వ్యవహారలపై వస్తున్న ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు అత్యంత విశ్వాసనీయ తెలిసింది.గత కొంతకాలంగా ఆలయ ఈవో పురేందర్ కుమార్ మరియు ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మలపై వస్తున్నా ఆరోపణలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. తాజాగా ప్రభుత్వానికి అందిన నివేదిక ఆధారంగా ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మను విధుల్లో నుండి తొలగించినట్లు తెలిసింది. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది. వ్యక్తులపై వస్తున్న ఆరోపణల ఫలితంగా అమ్మవారికి అప్రతిష్ట రాకూడదన్న ఉద్దేశ్యంతోనే ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిసింది.త్వరలో మరిన్ని చర్యలు ఉంటాయని తెలుస్తోంది.

## ఘనంగా వీడ్కోలు పార్టీ సమావేశము

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక18చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు పార్టీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వామి మాట్లాడుతూ పాఠశాల అనేది మన భవిష్యత్తుకు పునాది వేస్తుందని ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదివి కన్న తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల ఎన్నో అనుభవాలు నేర్పింది అని,టీచర్లు మంచిగా పాఠాలు బోధన చేశారని బాగా చదివి భవిష్యత్ లో ఉన్నతంగా ఎదుగుతామని అన్నారు ఇన్ని ఏళ్ళు కలిసి ఉన్నాము ఇపుడు విడిపోతున్నామని భావోద్వేగానికి గురి అయ్యారు.ఉపాధ్యాయులు మన్నెంకొండ, శ్యామ్ జ్యోతి, గాయత్రి,శిరీష, వనిత,శ్యామలీల రాఘవేంద్ర మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పలాభిషేకం

మార్చి, 18గద్వాల్ (తెలంగాణ పత్రిక)ముప్పై ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలం ఎస్సీ వర్గీకరణ రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో వర్గీకరణ అసెంబ్లీలో ఆమోదం తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం ముప్పై ఏళ్ల సుదీర్ఘ పోరాట యోధుడు మన్య మంద కృష్ణ మాదిగ పోరాటం యావత్ రెండు తెలుగు రాష్ట్రాల బడుగు బలహీనవర్గాల ప్రజల భవిష్యత్తును ఒక్కడై పోరాడుతూవిజయకేతనం ఎగురవేశారు ఇలాంటి మహనీయుడిని ఎంత చేసినా విరి రుణం తిరుచుకోలేం మా పిల్లల భవిష్యత్తు కు మీరు వేసిన పుల బాట ఇది రేపటి తరం తినే ప్రతి అన్నం మెతుకు మిద మి పేరు ఉ ంటుంది ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపిన రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల.రేవంత్ రెడ్డి కి మా హృదయపూర్వక ధన్యవాదాలు అదే విధంగా గద్వాల్ నియోజవర్గం మాదిగ మాదిగ ఉప కులల ప్రజలకు అన్ని విధాలుగా అండ అండగా ఉండి ఈ ఎస్సీ వర్గీకరణ విషయంలో తన వంతు సహాయ సహకారాలు అందించి ఉద్యమాన్ని ముందుకు నడిపించిన గద్వాల శాసనసభ సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి మా నియోజకవర్గ మాదిగ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదామి పాల్వాయి రంజిత్ కుమార్ జిల్లా ఉప సర్పంచుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు